ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

9-11-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 279, పేజీలు : 10+6 వెల : 6.50

## హిమాచల్‌లో 26 మంది కాంగ్రెస్ నేతలు బిజెపిలోకి

13లో

## కాలుష్య కోరల్లో ప్రధాన నగరాలు

# రాష్ట్రానికి భారీ పెట్టుబడులు



### వచ్చే మార్చిలో విశాఖ గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్
### లోగోను ఆవిష్కరించిన సిఎం జగన్
### ఆసక్తి చూపుతున్న జాతీయ, అంతర్జాతీయ సంస్థలు

**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని ఆర్థికంగా పరిపుష్టం చేసే దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టంచేసారు.రాష్ట్రానికి పెట్టుబడులే ధ్యేయంగా సంక్షేమ దృష్టిలో ప్రభుత్వం జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో పారిశ్రామిక వర్గాలను ఆహ్వానిస్తోందన్నారు. విశాఖ పట్టణంలో వచ్చే ఏడాది మార్చి 3,4 తేదిల్లో గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్-2023 లోగోను ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఐటి, పారిశ్రామిక రంగాల్లో అత్యంత శక్తివంతంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు,తమ పారిశ్రామిక విధానం,ఆక్వా,అగ్రి వ్యవస్థలో మన ప్రగతికి జాతీయ,అంతర్జాతీయరంగంలో గుర్తింపు రావాల్సి వుందన్నారు. ఆయా రంగాల్లో తాము తీసుకుని వచ్చిన సంస్కరణలు ఫలితాలు గురించి అవగాహన కల్పించాలన్నారు.మానవ వనరులను విద్యార్థి దశ నుంచే అభివృద్ధి చేస్తున్న ఘనత మన రాష్ట్రానిదన్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన అంతర్జాతీయ ≫2



## ఆకాశంలో అద్భుతం
# చంద్రగ్రహణం అపూర్వం

**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో ఈ ఏడాదికి చిట్టచివరిదైన చంద్రగ్రహణం అందరికి సాక్షాత్కరించింది. గ్రహణం సాయంత్రం 5.20గంటలు దాటిన తరువాత ఆరంభమై చంద్రున్ని కమ్ముకుంది. గ్రహణం క్రమక్రమంగా చంద్రుని ఆవిరించడంతో ఆకాశంలో మంగళవారం అద్భుత దృశ్యం చోటు చేసుకుంది.ఒక్కటి,రెండు రాశుల వారికి తప్పించి సంప్రదాయక విధానాలను అనుసరించి గ్రహణ దోషాలు లేకుండటంతో చంద్రగహణాన్ని వీక్షించారు. గ్రహణం సందర్భంగా కాళహస్తి పుణ్యక్షేత్రం తప్పించి రాష్ట్రంలోని ప్రధాన ఆలయాలను మూసివేసారు. గ్రహణం విడిచిన తరువాత ఆలయాలు తెరిచారు. సంప్రోక్షణ అనంతరం పూజలుచేసారు. భక్తులు వ్యక్తిగతంగా సంప్రదా ≫2

## విభజన హామీలపై 23న
# ఢిల్లీలో సమావేశం
### హాజరుకానున్న తెలుగు రాష్ట్రాలు

**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ,తెలంగాణా రాష్ట్రాల విభజన హామీలపై కేంద్ర హోంశాఖ మరోసారి సమావేశం నిర్వహించనున్నది. కేంద్రహోంశాఖ కార్యదర్శి అజయ్ భల్లా నేతృత్వంలో ఈ నెల23న ఢిల్లీలో జరుగనున్నది, ఈ సమావేశానికి ఉభయ రాష్ట్రాల అధికారులు కచ్చితంగా రావాలని కేంద్ర హోంశాఖాధికారులు ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న విభజన సమస్యలపై పూర్తి స్థాయిలో చర్చించాలని కేంద్రం నిర్ణయించినట్లు సమాచారం.పెండింగ్‌లో ఉన్న విభజన సమస్యలపై సెప్టెంబర్ 27న జరిగిన సమావేశంలో ఉమ్మడి అంశాలతో పాటు ఏపీకి చెందిన ఏడు అంశాలపై అధికారులు చర్చించారు. వెనుకబడిన జిల్లాలకు నిధుల కేటాయింపు,రెవెన్యూ లోటు భర్తీ,విజయవాడ,అమరావతికి అనుసంధానం చేసే రైల్వే ప్రాజెక్టులు తదితరంశాలను గత సమావేశం అజెండాలో కేంద్రం చేర్చింది. అయినప్పటికి ఆ సమావేశంలో ఎలాంటి ≫2

# ఐఎఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి హైకోర్టులో ఊరట



- ఓబులాపురం మైనింగ్ కేసు
- అభియోగాలకు ఆధారాలు లేవన్న కోర్టు

**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** ఓబులాపురం మైనింగ్ కంపెనీ(ఓఎంసీ) కేసులో ఐఏఎస్ అధికారిణి యర్రా శ్రీలక్ష్మికి తెలంగాణా హైకోర్టులో ఊరట లభించింది.ఆమెపై ఓఎంసీ కేసులో ముడుపులు స్వీకరించారన్న అభియోగంతో సీబీఐ కేసును నమోదు చేసింది.ఈ కేసును విచారించిన తెలంగాణా హైకోర్టు ఆమెపై మోపిన అభియోగాలకు సరైన ఆధారాలు లేవని అభిప్రాయపడింది.ఈ కేసులో శ్రీలక్ష్మికి హైకోర్టు క్లీన్ చిట్‌ను ఇచ్చింది.

సీనియర్ ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మి 2004-09 మధ్య కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీగా విధులు నిర్వహించారు.ఆ సమయంలో మైనింగ్ లీజులు పొందేందుకు శ్రీలక్ష్మి ఓఎంసీకి సహకారించారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇందుకుగాను ఆమె భారీ మొత్తంలో ముడుపులు తీసుకున్నారనే ప్రచారం జరిగింది.ఈ వ్యవహారంపై విచారణ చేపట్టిన సీబీఐ అధికారులు శ్రీలక్ష్మిని తీవ్ర అనారోగ్య పరిస్థితుల నడుమ అరెస్ట్ చేసి జైళ్ళో పెట్టారు. దాదాపు ఏడాది పాటు జైలులో గడపాల్సి వచ్చింది.తెలంగాణా హైకోర్టు శ్రీలక్ష్మిపై అభియోగాలకు సరైన ఆధారాలు లేవని హైకోర్టు అభిప్రాయపడింది. శ్రీలక్ష్మికి మైనింగ్ కేసులో క్లిన్‌చిట్ లభించడంతో ఏపీ ప్రధాన కార్యదర్శిగా నియామకానికి అడ్డంకులు తొలిగినట్లయింది. అయితే హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీం కోర్టులో సవాల్ చేసే అవకాశం ఉందని సిబిఐ అధికార వర్గాలు వెల్లడించాయి.



## 50వ సిజెఐగా
# నేడు చంద్రచూడ్ బాధ్యతల స్వీకారం

**న్యూఢిల్లీ, నవంబరు 8:** సుప్రీంకోర్టు 50వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ డా.వైవి చంద్రచూడ్ నేడు బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇప్పటి వరకూ ప్రధానన్యాయమూర్తిగా పనిచేసిన ≫2




E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: NORTH ANDHRA: VARUN: (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. S.B. MOTORS: (RAJAHMUNDRY) CALL: 0883-2442410. SATTI BABU: (KAKINADA) CALL: 0883-2442410. JAYABHERI: (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. E-OUTLETS: VARUN: (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. JAYABHERI: (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. SATTI BABU: (TUNI) CALL: 0883-2442410. S. B. MOTORS: (AMALAPURAM) CALL: 0883- 2442410.

**Offer includes consumer offer, retail support, exchange offer, and ISL/ Corporate offer (wherever applicable) on S-Presso (Petrol- all variants). **Terms & Conditions apply. The terms and conditions are subject to change without any prior notice. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. #As certified by Test Agency Under Rule 115 (G) of CMVR 1989. (CMVR is an Acronym for Central Motor Vehicles rules, 1989). Mileage Mentioned is for VXI(O) AGS & VXI+(O) AGS. *For details on functioning of safety features, including airbags, kindly refer to the owner's manual. Creative Visualization. The black glass is the vehicle is due to the lightning effect. Images used are for illustration purposes only. Colors shown may vary from actual body colors due to printing on paper. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offer is valid till 30th November 2022.

09-11Pg2exHMNWJQE:Layout 1 11/9/22 12:00 AM Page 1






గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్ లోగోను ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

# భారీ పెట్టుబడులు

≫ పారిశ్రామిక సంస్థలతో సంప్రదింపులు ఒప్పందాలు కుదుర్చుకున్నామ న్నారు.తమ దేశంలో విస్తారమైన రోడ్డు,ఉపరితల,సముద్ర రవాణాంశాలను సీఎం జగన్ విశాఖ సమ్మిట్‌లో మనం ప్రధానంగా ఫోకస్ చేయాలన్నారు.మన రాష్ట్రంలో పెట్టుబడుల పరంగా ఏ పరిశ్రమలకు అవకాశాలున్నది వివరించాల న్నారు ప్రభుత్వ పరంగా లభించే రాయితీలు,కల్పించే మౌలిక సదుపాయాల గురించి వివరించాలన్నారు. గ్రీన్ ఎనర్జీ సంస్థ రూ.60వేల కోట్ల వ్యయంతో రెండు కాలుష్యరహిత విద్యుత్తు ప్రాజెక్ట్‌లు ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన విషయాన్ని మనం గమనించాలన్నారు.ఈ సంస్థ 3,700 మెగావాట్లతో నిర్మించే పంప్డ్ హైడ్రో స్టోరేజీ ప్రాజెక్ట్ ఒక్కటి నిర్మిస్తోంది.రెండవదిగా 10వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్తు ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేస్తోంది.టేక్ మహింద్ర నైపుణ్యాబివృద్ధిలో పెట్టుబడులను పెట్టనున్న విషయాన్ని సిఎం జగన్ అడిగిన తెలిపారు.కృతిమ మేధకు విశాఖను కేంద్రంగాను.అతిపెద్ద సాంకేతిక హబ్‌గా రూపొందించాలని నిర్ణయించుకున్నట్లు సిఎం జగన్ స్పష్టం చేసారు.ఐటి రంగాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు వివరించారు. ఐటి. స్కిల్‌డెవలప్‌మెంట్ రంగాల్లో రాష్ట్రంలో అనుసరిస్తున్న విధానాల గురించి వివరించారు. ఐటిరంగం లోను,స్కిల్‌డెవలప్‌మెంట్‌లోను ప్రత్యేకంగా సంస్థలఏర్పాటు గురించి తెలిపారు.ఆక్వా రంగంలో మత్స్య సంపద ఉత్పత్తిలో అంతర్జాతీయ గుర్తింపును రాష్ట్రం పొందినట్లు తెలిపారు.ఆక్వా ఉత్పత్తుల ఎగుమతులకు ప్రత్యేక పిషింగ్ హార బ్బర్లు ఏర్పాటు చేస్తున్న విషయం వివరించారు.రాష్ట్రంలో గత మూడేళ్ళ కాలంలో 99 భారీ పరిశ్రమలు ఉత్పత్తిని ప్రారంభించినట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.భారీ పరిశ్రమల ద్వారా రాష్ట్రానికి రూ.46,280 కోట్లు పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు వీటి ద్వారా రాష్ట్రంలో 62, 541 మందికి ఉపాధి లభించిందన్నారు.మరో 40వేల మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయన్నారు.మరో నాలుగు కేంద్ర ప్రభుత్వ సంస్థలు నిర్మాణదశలో ఉన్నట్లు సీఎం జగన్ వివరించారు.యువతలోని సృజనాత్మక శక్తిని వృద్ధి చేసే రీతిలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.అందులో భాగంగా నైపుణ్యాభివృద్ధి రంగంలో యువతకు శిక్షణను అందిస్తోందన్నారు.గడిచిన మూడేళ్ళ కాలంలో అభివృద్ధి దిశగా ప్రభుత్వం అడుగులు పడ్డాయన్నారు.బల్క్ డ్రగ్ పార్క్‌కోసం దేశంలో 17 రాష్ట్రాలు పోటీ పడ్డాయన్నారు.మహారాష్ట్ర ఎంతో ఆసక్తి చూపిందన్నారు.మనం అన్ని రాష్ట్రాలతోపోటీపడి బల్క్ డ్రగ్ పార్క్‌ను సాధించామన్నారు. రూ.1000కోట్లు పెట్టుబడితో అందుబాటులోకి వచ్చే ఈ పార్కు వలన 30 వేలమంది ఉద్యోగాలు వస్తాయ న్నారు. దీని వలన ఎటువంటి కాలుష్య సమస్య ఉండదన్నారు,చిన్న తరహా పరిశ్రమలను అత్యధికంగా ప్రోత్సహిస్తున్నామన్నారు.సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పారిశ్రామిక సంస్థలకు ప్రభుత్వం అండగా నిలుస్తోంద న్నారు. ఎంఎస్ఎంఈ రంగానికి ప్రభుత్వం అవసరమైనంత సహకారాన్ని అందిస్తోందన్నారు.గత ప్రభుత్వంకంటే మన ప్రభుత్వంలో పారిశ్రామిక ప్రగతి బాగుందన్నారు.వరుసగా మూడోవ ఏడాది ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో ప్రభుత్వం నెంబర్ వన్ స్ధానంలో ఉందన్నారు.గతంలో కంటే అత్యధికంగా పట్టుబడులు వస్తున్నాయన్నారు.ప్రభుత్వ విధానాలపై పారిశ్రామికవేత్తలు సంతృప్తికరంగా ఉన్నారన్నారు. . సెంచరీ ప్లైవుడ్,సన్‌ఫార్మా,బిర్లా, ఆదానీ,ఆదిత్య మిట్టల్ వంటి దేశంలో ప్రఖ్యాతి చెందిన సంస్థలు ఏపీకి వస్తున్నాయన్నారు. కరోనా సంక్షోభంలో కుడా ప్రభుత్వం నిలదొక్కుకుందన్నారు.మంచి పనితీరుతో ఇతర రాష్ట్రాల కంటే మెరుగైన స్ధానంలో ఉందన్నారు.11.43శాతం గ్రోత్‌రేట్‌తో దేశంలోనే ఏపీ నంబర్‌వన్ స్ధానంలో ఉందన్నారు.రాష్ట్రంలో మూడు పారిశ్రామిక కారిడార్‌లు అందుబాటులో ఉన్నాయన్నారు.దేశంలో మరే రాష్ట్రంలో ఒకటికి మించి కారిడార్‌లు లేవన్నారు.ఏటా సగటున మెరుగైన పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయన్నారు.చంద్రబాబు హయంలో సగటున రూ.11,94కోట్లు పెట్టుబడులు వస్తే,తమ ప్రభుత్వ హయంలో రూ.12,702 కోట్లు పెట్టుబడులు వచ్చాయన్నారు.కాకినాడలో బల్క్ డ్రగ్ పార్కు ఏర్పాటుతో 30వేల మందికి ఉపాధి లభిస్తోందన్నారు.కడపలో స్టీల్‌ప్యాక్టరీ నిర్మాణంలో అడుగులు ముందుకు వెళ్తున్నాయన్నారు.విశాఖ- చెన్నయి,చెన్నయి-బెంగుళూరు,హైదారాబాద్- బెంగుళూరు కారిడార్‌ల అభివృద్ధి జరుగుతుందన్నారు.రాష్ట్రంలోని పోర్టులను ఆసరాగా చేసుకుని అనుబంధ పారిశ్రామికాభివృద్ధికి పెద్ద పీటవేయాలనే లక్ష్యంతో కార్యచరణను రూపొందించినట్లు వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.విశాఖ పట్టణం-చెన్నయి ఇండస్ట్రియల్ కారిడార్‌లో ఇప్పటికే ఉన్న పారిశ్రామిక నోడల్స్‌ను అభివృద్ధి చేస్తామన్నారు.దీంతో పాటుగా మచిలీపట్టణం,దొనకొండ,రామయపట్నం నోడ్‌లను కుడా ఏర్పాటు చేయాలన్న అధికారుల ప్రతిపాదనలను ఆమోదించారు.అదే దిశలో భావనపాడు నోడ్‌ను అబివృద్ధి చేయాలన్నారు.నోడ్‌ల్ ఏర్పాటు,అందుకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు,ఇతరంశాలకు సంబంధించిన అధ్యయనానికి ఇద్దరు లేదా ముగ్గురు ఐఎఎస్ అధికారులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఎస్ఐపీబీలో గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ప్రాజెక్టులు వీలైనంత త్వరగా ప్రారంభమయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.అన్ని రకాలుగా ఆయా పారిశ్రామిక సంస్థలకు చేయూతను ఇవ్వాలన్నారు.పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు కల్పించే సంస్థలకు అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు.ఎస్ఐపీబీలో గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ప్రాజెక్టులకు చేయూతను ఇచ్చేందుకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని సీఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు.ఇందులో సీఎస్, సీఎంవో అధికారులు ఉండేలా చూడాలని సీఎం జగన్ అన్నారు.అనుమతుల్లో జాప్యంలేకుండా నిర్ణీత కాల వ్యవధిలోగా వాటికి క్లియరెన్స్ ఇచ్చే విధంగా చూడాలన్నారు.పోర్టులు, పిషింగ్ హార బ్బర్ల విషయంలోను పూర్తి స్ధాయిలో నిర్మాణ జాప్యాన్ని నియంత్రించాలన్నారు. రామాయపట్నం పోర్టులో మార్చి 2024 నాటికి కార్యకలాపాలు ప్రారంభమయ్యేలా పనులు వేగంగా జరుగుతున్నాయని సమావేశంలో సీఎం జగన్‌కు వివరించారు.డిసెంబరు 2023నాటికి పనులు పూర్తయ్యే విధంగా ప్రయత్నించాలన్నారు. నవంబరు నుంచి మచిలీపట్టణం పోర్టు పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్న అధికారులు ఆ దిశలో ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు.అదే రీతిలో అధికారులు అన్నట్లుగానే డిసెంబరులో భావనపాడు పోర్టు పనులను డిసెంబరుల్లో ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.మొదటి విడుతలో నిర్మించనున్న జువ్వలదిన్నె.నిజాంపట్టణం,మచిలీపట్టణం, ఉప్పాడ పిషింగ్ హార బ్బర్ల పనుల పురోగతి మరింత వేగవంతంఆ ఉండాలన్నారు.2023 జూన్ నాటికి వీటిని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.రెండో దశలో ,నిర్మించనున్న ఫిషింగ్ హార బ్బర్లు,పిష్ ల్యాండ్ సెంటర్ల నిర్మాణంపై శ్రద్ధ పెట్టాలన్నారు.రాష్ట్రానికి మంజూరైన బల్ డ్రగ్ పార్కు ఏర్పాటు చర్యలు ముమ్మరం కావాలన్నారు.ఇందులో కంపెనీలు పెట్టేందుకు ఇప్పటికే మేజర్ ఫార్మా కంపెనీల నుంచి ప్రతిపాదనలు వచ్చినట్లు సమావేశంలో అధికారులు వివరించారు.



బిజెపి అగ్రనేత అద్వాని జన్మదినం సందర్భంగా మంగళవారం ఆయన నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ప్రధాని మోడీ

# రూ.879 కోట్ల రెవెన్యూలోటు నిధుల విడుదల

**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆర్థికకలోటు ఇబ్బందులు పడుతున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెవెన్యూ లోటు భర్తీ కింద రూ.879 కోట్లను కేంద్ర విడుదల చేసింది. రెవెన్యూ లోటు భర్తీకి ఇప్పటికే పలు విడుతల కింద ఏపీకి కేంద్రం నిధులను విడుదలచేసింది. దేశంలోని 14 రాష్ట్రా లకు రెవెన్యూ లోటు నిధులను విడుదల చేసిన కేంద్రం ఏపీకి రూ.879 కోట్లు నిధులను విడుదల చేసింది.ఈ నిధులతో ఈ ఏడాది ఏపీ ఇప్పటి వరకు రెవెన్యూ లోటు కింద కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధుల సంఖ్య రూ.7,032 కోట్లుకు చేరింది.ఏపీ ప్రభుత్వంలో రెవెన్యూ లోటు 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.17,036. 15 కోట్ల రెవెన్యూ లోటు ఉంటుందని అధికారులు అంచనాలను రూపొందించారు. సెప్టెంబరుతో ముగిసిన అర్థ సంవత్సరం చివరి నాటికి రెవెన్యూ లోటు ఏకంగా రూ.40,963.64 కోట్లకు చేరినట్లు తెలుస్తోంది. ఏపీతో పాటుగా అసోం, మణిపూర్, కేరళ, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్, పంజాబ్, రాజస్థాన్, సిక్కిం, త్రిపుర ,ఉత్తరాఖండ్, పశ్చిమబెంగాల్‌కు కేంద్రం రెవెన్యూలోటు నిధులు విడుదల చేసింది.

# ఢిల్లీలో సమావేశం

≫ నిర్ణయాలు లేకుండా బేటీ అసంపూర్తిగా ముగిసింది. విభజన చట్టంలో పేర్కొన్న అన్ని అంశాలను 10 ఏళ్లలోపు పూర్తి చేయాలనే నిబంధనలు ఉన్నందున ఆ మేరకు వాటిని పరిష్కరించే దిశగా కేంద్ర హోంశాఖ సమావేశాలు నిర్వహిస్తోంది, దీనిలో భాగంగానే ఈ నెల23న తెలుగు రాష్ట్రాల అధికారులతో సమావేశం నిర్వహిస్తోంది.

# చంద్రగ్రహణం అపూర్వం

≫ యక, సనాత ధర్మాలు ఆచరించే వారు నదుల్లో,చెరువుల్లో ,సముద్రంలో పుణ్య స్నానాలు చేసారు. గ్రహణానికి తోడు ఈ రోజు కార్తీక పున్నమి కావడంతో శివాలయాల్లో దీపారాధనలు జరిగాయి.జ్వలా తోరణాలు వెలిగించారు.కొన్ని ప్రాంతాల్లో గ్రహణ సందర్భంలో రోకళ్ళను నిలబెట్టి నట్లు చెబుతున్నారు.దొర్నాల - మార్కాపురం ప్రధాన రహదారిపై నడిరోడ్డుపై నాగుపాము పడగ విప్పి హాల్‌చెల్ చేసింది.దీని వలన రోడ్డుపై వాహన రాకపోకలు నిలిచిపోయాయి,గ్రహణం విడిచే సమయంలో దానంతట అదే వెళ్లిపోయింది.ఇక శాస్త్రీయ ఈ ఏడాది చంద్రగహణ వలన ఏ రాశి వారికి ఇబ్బందులు లేవని,తులా రాశివారి బాగా కలిసి వస్తోందని చెబుతున్నారు.గ్రహణం పూర్తిగా పట్టిన దృశ్యంలో తెలుగురాష్ట్రాల్లో కన్పించపోయిన మేలిమి బంగారుఛాయలో చంద్రుడు ఆలరించాడు.

# బాధ్యతల స్వీకరణ

≫జస్టిస్ యుయు లలిత్ ఒకరోజు ముందే పదవీవిరమణచేసారు. ఆయన స్థానంలో జస్టిస్ చంద్రచూడ్‌ను ప్రస్తుత చీఫ్‌జస్టిస్ లలిల్ సిఫారసుచేసిన సంగతి తెలిసిందే. 49వ న్యాయమూర్తిగా జస్టిస్ లలిత్ అనితరసాధ్యమైన సేవలందించారని, న్యాయాన్ని మరింతగా ప్రజలకు చేరువచేసేందుకు కృషిచేసారని చంద్రచూడ్ ఆయన వీడ్కోలుసభలో పేర్కొన్నారు. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ ఏర్పాటుచేసిన లలిత్ వీడ్కోలు సభలో చంద్రచూడ్‌కూడా పాల్గొన్నారు. రాజ్యాంగపరమైన అంశాలకు ప్రాధాన్యతిచ్చారని, కేసుల పెండింగ్ స్థితిని తగ్గించాలనే కోరుకున్నారన్నారు. అంతేకాకుండా బ్రిటిష్‌కాలంనాటి న్యాయవ్యవస్థ తీరును మార్చేందుకు కృషిచేసారన్నారు. ఆనాటి సుప్రీం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వైవిచంద్రచూడ్ తనయుడైన డివై చంద్రచూడ్ 2016 మే 13వ తేదీనే సేఉప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. చీఫ్‌జస్టిస్‌గా ప్రమాణస్వీకారంచేయన్ను చంద్రచూడ్ రెండేళ్ల సర్వీస్‌కాలం ఉంది. 2024 నవంబరు పదవ తేదీ ఆయన పదవీవిరమణచేస్తారు. జస్టిస్ చంద్రచూడ్‌ను ప్రధాన న్యాయమూర్తిగా సిఫారసుచేస్తూ అందిన ప్రతిపాదనలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్రవేసారు. అలాగే కేంద్ర న్యాయశాఖ ఈమేరకు నోటిఫికేషన్‌కూడా జారీచేసింది.

## SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:08/11/22

DAY - SINGAM SERIES Dr No:160
1st Prize Rs.100000/- 234574
2nd Prize Rs.7000/- 45490
3rd Prize Rs.3500/-
15072 37833 42048 44175 46511
56292 57380 58919 71855 95749
4th Prize Rs.200/-
0984 1046 5425 5456 5561 6372 6827
8458 8582 9691
5th Prize Rs.100/-
0512 1996 3247 4303 4658 5516 5785
6384 7907 9573
6th Prize Rs.50/-
0127 2340 3089 4463 5244 7261 8889
0332 2426 3098 4579 5390 7270 8950
0726 2491 3160 4584 5394 7310 9165
0781 2510 3199 4674 5471 7510 9386
0820 2519 3219 4713 5479 7740 9555
0868 2572 3251 4727 5841 7820 9570
0927 2627 3600 4747 6029 7848 9865
1283 2631 3618 4765 6196 7948 9909
1455 2667 3844 4815 6248 7985 9911
1598 2714 4039 4938 6273 8067 9982
1733 2733 4112 4947 6396 8085
1775 2798 4233 4953 6441 8251
1781 3048 4270 5115 6824 8421
2163 3056 4326 5117 7057 8829
2246 3084 4381 5216 7229 8866

DAY - KUIL SERIES Dr No:160
1st Prize Rs.100000/- 746318
2nd Prize Rs.7000/- 11708
3rd Prize Rs.3500/-
05462 17585 17765 27215 33599
42874 52445 62614 78487 88777
4th Prize Rs.200/-
0265 2839 4207 5956 6411 6627 7319
8796 8885 9075
5th Prize Rs.100/-
2468 2731 3249 4097 4350 6674 8018
8165 8582 9476
6th Prize Rs.50/-
0131 1776 3646 5121 6607 7302 8901
0328 1887 3723 5203 6623 7573 8958
0427 1959 3968 5373 6680 7641 9074
0441 2037 3987 5374 6756 7656 9195
0602 2307 4026 5455 6774 7746 9472
0701 2341 4041 5460 6803 7781 9597
0858 2349 4049 5466 6954 7799 9730
0875 2676 4267 5503 7018 7804 9732
1006 3172 4268 5521 7042 7957 9833
1048 3230 4476 5746 7094 7958 9977
1074 3323 4599 6126 7141 8449
1265 3325 4669 6288 7195 8450
1414 3340 4863 6394 7211 8556
1451 3418 4927 6464 7257 8705
1733 3570 5039 6481 7274 8742

## ROSA DEER SUPER TUESDAY
DrawDate on:08/11/22

DAY - ROSA SERIES Dr No:160
1st Prize Rs.100000/- 938651
2nd Prize Rs.7000/- 83656
3rd Prize Rs.3500/-
02049 36704 39698 59834 61984
67562 87813 94307 95857 98774
4th Prize Rs.200/-
0662 1740 2458 4971 5038 5967 6951
8746 8873 9169
5th Prize Rs.100/-
0789 1015 1700 1791 1920 2126 2266
4264 6071 9281
6th Prize Rs.50/-
0066 0948 2717 4355 6070 7661 8878
0091 0996 2732 4840 6124 7713 8968
0109 1037 2915 4894 6231 7726 9035
0199 1161 2941 5091 6239 7844 9109
0217 1460 3161 5095 6282 8069 9185
0298 1526 3175 5110 6445 8103 9409
0499 1531 3248 5120 6665 8150 9553
0553 1627 3383 5225 6942 8243 9814
0569 1645 3483 5252 7065 8332 9889
0580 1788 3506 5474 7121 8433 9955
0609 2233 3712 5485 7228 8473
0639 2252 3868 5577 7288 8628
0683 2366 3951 5749 7471 8636
0705 2395 4166 5921 7494 8640
0803 2661 4332 5926 7544 8670

DAY - DEER SERIES Dr No:160
1st Prize Rs.100000/- 376245
2nd Prize Rs.7000/- 42458
3rd Prize Rs.3500/-
17380 19355 28985 31360 33283
35101 36444 42186 90380 92593
4th Prize Rs.200/-
1203 2274 3276 4844 5467 5950 6084
7617 7829 8160
5th Prize Rs.100/-
2005 4251 4481 6476 6482 7247 8370
9067 9220 9344
6th Prize Rs.50/-
0124 1293 3721 4867 6062 7427 9161
0157 1659 3809 4977 6078 7599 9205
0168 1678 3831 5038 6128 7612 9218
0229 1683 3845 5069 6322 7678 9385
0290 1829 4094 5300 6370 7754 9446
0355 1867 4202 5509 6384 7786 9564
0425 1967 4283 5614 6691 7858 9616
0491 2039 4419 5736 6723 7923 9690
0817 2043 4552 5875 6855 8120 9718
0950 2128 4566 5930 6966 8292 9981
0966 2337 4573 5936 7030 8408
0985 2371 4589 5960 7065 8564
1061 2414 4660 5994 7125 8940
1173 2848 4790 6028 7344 8945
1263 3528 4857 6044 7387 9141

## THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:08/11/22

DAY - THANGAM SERIES Dr No:160
1st Prize Rs.100000/- 831796
2nd Prize Rs.7000/- 11378
3rd Prize Rs.3500/-
07086 25117 32771 36076 45535
51727 68771 83441 93238 94337
4th Prize Rs.200/-
0683 1298 2773 2896 4290 4611 5381
6401 8855 8889
5th Prize Rs.100/-
0340 1047 1538 1605 2806 5806 6000
6267 7183 8434
6th Prize Rs.50/-
0086 1987 3207 4932 6511 7725 9027
0304 2010 3529 5299 6573 7835 9283
0535 2293 3617 5396 6597 8075 9360
0685 2389 3708 5439 6800 8078 9462
0698 2640 3854 5638 6828 8081 9465
0716 2748 4140 5789 6902 8336 9640
0833 2979 4201 5811 6922 8349 9685
1021 2997 4237 5849 7201 8413 9721
1188 2999 4336 5866 7270 8465 9848
1353 3015 4342 6017 7521 8528 9974
1542 3033 4363 6158 7571 8588
1664 3035 4371 6364 7577 8695
1673 3067 4389 6385 7627 8752
1779 3176 4538 6389 7683 8786
1909 3193 4720 6392 7705 8930

DAY - VAIRAM SERIES Dr No:19
1st Prize Rs.50000/- 578423
2nd Prize Rs.7000/- 51383
3rd Prize Rs.3500/-
11214 15829 55133 65116 73786
75700 81017 81799 93947 97798
4th Prize Rs.200/-
2006 3492 5427 5999 6017 6220 6405
6432 7447 7934
5th Prize Rs.100/-
0202 1363 3083 3636 4050 4911 5208
7147 7571 7844
6th Prize Rs.50/-
0134 1696 3672 5299 6963 8019 9164
0255 1817 3894 5449 7003 8028 9381
0366 2043 4021 5526 7146 8048 9395
0515 2288 4172 5670 7157 8162 9414
0712 2595 4225 5809 7272 8185 9479
0795 2732 4263 5830 7323 8344 9700
0900 2840 4267 5837 7330 8363 9732
1144 2881 4269 6069 7544 8559 9845
1235 2949 4303 6179 7643 8689 9882
1324 2989 4441 6365 7686 8880 9985
1490 3007 4474 6541 7782 8897
1558 3270 4488 6674 7841 8945
1580 3298 4681 6702 7864 9036
1613 3502 4827 6835 7867 9129
1690 3537 5213 6863 7941 9134

## NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:08/11/22

DAY - NALLANERAM SERIES Dr No:160
1st Prize Rs.50000/- 373287
2nd Prize Rs.7000/- 10507
3rd Prize Rs.3500/-
02866 23192 27527 29672 49865
60448 68596 73582 75307 91152
4th Prize Rs.200/-
1425 3023 3580 4186 4451 5183 7773
9005 9791 9948
5th Prize Rs.100/-
0453 1065 1201 1815 2650 3147 4534
6849 6915 8847
6th Prize Rs.50/-
0051 1340 3283 4764 5947 7741 9279
0140 1362 3286 4813 5949 7886 9332
0294 1665 3406 4816 6167 8042 9351
0363 1790 3415 4855 6269 8107 9476
0392 1836 3516 4879 6312 8157 9644
0542 1893 3551 4898 6323 8216 9778
0651 2066 3682 4926 6382 8318 9808
0686 2184 3760 5046 6389 8387 9867
0717 2278 3767 5215 6536 8480 9872
0816 2293 4001 5397 6544 8481 9918
0996 2327 4086 5449 6685 8586
1059 2696 4089 5487 7298 8624
1121 2751 4142 5505 7342 8645
1133 2921 4166 5525 7458 8806
1173 3267 4400 5914 7613 8969

DAY - MANI SERIES Dr No:19
1st Prize Rs.50000/- 844393
2nd Prize Rs.7000/- 86344
3rd Prize Rs.3500/-
18400 18423 36855 37090 47637
56061 60547 62691 64316 88995
4th Prize Rs.200/-
0497 0601 0669 1409 4440 5667 5778
6444 7760 8771
5th Prize Rs.100/-
0086 1676 3556 3628 3704 3858 3978
4671 4850 6847
6th Prize Rs.50/-
0121 1243 2985 4848 6423 7745 9455
0184 1487 3324 4880 6488 8260 9463
0322 1762 3435 4939 6545 8303 9485
0487 2140 3479 5171 6614 8523 9596
0569 2195 3509 5262 6636 8584 9713
0614 2331 3519 5297 6644 8788 9714
0676 2347 3811 5557 6676 8802 9901
0711 2381 4032 5698 6884 8843 9926
0776 2413 4070 5883 6977 8857 9970
0816 2485 4076 6030 7219 8944 9988
0835 2498 4093 6121 7273 8975
0839 2567 4152 6225 7344 9126
1114 2772 4376 6300 7379 9133
1164 2904 4677 6328 7393 9165
1218 2924 4784 6416 7635 9245

## KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:08/11/22

DAY - KUMARAN SERIES Dr No:160
1st Prize Rs.50000/- 256503
2nd Prize Rs.7000/- 43904
3rd Prize Rs.3500/-
04892 07513 13386 20444 20784
40268 61966 86276 90218 93121
4th Prize Rs.200/-
0363 1651 2896 3537 5650 6164 6508
6830 7051 9075
5th Prize Rs.100/-
3222 3524 5837 6234 6572 7492 7783
8358 9140 9708
6th Prize Rs.50/-
0031 1414 2370 3839 5822 7494 8787
0116 1455 2406 4013 5902 7744 8862
0151 1516 2414 4283 6082 7763 8900
0211 1551 2540 4471 6108 7860 9001
0213 1565 2574 4637 6161 7930 9002
0399 1583 2663 4790 6171 8077 9360
0519 1636 2836 4853 6499 8094 9377
0537 1665 2958 4883 6532 8303 9424
0548 1680 3010 4955 6576 8347 9554
0561 1831 3017 5014 6594 8388 9802
0607 1869 3060 5191 7078 8406
0680 2178 3668 5390 7119 8470
0755 2179 3703 5399 7149 8569
0793 2205 3750 5454 7323 8661
0851 2352 3781 5615 7398 8739

DAY - VISHNU SERIES Dr No:160
1st Prize Rs.50000/- 632827
2nd Prize Rs.7000/- 54105
3rd Prize Rs.3500/-
18263 26507 31869 32482 52624
55490 77036 81394 83058 89885
4th Prize Rs.200/-
0115 0232 0356 0659 1001 1722 4347
5157 5202 9774
5th Prize Rs.100/-
2020 2219 4064 5375 6364 6682 8685
9042 9675 9890
6th Prize Rs.50/-
0016 2377 4023 5184 6740 8103 9003
0198 2551 4066 5279 6924 8219 9070
0344 2675 4099 5284 7020 8286 9147
0855 2756 4106 5302 7080 8446 9177
0950 3100 4126 5529 7280 8505 9402
1040 3158 4515 5620 7301 8545 9445
1155 3187 4736 5628 7340 8688 9730
1228 3204 4753 5640 7535 8711 9782
1253 3268 4772 5843 7630 8725 9821
1611 3404 4892 5877 7662 8762 9897
1655 3493 5041 5887 7684 8778
1904 3747 5055 5971 7805 8785
2022 3780 5126 6303 7858 8958
2186 3849 5158 6309 7930 8972
2349 4020 5171 6416 8011 8983

## SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:08/11/22

SWARNALAXMI SERIES Dr No:160
1st Prize Rs.50000/- 126444
2nd Prize Rs.7000/- 72519
3rd Prize Rs.3500/-
15519 26208 26957 37318 48664
59429 61715 72233 83139 94331
4th Prize Rs.200/-
0452 1116 2031 3351 3600 3892 7055
8205 9124 9593
5th Prize Rs.100/-
0273 3270 3849 4416 5418 5520 5721
7484 8005 9495
6th Prize Rs.50/-
0001 1224 2587 4196 5986 7961 9221
0024 1229 2656 4282 6062 8076 9360
0149 1281 2879 4283 6320 8131 9439
0176 1463 3054 4305 6408 8148 9456
0207 1548 3138 4412 6430 8150 9524
0243 1771 3250 4692 6452 8279 9545
0427 1790 3266 4795 6584 8323 9613
0487 1944 3307 4815 6606 8395 9832
0525 2045 3486 4981 6853 8527 9837
0536 2249 3501 5390 6931 8730 9966
0597 2361 3548 5433 7152 8766
0612 2461 3902 5515 7625 8800
0884 2481 3927 5577 7693 9101
0993 2521 3963 5912 7799 9135
1145 2580 4178 5958 7940 9171

DAY - LION SERIES Dr No:19
1st Prize Rs.50000/- 558987
2nd Prize Rs.7000/- 14487
3rd Prize Rs.3500/-
14901 25720 36728 47466 58503
69185 71440 82101 82664 93316
4th Prize Rs.200/-
1661 2334 4400 5796 5881 5940 6391
8216 8272 8838
5th Prize Rs.100/-
1093 2688 3053 3145 3621 3757 5754
7842 8280 8562
6th Prize Rs.50/-
0158 1233 3315 4829 6661 7767 8728
0296 1427 3381 5336 6696 7780 8765
0359 1449 3500 5416 6755 7823 8783
0521 1588 3574 5429 6756 8006 8897
0600 1704 3685 5481 7094 8157 8920
0641 1917 3766 5582 7116 8200 9111
0654 1922 3866 5654 7146 8247 9472
0736 2439 4257 6087 7328 8319 9571
0766 2516 4267 6128 7343 8417 9606
0999 2731 4412 6146 7383 8472 9762
1001 2829 4585 6287 7424 8491
1020 2843 4601 6350 7526 8569
1087 3116 4609 6360 7534 8578
1135 3164 4656 6532 7685 8612
1223 3243 4827 6592 7736 8644

## చంద్రగ్రహణం సందర్భంగా ఉదయం

# మూతబడిన శ్రీవారి ఆలయం

## రాత్రి తెరచి యథావిధిగా సర్వదర్శనాలు

**తిరుమల,నవంబరు 8ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు కలియుగవైకుంఠవాసుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయం చంద్రగ్రహణం ప్రభావంతో మంగళవారం ఉదయం నుంచి రాత్రి వరకు 11గంటల పాటు మూత బడింది. గ్రహణం వీడటంతో రాత్రి 7.30గంటలకు ఆలయ తలుపులు తెరచి శుద్ధి,పుణ్యాహవచనం చేపట్టారు. అనంతరం మూలవిరాట్టు వెంకన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించారు. రాత్రి 8గంటల నుంచి సర్వదర్శనాలను అనుమతించడంతో భక్తులను అర్ధరాత్రి వరకు దర్శనం చేసుకునేలా చూశారు. దాదాపు 15వేలమందిపైగా భక్తులకు మంగళవారం రాత్రి దర్శనం చేయించారు. గ్రహణసమయం మధ్యాహ్నం 2.39గంటల నుంచి సాయంత్రం 6.27 గంటల వరకు కావడంతో ముందుగానే ఆలయాన్ని 11గంటలు పాటు మూసివేశారు. తిరుమలలో రాత్రివరకు అన్నప్రసాదాలను రద్దుచేశారు. రాత్రి 8గంటల తరువాత యథావిధిగా భక్తులకు సేవాకార్యక్రమాలు మొదలయ్యాయి. ఆలయంలోపల భక్తులకు సాఫీగా స్వామివారి దర్శనం కల్పించేలా స్వయంగా టిటిడి ఇఓఎవి ధర్మారెడ్డి, డిప్యూటీ ఇఓ హరీంద్రనాథ్, పేష్కార్ శ్రీహరి పర్యవేక్షించారు.

# ఎగుమతి దిగుమతులకు కారిడార్‌గా ఎపి

## రాష్ట్ర వనరులను ప్రపంచానికి చూపించేందుకు గ్లోబల్ సమ్మిట్ ఒక సువర్ణ అవకాశం

## 2023 డిసెంబర్ నాటికి రామాయపట్నం పోర్టు పూర్తి

## రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి

**విశాఖపట్నం (అల్లిపురం), నవంబర్ 8, ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా జరగతున్న గ్లోబల్ సమ్మిట్ మార్చ్‌లో విశాఖపట్నంలో జరగనుంది అని పారిశ్రామిక శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఏపీ సెక్రటరీయన్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో తెలియజేశారు. మార్చ్ 4, 5, తేదీల్లో ఈ సమ్మిట్ ఉండబోతుందని తెలియజేశారు. రాష్ట్రంలో జరగుతున్న వివిధ అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ సీఎం జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి పైన ఎలా దృష్టి సాధిస్తున్నారో తెలియజేశారు. సహజ వనరులతో దేశంలోనే అతి పెద్ద సముద్ర తీరంగా ఉన్న రాష్ట్రం దేశానికి ఉత్తర ఎగుమతి దిగుమతుల కారిడార్‌గా ఉందని హర్షం వ్యక్తం చేశారు. దేశంలో చాలా రాష్ట్రాలు బల్క్‌డ్రగ్ పార్క్ కోసం ప్రయత్నించారు. కానీ కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కి ఇవ్వడం మన ప్రకృతి సంపద ఎంత పటిష్టంగా ఉంది తెలియజేస్తుంది, గ్లోబల్ సమ్మిట్‌లో కూడా ఉత్పాదక రంగానికి ఆంధ్రప్రదేశ్ విశిష్టతను తెలియజేస్తామని మంత్రి పేర్కొన్నారు. అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా సమగ్ర అభివృద్ధి సాధించడానికి ముఖ్యంగా వ్యవసాయ ఆహార ప్రాసెసింగ్ యూనిట్లు మత్స్య రంగం, నౌకదళం, రక్షణ విభాగాలతో పాటు పర్యాటన శాఖ, ఎలక్ట్రిక్ వాహనాలు, స్కిల్ డెవలపె ్మంట్ వంటి రంగాల్లో పట్టు సాదించాలి అని మంత్రి తెలియజేశారు. వివిధ దేశాల్లో అమలవుతున్న విధానాలను అధ్యయనం చేసి వాటి మెళకువలను మన రాష్ట్రంలో అమలుపరిచే ప్రణాళికను సిద్ధం చేయ్యాలని కోరారు. ఇజ్రాయిల్ నుంచి వ్యవసాయ మెళకువలు, తైవాన్ సౌత్ కొరియా వంటి దేశాల నుంచి ఎలక్ట్రానిక్ నైపుణ్యం, యూరోప్, యుకే వంటి దేశాలనుండి ఎంఎస్ఎంఈలో మెలకువలు తెలుసుకోవాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారని తెలియజేశారు. వైజాగ్-కాకినాడ తీరా ప్రాంతం దేశంలోనే అతిపెద్ద పెట్రో కెమికల నిక్షేపాలను కలిగి ఉందని తెలియజేశారు మంత్రి అమర్నాథ్ అన్నారు. రాష్ట్రంలో మొదలైన పోర్టుల వివరాలను తెలియజేశారు. భావనపాడు పోర్టు భూసేకరణం పనులు జరుగుతున్నాయని, మచిలీపట్నంలోని బందరు పోర్ట్ త్వరలోనే శంకుస్థాపన చేయనున్నట్లు తెలియజేశారు. అంటే కాదు రామయ్యపట్నం పోర్టు 2023 డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారని తెలియజేశారు.

**జరుగుతున్న మంచిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి:**

రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఉద్దేవించి ఈజ్ ఆప్ డూయింగ్ బిజినెస్‌లో రాష్ట్రం ముందున్న విషయాన్నీ గుర్తుచేశారు. మంత్రి అమర్నాథ్ ఇదే విషయాన్నీ విపులంగా చెప్పిన టెక్ మహేంద్ర సీఈఓ సీపీ గుర్నాని లాంటి పెద్దవారి మాటలను ప్రజలవద్దకు తీసుకువెళ్లాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి కోరినట్టు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్లోబల్ సమ్మిట్ వేదికగా ఇంకా కొత్త కంపెనీలను తీసుకురావడం ద్వారా ఇక్కడున్న యువత భవితవ్యం మారుతుందని మంత్రి అమర్నాథ్ అన్నారు.

**లోగో ఆవిష్కరణ**

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ముందు గ్లోబల్ సమ్మిట్ లోగోను ఆవిష్కరించారు. అనంతరం మంత్రి గుడివాడ అమర్నాథ్ విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడిన తరువాత కాసేపు లోగో గురించి చర్చ జరిగింది. పరిశ్రమలు, వాణిజ్యం, ఐటీ, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, పరిశ్రమలశాఖ స్పెషల్ సీఎస్ కరికాల వలవెన్, మారిటైం బోర్డు సీఈఓ ఎస్ షన్మోహన్, ఏపీఎంఎస్ఎంఈ చైర్మన్ కాయల వెంకటరెడ్డి, ఏపీటీపీసీ చైర్మన్ కె రవిచంద్రారెడ్డి, పరిశ్రమల శాఖ సలహాదారు ఎల్ శ్రీధర్, ఏపీఐడీసీ చైర్‌పర్సన్ బండి పుణ్యశీల, సీఐఐఏపీ చైర్మన్ ఎస్ నీరజ్, ఏపీఐడీసీ డైరెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## వారం - వర్జ్యం

**9-11-2022 బుధవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
కార్తిక మాసం, కృష్ణ పక్షం, కార్తి విశాఖ
పాడ్యమి మ.3-34; కృత్తిక రా.02-18
వర్జ్యం మ.01-43 ల 03-23
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ఆకస్మిక ప్రయాణం చేస్తారు. సొంతింటి ఆలోచనలు ఫలించే సూచన.

**వృషభం:** స్థిరాస్తుల విషయంలో తొంద రపాటు నిర్ణయం మంచిది కాదు.

**మిథునం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపి స్తుంది. కుటుంబంలో శుభకార్యం.

**కర్కాటకం:** వ్యాపారులకు అనుకోని నష్ట సూచన. ఓర్పుతో ఉండండి.

**సింహం:** శ్రమకు తగిన గుర్తింపు లభి స్తుంది. క్రీడాకారులకు ఆర్థిక ప్రోత్సాహం.

**కన్య:** కళాకారులకు సన్మాన యోగం. వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం.

**తుల:** అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి. విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభ్యం.

**వృశ్చికం:** ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి. నూతన వాహన యోగం.

**ధనుస్సు:** ఉత్సాహంగా గడుస్తుంది. శత్రు వులు మిత్రులవుతారు. చర్చలు వాయిదా.

**మకరం:** ఉద్యోగులకు పదోన్నతి సూచన. అన్ని విషయాల్లో ఆచితూచి వ్యవహరిస్తారు.

**కుంభం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. ఆకస్మిక ఖర్చులుంటాయి.

**మీనం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. శుభ కార్య చర్చలు ఫలించే సూచనలున్నాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు
63.82కోట్లు
మరణాలు-66.07 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 930
మరణాలు - 2

**తెలంగాణలో**

తాజా కేసులు- 46
మృతులు -0

09-11Pg3exHMNWJQE:Layout 1 11/9/22 11:57 PM Page 1



# చంద్రగ్రహణం శాంతి అభిషేకాలకు పోటెత్తిన భక్తులు



## అభిషేకాల్లో పాల్గొన్న విఐపిలు

**శ్రీకాళహస్తి, నవంబరు 8 ప్రభాతవార్త:** సాధారణంగా గ్రహణ సమయాల్లో దేవాలయాలను మూసివేయటం గ్రహణం వీడిన తరువాత శుద్ధి చేసి అభిషేకాలు, అలంకారాలు నిర్వహించటం ఆనవాయితి. అయితే నవగ్రహాలు, 27 నక్షత్రాలను తన అలంకారకవచంలో పొందుపరచుకున్న స్వయంభువు వాయులింగేశ్వరుని సన్నిధిలో 'గ్రహణ సమయంలో' శాంతి అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. అయితే ఈ అభిషేకాలకు అంచనాలకు మించిన రద్దీ ఏర్పడుతుంది. ఎన్ని సార్లు శాంతి అభిషేకాలు నిర్వహిస్తున్నా ఆలయాధికారుల్లో మార్పు లేదు. ముందు జాగ్రత్త లేదు. విఐపిల దర్శనాలకు ఇస్తున్న ప్రాధాన్యత సామాన్య భక్తుల దర్శనాలకు ఇవ్వటం లేదు. అదే మంగళవారం సాయంత్రం 'చంద్రగ్రహణ శాంతి అభిషేకాలలో' చోటు చేసుకుంది. అభిషేక దర్శనానికి వేలాది మంది భక్తులు క్యూలైన్లలో నిలబడి నిరీక్షిస్తుండగా అదికారులు విఐపిలకు అభిషేకాల్లో కూర్చొబెట్టి సామాన్య భక్తుల పరిస్తితి ఆగమ్య గోచరంగా మారింది, పిల్లలతో వచ్చిన తల్లిదండ్రులు తన బిడ్డలను భుజాలపై ఎత్తుకొని నిరీక్షిస్తుండగా క్యూలైన్లలో భక్తులు పెరగటంతో 'హాహా కారాలు' ఆర్తనాదాలు చోటు చేసుకున్నాయి. అభిషేకాలకు శాసన సభ్యుని కుటుంబసభ్యులు, కర్నాటక ఇన్‌కం టాక్స్ చీఫ్ కమిషనర్, తిరుపతి అడిషనల్ ఎస్‌పి, తదితరులు హాజరు అయ్యారు.

**విభిన్న సంప్రదాయం:**

'గ్రహణాల సందర్భంగా దేవాలయాలను మూసివేయటం గ్రహణం వీడిన తరువాత శుద్ధి చేయటం, పూజలు నిర్వహించటం ఆనవాయితి. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయంలో భిన్న రీతిలో ఆచార వ్యవహారాలుంటాయి. మంగళవారం సాయంత్రం గ్రహణ కాలంలో వీధులన్ని నిర్మానుష్యమయ్యాయి.

అయితే శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులు, విఐపిలతో కిట కిట లాడింది. దాంతో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. అధికారులు ముందుగానే భక్తుల రద్దీని పరిగణలోకి తీసుకొని ఏర్పాట్లు చేపట్టారు. మంగళవారం ఆలయానికి భక్తుల తాకిడి పరిమితంగా ఉంటుంది. మధ్యాహ్నం రాహుకాల సమయంలో మాత్రం రద్దీ ఉంటుంది. అలాంటిది మంగళవారం గ్రహణం సందర్భంగా భక్తులు పోటేత్తారు. వేలాది మంది హాజరు కాగా పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.

**గ్రహణకాల శాంతాభిషేకం:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే గ్రహణ కాలాభిషేకంను శాంతి అభిషేకంగా నిర్వహించిన్నట్లు అందుకు సంబంధించిన వివరాలను ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వివరించారు. సాధారణంగా గ్రహణం సందర్భంగా ఆలయాలను మూసివేసి గ్రహణం వీడిన తరువాత ఆలయాన్ని తీసి శుద్ధి కార్యక్రమాలు నిర్వహించి తరువాత దర్శనాలకు అనుమతించటం జరుగుతుందన్నారు. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం సాయంత్రం 3గంటల 39 నిముషాల నుంచి 6.19 గంటల వరకు గ్రహణంలో స్వామి అమ్మవార్లను శాంతిపజేయుటకు అభిషేకాలను నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఐదు కాలాల్లో అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సాయంత్రం నిర్వహించే నాల్గవ కాలాభిషేకం సందర్భంగా శాంతి అభిషేకంగా నిర్వహించారు. కాగా నాల్గవ కాలాభిషేకంను సాయంత్రం 7గంటలకు నిర్వహించారు.

శాంతి అభిషేకానికి భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. అయితే వచ్చిన భక్తులు అసంతృప్తి చెందకుండా చక్కటి ఏర్పాట్లును ఆలయ ఇఒ వికెసాగర్‌బాబు ఉదయం నుంచి ఆలయంలోనే తిష్ట వేసి పర్యవేక్షించారు. కానీ సాయంత్రం ఆచరణలో అంతా విఫలమైంది. భోళాశంకరునిరెప్పపాటు దర్శనానికి నోచుకోకుండా ఇబ్బంది పడ్డారు.





# జి20 లోగో, వెబ్‌సైట్ ఆవిష్కరించిన ప్రధానిమోడీ

## భిన్న సంస్కృతులను ప్రపంచానికి పరిచయంచేస్తాం

### లోగో ఆవిష్కరణలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, నవంబరు 8:** భారత్‌లో జరగనున్న జి20 దేశాల సదస్సుకు సంబంధించి మంగళవారం ప్రధానిమోడీ జి20లోగో విడుదలచేసారు. కమలం గుర్తుతోపాటు సార్వత్రిక సమైక్యతనను సూచించే విధంగా ఉన్న లోగోను, అందుకు సంబంధించిన వెబ్‌సైట్ జి20ని విడుదలచేసారు. భారతీయ సంస్కృతిలో విజ్ఞానం, శ్రేయస్సుకు ప్రతీకలుగా ఉన్న దేవతలు కమలంలోనే ఆసీనులయ్యారని ఆసందేశంతోనే లోగోను రూపొందించినట్లు తెలిపారు. హిందూ దేవతలు సరస్వతి, లక్ష్మీదేవిలు ఇరువురు కూడా కమలంలోనే ఆసీనులయి ఉంటారని ఆయన గుర్తుచేసారు. కమలంలోగోలోని ఏడు రేఖలు ఏడు ఖండాలను సూచిస్తాయని, వసుదైవ కుటుంబం సిద్ధాంతాన్ని సూఐచిస్తుందని, ఒకే పుడమి, ఒకే కుటుంబం, అదే భవిష్యత్తును సూచిస్తుందని ఆయన అన్నారు.

జి20 దేశాలకు ఈసారి భారత్ అధ్యక్షత వహిస్తోంది. ఇప్పటివరకూ ఇండోనేసియా అధ్యక్షస్థానంలో ఉంది. డిసెంబరు ఒకటవ తేదీనుంచి భారత్ అధ్యక్షత వహిస్తుంది. వచ్చే ఏడాది నిర్వహించే జి20 సదస్సుకు సంబంధించి అనేక కసరత్తులుచేస్తోంది. ఢిల్లీకే పరిమితం కాకుండా భారత్‌లోని మరికొన్ని నగరాల్లో కూడా ఈ సదస్సులు జరుగుతాయి. దేశం నలుమూలల్లోను జి20 కార్యక్రమాలు కనిపిస్తాయని ప్రధానిమోడీ అన్నారు. దేశంలోని ప్రతిఒక్కరాష్ట్రం సొంత సంస్కృతి, సౌందర్య ప్రగతిని కలిగి ఉన్నాయని చెపుతూ రాజస్థానీలో పధారో ఎంహారే దేశ్ సందేశాన్ని లోగోపై చిత్రించారు. మళయాళంలో తమరు స్వాగత్‌ఛే, ఎల్లవరుక్కుం స్వాగతం, మధ్యప్రదేశ్‌లో అయితే ఆప్‌గా స్వాగత్‌హై, బెంగాలీ, తమిళ భాషల్లో కూడా సందేశాలను వెలువరించారు. ఉత్తరప్రదేశ్, హిమాచల్‌రాష్ట్రాలకు సంబంధించి అన్నిసీజన్లలో సందర్శిత కేంద్రాలని, ఉత్తరాఖండ్‌ను ఆధ్యాత్మిక స్వర్గసీమగాను ప్రకటించారు.

ఈ విభిన్న సంస్కృతులనే ప్రపంచానికి చాటిచెప్పాలనే దేశం లోని వివిధ నగరాల్లో జి20 సదస్సులు నిర్వహిం చాలనినిర్ణయించినట్లు మోడీ తెలిపారు. జి20 దేశాల్లో అర్జంటీనా, బ్రెజిల్, ఆస్ట్రేలియా, కెనడా, చైనా, యుకె, యుఎస్, యూరోపియన్ యూనియన్ దేశాలున్నాయి. ప్రపంచ జిడిపిలో 85శాతం జి20 దేశాలనుంచే వస్తున్నదని మోడీ చెప్పారు. అలాగే ప్రపంచజనాభాలో మూడింట రెండొంతులు జి20 దేశాల్లోనే ఉన్నట్లు తెలిపారు. భారత్ జి20 సదస్సులో 200 సమావేశాలవరకూ నిర్వహిస్తుందని, 32 వివిధ రంగాల్లో విభిన్న నగరాల్లో సాగుతాయని విదేశాంగశాఖ ప్రకటించింది. జి20 లోగో రూపకల్పనకోసం వేలాదిగా సృజనాత్మక ఆలోచనలు అందాయని, ఆ ఆలోచనలు, సూచనల ఫలితమే జి20 లోగో అని అన్నారు.



## రాఘవేంద్రస్వామిని దర్శించుకున్న కేంద్రమంత్రి

**మంత్రాలయం, నవంబరు 8, ప్రభాతవార్త :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామిని కేంద్ర పార్లమెంట్ వ్యవహారాలు, బొగ్గుగనుల శాఖమంత్రి ప్రహ్లాద్ జోషి మగళవారం దర్శించుకున్నారు. శ్రీమఠం అధికారులు కేంద్ర మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు. వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో, ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.

# ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, అనుచరులపై ఐటి దాడులు

## రెండుకోట్లు నగదు.. రూ.100 కోట్ల విలువైన అక్రమ లావాదేవీలు గుర్తింపు

**న్యూఢిల్లీ, నవంబరు 8:** ఆదాయపు పన్నుశాఖ అధికారులు నిర్వహించిన ఆకస్మిక దాడులు సోదాల్లో వందకోట్ల రూపాయల విలువైన లెక్కలు తేలని లావాదేవీలుజరిగినట్లు గుర్తించింది. జార్ఖండ్ లోని ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై నిర్వహించిన దాడులు, సోదాల్లో ఈ గుట్టుబయటపడింది. తాజాగా వీరివద్దనుంచి రెండుకోట్ల నగదును కూడా స్వాధీనంచేసుకున్నారు. సిబిడిటి ఇందుకు సంబంధించి సమగ్ర ప్రకటన విడుదలచేసింది. మంగళవారం సుమారు 50 ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించారు. రాంచి, గోడ్డా, బెర్మో, దుంకా, జంషెడ్‌పూర్, ఛాయిబాసా ప్రాంతాలను, బీహార్‌లోని పాట్నా, హర్యానాలోని గురుగ్రామ్, పశ్చిమబెంగాల్‌లోని కోల్‌కత్తాల్లో నిర్వహించిన సోదాల్లో పలు కీలక మైన ఆధారాలను సేకరించారు. ఈనెల 4వ తేదీనుంచి ఈ దాడులు సోదాలు కొనసాగాయి. ఎమ్మెల్యేల్లో ఒకరు కుమార్ జైమంగళ్ అలియాస్ అనూప్‌సింగ్, ప్రదీప్ యాదవ్‌లుగా వెల్లడి అయింది. బెర్మోస్థానం ఎమ్మెల్యేగా జైమంగళ్ ఎన్నికయ్యారు. రాంచిలో తన నివాసంలో మాట్లాడుతూ దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తామని వెల్లడించారు. జెవిఎంపినుంచి చీలికతో కాంగ్రెస్‌లోచేరిన యాదవ్ పోరియాహాత్ అసెంబ్లీస్థానంనుంచి గెలుపొందారు. జార్ఖండ్‌లోని





హేమంత్‌సోరెన్‌ప్రభుత్వంలో కాంగ్రెస్ మిత్రపక్షంగా కొనసాగుతోంది. బొగ్గు వాణిజ్యం వర్తకం రవాణా, సివిల్‌కాంట్రాక్టుల కేటాయింపు, ముడి ఇనుము వెలికితీత, దుక్క ఇనుము తయారీల్లో పలు అవకతవకలు జరిగినట్లు వెల్ల డించారు. ఇద్దరు ఎమ్మెల్యేలతోపాటు వారి అనుయాయుల ఇళ్లపైనా నిఘా పెంచారు.

దాడులు సోదాల్లో అనేక కీలకమైన ఆధారాలు పత్రాలతో పాటు డిజిటల్ సాక్ష్యాలను కూడా స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు. పన్ను ఎగవేతలకు సంబంధించి, ఖర్చులను భారీగాపెంచి రాబడులు తగ్గినట్లు చూపించడం, నగదురూపంలో రుణాలు చెల్లింపులు, నగదు రసీదులు, ఉత్పత్తిని తగ్గించి చూపించడం వంటి అనేక లోపాలున్నట్లు సిబిడిటి వెల్లడించింది. అక్రమ సంపాదన మొత్తం స్థిరాస్తుల కొనుగోలుకు బదలాయించినట్లు ఐటిశాఖ వెల్లడించింది. సివిల్‌కాంట్రాక్టులు నిర్వహించే గ్రూపులు సరైన రికార్డులు కూడా నిర్వహించలేదని ఐటి శాఖ దాడుల్లో తేలింది. లెక్కల్లోకిరాని భారీ ముడి ఇనుము నిల్వలు కూడా గుర్తించారు. అయితే వీటి విలువలను ఇంకా మదింపుచేయాల్సి ఉందని సిబిడిటి తన ప్రకటనలో వివరించింది. జైమంగళ్ గత ఆగస్టునెలలోనే ముగ్గురు తన పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు సోరెన్‌ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్రలుచేస్తున్నట్లు పోలీసులకు ఫిర్యాదుచేసాడు. వారిలో ఇర్ఫాన్ అన్సారి, రాజేశ్ కచ్చప్, నమన్ బిక్సల్‌ఖొంగరిలపై ఫిర్యాదులుచేసాడు.

జార్కండ్‌లోని యుపిఎ ప్రభుత్వాన్ని కూలదోసేందుకు వీరంతా కుట్రలుచేస్తున్నట్లు ఆరోపించారు. ఫిర్యాదులు తర్వాత ఈ ముగ్గురు ఎమ్మెల్యేలు వారివద్ద ఉన్న నగదుతో సహా బెంగాల్‌లోని కోల్‌కత్తాలో గత జులైలో అరెస్టు అయ్యారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రతినిధి రాజీవ్‌రంజన్ మాట్లాడుతూ బిజెపియేతర ప్రభుత్వాలను నిర్వీర్యంచేసేందుకే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ కుట్రలు చేస్తోందని, ఆనాడు ముగ్గురు ఎమ్మెల్యేలపై ఫిర్యాదులు చేసిన జైమంగళ్‌పై ప్రతీకారంకోసమే ఈ దాడులునిర్వహించారని ఆరోపించారు.

## షార్ ఆసుపత్రి నర్సుకు రాష్ట్రపతి ప్రశంసలు

### రూపకళకు దక్కిన అరుదైన గౌరవం

**శ్రీహరికోట (తడ), నవంబరు 8 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ మెమోరియల్ ఆసుపత్రిలో సీనియర్ నర్సుగా పనిచేస్తున్న డి.రూపకళకు అరుదైన అవకాశం దక్కింది. కొత్త ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఆమెకు దేశ ప్రథమ మహిళ నుంచి ప్రశంసలు దక్కాయి. దేశంలోని వివిధ ప్రాంతాల్లో వివిధ విభాగాలకు చెందిన వారి సేవలను గుర్తించి కేంద్రప్రభుత్వం 2020 సంవత్సరానికి గాను నేషనల్ ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డును ప్రకటించారు. గతంలోనే ఈ అవార్డును ప్రకటించినప్పటికీ సోమవారం మరోసారి రాష్ట్రపతి భవన్‌కు వీరిని పిలిపించుకున్నారు. తెలంగాణలోని కొత్తగూడెంకు చెందిన డి.రూపకళ కొంతకాలంగా సతీష్‌ధవన్ మెమోరియల్ ఆసుపత్రిలో సీనియర్ నర్సుగా పనిచేస్తున్నారు. ఆమెకు ఈ అవార్డు దక్కడంతో ఆమె రాష్ట్రపతి భవన్‌కు చేరుకున్నారు. అక్కడ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో రెండేళ్ల అవార్డు



విజేతలతో కలిసి గ్రూపు ఫొటోదిగారు. గత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ వద్ద వర్చువల్ మీటింగ్‌లో ప్రశంసలు అందుకొని, ప్రస్తుత రాష్ట్రపతి ద్రౌపది ముర్మువద్ద మరోసారి అభినందనలు అందుకోవడం పట్ల రూపకళ సంతోషం వ్యక్తం చేశారు. తనతో పాటు మరో ఇద్దరు ఏపీ ఆరోగ్య శాఖ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. మొత్తం 102 మంది రాష్ట్రపతి భవన్ దర్బార్ హాలులో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సౌదీలో స్వర్ణం సాధించిన నెల్లూరు జిల్లా వాసి





**అల్లూరు(నెల్లూరు), నవంబరు 8 ప్రభాతవార్త:** సౌదీ అరేబియాలో ఇటీవల జరిగిన బ్యాడ్మింటన్ పోటీలలో శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా అల్లూరు వాస్తవ్యుడు మెహబ్‌షా స్వర్ణ పతకం సాధించడంతో మంగళవారం అల్లూరు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. మా గ్రామానికి చెందిన షేక్ సాహిద్, షాకీరాల కుమారుడు మెహబ్‌షా సౌదీ అరేబియాలో జరిగిన బ్యాడ్మింటన్ పోటీలలో స్వర్ణ పతకం, రెండు కోట్ల రూపాయల నగదు బహుమతి సాధించి భారతదేశానికి వన్నెతెచ్చాడని గ్రామస్తులు పేర్కొన్నారు. వారి తల్లిదండ్రులు మాట్లాడుతూ స్వయం కృషితో ఇంతంటి స్థాయికి ఎదిగిన కుమారుడిని చూస్తుంటే ఆనందంగా వుందని, దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తేవడంతో సంతోషంగా వుందని తెలిపారు. భారత ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులకు చేయూత నివ్వాలని తెలిపారు.

# ఇస్రోలో అగ్నిలెట్ ఇంజన్ హాట్ టెస్ట్

**శ్రీహరికోట (తడ), నవంబర్ 8 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ భవిష్యత్ రాకెట్ ప్రయోగాల కోసం మరో గ్రౌండ్ టెస్ట్‌ను విజయవంతంగా పూర్తి చేసింది. మంగళవారం ఇస్రో ఒక ప్రకటన చేస్తూ అగ్నిలెట్ ఇంజన్ హాట్ టెస్ట్‌ను విక్రమ్ సారాబాయ్ స్పేస్‌సెంటర్‌లో విజయవంతంగా నిర్వహించినట్లు ప్రకటించింది. ఇటీవల క్రయోజనిక్ ఇంజన్ల అభివృద్ధిలో భాగంగా పలు స్థిర పరీక్షలను ఇస్రో చేపట్టింది.

ప్రస్తుతం ప్రయోగిస్తున్న క్రయో ఇంజన్లను క్రమేణా మార్పు చేస్తూ మండుతున్న వ్యవస్థలను తగ్గిస్తూ ఈ టెస్ట్‌లు నిర్వహిస్తోంది. సాధారణంగా సి-25 పేరుతో క్రయోజనిక్ దశ 25 టన్నులు కలిగి ఉంటుంది. ప్రస్తుతం సి-20 పేరుతో ఇంధన సామర్థ్యాన్ని తగ్గిస్తూ అభివృద్ధి చేస్తున్నారు. లో ఎర్త్ ఆర్బిట్ వరకు మాత్రమే రాకెట్లు ఉపగ్రహాలను మోసుకెళ్లాల్సి రావడంతో ఈ సామర్థ్యాన్ని తగ్గించినట్లుగా తెలుస్తోంది. మంగళవారం ఇస్రో ప్రకటించిన మేరకు ఇస్రో మరియు అగ్నికుల్ కాస్మోస్ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య ఉన్న ఒప్పందం ప్రకారం తుంబా ఈక్వటోరియల్ రాకెట్ లాంచింగ్ స్టేషన్‌లో ఈ పరీక్షను పూర్తి చేశారు. అగ్నిలెట్ ఇంజన్ అనేది లిక్విడ్ ఆక్సిజన్ మరియు ఏవియేషన్ టర్బయిన్ ఫ్యూయల్‌ని ప్రొపెల్లెంట్లుగా ఉపయోగించే క్రయోజనిక్ ఇంజన్. ఈ ఇంజన్ అత్యాధునిక త్రీడీ ప్రింటింగ్ టెక్నాలజీ ద్వారా నిర్మించారు. ఈ పరీక్ష విజయవంతం కావడంతో ఇటీవల మహేంద్రగిరిలో జరిపిన మరో పరీక్ష కూడా విజయవంతమైన విషయాన్ని గుర్తు చేశారు. రేపటి అవసరాల కోసం మరిన్ని స్థిర పరీక్షలు ఇస్రో నిర్వహిస్తుందని పేర్కొన్నారు.

**కేరళలో ఇస్రో స్టాఫ్ అసోసియేషన్ ఉత్సవాలు**

కేరళ రాష్ట్రంలో మంగళవారం ఇస్రో స్టాఫ్ అసోసియేషన్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు. శ్రీహరికోటతో పాటు దేశంలోని వివిధ ఇస్రో కేంద్రాల నుంచి ఉద్యోగులు, అధికారులు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరై విజయన్ ఈ ఉత్సవాలను ప్రారంభించారు. ముఖ్య అతిథిగా ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ హాజరై ఇస్రో ఉద్యోగులు మొదటి నుంచి చేస్తున్న కృషిని ప్రశంసించారు. కేరళకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, సీనియర్ శాస్త్రవేత్తలు ఈ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.





ఇస్రో స్టాఫ్ అసోసియేషన్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల దృశ్యం

# ధాన్యం కొనుగోలు కోసం రైతుల ధర్నా

## ఎక్కడ స్టోరేజ్ చేయాలో తెలియక ఆందోళన

## బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్

**కాకినాడ, నవంబరు 8, ప్రభాతవార్త బ్యూరో:** జిల్లాలో ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చెయ్యడం లేదని, రైతులు ఆందోళనలో ఉన్నారని, తెలుగు దేశం పార్టీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతూ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు టిడిపి అధికార ప్రతినిధి, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్‌విఎస్‌ఎన్ వర్మ ఆధ్వర్యంలో పలువురు రైతులు కాకినాడ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వర్మమాట్లాడారు. ఒక్క పిఠాపురం నియోజకవర్గం రైతాంగానికి సుమారు 40శాతం గత దాల్వా సీజన్‌కు సంబంధించి ధాన్యం నగదు ఇంకా ప్రభుత్వం నుండి రావాల్సి ఉందన్నారు. ఈ ఏడాది తొలకరి దిగుబడికి సంబంధించి జిల్లాలోని, నియోజకవర్గంలో ఇప్పటి వరకూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరచుకోలేదన్నారు. కోతలు ప్రారంభం అయ్యి సుమారుగా పది రోజులు గడుస్తున్నా ప్రభుత్వం ఒక్క బస్తా ధాన్యం కొన్న దాఖలాలు కనపడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో నియోజకవర్గం పరిధిలో ధాన్యం పెట్టుబడి నగదులు నేటికి రైతులకు చెల్లి ంచలేదన్నారు. ధాన్యం కొనుక్కునే విషయంలో ఆర్బీకే స్పందించడం లేదన్నారు.

రైస్ మిల్లర్స్‌కి రావాల్సిన 1800 కోట్లు ప్రభుత్వం ఇవ్వలేదని, ధాన్యం అసలు కొనుగోలు చెయ్యడం లేదన్నారు. ధాన్యం ఎక్కడ సో ్టరేజ్ చేసుకోవాలో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఇబ్బందులు అర్థం చేసుకుని కొనుగోలు చెయ్యాలని డిమాండ్ చేశారు. సత్వరమే స్పందించి గత ధాన్యం బకాయిలను, పెట్టుబడి నగదులు 6 పంటలకు సంబంధించి సుమారుగా 150 కోట్లు బకాయిలను తక్షణమే చెల్లించేలా మరియు తొలకరి పంటకు సంబంధించిన దిగుబడిని సత్వరమే కొనుగోలు చేసి రైతుల సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ని కోరారు.

కలెక్టర్ సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎస్‌విఎస్‌ఎన్ వర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు, టిడిపి నేతలు పాల్గొన్నారు.

# దక్షణ మధ్య రైల్వే పూర్తి స్థాయి జనరల్ మేనేజర్‌గా ఎకె జైన్

## కేంద్ర ప్రభుత్వ క్యాబినెట్ నియామకాల కమిటీ ఆమోదం



**గుంతకల్లు రైల్వే, నవంబరు 8, ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే ఇన్‌చార్జ్ జిఎంగా పనిచేస్తున్న ఎజిఎం అరుణ్‌కుమార్ జైన్‌కు పూర్తిస్థాయి జనరల్ మేనేజర్‌గా పదోన్నతి కల్పిస్తూ రైల్వే బోర్డు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆయన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టారు. గతంలో జిఎంగా పని చేసిన గజానన్ మాల్యా గత ఏడాది డిసెంబర్ 31న పదవి విరమణ గావించిన విషయం విధితమే. దీంతో ఈ ఏడాది జనవరి నుంచి మార్చి వరకు మూడు మాసాలకుగాను నైరుతతి రైల్వే జిఎం సంజీవ్ కిశోర్ దక్షిణ మధ్య రైల్వేకు ఇన్‌చార్జ్ జిఎంగా నియమించారు. ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు ఎజిఎంగా పనిచేస్తున్న జైన్ ఇన్‌చార్జ్ జిఎంగా విధులు నిర్వర్తించారు. అరుణ్‌కుమార్ జైన్ దక్షిణ మధ్య రైల్వే జోన్ పూర్తి స్థాయి జనరల్ మేనేజర్‌గా పదోన్నతి కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వ క్యాబినెట్ నియామకాల కమిటీ చేసిన సిఫార్సుల మేరకు రైల్వే బోర్డు ఆదేశాల మేరకు జారీ చేసింది.

**కొత్త జనరనల్ మేనేజర్ నేపథ్యం..**

అరుణ్‌కుమార్ జైన్ గోరఖ్‌పూర్ ఎలక్ట్రానిక్ ఇంజినీరింగ్ నుంచి బ్యాచిలర్ డిగ్రీని, ఖరగ్‌పూర్ ఐఐటి నుంచి కంప్యూటర్ ఇంజినీరింగ్‌లో పిజి పూర్తి చేశారు. 1986వ బ్యాచ్‌లో భారతీయ రైల్వే సిగ్నల్ విభాగం ఎఎస్‌టిఇ అధికారిగా సర్వీసు ప్రారంభించిన ఆయన తన మూడున్నర దశాబ్దాల సర్వీసులో నార్దన్, సెంట్రల్, లక్నోలోని రిసెర్చ్ డిజైన్‌స్టాండర్డ్ సంస్థతో పాటు రైల్ టెల్ కార్పోరేషన్‌లలో వివిధ హోదాల్లో పనిచేశారు. దక్షిణ మధ్యరైల్వే జోన్ పరిధిలో ఇన్‌చార్జ్ జిఎంగా, అదనపు జనరల్ మేనేజర్‌గా, హైదరాబాద్ డిఆర్‌ఎంగా పనిచేస్తున్న సమయంలో ప్రయాణికుల మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించి కీలక పాత్ర పోషించారు. ఈ సమయంలోనే హైదరాబాద్ డివిజన్ భద్రత, రక్షణ, పరివర్తన విభాగాలలో ప్రతిభా పురస్కారాలను సాధించింది. ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వే ఇన్‌చార్జ్ జిఎంగా నపిచేస్తున్న సమయంలో సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో సికింద్రాబాద్-ఖాజీపేట-బల్హార్షా, విజయవాడ డివిజన్ పరిధిలో ఖాజీ పేట-కొండపల్లి-గూడూరు విజయవాడ డివిజన్ పరిధిలో గుంతకల్లు డివిజన్ పరిధిలోని రేణిగుంట-గుంతకల్లు-వాడి సెక్షన్‌లతో సహా రైల్వే జోన్ పరిధిలో మొత్తం హైడెన్సిటీ మార్గంలో రైళ్ల వేగన్ని గరిష్టంగా 130 కిలోమీటర్ల వేగంతో రైళ్లను నడిపించే విషయంలో రైల్వే జోన్ గణనీయంగా వృద్ధిని సాధించింది. స్వర్ణచతుర్భుజి, అత్యధిక ట్రాఫిక్ సాంద్రతగల మార్గాలలో గరిష్ట వేగాన్ని సాధించింది. వీటితోపాటు ప్రస్తుతం జోన్ పరిధిలో నూతన రైలు మార్గాలు, డబ్లింగ్ రైలు మార్గాలు, విద్యుదీకరణ, వంటి భారీ ప్రాజెక్టు పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి.

# జెసి ప్రభాకర్‌రెడ్డి కలెక్టర్‌కి క్షమాపణ చెప్పాలి

## ఎమ్మెల్సీ శివరామిరెడ్డి డిమాండ్

**అనంతపురం, నవంబరు 8 ప్రభాతవార్త బ్యూరో:** తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి జిల్లాకలెక్టర్ నాగలక్ష్మిపట్ల ప్రవర్తించినతీరు.. మాట్లాడిన మాటలు చాలా క్షమించరానివని ఆయన తీరు అత్యంత గర్హనీయమని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి పత్రికా ముఖంగా వెల్లడించారు. జిల్లా కలెక్టర్ పట్ల జెసి ప్రవర్తించిన తీరు చాలా దుర్మార్గమని దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జెసి ప్రభాకర్‌రెడ్డి తన మాటలను వెంటనే వెనక్కి తీసుకుని కలెక్టర్‌కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే క్షమాపణ చెప్పి తన గౌరవాన్ని కాపాడుకోవాలని జెసిపికిసూచించారు. జిల్లా అధికారులు తమ శక్తి వంచన లేకుండా రాజకీయాలను అతీతంగా పార్టీలకు అతీతంగా పనిచేస్తున్నారని అలాంటి వారిపట్ల కృతజ్ఞత చూపకపోయినా పర్వాలేదు అని అనుచితంగా ప్రవర్తించడం దుర్మార్గమని వెల్లడించారు. సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. అయితే అక్కడ కూడా వాటికి పరిష్కారం రకపోతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. అంతేకానీ అధికారులను బెదిరించి వారి పట్ల అనుచితంగా ప్రవర్తించి వారిని తమ చెప్పుచేతుల్లో పెట్టుకోవాలన్న ఆలోచన దుర్మార్గం అన్నారు. జిల్లా కలెక్టర్‌గా నాగలక్ష్మి చాలా మంచి పేరు తెచ్చుకున్నారని విధి నిర్వహణలో నిస్వార్థంగా ప్రజలకు మంచి సేవలు అందించి ప్రజల మన్ననలను పొందారన్నారు.

వార్త

మాటల్ని తూటాలుగా చేసుకొని సాగించేదే పోరాటం.

–జాన్ లాసెటర్

–రెమాండ్ మోలే

# మత్తు ముప్పులో యువతరం!


మాదకద్రవ్యాల వ్యసనం వినాశనానికి దారితీస్తుందని, దాన్ని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఎంతో కాలంగా పాలకులు పదేపదే చెప్తున్నా అంతకురెట్టింపుస్థాయి లో యేడాదియేడాదికి విస్తరిస్తుండడం ఆందోళన కలిగించే అంశం. ముఖ్యంగా ఈ వ్యసనం ఇరవైఏళ్లలోపు పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. మరొకవైపు నేరాల సంఖ్య అదుపులేకుండా పెరిగిపోతున్నది. మాదకద్రవ్యాలమత్తులో వారు ఏం చేస్తున్నారో వారికే తెలియని పరిస్థితుల్లో చేయరాని, చేయకూడని పనులకు పాల్పడుతూ అవి కప్పిపుచ్చుకునేందుకు హత్యలు చేయడానికి కూడా వెను కాడడం లేదు. అక్కడా ఇక్కడా అని కాదు అనేక దేశాలతో పాటు భారతదేశంలో ఈ మహమ్మారి విజృంభించిపోతున్నది. ఇటు తెలంగాణ లోనూ, అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ మారుమూల అటవీ ప్రాంతాల్లో మాదకద్రవ్యాల ముఠాలు ప్రమాదకరంగా విస్తరిస్తున్నాయి. మెక్సికోలోని మాదక ద్రవ్యాల అక్రమ రవాణా వ్యాపారం విలువ ఇప్పుడు ఇరవైవేల కోట్ల డాలర్లకుపైగా చేరి ఉంటుందని అనధికార అంచనా. ఇది యేడాది యేడాదికి పెరిగిపోతున్నది. అఫ్ఘ నిస్థాన్, ఇతర గల్ఫ్‌దేశాల్లోనూ పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. అన్నింటికంటే ముఖ్యంగా భారత్‌లో ముక్కుపచ్చ లారని చిన్నారులను కూడా మాదక మహమ్మారి వదిలి పెట్టడం లేదు. గతంలో విజయవాడ పరిసర ప్రాంతాల్లో కొన్ని పాఠశాలల్లో విద్యార్థులు మత్తుమందులు వినియోగిస్తున్నట్లు వెలుగుచూసింది. మాదకద్రవ్యాలను ఉచితంగా అందిస్తూ చిన్నారులను ఒకవ్యూహం ప్రకారం ఈ రొంపిలోకి దించుతున్నారు. వాటికి బానిసలుగా చేసి ఆ తర్వాత రవాణా, సరఫరాలకు ఉపయోగించుకుంటున్నారు. తాజాగా హైదరాబాద్‌లో గంజాయి నుంచి తీసిన హష్‌ఆయిల్‌తో చాక్లెట్లు తయారు చేసి ఆన్‌లైన్‌లో విక్రయిస్తున్న యువకుడిని హైదరాబాద్ నార్కోటిక్ పోలీసులు పట్టుకున్నారు. నార్సింగ్‌కు చెందిన ఈ ఇరవైరెండేళ్ల యువకుడు ఇంట్లోనే వీటిని తయారు చేస్తున్నాడు. ఆయన ఎంతకాలం నుంచి తయారుచేస్తున్నాడో, ఎవరెవరికి సరఫరా చేస్తున్నాడో స్పష్టంగా తెలియకపోయినా గత శనివారం పోలీసులు అరెస్టు చేసే సమయంలో దాదాపు ఐదులక్షల రూపాయల విలువ చేసే డ్రగ్ చాక్లెట్లు నలభైగ్రాముల హష్ ఆయిల్ స్వాధీనం చేసుకున్నట్లు నగర పోలీసు కమిషనర్ వెల్లడించారు. ఆ యువకుడు యూనివర్సిటీఆఫ్ ఫీనిక్స్‌లో ఆన్‌లైన్‌లో బిజినెస్ మేనేజ్‌మెంట్ కోర్సు చేస్తున్నాడు. గంజాయి హష్‌ఆయిల్‌కు బానిసగామారి ఈ–సిగరెట్‌లు, డ్రగ్ బ్రౌనీలు విక్రయించడం ప్రారంభించి అంతగా లాభసాటి గా లేకపోవడంతో విశాఖపట్టణం చింతపల్లి అడవుల నుంచి హష్ ఆయిల్ తెప్పించుకొని డ్రగ్ చాక్లెట్ల తయారీకి శ్రీకారం చుట్టాడు. అతని ఖాతాదారులంతా యువకులేనని అందులో యాభైశాతం అమ్మాయిలున్నారని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. చాలావరకు ప్రముఖ కుటుంబాలకు చెందిన వారేకావడంతో తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి రహస్యంగా ఉంచినట్టు పోలీసులు వెల్లడించారు. తల్లిదండ్రులు కూడా అప్రమత్తంగా ఉండాలని అభ్యర్థించారు. ఇక హైదరాబాద్, గోవా నుంచి మాదకద్రవ్యాలు సరఫరా చేస్తున్న కీలకమైన ముఠాలోని ప్రధాన వ్యక్తి అడ్విన్ న్యూన్స్‌ను పోలీసులు శనివారం అరెస్టు చేశారు. చాలాకాలంగా పోలీసులకు దొరకకుండా తిరుగుతున్న అడ్విన్‌న్యూన్స్‌ను ఒక వ్యూహంప్రకారం వలపన్ని ప్రత్యేక బృందాలతో అతి కష్టంగా పట్టుకోగలిగారు. గోవాలోని రెస్టారెంట్‌లో పనిచేస్తున్న ఈయన అక్కడికి వచ్చే విదేశీ సందర్శకులతో సంబంధాలు పెట్టుకొని మాదకద్రవ్యాల వ్యాపారానికి తెరలేపారు. దేశవ్యాప్తంగా నెట్‌వర్క్‌నుసృష్టించుకున్నాడు. ఈ వ్యాపారంలో వందల కోట్ల రూపాయల ఆస్తులను సంపాదించుకోగలిగారు. ఇతని ఖాతాదారుల్లో యాభై, అరవైవేల మందికిపైగా ఉన్నట్లు పోలీసులదర్యాప్తులో వెల్లడయింది. తెలుగురాష్ట్రాల్లో వెయ్యి, పన్నెండు వందల వరకు ఉన్నారు. మనదేశంలోనే ఇలాంటి వారెందరో ఉన్నారు. నిరాటంకంగా వ్యాపారంకొనసాగిస్తున్నారు. డ్రగ్స్ రాకెట్‌లో సామాన్యులు, సంపన్నులు విద్యార్థులు, ఉద్యోగులు అనే బేధం లేకుండా పబ్‌లు, బార్ అండ్ రెస్టారెంట్‌లే కాకుండా అపార్ట్‌మెంట్లు, విద్యాసంస్థలు, కొన్ని ఐటి కంపెనీలు కూడా మత్తు క్రయవిక్రయాలకు అనుకూలంగా మలుచుకునేందుకు నిరంతరం ప్రయత్నం జరుగుతూనే ఉంది. ఇక కొందరు నైజీరియన్‌లు నేరాలు చేసేందుకే భారత్‌కు వస్తున్నట్లు గతంలో హోంశాఖ వెల్లడించింది. మొత్తం మీద మత్తువినియోగం భారత్‌లో ఊహించని విధంగా పెరిగిపోతున్నది. పదేళ్లక్రితం హెరాయిన్ వినియోగం దాదాపు ఇరవై టన్నులుకాగా ఇప్పుడది పది, ఇరవై రెట్లకు పెరిగి ఉండవచ్చునని అంచనా. ఈ మత్తు పదార్థాల వల్ల మెదడు, గుండె, జీర్ణాశయం, కాలేయం వంటి శరీరభాగాలపై తీవ్రప్రభావం చూపడంతో వ్యాధిగ్రస్తులు అవుతున్నారు. అన్నింటికంటే మించి నల్లమందుతో ఆరోగ్యాన్ని సర్వనాశనం చేసుకుంటున్న యువత ఐదుదేశాల్లో భారీగా ఉన్నట్లు బయట పడింది. ఆ జాబితాలో భారత్ కూడా ఉండటంగమనార్హం. కోట్లాది రూపాయలు విలువైన మాదకద్రవ్యాలు పట్టుబడుతున్నా, పెద్ద ఎత్తున అరెస్టు చేస్తున్నా ఈ వ్యాపారం మాత్రం ఆగడం లేదు. ఏదిఏమైనా యువత భవిష్యతును తీవ్రంగా దెబ్బతీస్తున్న ఈ మాదకద్రవ్యాల సవాల్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన తరుణమిది. మాటలతో కాకుండా ఆచరణలో చూపి నిర్మూలించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇది ప్రభుత్వంపైనే పూర్తి బాధ్యత వదిలిపెట్టకుండా స్వచ్ఛందసంస్థలు, పౌరులు అందరూ కలిసికట్టుగా త్రికరణశుద్ధిగామాదకద్రవ్యాల నిర్మూలన యజ్ఞంలో పాల్గొంటే తప్ప ఈ ముప్పు తప్పే అవకాశం లేదు.

మాటల ద్వారా నీ శత్రువుని మిత్రునిగా మార్చుకోలేకపోవచ్చు. కానీ మిత్రుడిని శత్రువుగా మార్చుకోవచ్చు.



బెంజమిన్ ఫ్రాంక్లిన్

వ్యర్థమైన మాటలు వేలాదిగా చెప్పడం కన్నా శాంతిని, కాంతిని ప్రసాదించే ప్రయోజనకరమైన మాట ఒక్కటి చాలు.



గౌతమ బుద్ధుడు

## ప్రజావాక్కు



### రోడ్డు పక్కన బావులతో ప్రమాదాలు

రాష్ట్రవ్యాప్తంగా వివిధజిల్లాల్లో రహదారుల వెంబడి ఉన్నటువంటి బావులు ప్రమాదాలకు నిలయాలుగా మారుతున్నాయి. ప్రతిరోజు ఏదో ఒక ప్రాంతంలో ప్రమాదాలు జరిగి బావిలో పడి మృత్యువాతపడుతున్న సంఘటనలు కోకొల్లలు. తాజాగా మహబూబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రం దగ్గర ఒక కారు అదుపు తప్పి పక్కనే ఉన్న బావిలో పడి నలుగురు మరణించిన ఘటన అందరినీ కలచివేసింది. ప్రధాన రహదారుల వెంట ఉన్నటువంటి బావుల వద్ద ఎలాంటి హెచ్చరిక బోర్డులు లేకపోవడం వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ముఖ్యంగా మూలమలుపు వద్దచెట్లు పెరిగి బావులు కనిపించకుండాపోవడంతో వాహనదారులు ఇబ్బందిపడుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు పక్కన గల బావుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి.

*-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా*

### సరిపడా బస్సులు తిప్పాలి

రాష్ట్రంలో హైదరాబాద్ మహానగరంలో విద్యార్థులకు, ప్రజలకు సామాన్యులకు సరిపడా బస్సులులేక ఇబ్బంది పడుతున్నారు. విద్యార్థులు ఆర్టీసీబస్సుల్లో ప్రమాదకరంగా ఫుడ్‌బోర్డు ప్రయాణం చేస్తున్నారు. పల్లెల్లో, హైదరాబాద్‌లో ఈ పరిస్థితి దారుణంగా ఉంది. 60సీట్ల సామర్థ్యం గల బస్సులో ముందు నుంచి వెనక్కి వరకూ దాదాపు100 మందిని కుక్కుతున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే తల్లిదండ్రులకు తీరని శోకం తప్పదు. ప్రభుత్వం, ఆర్టీసీకి చెడ్డపేరు వస్తుంది. ఇవి దృష్టిలో ఉంచుకొని హైదరాబాద్ సహా రాష్ట్రంలోని మారుమూల పల్లెలకు సరిపడ బస్సులు తిప్పాలి. లేదా కనీసం ఉదయం 6–10, సాయంత్రం 4–8 మధ్యలోనైనా ఎక్కువ బస్సులు నడపాలి.

*-తలారి గణేష్, వెల్లంకి యాదాద్రి జిల్లా*

### ప్రకృతి సంపద దోపిడీ!

ప్రకృతి సహజ సిద్ధంగా ఏర్పడిన గుట్టలు, కొండలపై అక్రమార్కుల కన్నుపడింది. దీంతో పచ్చటి చెట్లలతో ఆహ్లాదకరంగా కనిపించాల్సిన గుట్టలు, కొండలు స్వరూపాన్ని కోల్పోవడమే కాక వాటి ఉనికే ప్రశ్నార్థకమైంది. ఎర్రమట్టి, తెల్లరాయిని వివిధ పనుల నిమిత్తం తరలిస్తున్నారు. అభివృద్ధి పనుల పేరు చెప్పి అనుమతికిమించి మట్టినితరలిస్తూ కొందరు లక్షల రూపాయలు వెనకేసుకుంటున్నారు. మట్టిని రవాణాకురెవెన్యూశాఖ అనుమతి పొంది మైనింగ్ శాఖకు ముందుగా రాయల్టీ చెల్లించి అనుమతులు తీసుకోవాలి. ఆ తర్వాతనే మట్టితవ్వకాలు ప్రారంభించి చెల్లించిన రాయల్టీకి తగ్గట్టుగానే తరలింపు జరగాలి.

*-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా*

### మునుగోడు మన గోడు కాదులే!

మునుగోడు ఎన్నికల ఫలితం ఆ మాటకొస్తే దేశవ్యాప్తంగా ఆరు రాష్ట్రాల్లో జరిగిన ఏడు ఉప ఎన్నికల ఫలితాల గురించి అట్టే ఆలోచించడానికి ఏమీ లేదు. ఎవరి స్థానాల్లో వారున్నారు. ఎవరూ పెద్దగా లాభపడింది లేదు. నష్టపోయిందీ లేదు. చివరకు కాంగ్రెస్ కూడా ఈ ఫలితాల పట్ల బాధపడిపోనక్కర్లేదు. అంటే పరిమాణంలోను, ప్రమాణంలోనూ అంత ప్రాధాన్యత ఉన్న ఎన్నికలు కాదు. ఏడు స్థానాల్లో నాలుగు స్థానాలు బిజెపి గెలుచుకుంది. అందులో మూడు గతంలో తాను ప్రాతినిధ్యం వహించినవే. నిలుపుకుంది. ఇంకో రెండు స్థానాల ఎన్నికలు బిజెపిలోకి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేరగా వచ్చినవి. అందులో ఒకటి వచ్చింది ఒకటి పోయింది. అందరి దృష్టి తెలంగాణలో మునుగోడుపై ఉండింది. ఎందుకంటే అక్కడి అధికార పార్టీ తెరాస బిజెపి వ్యతిరేకపార్టీగా జాతీయ స్థాయిలో రూపుదిద్దకోనుంది. పైగాఅక్కడి శాసనసభ ఎన్నికలు ఏడాదికే రానున్నాయి. ఇలాంటి పరిస్థితిలో అది గెలవడం చాలా అవసరం.

*- డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం*

### సుప్రీంకోర్టు వ్యాఖ్యలు కనువిప్పు కావాలి!

గత మూడున్నర సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం వివాదాస్పద, ప్రజావ్యతిరేక, చట్ట వ్యతిరేక నిర్ణయాలు చేయడం, కోర్టులు ఆయా నిర్ణయాలను కొట్టివేయడమే కాకుండా ప్రభుత్వ ఉద్దేశ్యాలను తప్పుపడుతున్నారు. తాజాగా మాజీ మంత్రి నారాయణ ముందస్తు బెయిల్ కొట్టివేయాలని సుప్రీంకోర్టుకు వెళితే సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పుబట్టడం ప్రభుత్వానికి కనువిప్పుకావాలి. పాలన అంతాకోర్టుల చుట్టూ తిరుగుతూ, అయిదు కోట్ల మందిని కోర్టుల చుట్టూ తిప్పడం పాలకులకు సిగ్గుచేటు. గతంలో ఎప్పుడూఇంతటి అధ్వానపు పాలన చూడలేదు. ప్రజలపైమోయలేని పన్నులభారంమోపుతూ, ఆ డబ్బంతా కోర్టు ఖర్చులకు వినియోగించడాన్ని ఎవరూ హర్షించరు.

*-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా*

### పాలకులు సిగ్గుపడాలి!

అధికార పార్టీకి చెందిన ఓ నేత జన్మదిన వేడుకల్లో మహిళల అర్ధనగ్న ప్రదర్శన, రికార్డింగ్ డ్యాన్సులు చేయడం, అందులో ఓఎస్సై పాల్గొని చిందులు వేయడం రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ పతనాన్ని సూచిస్తున్నది. పాలకులు ఎప్పుడైతే పోలీసు వ్యవస్థను తమ రాజకీయ అవసరాలకు వాడుకోవడం మొదలెట్టారో అప్పుడే పోలీసుల్లో క్రమశిక్షణ లేకుండాపోయింది. ఇలా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నవారు కోర్టుల చివాట్లు తినడం, సస్పెండ్ కావడం ఇందుకు పాలకులు సిగ్గుపడాలి.

*-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం*

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# హిమగిరులలో కమలమా! హస్తమా?

**బిజెపి గత అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన వాగ్దానాలు అమలులో విఫలమైనందున మార్పును కోరు తున్న హిమాచల్‌ప్రదేశ్ ప్రజలు ఈసారి కాంగ్రెస్‌నే అధికారంలోకి తెస్తారని కాంగేయుల ధీమా. రాహుల్ గాంధీ భారత్‌జోడో పాద యాత్ర విరామంరోజున హిమాచల్‌లో ప్రచారం చేస్తారంటున్నారు. అయితే ఇటీవల వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఏడు ఉపఎన్నికల్లో 4 స్థానాలను బిజెపి గెలుచుకున్నందున రెండింజన్ల వృద్ధికి హిమాచల్ ప్రజలు ఓటేస్తారని కమలనాథుల విశ్వాసం.**



పతకమూరు దామోదర్ ప్రసాద్

భారత్‌కు శిరస్సు వంటి హిమగిరులలో ఈశాన్యాన వున్న12 పర్వతమయ జిల్లాలతో కూడిన హిమాచల్‌ప్రదేశ్ 14వ శాసనసభకు నవంబర్ 12న జరుగనున్న ఎన్నికలలో అధికార బిజెపి, కాంగ్రెస్, కేజ్రీవాల్ ఆమ్‌ఆద్మీ పార్టీ తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నాయి. వరుసగా రెండోసారి అధికారంలోకి రావడానికి బిజెపి చెమటోడుస్తుండగా, ఈసారి ఎలాగైనా అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ గట్టిప్రయత్నమే చేస్తోంది. ఆమ్ ఆద్మీపార్టీ కూడా రంగంలోఉన్నా పోటీ ప్రధానంగా కమలం–హస్తం పార్టీల మధ్యే నువ్వా, నేనా అనేరీతిలో సాగుతోంది. బిజెపి తరపున ప్రధాని శ్రీ నరేంద్రమోడీ, ఆపార్టీ జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా ప్రభృతులు విస్తృతంగా ప్రచారం సాగిస్తూ రెండోసారి కూడా కమలం పార్టీనిగెలిపిస్తే డబుల్ ఇంజన్ (కేంద్రం–రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వాలు) సర్కార్ హిమా చల్‌ప్రదేశ్ రాష్ట్రాన్ని మరింత సంపదవంతంగా అభివృద్ధి చేస్తుం దని ఓటర్లకు పిలుపు ఇచ్చారు. కాంగ్రెస్ తరపున ఛత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రి భూపేష్‌బాగేల్, రాజస్థాన్ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్ ప్రభృతులు విస్తృతంగా ప్రచారం సాగిస్తూ ఈసారి హిమా చల్‌లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని, ప్రజల గోడు పట్టించుకోని కమలంపార్టీని గెలిపిస్తే వట్టిమాటలు తప్పితే అభి వృద్ధి శూన్యమని ఓటర్లకు గుర్తు చేస్తున్నారు. హిమాచల్‌ప్రదేశ్‌లో ఐదేళ్ల అధికారంలో ఉన్న పార్టీ రెండోసారి గెలవకపోవడం ఆనవాయితీగా ఉంది. అందువల్లనే ఈసారి అధికారం తమదేనని కాంగ్రెస్ ధీమాగా ఉంది. అయితే బిజెపి కాంగ్రెస్‌లను గ్రూపు తగాదాలు పీడిస్తున్నాయి. సిమ్లా (పట్టణ) నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కేబినెట్ మంత్రి సురేష్ భరద్వాజ్ సహా 11 మంది ప్రస్తుత ఎమ్మెల్యేలకు టిక్కెట్లు నిరాకరించడం ద్వారా ప్రభుత్వం పట్ల గల ప్రజ్యాతిరేకతను తగ్గించడానికి కమలనాథులు ప్రయత్నిస్తున్నారు. హిమాచల్‌ప్రదేశ్‌లో కాకలుతీరిన కాంగ్రెస్ యోధుడు, మాజీముఖ్యమంత్రి వీరభద్రసింగ్ లేకపోవడం ఆ పార్టీకి వెలితిగా ఉన్నా ఆయన సతీమణి శ్రీమతి ప్రతిభాసింగ్ అన్నీతానై ప్రచారం సాగిస్తుండటం కలిసివస్తుందంటున్నారు. బిజెపి రెండోసారి అధికా రంలోకి వస్తే హిమాచల్‌లో ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేస్తా మని, యువతకు ఉద్యోగ, ఉపాధికల్పనకు, ఐదువైద్యకళాశాలలతో పాటు మహిళా సంక్షేమానికి ప్రాధాన్యమిస్తామని, 33శాతం రిజ ర్వేషన్లు ఇస్తామని కమలం పార్టీ అధినేత జెపినడ్డా ఎన్నికల ప్రణాళికలో ప్రజలకు హామీ ఇచ్చారు. చిన్న రైతులకు యేటా రూ.3వేలు సహాయంగా ఇస్తామని, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఇచ్చే రూ. 6వేలకు ఇది అదనమని, ఆపిల్‌రైతులపై 12 శాతంకంటే జిఎస్టీ ఎక్కువగా లేకుండా చర్యలు చేపడతామని, మూడు ఉచిత సిలెండర్లు, దశల వారీగా ఎనిమిది లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, అందుకోసం రూ.900 కోట్లతో అంకుర





నిధిని ఏర్పాటు చేస్తామని, ప్రతి నియోజకవర్గంలో సంచార్ వైద్యశాలలను రెట్టింపు చేస్తామని, 6 నుండి 12 తరగతి వరకు చదివే బాలికలకు ఉచిత సైకిళ్లు, కళాశాల విద్యార్థినులకు ఉచిత మోపెడ్ వాహనాలు, ఉచిత వైద్యం అందిస్తామని, ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలలో అసమానతలు తొలగిస్తామని బిజెపి తనఎన్నికల హామీల పత్రంలో వాగ్దానం చేసింది. కాగా కాంగ్రెస్‌పార్టీ సైతం లక్షన్నర ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని, రూ.680 కోట్ల అంకుర నిధిఏర్పాటు చేసి ఒక్కోనియోజకవర్గంలో ఉపాధికల్పన పథకాలకు రూ.10 కోట్లు ఇస్తామని, సంచార క్లినిక్‌లు పెంచి ఆరోగ్యచికిత్సలు మెరుగుపరుస్తామని, ఆంగ్ల మాధ్యమం పాఠశాలలు ప్రారంభిస్తామని, ఒక్కో రైతు కుటుంబం నుండి పదిలీటర్ల పాలు కొంటామని, ఆపిల్‌కు గిట్టుబాటు ధర, ఇతర పంట లకు కనీస మద్దతు ధర కల్పిస్తామని, 300యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని, మహిళలకు నెలకు రూ.1500 అలవెన్స్ అందిస్తామని, ప్రభుత్వ ఉద్యోగులకు రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ వలె పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని కాంగ్రెస్ వాగ్దానం చేసి జనాన్ని ఆకర్షిస్తోంది. హిమాచల్ ప్రదేశ్ 68 శాసనసభ స్థానాలకుగాను ప్రస్తుత సభలో పాలక బిజెపి 43 స్థానాలలో శ్రీజైరామ్ ఠాకూర్ ముఖ్యమంత్రిగా పాలన సాగిస్తుండగా కాంగ్రెస్‌కి 22 స్థానాలున్నాయి. సిపిఐకి శ్యామ్‌సింగ్ చౌహాన్, సిపిఎంకు రాకేష్ సింఘాల్, ఆమ్ ఆద్మీపార్టీకి సుర్జిత్‌సింగ్ ఠాకూర్ శాసన సభలో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ ఎన్నికల్లో మొత్తం 413 మంది పోటీలో ఉన్నారు. వీరిలో ముగ్గురు బిజెపి తిరుగుబాటు అభ్యర్థులూ ఉన్నారు. ఆమ్‌ఆద్మీ అన్నిస్థానాలకు సిపిఎం 11, సిపిఐ1, బిజెపి 53 స్థానాలకు పోటీ చేస్తున్నాయి. హిమాచల్ ప్రదేశ్ సామాజిక స్వరూపాన్ని చూస్తే జనాభాలో 33శాతం రాజపుత్రులు (ఠాకుర్లు) 27శాతం ఎస్‌సిలు, బిసిలు 14శాతం, బ్రాహ్మణులు 18 శాతం, ఎస్టీలు ఆరుశాతం ఉన్నారు. తలసరి ఆదాయం రూ. 2,12,262, నిరుద్యోగిత 5.2 శాతం, జిడిపిలో సేద్యంద్వారా 14శాతం, పరిశ్రమల ద్వారా 40 శాతం, సేవా రంగంద్వారా లభిస్తోంది. హిమాచల్ పండ్లతోటలు, ఆపిల్ ఎగుమ తుల ద్వారా యేటా మూడు బిలియన్ల ఆదాయం లభిస్తోంది. ఎన్నో సుందరప్రదేశాలు, యాత్రస్థలాలున్నా మౌలిక వసతులలేమి, తగిన రవాణా, అవిద్య, కమ్యూనికేషన్ సౌకర్యాలు, లేకపోవడం పెట్టుబడులు, నిపుణులైన కార్మికులకొరత అభివృద్ధికి అవరోధాలు. ఆమ్ ఆద్మీపార్టీరంగంలో ఉన్నా పోటీ బిజెపి కాంగ్రెస్ మధ్యేనని, 46శాతం ఓట్లు, 41 సీట్లు, కాంగ్రెస్ 42 శాతం ఓట్లు 25 సీట్లు సాధిస్తామని ఎన్నికల సర్వేలు చెబుతున్నాయి. అయితే నాలుగు శాతం ఓట్ల అంచనాలున్నందున ప్రభుత్వ వ్యతిరేకత కాంగ్రెస్‌కు కలిసొస్తుందని హస్తంనేతల ఆశ. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీప్రభృతులు ప్రచారంతో కాంగ్రెస్ విజయా వకాశాలు మెరుగవుతాయంటున్నారు. బిజెపి గత అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన వాగ్దానాలు అమలులో విఫలమైనందునమార్పును కోరు తున్న హిమాచల్‌ప్రదేశ్ ప్రజలు ఈసారి కాంగ్రెస్‌నే అధికారంలోకి తెస్తారని కాంగేయుల ధీమా. రాహుల్ గాంధీ భారత్‌జోడో పాద యాత్ర విరామంరోజున హిమాచల్‌లో ప్రచారం చేస్తారంటున్నారు. అయితే ఇటీవల వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఏడు ఉపఎన్నికల్లో 4 స్థానాలను బిజెపి గెలుచుకున్నందున రెండింజన్ల వృద్ధికి హిమాచల్ ప్రజలు ఓటేస్తారని కమలనాథుల విశ్వాసం. ●

(రచయిత: సీనియర్ జర్నలిస్టు)

# ప్రమాణాల పాటింపుపై ప్రభుత్వాలు దృష్టి సారించాలి



రామకిష్టయ్యసంగన భట్ల

వస్తువులన్నింటికీ నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలని నిబంధనలు ఉన్నా, సర్వం నాసిరకం అవుతున్న నేటి పరిస్థితుల్లో ప్రభుత్వాలు ప్రతి వస్తువు నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. ప్రపంచం లేదా అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాల దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబర్ 9న నిర్వహించబడుతుంది. నవంబర్ 9, 1989న ప్రపంచంలో మొదటిసారిగా ఈ దినం జరుపుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అంతర్జాతీయ ప్రమాణ సంస్థలు తమతమ దేశాలలో ప్రమాణాలను నిర్ణయించిన సందర్భంగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. అమెరికన్ సొసైటీ ఆఫ్ మెకానికల్ ఇంజినీర్స్ (ఏఎస్‌ఎంఈ), ఇంటర్నేషనల్ ఎలక్ట్రోటెక్నికల్ కమిషన్ (ఐఈసీ), ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ (ఐఎస్ఓ), ఇంటర్నేషనల్ టెలికమ్యూనికేషన్ యూనియన్ (ఐటీయు), ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ ఇంజినీర్స్ (ఐఈఈఈ), ఇంటర్నెట్ ఇంజినీరింగ్ టాస్క్‌ఫోర్స్ (ఐఈటిఎఫ్) వంటి ప్రమాణాల అభివృద్ధి సంస్థలలో వినియోగదారులు, నియంత్రకాలు, పరిశ్రమలలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు నాణ్యతా ప్రామాణీకరణ ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం ఈ దిన ఉద్దేశ్యం. వేలాదిమంది నిపుణుల కృషిని గుర్తు చేస్తూ జరుపుకుంటారు. 1946, అక్టోబరు 14న లండన్‌లో జరిగిన సమావేశంలో 25 దేశాల ప్రతినిధులు పాల్గొని వినియోగదారులకు ప్రామాణికమైన, నాణ్యమైన వస్తు ఉత్పత్తులను అందిచేందుకు అంతర్జాతీయ ప్రమాణిక సంస్థను ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించారు. ఒక సంవత్సరం






తరువాత అంతర్జాతీయ ప్రమాణిక సంస్థ ఏర్పాటైంది. ప్రస్తుతం ఈ సంస్థలో 125 సభ్యదేశాలు ఉన్నాయి. ప్రామాణీకరణ ప్రాముఖ్యత గురించి పరిశ్రమలు, వినియోగదారులలో అవగాహన పెంచే కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలలోని జాతీయ సంస్థలు వేర్వేరు రోజుల్లో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాయి. 2014లో యునైటెడ్ స్టేట్స్ 2014, అక్టోబరు 23న ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని నిర్వహించింది. కెనడా దేశపు జాతీయ అక్రెడిటేషన్ బాడీ అయిన స్టాండర్స్ కౌన్సిల్‌ఆఫ్ కెనడా (ఎస్.సి.సి) అంతర్జాతీయ సంస్థలతో కలిసి ప్రపంచప్రమాణాల దినోత్సవాన్ని జరుపుకుంటుంది. 2012లో స్టాండర్స్ కౌన్సిల్ ఆఫ్ కెనడా అక్టోబరు 12 శుక్రవారం రోజున ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని జరుపుకుంది. 1947లో భారతదేశంలో బ్యూరోఆఫ్ ఇండియన్‌స్టాండర్స్ చట్టాన్ని ఆమోదించి బ్యూరోను ఒక శాసనబద్ధమైనా సంస్థగా మార్చారు. అప్పటి నుంచే ఐ.ఎస్.ఐ ముద్ర ప్రకటితమైంది. ఈ ముద్రగల వస్తువులు నాణ్యతకలిగినది. 1947లో భారతీయ ప్రమాణాల సంస్థ మొదటి రెండువిభాగాలను ఏర్పాటు చేసింది. ఒకటి బట్టలకు, రెండవది ఇంజినీరింగ్‌కు సంబంధించినది. ఈ సంస్థ నిర్ణయించిన తొలిప్రమాణం ఏమిటోతెలుసా, మనజాతీయ పతాకంఎంత పొడవు, వెడల్పు ఉండాలన్నది ఈ సంస్థ నిర్ణయించింది. 1951లో ఆనాటి ప్రధాన మంత్రి జవ హర్‌లాల్ నెహ్రూ సంస్థ కార్యాలయంలో స్వీకరించారు. అంతేకాదు మెట్రిక్ విధానాన్ని దేశంలో1955లో ప్రవేశపెట్టారు. తర్వాత తూనికలు, కొలతల పరిమాణాన్ని చట్టాన్ని ఆమోదించింది. కాలక్రమంలో టెలికమ్యూనికేషన్స్ టీకాలు, నూనెగింజలు, తాగునీరు, పాడి పరిశ్రమ వంటివి కూడా ఈ సంస్థ పరిధిలోకి చేర్చారు. ఐఎస్ఐ మార్కుసంస్థ అనుమతిలేనిదే ఎవరూ వాడకూడదు. అన్ని సాంకేతిక పరీక్షలు, తినిఖీలు నిర్వహించిన దరిమిలా ఒక సంవత్సరానికి ఐఎస్ఐ లైసెన్స్ ఇస్తుంది. ప్రతీసంవత్సరం రెన్యువల్ చేసుకోవాలి. ప్రమాణాలు నిర్ణయించడానికి ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ ప్రమాణ సంస్థలు ఈ రోజునే ప్రారంభించాయి. ●

# తెలుగు కథా వెలుగు కొండ రాచకొండ



రమాప్రసాద్ ఆదిభట్ల

క్లాసుఘోరు జీవితాల / కట్టడాల మేస్త్రి/ నవరసాల సెలయేరు విశ్వనాథ శాస్త్రి' ఏక కాలంలో విభిన్నమైన ఉద్వేగాలను, ఉద్రేకాలను కలిగించడం రావిశాస్త్రి ప్రత్యేకత అని అంటారు మహాకవి శ్రీశ్రీ. ఆధునిక తెలుగు సాహిత్యానికి దొరికిన మేలిమి బంగారం రావిశాస్త్రి. సాహితీ రస సింగారం రావిశాస్త్రి. కథ, నవల, నాటకాల రూపంలో వన్నె తరగని, చిన్నెలు చెరగని, సాహితీ సిరుల వినూత్న సౌందర్యం రావిశాస్త్రి. తెలుగు దనానికి, టెంపర్ తనానికి, అచ్చతెనుగు ఆథారిటీ రావిశ్రాస్త్రి. ఆధునిక తెలుగు కవిత్వానికి అసలు సిసలు బ్రాండ్ సంతకం మహాకవి శ్రీశ్రీ అయితే, జిలుగులు విరజిమ్మే తె(వె)లుగు కథలకు అచ్చమైన సిసలైన తెలుగు చిరునామా రావిశాస్త్రి. రావిశాస్త్రి కథలు తెలుగు కథలైనా, వస్తువు మాత్రం విశ్వజనీకమై విశ్వకథల విస్తృతిలో ఉంటాయి. శతాబ్దాల కిందట ఒక రావి గౌతముడిని ప్రభావితం చేసింది. ఈ శతాబ్దంలో ఒక రావి తెలుగు వారిని ప్రభావితం చేసి, ఎందరినో ప్రబుద్ధులను చేస్తోంది. అదే రావి శాస్త్రీయం అన్నారు శ్రీశ్రీ. ఇంట్లో విశ్వం, పేదల ప్లీడరుగా చాత్రిబాయి, పెద్దవాళ్లకు శాస్త్రిగారు, కోర్టులో ఆర్వీయస్, సాహితీ లోకానికి రావిశాస్త్రి మొత్తంగా వేయి వెలుగుల రచనా క్రాంత మూర్తి, తెలుగు దీప్తి రాచకొండ విశ్వనాథశాస్త్రి. శాస్త్రిగారి సంభాషణలు గొప్ప వేగంతో మనస్తత్వం చిత్రీకరణలా ఉంటాయి. మాండలీక లయ తాళాలతో సాగే అలంకారిక శిల్ప దృశ్యశైలి రావిశాస్త్రి సొంతం. ప్రత్యేక పదప్రయోగానికి, వాక్య విన్యాసానికి రావిశాస్త్రి పెట్టింది పేరు. కళ్లముందు కనబడేలా మనసుని కట్టిపడేసే వినూత్న రచనా సంవిధానానికి రావిశాస్త్రి చేవ్రాలు. ఆయన రచనలు రసలోకాలకు మనలను తీసుకువెళతాయి. శాస్త్రిగారి రచనలు నవ్వులా? పువ్వులా? గువ్వలా? నిప్పురవ్వలా? చుక్కలా? మెరుపులా? ఉరుములా అంటే అన్నా ఆయనే అనక తప్పదు. ఛలోక్తులు విసరడంలో, చతురోక్తులు వినిపించడంలో, హాస్యోక్తులు పండించడంలో, మాటకు మాట అంటించడంలో, మాటను సూటిగా దట్టించడంలో రావిశాస్త్రి అందెవేసిన చేయి. శాస్త్రిగారి ఉపమానాలు చమక్కులతో గమ్మత్తుగా ఉంటాయి. కరుకుగా, చురుకుగా, వ్యంగంగా ఉంటాయి. ఉపమానాలకు శాస్త్రిగారు సిద్ధహస్తులు. అందమైన పదహారేళ్ల అమ్మాయిలు కొందరు, ఓ పర్యాయం రైలు దిగుతుంటే, వారెలా ఉన్నారో స్నేహితులతో చెబుతూ శాస్త్రిగారు 'యెండి, బంగారం, పాలు, పెరుగు, వెన్న, మీగడ, తేనె, అమృతం, గిమృతం, ఎన్నెన్నో జన్మలు ఎడతెరిపి లేకుండా తిని తొంగుంటే ఏ రంగూ, పొంగూ హొయలు, ఏ పలుకులతో ఏ కులుకులతో ఉంటారో అలా ఉన్నారన్నారు శాస్త్రిగారు సరదాగా. అదేవిధంగా ఓ దుష్టుడైన సర్పంచి నవ్వు గురించి చెబుతూ ఆ నవ్వుభయంకరంగా ఉందని మామూలుగా అందరూ చెప్పేటట్టు చెప్పరు. ఆ నవ్వు ఇనుప రోలులో ఇచ్చ రూపాయలు వేసి ఇనుప రోకలితో దంచి నట్టు ఉందంటారు. ఖాళీ సంచీలా ఉండే మా ప్రెసిడెంటుగోడు కందుల బస్తాలా తయారయ్యేడంటారు. లాయర్లు క్లైంటులను తినేసినట్టు, జడ్జీలు న్యాయాన్ని తినేసినట్టు, సూరీడు తన చూపులతో లోకాన్ని తినేస్తున్నాడంటారు. అలాగే మరో సందర్భంలో, లాయర్లకు జడ్జీలంటే వీక్నెస్ అంటారు. మరి జడ్జీలకు ఉండే వీక్నెస్సులు 'బ' కారాలకు, 'భ' కారాలకు తెలుస్తుందంటారు. అంటే బంట్రోతులకు, బెంచ్ గుమాస్తాలకు, బడా లాయర్లకు భగవంతుడికీ తెలుస్తుందని. అదేవిధంగా ఆ చూపులో ఆకలి చాకులున్నాయి. నిప్పుల నాలికలున్నాయి అంటారు శాస్త్రిగారు. అలాగే బావు



రేపు రావిశాస్త్రి వర్ధంతి

పడే జనంఏటిసేత్తారంటే, తల్లయిందీ, తండ్రయిందీ, పిల్ల యిందీ పెనిమిటయ్యిందీ అడ్డొచ్చి నోణ్ణి ఎవణ్ణయినాసరే అణిచిపారేస్తారు అంటారు. రావిశాస్త్రి వాక్యాలు తెలుగుతల్లి మెడలో తళుక్కు మనే నాణ్యమైన నాజూకైన సింగారాల ఆభరణాలు. రావిశాస్త్రి వాక్యాలు బడబాగ్నుల తరంగాలు. సాహితీ ఉరుములు తురంగాలు. శాస్త్రిగారు సృష్టించిన పాత్రలు సమాజంలో అణచబడిన తాడిత పీడిత వర్గాలకు ప్రతినిధులు. శాస్త్రి గారిది వ్యంగంతో కూడిన లోతైన వక్రతాశిల్పం. ఆ వక్రతలో ఎంతోలోతైన ఘాడత నాణ్యత ఉంటుంది. శాస్త్రిగారి రచనలు ఊహాజనిత లోకాలలో ఊరేగవు. కలల్లో పాఠకుల్ని పరుగులెత్తించవు. వాస్తవాలతోఆలోచింపచేస్తాయి. దోపిడీ, దౌర్జన్యం, కపటం, అరాచకం, ఆక్రోశం, పీడన, ద్రోహం, కష్టాలు, కన్నీళ్ల సమాహారాలకు ఆకృతులు శాస్త్రిగారి రచనలు. జవాబులు చూపమనే ప్రశ్నార్థకాల పదునైన కొడవళ్లు. బడాబాబుల ఆకృత్యాల ఇనుప పాదాలకింద నలిగిపోయిన నోరులేని ప్రజా సమూహాల రూపాలు. శాస్త్రిగారి రచనలుపాలకవర్గాల దౌర్జన్యాలకు బలైపోయిన జీవచ్ఛవాల ప్రతిరూపాలు. శాస్త్రిగారి రచనల్లో కడుపు రగిలించే వేదన ఉంటుంది. బడుగు జీవుల రోదన ఉంటుంది. అన్నార్తుల ఆక్రందన, ఆర్తనాదం ఉంటుంది. సామాన్యులకు అసామాన్యంగా పట్టాభిషేకం చేసిన రచయిత రావిశాస్త్రి. అల్పజీవి, రత్తాలు –రాంబాబు, మూడు కథల బంగారం, రాజు–మహిషి, గోవులొస్తున్నాయి జాగ్రత్త. సొమ్ములు పోనాయండి, ఇల్లు వీరి నవలలు. బుక్కులు, ఆరు సారాకథలు, ఆరు సారోకథలు, మరో ఆరుచిత్రాలు, కలకంఠి ఇత్యాది 80కిపైచిలుకు కథలు రాసేరు. 'కుక్కపిల్లా, అగ్గిపుల్లా, సబ్బుబిళ్లా, హీనంగా చూడకుదేన్నీ. కవితా మయమేనోయ్ అన్నీ. అని శ్రీశ్రీ అంటే అందులో శ్రీశ్రీ చెప్పిన తొమ్మిది వస్తువులకుగాను ఎనిమిది గొప్ప కథలు సృజించిన ప్రజ్ఞాశాలి రావిశాస్త్రి అనే 'బుక్కులు' కథలు. ఇందులోని 'గుర్రపు కళ్లెం' కథను, ఆ తర్వాత కాలంలో గోవులొస్తున్నాయి జాగ్రత్త నవలగా రాసేరు. ఆణిముత్యాల్లాంటి నిజం విషాదం, తిరస్కృతి నాటకాలు నాటికలు రాసేరు. గురజాడ 'కన్యాశుల్కం– అంటే శాస్త్రిగారికెంతో ఇష్టం. కన్యాశుల్కం, నిజం నాటకాల్లో నటించేరుకూడా. అచ్చవని మొదటి నవల 'ఆడదాని సాహసం' అచ్చైన మొదటి నవల 'అల్పజీవి' 1953లో భారతిలో అచ్చైంది. మొదటి కథ 1938లో 'వినోదిని'పత్రికలో అచ్చైంది. సినిమాగా తీసిన ఈయన నవల 'రత్తాలు–రాంబాబు' మధ్యలో ఆగిపోయింది. స్త్రీ చిత్రానికి కథ, మాటలు రాసేరు. కవిత్వం రాదంటూ, కవిగా తాను విఫలమయ్యేనని చెబుతూనే కవి కాలేక కథకుణ్ణయ్యేనని చెప్పేవారు రావిశాస్త్రి. అయితే నవలల్లో, కథల్లో అద్భుతమైన కవితాసోయగాల సరాగాలు పలికించేరు. వచనాన్నే అపూర్వమైన కవితా ఖండికలుగా సృష్టించేరు. రచయిత మంచికి నిబద్ధుడైతే చాలంటారు రావిశాస్త్రి. కళాప్రపూర్ణను కాదంటూనే, సైద్ధాంతిక నవలా, కథా, నాటకరచనా పరిపూర్ణులు కాగలిగేరు. మహాకవి శ్రీశ్రీని గురువుగా భావిస్తారు. కలం పేర్లతో కూడా ఎన్నో రచనలు చేసేరు. సీతారామలక్ష్మి, నారాయణ మూర్తి దంపతులకు 1922లో శ్రీకాకుళంలో జన్మించేరు. విశాఖపట్నంలో న్యాయవాదిగా ప్రాక్టీసు చేసేరు. పిన్నవయసులోనే సాహిత్యం కోసం పెన్ను పట్టేరు. 1966లో వచ్చిన రాష్ట్ర సాహిత్య అకాడమీ పురస్కారాన్ని ఆ యేడే తిరస్కరించేరు. 1970లో 'విరసం'కి వ్యవస్థాపక ఉపాధ్యక్షులయ్యేరు. 1975ఎమెర్జెన్సీ కాలంలో అరెస్టై ఏడాదిన్నర పాటు విశాఖ సెంట్రల్ జైలులో ఉన్నారు. 1993 నవంబరు 10న సాహితీ సరస్వతి ఒడిలో సేద తీరేరు రావిశాస్త్రి. దోపిడీ, దాష్టీకం, అణచివేత, ఉన్నంతకాలం ఆకలి, అవినీతి, అధికార దౌర్జన్యం, వర్గ విబేధాలు రాజ్యమేలుతున్నంతకాలం, బీదా గొప్పా తేడాలున్నంత కాలం, రావిశాస్త్రి రచనలు నిలిచి ఉంటాయి. బతికి ఉంటాయి. శ్రావణ మాసం సప్తమి తిథిన రావిశాస్త్రి పుట్టిన కారణంగా రావిశాస్త్రిని ఏడో చంద్రుడు అన్నారు కారా మాస్టారు. శతజయంతి అంటే వయసు సంవత్సరాలలో 'నూరో మజిలీ' కాబట్టి రావిశాస్త్రి శతజయంతిని 'ఏడో చంద్రుడి నూరో మజిలీ' అని చమత్కారంతో కూడిన కవితాత్మకతతో సాహితీ అభిమానులు అభివర్ణించటం కొసమెరుపు. ●



## ప్రధాని చేతుల మీదుగా ప్రారంభమయ్యే పథకాలు, శంకుస్థాపనలు



ప్రభాతవార్త, విశాఖపట్నం

భారత ప్రధాని నరేంద్ర మోదీ ఈనెల 11, 12వ తేదీల్లో విశాఖలో పర్యటించనున్న విషయం విధితమే. 11న సాయంత్రం విశాఖ చేరుకుని నగరంలో రోడ్ షో కార్యక్రమంలో పాల్గొననున్న ప్రధాని 12న కేంద్ర ప్రభుత్వ నిధులతో పూర్తయిన రెండు పథకాలను ప్రారంభిస్తారు.

అదేవిధంగా అయిదు పనులకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు. దశాబ్దాలుగా విశాఖ మత్స్యకారులు ఎదురు చూస్తున్న ఫిషింగ్ హార్బర్ ఆధునీకీకరణ, విస్తరణ ప్రాజెక్టు మొదటిది. రూ. 152 కోట్ల వ్యయంతో అధునాతన ఫిషింగ్ హార్బర్ నిర్మాణం జరుగనుంది. ఆంధ్రప్రదేశ్ సెక్షన్లో రాయపూర్-విశాఖల మధ్య రూ. 3778 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఆరు లైన్ల గ్రీన్ ఫీల్డ్ ఎకనమిక్ కారిడార్‌కు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. కాన్వెంట్ జంక్షన్ నుంచి షీలానగర్ వరకూ రూ. 566 కోట్లతో నిర్మించనున్న డెడికేటెడ్ పోర్టు రోడ్డు నిర్మాణానికి ప్రధాని నరేం ద్ర మోదీ శంకుస్థాపన చేస్తారు. రూ. 460 కోట్లతో తలపెట్టిన విశాఖ రైల్వే స్టేషన్ ఆధునీకీకరణ నిర్మాణాలకు మోదీజీ శంకుస్థాపన చేయనున్నారు. శ్రీకాకుళం నుంచి ఒడిసాలోని ఆంగుల్ పట్టణం వరకూ గ్యాస్ అథారిటీ రూ. 2658 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న 321 కిలో మీటర్ల సహజవాయు సరఫరా పైపు లైనుకు ప్రధాని మోదీజీ చేతుల మీదుగా శంకుస్థాపన జరుగు తుంది. ఇక ప్రధాని ప్రారంభించనున్న రెండు ప్రాజెక్టుల్లో మొదటిది రూ.211 కోట్లతో పాతపట్నం-నరసన్నపేటలను కలుపుతూ నిర్మించిన నూతన జాతీయ రహదారి. రూ. 2917 కోట్లతో ఓఎన్జీసీ ఈస్టర్న్ ఆఫ్ షోర్లో అభివృద్ధి చేసిన యూ-ఫీల్డ్‌ను ప్రధాని మోదీజీ జాతికి అంకితం చేస్తారు.

### ప్రధాని సభ ఏర్పాట్లు పరిశీలించిన

## ఎంపీ విజయసాయిరెడ్డి, మంత్రి అమర్‌నాథ్



అల్లిపురం, నవంబర్ 8, ప్రభాతవార్త

విశాఖలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయడానికి ఈనెల 11, 12వ తేదీల్లో విశాఖపట్నం వస్తున్న భారత ప్రధాని నరేంద్రమోడీ పర్యటన ఏర్పాట్లను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎంపీ విజయసాయిరెడ్డి, కలెక్టర్ మల్లికార్జున, నగర పోలీస్ కమిషనర్ శ్రీకాంత్ తదితరులు మంగళవారం పరిశీలించారు. ప్రధాని మోదీ పాల్గొననున్న బహిరంగ సభ వేదికను క్షుణంగా పరిశీలించారు. ఈ సభకు రెండు లక్షల మందికి పైగా ప్రజలు హాజరవుతారని అంచనా వేస్తున్న నేపథ్యంలో వారికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అవసరమైన చర్యలు తీసుకునే విధంగా మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎంపీ విజయసాయిరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పదో తేదీ సాయంత్రానికి సభా ప్రాంగణం సిద్ధంగా ఉంటుందని అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కన్నబాబు, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు తదితరులు పాల్గొన్నారు.



# ఎగుమతి దిగుమతులకు కారిడార్‌గా ఏపీ

**- రాష్ట్ర వనరులను ప్రపంచానికి చూపించేందుకు గ్లోబల్ సమ్మిట్ ఒక సువర్ణావకాశం - 2023 డిసెంబర్ నాటికి రామయ్యపట్నం పోర్టు పూర్తి**

**: రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వెల్లడి**



అల్లిపురం, నవంబర్ 8, ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా జరగతున్న గ్లోబల్ సమ్మిట్ మార్చ్‌లో విశాఖపట్నంలో జరగనుంది అని పారిశ్రామిక శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఏపీ సెక్రటరీయన్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో తెలియజేశారు. మార్చ్ 4, 5, తేదీల్లో ఈ సమ్మిట్ ఉండబోతుందని తెలియజేశారు. రాష్ట్రంలో జరగుతున్న వివిధ అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ సీఎం జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి పైన ఎలా దృష్టి సాధిస్తున్నారో తెలియజేశారు. సహజ వనరులతో దేశంలోనే అతి పెద్ద సముద్ర తీరంగా ఉన్న రాష్ట్రం దేశానికి ఉత్తర ఎగుమతి దిగుమతుల కారిడార్‌గా ఉందని హర్షం వ్యక్తం చేశారు. దేశంలో చాలా రాష్ట్రాలు బల్కుడ్రగ్ పార్క్ కోసం ప్రయత్నించారు. కానీ కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కి ఇవ్వడం మన ప్రకృతి సంపద ఎంత పటిష్టంగా ఉంది తెలియజేస్తుంది, గ్లోబల్ సమ్మిట్‌లో కూడా ఉత్పాదక రంగానికి ఆంధ్రప్రదేశ్ విశిష్టతను తెలియజేస్తామని మంత్రి పేర్కొన్నారు. అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా సమగ్ర అభివృద్ధి సాధించడానికి ముఖ్యంగా వ్యవసాయ ఆహార ప్రాసెసింగ్ యూనిట్లు మత్స్య రంగం, నౌకదళం, రక్షణ విభాగాలతో పాటు పర్యాటన శాఖ, ఎలక్ట్రిక్ వాహనాలు, స్కిల్ డెవలప్మెంట్ వంటి రంగాల్లో పట్టు సాదించాలి అని మంత్రి తెలియజేశారు. వివిధ దేశాల్లో అమలవుతున్న విధానాలను అధ్యయనం చేసి వాటి మెళకువలను మన రాష్ట్రంలో అమలుపరిచే ప్రణాలికను సిద్ధం చేయ్యాలని కోరారు. ఇజ్రాయిల్ నుంచి వ్యవసాయ మెళుకువలు, టైవాన్ సౌత్ కొరియా వంటి దేశాల నుంచి ఎలక్ట్రానిక్ నైపుణ్యం, యూరోప్, యుకే వంటి దేశాలనుండి ఎంఎస్‌ఎంఈలో మెలకువలు తెలుసుకోవాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారని తెలియజేశారు. వైజాగ్-కాకినాడ తీరా ప్రాంతం దేశంలోనే అతిపెద్ద పెట్రో కెమికల నిక్షేపాలను కలిగి ఉందని తెలియ జేశారు మంత్రి అమర్నాథ్ అన్నారు. రాష్ట్రంలో మొదలైన పోర్టుల వివరాలను తెలియజేశారు. భావన పాడు పోర్టు భూసేకరణం పనులు జరుగుతున్నాయని, మచిలీ పట్నంలోని బందరు పోర్ట్ త్వరలోనే శంకుస్థాఫన చేయనున్నట్లు తెలియజేశారు. అంటే కాదు రామయ్యపట్నం పోర్టు 2023 డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారని తెలియజేశారు.

### జరుగుతున్న మంచిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి:

రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఉద్దేవించి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రాష్ట్రం ముందున్న విషయాన్నీ గుర్తుచేశారు. మంత్రి అమర్నాథ్ ఇదే విషయాన్నీ విపులంగా చెప్పిన టెక్ మహేంద్ర సీఈఓ సీపీ గుర్నాని లాంటి పెద్దవారి మాటలను ప్రజలవద్దకు తీసుకువెళ్లాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి కోరినట్టు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్లోబల్ సమ్మిట్ వేదికగా ఇంకా కొత్త కంపెనీలను తీసుకురావడం ద్వారా ఇక్కడున్న యువత భవితవ్యం మారుతుందని మంత్రి అమర్నాథ్ అన్నారు.

### లోగో ఆవిష్కరణ

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ముందు గ్లోబల్ సమ్మిట్ లోగోను ఆవిష్కరించారు.

అనంతరం మంత్రి గుడివాడ అమ ర్నాధ్ విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడిన తరువాత కాసేపు లోగో గురించి చర్చ జరిగింది. పరిశ్రమలు, వాణిజ్యం, ఐటీ, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్, పరిశ్రమలశాఖ స్పెషల్ సీఎస్ కరికాల వలవెన్, మారిటైం బోర్డు సీఈఓ ఎస్ షన్‌మోహన్, ఏపీఎం ఎస్ఎంఈ చైర్మన్ కాయల వెంకటరెడ్డి, ఏపీటీపీసీ చైర్మన్ కె రవిచంద్రారెడ్డి, పరిశ్రమల శాఖ సలహాదారు ఎల్ శ్రీధర్, ఏపీఐడీసీ చైర్‌పర్సన్ బండి పుణ్యశీల, సీఐఐఏపీ చైర్మన్ ఎస్ నీరజ్,ఏపీఐడీసీ డైరెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# చంద్రబాబు నియమించిన సామంత దొంగ కూన రవి

**- కాంగ్రెస్‌కు చంద్రగ్రహణం - లోకేష్ ది శునకానందం : ట్విట్టర్ వేదికగా వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి**



విశాఖపట్నం, నవంబర్ 8, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర తెలుగు దొంగల పార్టీ మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్ సామ్రాజ్యమా? ఆతను ఉత్తరాంధ్రకు చంద్రబాబు నియమించిన సామంత దొంగా అంటూ వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి ఘాటుగా స్పందించారు. ట్విట్టర్ వేదికగా మంగళవారం పలు అంశాలను ఆయన పేర్కొన్నారు. ఉత్తరాంధ్రపై రెడ్లపెట్టనం ఎంటని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవి చేసిన విమర్శలపై మండిపడ్డారు. ఉత్తరాంధ్రలో స్థిరపడాలంటే ఈ సామంత దొంగ వద్ద పాస్ పోర్టు తీసుకోవాలా అని ప్రశ్నించారు.

### కాంగ్రెస్‌కు చంద్రగ్రహణం

కాంగ్రెస్ పార్టీకి చంద్రబాబు గ్రహణం పట్టిందని ఫలితంగా మనుగోడు ఎన్నికల్లో ఘోరపరాజయం చవిచూసి చివరకు డిపాజిట్ కూడా కోల్పోయిందని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి ఎద్దేవా చేశారు.

### లోకేష్ ది శునకానందం

ఎవరి ఇంట్లోనో జరిగే కుటుంబ కలహాలను వైఎస్సార్‌సీపీకి అంటగడుతూ పప్పునాయుడు నారా లోకేష్ శునకానందం పొందుతున్నాడని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఇంత బాధ్యత రాహిత్యంగా ఉన్న లోకేష్‌ను చూస్తుంటే అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు.

### కడిగిన ముత్యంలా సీనియర్ ఐఎఎస్ అధికారిణి

ఒక అహంకార కేడీపోలీస్ అధికారి సహకారంతో దుర్మార్గపు పచ్చకుల మంద ఒక సీనియర్ ఐఎఎస్ అధికారిణి కేసుల్లో ఇరికించారని, ఇప్పుడామే కడిగిన ముత్యంలా బయటపడ్డారని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి వివరించారు. వంద మంది దోషులు తప్పించుకున్నా.. ఒక్క నిర్దోషికి శిక్ష పడకూడదన్న న్యాయ సూత్రాన్ని ఆ పోలీస్ కాలరాశాడని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

## ఏపీ ప్రజలకు న్యాయం చేయాలంటూ ప్రధానికి 'అయ్యన్న' వినతి

**విశాఖలో పర్యావరణ పరిరక్షణతో పాటు పోలవరం ప్రాజెక్టు, ఏపీ రాజధాని అంశాలను వినతిపత్రంలో పొందుపరిచిన అయ్యన్నపాత్రుడు**



విశాఖపట్నం, నవంబర్ 8, ప్రభాతవార్త

విశాఖ రైల్వేస్టేషన్ పునర్ధరణకు పునాది వేయడంతో పాటు మరికొన్ని అధికారిక, అనధికారిక కార్యక్రమాల్లో ఈ నెల 11, 12తేదీల్లో నగరానికి వస్తున్న నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదికి వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రంను టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు పోస్టుద్వారా పంపించారు. విశాఖ పచ్చదనం, కొండలు, పరిశుభ్రతతో కూడిన కాలుష్య రహిత నగరంగా.. పరిరక్షించాల్సిన అవసరముందని ఆ వినతిపత్రంలో వివరించారు. ప్రస్తుత ప్రభుత్వం పర్యావరణాన్ని, పచ్చదనాన్ని పరిరక్షించడంలో విఫలమయ్యారని, పచ్చదనంతో పాటు కొండలను కూడా తవ్వి రుషికొండలో నిర్మాణాలు చేసేందుకు పూనుకున్నారన్నారు. ఈ నిర్మాణాలు ఏపీటీడీసీ రిసార్ట్స్ కోసమా, సీఎం క్యాంపు ఆఫీసు కోసమా అనేది స్పష్టత లేదన్నారు. రాష్ట్రాభివృద్ధి అసవరమైనప్పటికీ, పర్యావరణాన్ని అదే మాదిరిగా రక్షించాల్సిన అవసరముందన్నారు. ప్రభుత్వం రుషికొండపై ఏమి చేస్తుందనేది విహంగ వీక్షణం చేయాల్సిందిగా ప్రధానమంత్రిని అయ్యన్నపాత్రుడు కోరారు. ఏపీ శాసనసభలో తగు చర్చలు, తీర్మాణాలతో అన్ని పార్టీల అంగీకారంతో నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ఏపీ రాజధాని ఏర్పాటు కోసం అమరావతిలో మీ(ప్రధానమంత్రి) చేతులుమీదుగా శంకుస్థాపన చేశారని, అక్కడ మిగతా7లో

## హై సెక్యూరిటీ వలయంలో విశాఖ

**- నగరానికి చేరుకొన్న కేంద్ర బలగాలు**

**- 12వ తేదీన సుమారు 6 వేల మందితో గస్తీ**

**- తనిఖీలతో నగరాన్ని జల్లెడ పడుతన్న పోలీసులు**

**- పోలీస్ ఉన్నతాధికారులతో డీజీపీ సమావేశం**



(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

ప్రధాని మోదీ విశాఖ పర్యటన ఖరారు కావడంతో మంగళవారం ఢిల్లీ నుంచి ప్రత్యేక బలగాలు నగరానికి చేరుకున్నాయి. దీంతో విశాఖ మహానరగం స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూపు(ఏస్పీజి) భద్రతా వల యం లోకి వెళ్లిపోయింది. గత కొన్ని రోజుల నుంచి భద్రతా మిగతా7లో



### భారత ప్రధాని పర్యటన నేపథ్యంలో..

## 11, 12 తేదీల్లో జ్ఞానాపురం మార్కెట్‌కు సెలవు



ప్రభాతవార్త, విశాఖపట్నం

భారత ప్రధాని నరేంద్ర మోదీ విశాఖ పర్యటన నేపథ్యంలో భారీ భద్రత చర్యలకు కేంద్ర ఇంటిలిజెన్స్ విభాగం, ఎస్పీజీ శ్రీకారం చుట్టింది. ముఖ్యంగా ప్రధాని పర్యటించే రూట్లను అష్టదిగ్బంధం చేస్తున్నారు. 11న రాత్రి విశాఖకు చేరుకునే ప్రధాని రాత్రికి ఐఎన్ఎస్ చోళలో బస చేస్తారు. 12న ఉదయం అక్కడ నుంచి బయలు దేరి ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో మిగతా7లో

## విశాఖకు నలుగురు కొత్త ఏసీపీలు

**- ఈస్ట్ ఏసీపీగా. డి.ఎస్.ఆర్.వి.ఎస్.ఎన్.మూర్తి**

**- వెస్ట్‌జోన్ ఏసీపీగా అన్నెపు నరసింహామూర్తి**

**- సౌత్ జోన్ ఏసీపీగా టి.త్రినాథ్ రావు**

**- దిశా పోలీస్ స్టేషన్ ఏసీపీగా సిహెచ్.వివేకానంద**

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన 53 మంది డిఎస్పీల బదిలీల్లో భాగంగా విశాఖకు నలుగురు కొత్త ఏసీపిలు రానున్నారు. విశాఖలో గత కొన్ని నెలలుగా జరిగిన పరిణామాలు దృష్టిలో పెట్టుకొని డీజీపీ వీ.రాజేంద్రనాథ్ రెడ్డి కొత్త వారిని నియమించినట్టు తెలుస్తుంది. ఎయిర్పోర్ట్ ఘటన నేపథ్యమే విశాఖలోని ఏసీపీలను మార్చడానికి ప్రధాన కారణంగా పోలీస్ శాఖ చర్చించుకొంటుంది. విశాఖకు ఏసీపీలుగా వస్తున్న వారిలో విజిలెన్స్ విభాగంలో పనిచేస్తున్న అన్నెపు నరసింహామూర్తిని వెస్ట్ జోన్ ఏసీపీగా వేశారు. ఈ పోస్టులో ఉన్న శ్రీ పాదరావు చాన్నాళ్ల క్రితం సెలవుపై వెళ్లిపోయారు. దిశా పోలీస్ స్టేషన్ ఏసీపీగా బెటాలియన్ డీఎస్పీగా పనిచేస్తున్న సీహెచ్.వివేకానందను వేశారు. అక్కడున్న ప్రేమ్ కాజల్‌ను పోలీస్ హెడ్ క్వార్టర్స్‌కి రిపోర్ట్ చేయమన్నారు. సౌత్ జోన్ ఏసీపీగా టి.త్రినాద్‌రావును నియమించారు. విజయనగరం దిశ స్టేషన్ ఇన్చార్జిగా ఉన్న ఈయన మిగతా7లో


# విశాఖ జోన్‌పై మోదీ ఏమి అభయమిస్తారో...!

**- జోన్‌పై క్లారిటీ లేదంటున్న వాల్తేరు డివిజన్ అధికారులు - జోన్‌పై తలోదారిలా మాట్లాడుతున్న రాజకీయ పార్టీలు**

**- మోదీజీకి తెలంగాణాపై ఉన్న ప్రేమ ఏపిపై లేదంటున్న నగరవాసులు**

జ్ఞానాపురం, నవంబర్ 8, ప్రభాతవార్త

మోదీజీ ఆంధ్రప్రదేశ్‌పై సవతితల్లి ప్రేమను చూపిస్తున్నారన్న అపవాదు నెలకొంది. తెలంగాణాకు ఎంతో ప్రాముఖ్యత కల్పిస్తున్న కేంద్రం ఏపి విషయంలో మొండి చేయచూపిస్తుందని విశాఖవాసులు చెబుతున్నారు. ఎన్నో దశాబ్దాలుగా విశాఖ ప్రజల కోరికగా ఉన్న రైల్వేజోన్ ఈ నాటికి కలగానే మిగిలిపోయింది. విశాఖ రైల్వేజోన్‌కు రాజకీయ గ్రహణం ఇంకా వీడలేదని తెలుస్తోంది. సాంకేతికంగా విశాఖ రైల్వేజోన్‌కు అనుకూలం కాకపోవచ్చు, ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమం, అలాంటి విశాఖవాసుల ఆశకు మోది నీళ్ళొదుతున్నారు. ఇదంతా పూర్తిగా ఒడిశా మీద ఆయనకున్న ప్రేమగానే చెప్పాల్సి వస్తోంది. అన్ని రాజకీయ పక్షాలు కేంద్రం, మోదిపై తిరుగుబాటు చేయడంతో చేసేదిలేని పరిస్థితిలో తూర్పు కోస్తాజోన్ ప్రకటన చేశారు. గత ఎన్నికల్లో లబ్ది కోసం ప్రయత్నం చేశారు. మోదీ రాజకీయ దురందుడు, రాజకీయ ప్రయోజనం లేదంటే ఎలాంటి అంశాన్ని అయినా పక్కన పెట్టేసే గుణం అనేది దేశ వ్యాప్తంగా ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. అలాంటి పరిస్థితిలో 2019 ఎన్నికల్లో ఒరిస్సా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయిక్ మోది ప్రభుత్వానికి స్నేహ హస్తాన్ని అందించారు, దీనితో మోది ఒరిస్సా పై పట్టువీడని ప్రేమను కనబర్చుతున్నట్టు భావించే పరిస్తితి. ఇక మన రాష్ట్ర పరిస్థితి కూడా ఇంచుమించు అలాగే ఉన్నప్పటికీ రాజకీయ ప్రముఖులు వారి వ్యక్తిగత ఇబ్బందులతో మోదిని ఏమీ ప్రశ్నించలేని స్థితిలో ఉండటాన్ని మోది చాకచక్యంగా వినియోగించుకుంటూ ఏపికి రిక్త హస్తం అందిస్తున్నారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఇక ఏపి ప్రజలు చెనై ప్రజల మాదిరిగా ఆందోళనలు నిర్వహించే పరిస్తితి లేదు, ఈ కారణాలన్నీ పుణకిపుచ్చుకున్న మోది ఏపివైపు కన్నెత్తి చూడటం లేదు. గత ఏడాదిన్నగా మిగతా7లో




## ప్రధాని పర్యటన నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు

**- మద్దిలపాలెం ఏయూ ఆర్చ్ వైపు సాధారణ వాహనాల రాకపోకలు నిషేదం**

**- భారీ వాహనాలను ఆనందపురం, పెందుర్తి, సబ్బవరం మీదుగా అనకాపల్లి వైపుగా మళ్లింపు**

**- అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ మార్గాలలో ప్రయాణించాలని సూచన**

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈనెల 11, 12వ తేదీల్లో విశాఖలో పర్యటించనున్న నేపథ్యంతో పాటు ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో బహిరంగ సభ జరగబోవు సందర్భంగా విశాఖ పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలను విధించారు. ప్రధాని బహిరంగ సభకు వివిధ ప్రముఖులతో పాటు వేలాది మంది వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు బహిరంగ సభకు హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆంక్షలు జారీ చేసినట్టు పేర్కొన్నారు. ఏయూ ఇంజనీరింగ్ మిగతా7లో

## పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

గాజువాక, నవంబర్ 8, ప్రభాతవార్త



జీవీఎంసీ 72వ వార్డులో వార్డు వైసీపీ ఇంచార్జి సిరట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి హాజరయ్యారు. ఆయన చేతుల మీదుగా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. జగ్గు జంక్షన్ వద్ద 18.32 లక్షలతో, సోషల్ వెల్ఫేర్ కాలనీ వద్ద 19.45లక్షలతో నిర్మించబోయే బీటీ రోడులకు మెత్తం 37.77 లక్షలకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జెడ్సీ సింహాచలం, వార్డు కార్పొరేటర్ ఎజె స్టాలిన్, నాయకులు వాసవినాయుడు, రమణారెడ్డి, నిర్మల, పూరి సత్యనారాయణ, హేమలత, మధుసూధన్‌రెడ్డి, భవాని, మధు, రామిరెడ్డి, జీవీఎంసీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరాటే విజేతలను అభినందించిన బీజెపి నేత కెఎన్ఆర్

గాజువాక, నవంబర్ 8, ప్రభాతవార్త



గాజువాక పాతకర్ణవానిపాలెం కెఎన్ఆర్ క్యాంపు కార్యాలయంలో కరాటే విజేతలకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ నెల 6వ తేదీన విజయనగరం జిల్లా కొత్తవలసలో జరిగే రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో 1200మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో శివ శివాని పబ్లిక్ స్కూల్(సిబీఎస్ఈ), స్టీల్‌ప్లాంట్‌కు చెందిన 5గురు విద్యార్థులు పోటీలో 5పతకాలు సాధించారు. అందులో స్వర్ణం-2, రజతం-2, కాంస్యం-1. విజేతలను గాజువాక బీజెపి కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు అభినందించి మెడల్సు, సర్టిఫికేట్‌లు అందజేశారు. కార్యక్రమంలో వి.శ్రీనివాసరావు, జి.అప్పారావు, ఎవి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే బైకు ర్యాలీని విజయవంతం చేయండి

గాజువాక, నవంబర్ 8, ప్రభాతవార్త




స్టీల్‌ప్లాంట్ జోలికి వస్తే కార్మికులు ఎంతటి పోరాటానికైనా సిద్ధమవుతారు అని చెప్పే విధంగా ప్రతీ ఒక్కరూ బుధవారం జరిగే బైకు ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని ఉక్కు ఉద్యోగి పల్లా పెంటారావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఐక్యమత్యాన్ని చాటి చెప్పి మన పోరాటములను ప్రదర్శించే మన పూర్వీకుల ప్రాణ త్యాగాలకు సరైన నివాళులు అర్పించే రోజు అని కాబట్టి ఎవరికి ఎన్ని పనులున్న పక్కన పెట్టి నేడు జరిగే బైకు ర్యాలీలో పాల్గొనాలని కోరారు.

## చురుగ్గా జరుగుతున్న అభివృద్ధి పనులు

గాజువాక, నవంబర్ 8, ప్రభాతవార్త



జీవీఎంసీ 40వ వార్డులో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మంగళవారం వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు వార్డులో జరుగుతున్న పనులతో పాటు ప్రధానమంత్రి నరేంద్రమోడీ పర్యటనలో భాగంగా జరుగుతున్న ప్రధాన రహదారి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా తాను కార్పొరేటర్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్, రాష్ట్ర ఎడ్యుకేషన్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే మళ్ల విజయ్‌ప్రసాద్ సహకారంతో నేటి వరకూ సుమారు 2కోట్ల 50లక్షల ప్రభుత్వ నిధులతో అభివృద్ది పనులను చేపట్టడం జరుగుతుందని బుధవారం మరో 60లక్షల రుపాయల ప్రభుత్వం నిధులతో అభివృద్ది పనులకు శంకుస్థాపన జరగనుందన్నారు. కార్యక్రమంలో డీఈ ఏడుకొండలు, ఏఈ సత్యనారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గాజువాక మున్సిపల్ ఆఫీస్ ప్రధాన రహదారి యుద్ధప్రాతిపదికన ప్రారంభించాలి : పల్లా

గాజువాక, నవంబర్ 8, ప్రభాతవార్త



గాజువాక మున్సిపల్ ఆఫీస్ ప్రధాన రహదారి యుద్ధప్రాతిపదికన ప్రారంభించాలని మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు డిమాండు చేశారు. నియోజకవర్గంలో అత్యంత ప్రాధాన్యత మన రహదారి జీవీఎంసీ ఆఫీస్, మున్సిపల్ ఆఫీస్, మండల రెవెన్యూ ఆఫస్, గాజువాక కోర్టు సముదాయం ఉన్న జోనల్ కార్యాలయం ప్రధాన రహదారిని చూస్తే జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ పనితీరు, జీవీఎంసీ పనితీరుకు అద్దం పడుతుందని ప్రజల నుంచి పన్నులు వసూలు చేస్తున్న జీవీఎంసీ అధికారులు యుద్ధ ప్రాతిపదికన ఈ రహదారి నిర్మాణం చేయకపోతే తీవ్రమైన ఆందోళన చేపడతామని పల్లా శ్రీనివాస్ అన్నారు. పరిపాలన రాజధాని అంటూ ప్రలాభాలు పలుకుతున్న వైసీపీ నాయకులు ఎన్‌హెచ్-5 రోడ్డు గాని బీసీ రోడ్డు గాని ఒకసారి పరిశీలించి ఆత్మపరిశీలన చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, కార్పొరేటర్లు బొండా జగన్, పల్లా శ్రీనివాస్, గంధం శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ మహ్మద్ రఫీ, అనంతలక్ష్మీ, గోమాడ వాసు, అక్కిరెడ్డి శ్రీను, డీవీ జగదీష్, రట్టి వాసు, చట్టి గోపి, రట్టు జయమ్మ, బుల్లెట్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ముఖ్య నాయకుల సమావేశం

గాజువాక, నవంబర్ 8, ప్రభాతవార్త



టీఎన్ఆర్ ఫంక్షన్‌హాల్ వద్ద మంగళవారం ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే పంకర్ల రమేష్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఆమట్లాడుతూ 12వ తేదీన జరగబోయే ప్రధానమంత్రి నరేంద్రమోడీ భారీ బహిరంగ సభకు గాజువాక నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో వేలాది మంది ప్రజలు తరలించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నాయకులు, కార్యకర్తలు క్రమశిక్షణతో నియోజకవర్గానికి మంచి పేరు వచ్చే విధంగా ప్రధమ స్థానంలో నిలిచే విధంగా నాయకులందరూ తరలి వచ్చి విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో తిప్పల దేవన్‌రెడ్డి, తిప్పల వంశీరెడ్డి, పల్లా చినతల్లి, మార్టుపూడి పరదేశి, రాజాన రామారావు, బొడ్డు నరసింహ పాత్రుడు, ఇమ్రాన్, చందు, గుడివాడ అనూష, భూపతిరాజు శ్రీనివాసరావు, సిరట్ల శ్రీనివాస్, ధర్మాలశ్రీను, గొందెశి శ్రీనివాసరెడ్డి, కోమటి శ్రీను, దొడ్డి రమణ, ఈగలపాటి యువశ్రీ, గొందెశి వెంకటరమణారెడ్డి, వెంకటేశ్, ఎన్నెటి రమణ, చిత్రాడ వెంకటరమణ, సంపంగి ఈశ్వరరావు, పూర్ణనందశర్మ, మంజుల, కల్పన, మద్దాల అప్పారావు, పల్లా పెంటారావు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి, బాల్యవివాహాలు నిర్మూలనపై అవగాహన

అరకు, నవంబర్ 8 ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అరకువేలి జాతీయ సేవాపథకం యూనిట్ 1,2 ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.భరత్‌కుమార్ నాయక్ ఆదేశాల మేరకు యూనిసెఫ్ ఆరోసిసిఈలో భాగంగా చినలబుడు పంచాయితీ నందివలస, దుమ్మగుడ్డి, ములియగలుగు గ్రామల్లో ఎన్ఎస్ఎస్ పీఓలు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి పర్యవేక్షణలో మత్తుపానీయాలు, గంజాయి, బాల్యవివాహాలు, వాష్, రుణయాప్, దోమల నివారణ, పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్గిస్తూ ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కామర్స్ అధ్యాపకులు జి.సంధ్య ప్రాంతీయ భాషలో పై అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్గించారు. ఈ కార్యక్రమంలో 20 మంది యూనిసెఫ్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## గురుస్వాములకు ఘనంగా సత్కారం

అనకాపల్లి, నవంబర్ 8, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా అనకాపల్లి పట్టణంలో గవరపాలెం శ్రీరైతు సంఘం ఆశ్రమం 25వ వార్షికోత్సవ సందర్భంగా స్థానిక మల్ల జగన్నాధం కళ్యాణమండపంలో గురుస్వామి మల్ల నర్సింగరావుకి అయ్యప్ప స్వాములు అందరి సమక్షంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గురుస్వాములు అందరూ మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రిందట మల్ల నర్సింగ్‌రావు ఆధ్వర్యంలో రైతు సంఘం ఆశ్రమం స్థాపించారని వారు ఆధ్వర్యంలో ఎన్నో అంబలం పూజలు నిర్వహించారని ముఖ్యంగా అనకాపల్లి పట్టణంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన రైతు సంఘం ఆశ్రమం పూజా విధానంలో ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా మల్ల నరి ్సంగరావు గురుస్వామి మాట్లాడుతూ స్వాములు అందరూ ఉదయాన్నే నాలుగు గంటలకు లేచి ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని ఈ కార్తీక మాసంలో స్వాములందరూ ఎంతో నిష్టగా భక్తిశ్రద్ధలతో నిత్యం అయ్యప్ప స్వామిని జపిస్తూ ప్రార్థించడం ఈ సందర్భంగా ప్రతీ ఒక్కరికి దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు కాండ్రేగుల దాసు, కొణతాల పూర్ణచంద్రరావు, మల్ల సురేంద్ర, కొణతాల పాండు, కొలపర్తి కన్నబాబు, పీల శ్యామ్, కొణతాల అప్పలనాయుడు, దాడి బాగోలింగేశ్వరరావు, పరి సుబ్రహ్మణ్యం, పీల రాముడు, అధిక స్థాయిలో అయ్యప్పస్వామి మాలధారణ భక్తులు పాల్గొన్నారు.

## ప్రధాని సభా ఏర్పాట్లపై అధికారులతో మేయర్ సమీక్ష

ప్రభాతవార్త, విశాఖపట్నం



భారత ప్రధాని నరేంద్ర మోదీ ఈనెల 11న విశాఖ నగరానికి విచ్చేసిన సందర్భంగా సభా ఏర్పాట్లతో ఎటువంటి లోపాలు లేకుండా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జీవీఎంసీ కమిషనర్ పి.రాజాబాబు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ సభా వేదిక వద్ద అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని వేదిక అలంకరణ, విద్యుత్, మరుగుదొడ్లు, సభకు విచ్చేసిన ప్రజలకు తాగునీటి సదుపాయాలు మొదలైన మౌలిక వసతులు ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సభా వేదిక వద్దకు ప్రధానమంత్రి ఏ మార్గం గుండా వస్తున్నారో ఆ మార్గంలో పాడైన రోడ్లను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని అవసరమైతే ఒక లేయర్ రోడ్డు వేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రోడ్డుకి ఇరువైపులా గ్రీనరీతోపాటు వీధిలైట్లు, పారిశుధ్యం మెరుగుపరచాలని తెలిపారు. ప్రధానమంత్రి నగరంలో రెండు రోజులు పాటు వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటున్నందున అధికారులందరూ ప్రోటోకాల్‌ను పాటించాలని, ప్రధాని మంత్రి సభకు మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డితోపాటు వివిధ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల శాఖల మంత్రులు, పార్లమెంటు, రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, చైర్‌పర్సన్‌లు తదితరులు హాజరవుతున్నారని అందుకు అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండి ఎటువంటి లోపాలు లేకుండా ప్రధానమంత్రి సభను విజయవంతంను చేయాలని ఆదేశించారు.

## ఉమాచంద్రమౌళీశ్వరునికి విశేష పూజలు

అల్లిపురం, నవంబర్ 8, ప్రభాతవార్త



రెండో పట్టణ పోలీస్ స్టేషన్ ఎదురుగా గల శ్రీ శివరామకృష్ణ దేవాలయంలో ఆలయ ఈవో బండారు ప్రసాద్ సారధ్యంలో ఉమాచంద్రమౌళీశ్వరునికి ఆలయ అర్చకులు గోపాజ్యోష్యుల భార్గవ శర్మ ప్రత్యేక పూజలు అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించి నివేదన నారాజనా మంత్రపుష్పం సమర్పించారు. దర్శనానికి విచ్చేసిన భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో స్థానికులు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి గుడివాడ అమర్నాధ్‌కు ఘనసత్కారం

ఎస్‌రాయవరం, నవంబర్ 8 ప్రభాతవార్త



ప్రధాని పర్యటనపై పాయక రావుపేట నియోజక వర్గానికి సంభందించి చర్చించేందుకు ఎమ్మెల్యే గొల్ల బాబూరావు కార్యాలయానికి వచ్చిన రాష్ట్రపరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాధ్‌ను ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఆధ్వర్యంలో పార్టీనాయకులు ఘనంగా సత్కరించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మానవహక్కులపై అవగాహన సదస్సు

అరకులోయ, నవంబర్ 8, ప్రభాతవార్త



అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం డిగ్రీ కళాశాల, మహిళా కళాశాల ఆధ్వర్యంలో స్టూడెంట్ ఇండక్షన్ కార్యక్రమంలో భాగంగా మానవ హక్కులపై ప్రత్యేకంగా అవగాహన సదస్సు జరిగింది. అవగాహన కార్యక్రమానికి మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రామకృష్ణ, డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ కె.పుష్పరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ హక్కుల కోసం ప్రభుత్వం అనేక చట్టాలు చేసిందని, వాటి గురించి విధ్యార్థులు అవగాహన పొందాలన్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తూర్పుగోదావరికి చెందిన మానవ హక్కుల నేర నిరోధక సంఘం అధ్యక్షుడు గాసన్న జాన్వెసేలిన్ మాట్లాడుతూ మానవ హక్కులు మానవ జీవితంలో అంతర్భాగమని, వాటి పరిరక్షణ కొరకు విద్యార్థులందరూ అవగతం చేసుకొని, దుర్వినియోగం కాకుండా పాటుపడాలన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ పిఓ లు పి నాగబాబు, వై.విజయలక్ష్మి మాట్లాడుతూ మానవ హక్కులు పౌర సమాజాన్ని బలోపేతం చేయటంతో పాటు ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఎన్ నాగేశ్వరరావు, ఏవిఆర్ ప్రసాద్ రావు, ఎం.అనితాకుమారి, ఎస్ రాజు, జి.సంధ్య, ఎన్ కామేశ్వరావు, కె గోపాల కృష్ణ, ఎస్.అప్పారావు విధ్యార్థులు పాల్గొన్నారు.

## రిజర్వాయర్‌లో దూకిన వ్యక్తిని కాపాడిన గార్డ్స్

ఆరిలోవ, నవంబర్ 8, ప్రభాతవార్త



ముడసర్లోవ రిజర్వాయర్‌లో దూకి ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తిని గార్డ్స్ కాపాడి పోలీసులకు అప్పగించారు. ఆరిలోవ శాంతిభద్రతల ఎస్.ఐ సూర్యనారాయణ తెలిపిన వివరాలు మేరకు కొత్తవలస, చిపుర్లవలస గ్రామానికి చెందిన దేవుడుబాబు వాలంటరీగా పనిచేస్తుంటాడు. కుటుంబసభ్యులతో కలహాలు కారణంగా మానసిక ఇబ్బందులకు లోనై మంగళవారం ఉదయం ముడసర్లోవ రిజర్వాయర్‌లో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో అక్కడ ఉన్న గార్డ్స్ రిజర్వాయర్‌లో కొట్టుమెట్టులాడుతున్న దేవుడుబాబు ను చూసి బయటకు తీసి ప్రాణాలు కాపాడారు. అనంతరం ఆరిలోవ పోలీసులుకు సమాచారం అందజేసి దేముడుబాబును పోలీసులకు అప్పగించారు. పోలీసులు అతన్ని అదుపులో తీసుకొని వారి అన్నయ్య పైడిరాజును పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. రిజర్వాయర్‌లోకి దూకి దేముడుబాబు ప్రాణాలు కాపాడిన మోహన్, రాజు, శ్రీను గార్డ్స్ వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణతో పాటు స్థానికులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## విమ్స్‌లో ఆర్థో మెడికల్ క్యాంప్‌నకు విశేష స్పందన

### మెడికల్ క్యాంపు ప్రారంభించిన విమ్స్ డైరెక్టర్ కె.రాంబాబు

ఆరిలోవ, నవంబర్ 8, ప్రభాతవార్త




విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (విమ్స్)లో రెండు రోజులు పాటు చేపట్టిన మెగా ఆర్థో మెడికల్ క్యాంపుకు విశేష స్పందన లభించింది. ఈ మేరకు మంగళవారం విమ్స్ డైరెక్టర్ కె. రాంబాబు చేతుల మీదుగా ఆర్థో మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విమ్స్‌లో అనుభవిజ్ఞులైన ఆర్థోపెడిక్ వైద్యులు చేత వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ క్యాంపులో 2 వేలు రూపాయులు విలువ చేసే ఎముకల సాంద్రత పరీక్ష సీరం యూకిక్ యాసిడ్ పరీక్ష ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశామని ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. బుధవారం ఉదయం 9గంటల నుండి మద్యాహ్నం 1 గంట వరకు సాగే ఈ క్యాంపును ప్రజలు సందర్శించి వారి ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవాలని డైరెక్టర్ రాంబాబు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్థోపెడిక్ డాక్టర్ టి.భవాని ప్రసాద్, ఆర్ ఎమ్ ఓలు డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ మృదుల, డాక్టర్ బి. రవితేజ, డాక్టర్ శ్యామ్, డాక్టర్ కృష్ణ, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగ్రహణం సందర్భంగా శ్రీపాండురంగ దేవస్థానం మూసివేత



పాయకరావుపేట, నవంబర్ 8 ప్రభాతవార్త

మంగళవారం చంద్రగ్రహణం సంధర్భంగా పాయకరావుపేట శ్రీరాధారుక్మిణీసమేత శ్రీపాండురంగ దేవస్థానం తలుపులను ఇవో నరిశేవెంకటాద్రి ఆదేశాలమేరకు దేవస్థానం ప్రధాన అర్చకులు కృష్ణస్వామి ఉదయం బాలబోగరాజబోగ కైంకర్యములు అనంతరం 9 గంటలకు మూసివేశారు. సాయంత్రం 6.30 గంటల తర్వాత రాత్రి 7గంటల సమయంలో దేవాలయ తలుపులు తెరచి గ్రహణ సంప్రోక్షణ కార్యక్రమం జరిపిన పిమ్మట నిత్యఅర్చన కైంకర్యం జరుపుబడునని తెలియజేశారు.

## చంద్రగ్రహణం సందర్భంగా ఉప్మాక వెంకన్న ఆలయం మూసివేత

నక్కపల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం ఉపమాకగ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసిఉన్న శ్రీకల్కి వేంకటేశ్వరస్వామి వారి ఆలయం మంగళవారం ఉదయం నుంచి రాత్రి 7.30 గంటల వరకూ భరణినక్షత్ర మేషలగ్నంలో ఏర్పడిన చంద్రగ్రహణం కారణంగా మూసివేసారు. దీనికి సంబందించి మంగళవారం ఉదయం గరుడాద్రి పర్వతంపైన ఆలయ అర్చకులు సంకర్షణపల్లి కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక నిత్య కార్యక్రమాలను పూర్తిచేశారు.



కొండదిగువున గల క్షేత్రపాలకుడైన శ్రీవేణుగోపాలస్వామి వారి ఆలయంలోనూ ఉపఆలయాలలోనూ నిత్య కార్యక్రమాలు పూర్తిచేసిన తర్వాత 8.30 గంటలకు ఆలయ మహాద్వార కవాటభంధనం చేశారు. గ్రహణ మోక్షకాలం అనంతరం 7.30 గంటలకు ఆలయం తెరచి శుద్ధి పుణ్యాహవాచనాలు ఆలయ సంప్రోక్షణ నిత్య కార్యక్రమాలు పూర్తిచేయడం జరుగుతుందని ఆలయ ప్రధానఅర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పీసపాటి వెంకట శేషాచార్యులు, భాగవతం గోపాలాచార్యులు టీటీడీ సెక్యూరిటీగార్డు చలపతి, సిబ్బంది కొర్లాపుమహేష్ బాలమురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కిటకిటలాడిన ఉపమాక శివాలయం

నక్కపల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త



నక్కపల్లి మండలంలో ఉపమాక శివాలయం భక్తుల శివనామస్మరణతో మారుమోగింది. తెల్లవారుజాము నుంచే పుణ్యస్నానం ఆచరించి దీపారాధన చేసారు. అభిషేకాలు నిర్వహించారు. శివాలయానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ అన్నసమారాధన నిర్వహించారు. మండలం నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు వచ్చి దర్శించుకున్నారు. కార్తీకమాసం రెండో శనివారం సంధర్భంగా మండలంలోని అన్ని శివాలయాలతో పాటు పలు దేవలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

## పేటలో అనితమ్మ... పల్లె పలకరింపు

పాయకరావుపేట, నవంబర్ 8 ప్రభాతవార్త



ఈనెల 10వ తేదీ నుంచి 3 రోజుల పాటు పాయక రావుపేటలో తెదేపా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆధ్వర్యంలో అనితమ్మ పల్లెపలకరింపు కార్యక్రమం చేపట్టనున్నట్లు టిడిపిపేట మండలపార్టీ అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు తెలియజేశారు. మంగళవారం ఈ సందర్భంగా పెదిరెడ్డి కాంప్లెక్సులో జరిగిన పార్టీనాయకులు కార్యకర్తలతో జరిగిన ప్రత్యేకసమావేశంలో పెదిరెడ్డిచిట్టిబాబు మాట్లాడారు. పాయకరావుపేట నియోజకవర్గం గ్రామాలలో గడప గడపకు తిరిగే పల్లెపలకరింపు కార్యక్రమం ఈనెల 10వ తేదీన తొలుత పేట పట్టణ శ్రీపాండురంగస్వామి దేవస్థానం నుంచి ప్రారంభమవుతుందన్నారు. ఇంటింటా తిరుగుతూ టిడిపి మాజీఎమ్మెల్యే అనిత హయాంలో చేసిన అభివృద్ధి అలాగే ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలు ప్రజలకు తెలియచెయ్యడమే పల్లెపలకరింపు కార్యక్రమం ముఖ్యోద్దేశంగా చిట్టిబాబు తెలిపారు. ప్రజల వద్ద నుంచి సేకరించిన సమస్యలను టిడిపి అధికారంలోనికి రావడం ద్వారా సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని ఎన్నికల సమయంలో ప్రజలకు తెలియచేయనున్నట్లు పెదిరెడ్డి చిట్టిబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డిశ్రీను, కంకిపాటి వెంకటేశ్వరరావు, బొంది కాశీవిశ్వనాథం, వంకా వెంకటరమణ, యాళ్ళ వరహాలబాబు, చింతకాయల రాంబాబు, ఉరుకుట్ల వెంకటరమణ, కీర్తిసీతారాం, పల్లెలసత్తిబాబు, పల్లా విలియంకేరి, చిక్కాల శ్రీనివాస్, జూరెడ్డిప్రసాద్, చెంచలపు ప్రదీప్, దేవవరపుగోవిందు, రావాడ గోవిందరెడ్డి, కోనేకొండబాబు, కురందాసుశివ, సూరిబాబు, నాగరాజు, సురేష్, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు వెంకటరమణ, అప్పారావు పాల్గొన్నారు.

## అదుపుతప్పిన బైక్ - గాయాలపాలైన జెడ్పీటిసి నూకరాజు

### మారుమూల 'నల్లబిల్లి' ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల పంపిణీలో అపశృతి

కొయ్యూరు, నవంబర్ 8, ప్రభాతవార్త



మంగళవారం మండలంలోని అతిమారుమూల బూదరాళ్లపంచాయితీ, నల్లబిల్లిగ్రామంలో నిర్వహించిన ఆర్ఓఎఫ్ఆర్‌పట్టాలపంపిణీ కార్యక్రమం అనంతరం అపశృతి చోటుచేసుకుంది. నల్లబిల్లి గ్రామంలో అర్హులైన రైతులకు ఎంపిపి బడుగురమేష్‌బాబు, వైస్‌ఎంపిపి అప్పనవెంకటరమణ, వైసిపి మండలాధ్యక్షులు జల్లిబాబులు, సర్పంచ్ సాగినముత్యాలమ్మ, ఎంపిటిసి వంతలకుమారిలతో కలిసి అధికారులు, గ్రామస్థుల మక్షంలో అర్హులకు పట్టాలు పంపిణీచేసిన అనంతరం తిరుగుప్రయాణంలో కన్నవరం, నల్లబిల్లి గ్రామాల మధ్య చీరకాలువద్ద జెడ్పీటిసి బైక్ అదుపుతప్పడంతో అతను అమాంతంగా క్రిందపడిపోయారు. అతని కుడిమోచేతివద్ద, నడుంభాగంలో స్వల్పగాయాలయ్యాయి. అతనివెనక బైక్‌పై కూర్చున మండలసర్పంచ్‌ల ఫోరంఅధ్యక్షుడు ముసిలినాయుడుకి ఎటువంటి గాయాలుకాలేదు. ప్రమాదాన్ని గుర్తించి వెనకవస్తున్న సహచరులు కిందపడ్డ జెడ్పీటిసి నూకరాజును హుటాహుటిన లేవదీసి సపర్యలు చేసారు.

## సారా వ్యాపారం మానేస్తే ఎస్సీ కార్పొరేషన్ రుణాలు

### ప్రభుత్వం కీలకనిర్ణయం : సిఐ తేజోవెంకటకుమార్


పాయకరావుపేట, నవంబర్ 8 ప్రభాతవార్త



సారా వ్యాపారం మానేస్తే సుమారు 3లక్షల వరకూ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రాయితీపై రుణాలు మంజూరుకు ప్రభుత్వం కీలకనిర్ణయం తీసుకున్నట్టు ఆ శాఖ అధికారులు తెలియజేశారు. మంగళవారం పాయకరావుపేట ఎస్‌హెచ్‌ఓ ఎస్ఇబి స్టేషన్ వద్ద ఎన్‌ఫోర్సుమెంటు సిఐ తేజోవెంకటకుమార్ అలాగే ఎస్సీకార్పోరేషన్‌శాఖ అధికారులు రుణాలకు అర్హతపొందిన 17మంది వ్యక్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి రుణాలకు సంబందించిన విధివిధానాలు క్లుప్తంగా వివరించారు. సారా వ్యాపారం చేసుకుంటున్న వారిపై ఎన్నిమార్లు కేసులు విధించినా వారిలో ఎటువంటి పరివర్తన లేకపోవడంతో ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా ఉపాది కల్పించేందుకు రుణాలు మంజూరుచేసి వారికి కొత్త జీవనవిధానానికి ఆదుకునేందుకు కీలకనిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. పేటస్టేషన్ పరిధిలో పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్‌రాయవరం ఈ మూడు మండలాలలో 17మంది ఈ తరహా రుణాలు పొందనున్నట్లు తెలిపారు. ఎస్సీకార్పోరేషన్‌శాఖ అధికారి భాస్కరరావు మాట్లాడుతూ జేడీఓ రమణమూర్తి ఆదేశాలమేరకు ఈ కార్యక్రమం సారా వ్యాపారం విడనాడి ప్రత్యామ్నాయంగా తమ జీవనవిధానం మార్చుకునేందుకు ప్రభుత్వం మంచి అవకాశం కల్పించిందన్నారు. రుణాలకు అర్హత పొందిన వారిపై వీరిపై నిరంతరం నిఘా ఉంటుందన్నారు. కిరాణా, కూరగాయల వ్యాపారం తదితర వాటికి సంభందించి రాయితీపై ఇచ్చిన రుణాలను సద్వినియోగం చేసుకోవాలని అలాగే సత్పవర్తనతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పోరేషన్ శాఖ ఏఈఓ జాన్సీ, శంకరరావు, ఎస్ఐ రామేశ్వరరావు పాల్గొన్నారు.

## పాల్తేరు రామాలయంలో ఘనంగా సప్తాహ వేడుకలు

పాయకరావుపేట రూరల్, నవంబర్ 8 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం పాల్తేరు గ్రామంలో శ్రీశివ రామకృష్ణ సమాజం మెరకవీధి రామాలయం 8వ సప్తాహ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నారు. గ్రామపెద్దలు ఆలయకమిటీ సభ్యులు నిర్వహించే సప్తాహం వారం రోజులపాటు సుమారు 24 గ్రామాల నుంచి భజన బృందాలు వచ్చి భజనకార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. వివిధగ్రామాల నుంచి వచ్చిన భజనబృందాలకు ఆలయకమిటీ గ్రామపెద్దలు అన్ని ఏర్పాట్లు చేసారు. సప్తాహమహోత్సంలో భాగంగా గ్రామంలో ఒకే ఇంటిపేరిట గల కుటుంబాలు కలసి ఒకచోట అన్నప్రసాదాలు అందజేస్తారు. మంగళవారం దేవవరపు ఇంటిపేరు ఉన్న కుటుంబం అంతా కలిసి అన్న ప్రసాదాలు ఏర్పాట్లు చేశారు. ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్నారు. పుష్పాలంకరణలు నిర్వహించారు. సప్తాహ మహోత్సవంలో పాల్గొనేందుకు పాల్తేరు చుట్టుపక్కల గ్రామాల నుంచి పలువురు భక్తులు తరలివస్తున్నారు.

# సమస్యలు చెప్పండి.. ఆ సమస్యలను సాధ్యమైనంతమేరకు పరిష్కరిస్తా

- గడప గడప కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు
- టీడీపీ, జనసేన కార్యకర్తలు ఆందోళన - ప్లేకార్డులతో నిరసన
- భారీగా మోహరించిన పోలీసులు

నక్కపల్లి, నవంబర్ 8,ప్రభాతవార్త



మీ గ్రామానికి వచ్చాను సమస్యలు ఉంటే చెప్పండి ఆ సమస్యలు వీలైనంత మేరకు పరిష్కారానికి కృషిచేస్తానని పాయకరావుపేట శాసన సభ్యులు, ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ గొల్లబాబూరావు అన్నారు. గడప గడపకు కార్యక్రమంలో భాగంగా రెండవ రోజైన మంగళవారం మండలంలోని పెదతీనార్ల గ్రామంలో పర్యటించారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే బాబూరావుకు సర్పంచ్ మైలపల్లి శ్రీను, మాజీ సర్పంచ్ మేరుగ కొర్లయ్య, మైలపల్లి సత్తయ్య, దేముడు, జోగిరాజు, కోడ లక్ష్మణలుతో పాటు పలువురు వైకాపా నాయకులు స్వాగతం పలికారు. గ్రామానికి వైఎస్సార్ ప్రభుత్వం ద్వారా మూడున్నర సంవత్సరాల కాలంలో నవరత్నాల పథకాల ద్వారా పొందిన లబ్దిదారుల వివరాలను ఎండిఓ దెందుకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో ఈఓపీఆర్‌డి వెంకట నారాయణ ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదర్శి సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది ఎమ్మెల్యేకు వివరించారు. ఆ మేరకు ఎమ్మెల్యే బాబూరావు గడప గడపకు వెళ్లి ప్రభుత్వం ద్వారా వారు పొందిన లబ్ధిపొందిన వివరాలపై ముచ్చటించి, గ్రామంలో ఉన్న సమస్యలు తెలుసుకోవడానికి సిద్ధమయ్యారు. అప్పటికే మూడున్నర సంవత్సరాల కాలంలో మా గ్రామానికి ఏం చేశారని అంటూ ఎమ్మెల్యే గ్రామంలోకి ప్రవేశిస్తున్న సందర్భంలో టీడీపీ, జనసేన కార్యకర్తలు ప్లే కార్డులు మత్స్యకారులకు న్యాయం జరగాలని, హెటిరో పైపులైను తక్షణమే తొలగించాలని, డ్రైనేజీలు, సిసి రోడ్లు నిర్మించాలని, ప్లేకార్డులు పట్టుకొని జనసేన నాయకులు గిరీషంతో పాటు ఎంపిటిసి మేరుగ నాగేశ్వర్రావు, టీడీపీ నియోజకవర్గ మత్స్యకార నాయకులు గోసల చినతాతారావులతో పాటు పలువురు జనసేన, టీడీపీ కార్యకర్తలు నిరసన తెలియజేసి, గోబ్యాక్ ఎమ్మెల్యే బాబూరావు, డౌన్‌డౌన్ ఎమ్మెల్యే బాబూరావు అంటూ నినాదాలు చేశారు. గడప గడప కార్యక్రమానికి అడ్డు తగిలేందుకు ప్రయత్నించగా, వైకాపా కార్యకర్తలకు, జనసేన, టీడీపీ కార్యకర్తలకు కొంతసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. పరిస్థితిని అదుపు చేసేందుకు మీ సమస్యలు ఉంటే ఏమైనా ఎమ్మెల్యేకు చెప్పుకోవాలి తప్ప ఇలా చేయడం మంచిది కాదని సి.ఐ నారాయణరావులు జనసేన, టీడీపీ నాయకులకు చెప్పారు. అప్పటికి వినకపోవడంతో సి.ఐ నారాయణరావు, ఎస్.ఐలు ప్రసాద్, శిరీషా, సత్యనారాయణ వారిని నివారించే ప్రయత్నం చేశారు. 343 రోజులుగా ఔషద పరిశ్రమ పైపులైన్లను తొలగించాలని శాంతియుతంగా ధర్నా చేస్తుంటే ఇంత వరకు ఆ విషయంలో పరిష్కారం చూపలేదు, మాటిచ్చారు గాని మాటకు కట్టుబడలేదని, మత్స్యకారులకు అన్యాయం జరుగుతుందని, మూడున్నర సంవత్సరాలుగా పెదతీనర్ల గ్రామంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని, సరైన రోడ్లు, కాలువలు లేవని, ఈ సమస్యలు చెప్పుకోవడానికి వెలుతుంటే పోలీసులు అడ్డుకోవడం భావ్యం కాదని జనసేన, టీడీపీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.



మత్స్యకారుల సమస్యలను పరిష్కరించడమే నా ధ్యేయమని, ఇప్పటికే మత్స్యకార గ్రామాలు అన్నింటిలో వారి సమస్యలు తెలుసుకోవడం జరిగిందని, గడప గడప ద్వారా వచ్చిన నిధులు ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఈ నిధులు మొదటి విడతగా వచ్చినవని, అభివృద్ధిని అడ్డుకోవడం సరైనది కాదని, ఏ సమస్యనైనా ఎప్పుడైనా వినడానికి సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే బాబూరావు చెబుతూ, గడప గడపకు పర్యటించి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రతీ ఒక్కరూ ఇళ్లనిర్మాణాలకోసం, రహదారుల కోసం ఆయన దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారికి ఆ సమస్యలను తెలియజేశారు. పెదతీనార్ల గ్రామానికి సంబంధించి ప్రత్యేక నివేదికను తయారు చేసి తనకు అందజేయాలని సూచించారు.





ఆయనతో పాటు ఏపీఓ ఈశ్వరరావు, ట్రాన్స్‌కో ఏఈ కృష్ణ, హౌసింగ్ సిబ్బంది నాయుడు, ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ సచివాలయ సిబ్బంది, మండల వైకాపా నాయకులు లొడగల చంద్రరావు, శీరం నర్సింహమూర్తి, గొర్ల బాబూరావు, నల్లల రామకృష్ణ, నూకరాజు, గోవింద, యలమంచిలి తాతబాబు, ఎరిపల్లి మసలయ్య, వెలగా బాబ్జీ, ఎరిపల్లి నగేష్, పిక్కి రామారావు, గొర్ల నాగ అప్పలరాజులు ఉన్నారు.

**మోహరించిన పోలీస్ బలగాలు**

గడప గడపకు ఎమ్మెల్యే గొల్ల బాబూరావు పర్యటిస్తున్న గ్రామంలో ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ముందస్తుగా సి.ఐ నారాయణరావు ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేసి ప్రశాంతంగా సాగేటట్టు కృషి చేశారు. ఈమేరకు పెదతీనార్లలో మంగళవారం అటువంటి పరిస్థితులు ఏవీ జరగకుండా అటు టీడీపీ, ఇటు జనసేన కార్యకర్తలతో మాట్లాడి, ఎటువంటి పరిస్థితులు ఎదురుకాకుండా చర్యలు చేపట్టారు. వీరితో పాటు ఎస్.ఐలు శిరీషా, ప్రసాద్, సత్యనారాయణ, జోగారావులు ఉన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ విభాగం కో ఆర్డినేటర్‌గా వైఎస్ జగన్నాధరావు

ప్రభాతవార్త, విశాఖపట్నం

రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ విభాగం కో ఆర్డినేటర్‌గా వైఎస్ జగన్నాధరావు నియమితులయ్యారు. పిసిసి ఓబీసీ విభాగం చైర్మన్ మూల వెంకట్రావు నియామక పత్రాన్ని అందజేశారు. పిసిసి అధ్యక్షులు శైలజానాథ్ చేతులు మీదుగా ఈ నియామకపత్రాన్ని అందుకున్నారు. వైఎస్ జగన్ ఓబీసీ కో ఆర్డినేటర్‌గా వ్యవహరిస్తూనే శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం జిల్లాల ఇన్చార్జ్‌గా కూడా బాధ్యతలు నిర్వహించనున్నారు. ఓబీసీ రాష్ట్ర కాంగ్రెస్ కో ఆర్డినేటర్‌గా నియమించినందుకు శైలజానాథ్, మూల వెంకటరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఓబీసీలు పార్టీలో వేరే విధంగా ప్రయత్నిస్తామన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఓబీసీలు అధిక సంఖ్యలో ఉన్నారని, వారందరి ఐక్యత కోసం పనిచేస్తామన్నారు.

## కాడెద్దు కోసం.. యాభై కిలోల బియ్యం కోసం.. పాదయాత్ర

### ఆర్‌ఒఎఫ్‌ఆర్ పట్టాల పంపిణీలో జెడ్పీటీసి వారా నూకరాజు ప్రతిన

కొయ్యూరు, నవంబర్ 8, ప్రభాతవార్త



గిరిజనరైతులకు ఐటీడీఏ ద్వారా కాడెద్దు ఇవ్వాలని, జీసీసీ ద్వారా ప్రతి కుటుంబానికి నెలకు 50 కిలోలబియ్యం ఇవ్వాలన్న ప్రధానడిమాండ్‌తో త్వరలో మండలంలోని మారు మూలగ్రామాల నుండి పాడేరు ఐటిడిఎవరకు పాదయాత్ర చేపట్టబోతున్నట్లు సన్నాహాలు చేస్తున్నట్లు జెడ్పీటీసి వారానూకరాజు వెల్లడించారు. సోమవారం, మంగళవారం మండలంలోని పలకజీడి, నల్లబిల్లి గ్రామాల్లో నిర్వహించిన ఆర్‌ఒఎఫ్‌ఆర్ పట్టాల పంపిణీ కార్యక్రమాల్లో ఎంపిపి బడుగు రమేష్‌బాబు, వైసిపి మండలాధ్యక్షుడు జల్లిబాబులు, వైస్‌ఎంపిపి అప్పనవెంకటరమణలతో కలిసి పాల్గొన్న ఆయన మాట్లాడుతూ వ్యవసాయం ఆధారపడ్డ గిరిజనరైతులకు ఖచ్చితంగా దుక్కిదున్నుకునేందుకు జత ఎడ్ల అవసరమున్నారు. ఇంటిల్లిపాది గడవాలంటే నెలకు కనీసం యాభైకిలోల బియ్యం జీసీసీద్వారా ఇవ్వాల్సిఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ రెండు డిమాండ్లకొరకు ఇప్పటికే పలువురి ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల వద్ద ప్రస్తావించానని, అవసరమైతే ఈ డిమాండ్ల నెరవేర్చుకునేందుకు పాదయాత్ర చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు.

# ప్రధాని పర్యటన నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు

5వపేజీ తరువాయి

కాలేజీ గ్రౌండ్ పరిసర ప్రాంతాలలో ముఖ్యంగా ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో సభా ప్రాంగణం ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుచున్నందున, ముద్దిపాలెం ఏయూ నుంచి 3 టౌన్ పోలీసు స్టేషన్ జంక్షన్ వైపు నుంచి గానీ 3 టౌన్ పోలీసు స్టేషన్ జంక్షన్ వైపు నుండి మద్దిలపాలెం ఏయూ ఆర్చ్ వైపుగాని భద్రత గాని భద్రత కారణాల దృష్ట్యా ఎటువంటి నేటి నుంచి అన్ని రకాల సాధారణ వాహనాల రాకపోకలను నిషేదించడమైనదని పేర్కొన్నారు. ప్రముఖుల రాకపోకల రహదారి భద్రతల దృష్ట్యా, సభాస్థలికి విశాఖ పరిసర ప్రాంతాలతో పాటు వివిధ జిల్లాల నుండి వేలాది వాహనాల ద్వారా సభకు వచ్చు సందర్భంగా 12వ తేదీ ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు శ్రీకాకుళం విజయనగం నుండి విశాఖపట్నం మీదుకు అనకాపల్లి వైపు వెళ్ళు అన్నీ రకాల భారీ వాహనాలను ఆనందపురం, పెందుర్తి సబ్బవరం మీదుగా అనకాపల్లి వైపు మళ్లింపు మీదుగా మళ్లించబడునని పేర్కొన్నారు. ఉదయం 6 గంటల నుండి మధ్నాహ్నం 3 గంటల వరకు ప్రధానంగా మద్దిలపాలెం, ఆంధ్రా అలాగే ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రధానంగా మద్దిపాలెం మరియు ఆంధ్రా యూనివర్సిటీ పరిసర ప్రాంతాలైన పెదవాల్తేరు, కురుపాం సర్కల్ నుండి 3 టౌన్ పోలీస్‌స్టేషన్ వైపు, స్వర్ణ భారతి నుండి మద్దిలపాలెం వైపు, మద్దిలపాలెం నుండి పిఠాపురం, మంగాపురం కాలనీ వైపు ఎటువంటి సాధారణ వాహనాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. అదేవిధంగా నగరంలో ప్రముఖులు పర్యటనలు వారి భద్రతల దృష్ట్యా ట్రాఫిక్ ఆంక్షలు విధించడమైనదన్నారు. కావున ప్రజలు పోలీసులకు సహకరించాలని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితులలో ఆంక్షలు విధించమైనదన్నారు. కావున ప్రజలు పోలీసులకు సహకరించాలని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితులలో బయటకు రావలిసి వచ్చినపుడు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రయాణించవలెనని ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేసారు.

# హై సెక్యూరిటీ వలయంలో విశాఖ

5వపేజీ తరువాయి

ఏర్పాట్లు చూస్తున్న స్థానిక అధికారుల్ని కూడా దరిదాపులకు కూడా రానీయకుండా ప్రత్యేక గస్తీ కాయనున్నట్లు తెలుస్తుంది. ప్రధాని రంగప్రవేశం చేశాయి. ప్రదాని పర్యటన నేపథ్యంలో సుమారు 6 వేల మంది గస్తీ కాయన్నట్లు తెలుస్తుంది. ప్రదాని మోడీతో పాటు ఏపీ గవర్నర్ విశ్వభూషన్ హరిచందన్, ముఖ్యమంత్రి జగన్, రాష్ట్ర కేబినెట్ మంత్రులు, ఎంపీలు తదితరులు కూడా వస్తుండడంతో ఏపీ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇప్పటికే రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి పోలీస్ ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు అందించినట్టు తెలుస్తుంది. గత కొన్ని రోజులుగా విశాఖ నగరం మొత్తం బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లతో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎయిర్‌పోర్ట్ నుంచి మద్దిలపాలెం ఏయూ ఇంజనీరింగ్ గ్రౌండ్‌కి వచ్చే మార్గాలను కుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. విశాఖలో పర్యటిస్తుంది ప్రధాని కావడంతో పోలీస్ శాఖ మరింత అప్రమత్తంగా ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోలీస్ సిబ్బందిలో ఉత్తరాంధ్రతో పాటు ఉభయ గోదావరి జిల్లాల నుంచి అధిక సంఖ్యలో సిబ్బందిని నగరానికి రప్పిస్తున్నారు. సుమారు 1500 మంది స్థానిక పోలీసులు ప్రధాని మోడీ బహిరంగ సభ చుట్టూ పహారా కాయనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే విశాఖలో ట్రాఫిక్ ఆంక్షలను విధిస్తూ అనుమతి లేని వాహనాలను ఆ మార్గాలలో పంపడం లేదు. అలాగే విశాఖ నగర వ్యాప్తంగా నిఘూ పెట్టారు. అన్నీ హోటళ్లు, లాడ్జీలు, అతిథి గృహాలలో తనిఖీలు నిర్వహిస్తున్నారు

# ఏపీ ప్రజలకు న్యాయం చేయాలంటూ ప్రధానికి 'అయ్యన్న' వినతి

5వపేజీ తరువాయి

నిర్మాణాలకు అనేక కోట్లు మంజూరు చేయడం కూడా జరిగిందని.. అయినప్పటికీ... ఏపీ రాజధానిగా అమరావతిని కొనసాగించేందుకు ముఖ్యమంత్రి నుంచి ఎటువంటి స్పష్టత లేదని ప్రధానికి వినతిప్రతంలో వివరించారు. ఏపీ విభజన చట్టం ప్రకారం పోలవరం ప్రాజెక్టుకు తగినన్ని నిధులు కేటాయించి పూర్తిచేస్తామని మీరు(ప్రధానమంత్రి) హామీ ఇచ్చారని, ప్రాజెక్టు నిర్మాణం మాత్రం అనుకున్న స్థాయిలో ముందుకు సాగడం లేదని, మంజూరైన నిధులు రాష్ట్ర ప్రభుత్వం ఇతర అవసరాలకు మళ్లిస్తోందని అయ్యన్నపాత్రుడు ఆందోళన వ్యక్తంచేశారు. పోలవరం పురోగతిపై సమీక్ష జరపాలని ప్రధానిని కోరారు. ఈ సమస్యలన్నింటినీ వ్యక్తిగతంగా పరిశీలించి, ఏపీ ప్రజలకు న్యాయం చేసేలా చూడాలని ప్రధానిమంత్రి నరేంద్రమోదీని వినతిపత్రం ద్వారా చింతకాయల అయ్యన్నపాత్రుడు కోరారు.

# విశాఖకు నలుగురు కొత్త ఏసీపీలు

5వపేజీ తరువాయి

కొన్నాళ్లుగా వెయిటింగ్‌లో ఉన్నారు. సౌత్ ఏసీపీ పోస్ట్ కూడా చాల రోజులుగా ఖాళీగా ఉంది. ఈస్ట్ ఏసీపీగా డి.ఎస్.ఆర్.విఎస్.ఎన్.మూర్తిని వేశారు. ఇక్కడున్న హర్షితను మన్యం పార్వతీపురం జిల్లా దిశ పీఎస్ డీఎస్పీగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# భారత ప్రధాని పర్యటన నేపథ్యంలో..

## 11, 12 తేదీల్లో జ్ఞానాపురం మార్కెట్‌కు సెలవు

5పేజీ తరువాయి

ఏర్పాటయ్యే బహిరంగ సభలో పాల్గొంటారు. ఐఎన్ఎస్ చోళ నుంచి ప్రధాని రోడ్డు మార్గంలో బహిరంగ సభ ప్రాంగణానికి ప్రయాణిస్తారా ? లేక హెలికాప్టర్‌లో వస్తారో ఇంతవరకూ స్పష్టత రాలేదు. ఐఎన్ఎస్ నుంచి ప్రధాని కాన్వెంట్ జంక్షన్ మీదుగా ఏయూ గ్రౌండ్స్‌కు చేరుకోవాల్సి ఉంది. కాన్వెంట్ జంక్షన్‌లో ఉన్న జ్ఞానాపురం హోల్ మార్కెట్‌లో కార్యకలాపాలను శుక్రవారం, శనివారం పూర్తిగా బంద్ చేయాలని మంగళవారం పోలీసులు ఆదేశించారు. మార్కెట్ ప్రాంతంలో ఒక్క వాహనం కూడా ఉండకూడదంటూ హెచ్చరికలు జారీ చేశారు. దీంతో నగరానికి నిత్యవసర వస్తువులు, కూరగాయలను సరఫరా చేసే అతిపెద్ద హోల్‌సేల్ మార్కెట్ శుక్ర, శనివారం బంద్ కానుంది. మూడో రోజు ఆదివారం వారాంతపు సెలవు కావడంతో మూడో రోజు కూడా మార్కెట్‌లో క్రయవిక్రయాలు జరగవు. దీంతో వరుసగా మూడు రోజుల పాటు జ్ఞానాపురం మార్కెట్ మూత పడనుంది.

# విశాఖ జోన్‌పై మోదీ ఏమి అభయమిస్తారో...!

5వ పేజీ తరువాయి

విశాఖకు రైల్వేజోన్ సాధ్యం కాదని పార్లమెంట్‌లో లీకులు ఇస్తూ వస్తున్న ప్రభుత్వం తాజాగా ఇచ్చేది లేదని తెల్చేసేలా ఉంది. మోది పనిగట్టుకుని విశాఖ వస్తున్నారు ... రైల్వేజోన్ ప్రకటన ఉంటుందని ఆశించిన ప్రజలకు చేదు అనుభవం ఎదురుకానుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రైల్వేజోన్ ప్రకటన చేయడం దాని కార్యాలయం కోసం రూ. 5 కోట్లు విడుదల చేయడం ... జ్ఞానాపురం వైపు జోన్ కార్యాలయం ఏర్పాటు ... ఒఎస్‌డి కుర్చీ అన్నీ సిద్ధం చేశారు. వాస్తవానికి నిదుల మంజూరు లేకుండా ఖాళీ కుర్చీతోనే మూడేళ్లు వెల్లబుచ్చారు. చివరకు జోన్ ఏర్పాటుపై నియమించిన కమిటీ విశాఖజోన్ సాంకేతికంగా సాధ్యపడదని తేల్చినట్టు కేంద్రం ఈ ప్రతిపాదన విరమించుకుంటున్నట్టు పేర్కొంది. ఎంత దారుణం అంటే సాంకేతికంగా పటిష్టత లేని అనేక ప్రాజెక్టులు దేశంలో కోకోల్లాలుగా సాగుతున్నాయి. రాజకీయ కారణాలతోనే తూర్పు కోస్తా జోన్‌ను చంపేస్తున్నారు. నిజంగా తూర్పుకోస్తా జోన్‌పై ఇష్టముంటే మోది ఈనెల 12వ తేదీ విశాఖ పర్యటనలో విశాఖ రైల్వేజోన్ ప్రకటన చేయాల్సి ఉంది. దీనిపై ఇప్పటివరకు రైల్వే డిఆర్‌ఎంకు గాని, ఈస్ట్‌కోస్ట్ రైల్వేకు గాని ఎలాంటి ముందస్తు సమాచారం లేదని తెలుస్తుంది. ఈనెల 7వ తేదీన మీడియాలో వచ్చిన వార్తలతో స్పందించిన అధికారులు సుమారు రూ. 446 కోట్లతో రైల్వేస్టేషన్ జ్ఞానాపురం వైపు ఆధునీకరణ పనులు చేపట్టనున్నట్టు సమాచారం అందినట్టు తెలుస్తుంది. దీంతో ఈ పనులపై వాల్తేరు డివిజన్ అధికారులు తలమునకలై పనిచేస్తున్నారు. అంతేకాని రైల్వేజోన్ కోసం ఎలాంటి ప్రతిపాదిత అంశంపై ఆదేశాలు రాలేదని తెలుస్తుంది. అంటే నేటితో విశాఖ జోన్ సమస్యకు ఫుల్‌స్టాప్ పడనుందా అనే చర్చ సాగుతుంది. దేశ ప్రధాని మోదీ విశాఖ పర్యటనలోనే ఈ విషయం చర్చించకుండా ఉంటే భవిష్యత్‌లో విశాఖ జోన్ నీరుగారిపోయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని దీనిపై పోరాటం చేసిన వారు సంకోసిస్తున్నారు. ఇదిలా ఉండగా బిజెపి మాత్రం మోదీ విశాఖ రైల్వే ప్రకటన చేస్తారని ... తాము దగ్గరుండి నిధులు మంజూరు చేయిస్తామంటూ బీరాలు పలుకుతున్నారు. ఈ అంశంపై వైఎస్సార్‌సిపి గోడ మీదపిల్లి పాత్రను పోషిస్తున్నట్టు వామపక్ష పార్టీలు చెబుతున్నాయి. ఏది ఏమైనా మోదితో విశాఖ రైల్వేజోన్‌పై ప్రకటన చేయించడం, నిధులు మంజూరు చేయించి జోన్ ముందడుగు పడేలా చూడాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిపై ఉందని విశాఖవాసులు అంటున్నారు.

# మహా కాలభైరవ స్వామి దర్శనం.. పవిత్రం

విశాఖపట్నం, ప్రభాతవార్త

సింహాచలంలో భైరవకోనలో కాలభైరవస్వామి దర్శనం సర్వ పాప నాశినిగా భక్తులు భావిస్తారు. కాలభైరవా నమోస్తుతే... కాశీ విశ్వేశ్వరా నమో స్తుతే... ఈ కాలభైరవ స్వామి పుట్టుకకు సంబంధించిన ఆసక్తికరమైన కథ శివపురాణం ద్వారా తెలియవచ్చినది.

**కాలభైరవ ఆవిర్భావం...**

ఒకసారి శివుడు బ్రహ్మలు మాట్లాడుకుంటున్నారు. ఆ మాటలు కాస్తా వాదోపవాదాలుగా మారాయి. బ్రహ్మ దేవుడు నేను సృష్టికర్తను... పరబ్రహ్మ స్వరూపుడను.. నేను చెప్పినట్లుగానే మీరంతా నడుచుకోవాలి... అన్నాడు. దానికి శివుడు సమ్మతించలేదు. దాంతో వారి మధ్య వాదం పెరిగింది. బ్రహ్మదేవుడు శివుని తూలనాడడం ప్రారంభించాడు. శివుడి కోపం పట్టలేక హూంకరించాడు. ఆ హూంకారం నుంచి ఒక భయంకరమైన రూపం ఆవిర్భవించింది. మహోన్నత కాయముతో మూడు నేత్రాలతో, త్రిశూలము, గద, ఢమరుకం వంటి ఆయుధాలను చేతులతో ధరించి కనిపించిన ఆ మహోన్నత రూపమే శ్రీ కాలభైరవుడు. హూంకారంతో జన్మించిన కాలభైరవుడు తన జననానికి కారణం చెప్పమని శివుడ్ని కోరాడు. శివుని ఆజ్ఞ మేరకు కాలభైరవుడు బ్రహ్మదేవుని ఐదు శిరస్సులలో మధ్యన ఉన్న ఐదవ శిరస్సును ఖండించాడు. దీనితో బ్రహ్మదేవుని గర్వం అణిగిపోయింది. తిరిగి కాలభైరవుడు శివుని చెంత నిలిచాడు. నీవు బ్రహ్మదేవుని శిరస్సును ఖండించడం వల్ల నీకు బ్రహ్మహత్యాపాతకం సోకింది. కనుక నీవు బ్రహ్మ కపాలాన్ని చేతిలో ధరించి తీర్థయాత్రలు చేయు... అని శివుడు సలహా ఇచ్చాడు. నీవు బ్రహ్మదేవుని శిరస్సును ఖండించడం వల్ల నీకు బ్రహ్మ హత్యాపాతకం సోకింది. కనుక నీవు బ్రహ్మ కపాలాన్ని చేతిలో ధరించి తీర్థయాత్రలు చేయి అని శివుడి సలహా ఇచ్చాడు.

# ఏదైనా కలిసికట్టుగా ఎదుర్కొందాం - కొప్పిశెట్టి



నక్కపల్లి, నవంబర్ 8,ప్రభాతవార్త

ఎటువంటి సమస్యలు గ్రామంలో ఎదురైనా కలసికట్టుగా జనసేన, టీడీపీ ఎదుర్కొందామని టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. గడప గడప కార్యక్రమంలో భాగంగా మంగళవారం పాయకరావుపేట శాసన సభ్యులు పెదతీనార్లలో పర్యటించడం, జనసేన, టీడీపీ కార్యకర్తలు నిరసన తెలియజేసిన విషయం తెలిసిందే. ఈమేరకు ఇరుపార్టీలకు సంబంధించిన కొంతమందిపై కేసులుపెట్టారని తెలియడంతో టీడీపీ నాయకులు గోసల చినతాతారావు, ఎంపిటిసి మేరుగు నాగేశ్వర్రావు, జనసేన నాయకులు పిక్కి స్వామి, గిరీషంలతో కలసి వెంకటేష్ నక్కపల్లి పోలీస్ స్టేషన్‌కు చేరుకొని ఈ విషయంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నూకాలమ్మ గుడి వద్ద ఇరుపార్టీల నాయకులు సమావేశమై ఎటువంటి కేసులు పెట్టలేదు, కేసులు నమోదు చేయలేదని సిఐ చెప్పారని, ఎవరిపైనా కేసులుపెడితే అందరం కలసికట్టుగా పోరాటం చేసి ఎదుర్కొందామని వెంకటేష్ భరోసా ఇచ్చారు. వీరితోపాటు టీడీపీ నాయకులు అద్దూరి లోవరాజు, అల్లాడ సన్యాసిరావు, అల్లాడ తాతారావు, కోసూరి శ్రీను, జనసేన నాయకులు గంటా నర్సింగరావు, పిక్కి స్వామి తదితరులు ఉన్నారు.

# మావోయిస్టు 'ఇలాకా' - ఆర్‌ఒఎఫ్‌ఆర్ పట్టాల 'పండుగ'

## 'గిరిరైతులకు పంపిణీ చేసిన ఎంపిపి రమేష్, జెడ్పీటిసి నూకరాజు



కొయ్యూరు, నవంబర్ 8, ప్రభాతవార్త

మండలంలోని అతిమారుమూల మావోయిస్టు ప్రభావిత ప్రాంతంగా పేరొందిన బూదరాళ్లపంచాయితీ, నల్లబిల్లి, కన్నవరం గ్రామాల్లో మంగళవారం ఆర్‌ఒఎఫ్‌ఆర్‌పట్టాల పండుగ చోటుచేసుకుంది. ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారా నూకరాజు, వైస్‌ఎంపిపి అప్పన వెంకటరమణ, వైసిపిమండలాధ్యక్షులు జల్లిబాబులు, స్థానిక సర్పంచ్ సాగినమూత్యాలమ్మ, ఎంపిటిసి వంతలకుమారి, పలువురుఅధికారులుతో కలిసి ఆర్‌ఒఎఫ్‌ఆర్ పట్టాలను గిరిజనరైతులకు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఎంపిపి బడుగు రమేష్‌బాబు, జెడ్పీటిసి వారానూకరాజు, వైసిపిమండలాధ్యక్షులు జల్లిబాబులు మాట్లాడుతూ గతంలో అడిగినా ప్రజలకు ఏమీచేయలేని ప్రభుత్వాలు ఉండేవని, కాని ప్రస్తుతం అందుకుభిన్నంగా అడక్కుండానే సిఎంజగన్ ప్రజలకు వరాలను ప్రసాదిస్తున్నారన్నారు. దేశంలో కొండపోడుభూములపై రైతులకు సాగుహక్కు కల్పించిన ప్రభుత్వం రాష్ట్రంలోని వైసిపిప్రభుత్వం మాత్రమేనన్నారు. ఇంకా అర్హులైన అందరికీ త్వరలో పట్టాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అటుపై నల్లబిల్లిగ్రామంలో జగనన్న పక్కాఇళ్ల నిర్మాణానికి సంభంధించి హౌసింగుజెఇ గోవిందుతో కలిసి భూమిపూజ నిర్వహించారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎంపిపి,జెడ్పీటిసి, వైస్‌ఎంపిపి తదితరులు విద్యార్థులను పలు ప్రశ్నలువేసి వారి విద్యాభ్యాసతీరును పరిశీలించారు. గ్రామానికి రోడ్డుసదుపాయం కల్పనకు, అంగన్వాడిభవనం, చెక్‌ద్యాంమంజూరుకు తనవంతు కృషిచేస్తామని నేతలు హామీఇచ్చారు. ఎంపిపి బడుగురమేష్ అన్నయ్యయైన మాజీ ఎంపిపి, దివంగత సిపిఐనేత బడుగురామరాజ్యం తమగ్రామాలకు, ప్రజలకు చేసిన సేవలను ఈ సందర్భంగా గిరిజనులు సభాముఖంగా గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో వార్డుమెంబరు సాగిన సంజీవ్, సచివాలయసిబ్బంది శ్రీలక్ష్మి, సంధ్య, గ్రామవాలంటీర్లు, వైసిపిసోషల్‌మీడియా కన్వీనర్లు గాడిఅచ్చిరాజు, బల్లాప్రసాద్, వైసిపినేతలు ముసిలినాయుడు, రత్నంపేట పాటిశేఖర్, కొయ్యూరు ఎంపిటిసి మల్లిఖార్జున్, ఎం.మాకవరం రాజు, పలువురు గిరిజనులు పాల్గొన్నారు.

# అటవీ హక్కుల చట్టంపై కళ్లు తెరిచి తెలుసుకోండి

## పట్టాల పంపిణీ నిరంతర ప్రక్రియ - ఎంపిపికి టిడిపి కౌంటర్

కొయ్యూరు, నవంబర్ 8, ప్రభాతవార్త



కళ్లు తెరుచుకోవాల్సింది టిడిపి నేతలు కాదని, అటవీహక్కుల చట్టంపై అవగాహనలేని వైసిపినేత, ఎంపిపి బడుగురమేష్ మాత్రమేనని టిడిపిఅరకు పార్లమెంటు కార్యదర్శి, ఐటిడిపి మండల ఇన్‌ఛార్జి కురుజు శ్రీనుబాబు విమర్శించారు. మంగళవారం స్థానికవిలేకరులకు పంపిన ఒకప్రకటనలో ఇలా కౌంటర్ ఇచ్చారు. ఆర్‌ఒఎఫ్‌ఆర్ పట్టాల పంపిణీ ఎన్నాళ్లనుండో నిరంతరం సాగుతున్న ప్రక్రియఅనీ, దీనిని 2006లోనే అప్పటికాంగ్రెస్ ప్రభుత్వం అమలులోనికి తెచ్చిన విషయాన్ని ఎంపిపి రమేష్ తెలుసుకోవాలన్నారు. వైసిపిప్రభుత్వం వచ్చినతరువాతే ఆర్‌ఒఎఫ్‌ఆర్ పట్టాల పంపిణీ జరుగుతున్నట్టు ప్రజలను మోసంచేయడం సరికాదన్నారు. జల్,జంగిల్,జమీన్ అనే కమ్యూనిస్టునినాదాన్ని వాడుకుంటూ ఆనాడు భూమికోసం, భుక్తికోసం, విముక్తికోసం గిరిజనులుసాగించిన పోరును కించపర్చడం తగదన్నారు. ప్రస్తుత ఎంపిపి,జెడ్పీటిసిలు సిపిఐ నుండి వచ్చినవారేనన్న సంగతి మర్చిపోవద్దని హితవుపలికారు. అధికారం ఉందికదాని ఏదిబడితే అది మాట్లాడటం మంచిదికాదన్నారు. ఎంపిపిగా మండలప్రజలకు అందుబాటులో ఉండకుండా, తోటిఅధికార యంత్రాంగాన్ని కూడా ఉండనివ్వకుండా మైదానప్రాంతంలో నివాసముంటూ, పైగా టిడిపినేతలను మైదాన ప్రాంతంలో నివాసముంటున్నారని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. వైసిపిప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయనీ, నిరంతరంసాగే సంక్షేమ పథకాలు, పట్టాల పంపిణీని పట్టుకుని వేలాడకుండా ఉన్నఈ కొద్దినెలలు ప్రజలకు సేవచేయాలని, అభివృద్ధిపై దృష్టిపెట్టాలని టిడిపినేత కురుజు శ్రీనుబాబు హితవుపలికారు.

# జిల్లాస్థాయి యువజనోత్సవాల్లో సాంస్కృతిక పోటీలు

## దరఖాస్తుకు చివరితేదీ ఈనెల 23 - ఎంపిడిఓ మేరీరోజ్

కొయ్యూరు, నవంబర్ 8, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యువజన సర్వీసులశాఖ ఆదేశాలమేరకు జిల్లాస్థాయి యువజనోత్సవాలు నిర్వహిస్తున్నట్టు ఎంపిడిఓ మేరీరోజ్ మంగళవారం ఒకప్రకటనలో తెలిపారు. ఈ యువజనోత్సవాల్లో భాగంగా 15 నుంచి 29 సం.ల వయసుకలిగిన యువతీ యువకులకు వివిధ అంశాలలో పోటీలు నిర్వహిస్తున్నట్టు ఆమె వివరించారు. వీటిలో జాతీయస్థాయి వరకు జానపద నృత్యం, జానపదగీతం, వన్‌యాక్ప్లే, వకృత్వ, సాంప్రదాయగాత్రము, సాంప్రదాయ నృత్యం, సాంప్రదాయదాయ వాయిద్యాలు, మృదంగం, తబలా, హార్మోనియం, గిటార్ అంశాలలోనూ, అలాగే రాష్ట్రస్థాయి వరకు ఆధునికగీతం, ఆధునికనృత్యం, మానోయాక్షన్, మిమిక్రీ, వెంట్రిలోక్విజమ్, మేజిక్, పెయింటింగ్, వయోలిన్, ఫ్యాన్సీడ్రస్, క్విజ్, గ్రూప్ డిష్కషన్ అంశాలలోనూ పోటీలు ఉంటాయన్నారు. ఈనెల 25న పాడేరు డిగ్రీకళాశాల వేదికగా జిల్లాస్థాయి యువజనోత్సవాలు నిర్వహించబడతాయని, ఈనెల 23లోపు ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ దరఖాస్తులు స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నుండి పొందాలని, మరిన్ని వివరాలకు 0891-2558291 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని ఆమె కోరారు.

# కాంట్రాక్టు పద్ధతిపై నియామకాల దరఖాస్తుల ఆహ్వానం

పియంపాలెం, నవంబర్ 8 ప్రభాతవార్త

మిషన్ డైరక్టర్, నేషనల్ హెల్త్ మిషన్ మంగళగిరి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్, జిల్లా కలెక్టర్ విశాఖపట్నం వారి ఆదేశాలు అనుసరించి గైనకాలజీ స్పెషలిస్ట్, పిడియోట్రిషన్ స్పెషలిస్ట్, జనరల్ పిజీషియన్, మెడికల్ ఆఫీసర్ పోస్టులకు కాంట్రాక్టు పద్ధతిపై రూల్ ఆఫ్ రిజర్వేషన్ నియామకాలు జరుపుటకు అనుమతించిన కారణంగా హాబ్ జీవీయంసీ విశాఖపట్నం, హబ్ డీ హెచ్ అనకాపల్లి, హబ్ డీహెచ్ పాడేరు నందు పనిచేయుటకు ఆసక్తి గల అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరడమైనదని, అభ్యర్దులు వారి దరఖాస్తుతో పాటు విద్యా, టెక్నికల్ అర్హత ధృవపత్రములు జత జెరాక్స్ కాపీతో ఈనెల 12 సాయంత్రం 5 గంటలలోగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాదికారి వారి కార్యాలయం విశాఖపట్నంకు సమర్పించవలెనని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాదికారి డా। కె.విజయలక్ష్మి ఓ ప్రకటనలో తెలిపారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పియంపాలెం, నవంబర్ 8 ప్రభాతవార్త

జోన్ 3 ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పోలాకి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నగరంపాలెం 11కెవి ఫీడర్ నిర్వహణ పనులు నిమిత్తం మధురవాడ హైస్కూల్, రేవళ్లపాలెం విలేజ్, రేవళ్లపాలెం పోలీస్ స్టేషన్ ప్రాంతాలలో బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునని వినియోగదారులు సహకరించవలసిందిగా మధురవాడ ఆపరేషన్ ఏఇఇ ఎస్.వి.ఎస్.రామమూర్తి ఓ ప్రకటనలో తెలిపారు.

## ఆదర్శనీయం యువత సేవలు

### -తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

**భీమునిపట్నం, నవంబర్ 8, ప్రభాతవార్త**



బీచ్ రోడ్డు అంతా గుంతలు, వాహన దారులకు తప్పని తిప్పలు, ప్రభుత్వ జిల్లా అధికారులు సైతం ఇదే రోడ్డు మీదుగా భీమిలి నుండి విశాఖపట్నానికి ప్రయాణం అవుతారు. అయినా వారికి గుంతలు కనబడవు. ఇంకేముంది యువత ఆలోచనలో పడ్డారు. ప్రజా సేవే మాధవ సేవ అనుకున్నారు. కొంతమంది యువకులు కలసి రోడ్డు మీద ఉండే పెద్ద పెద్ద గుంతలను సైతం పూడ్చి ఆదర్శంగా నిలిచారు. వారికి నా వందనాలు అని భావొద్వేగంతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. మంగళవారం భీమిలి బీచ్ రోడ్డులో శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయం వద్ద గ్రామాభివృద్ధి సేవా సంఘం యువత ఆధ్వర్యంలో సిమెంట్, కాంక్రీట్‌తో ఈ గుంతలను పూడ్చడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. రోడ్డు మీద ఉండే గుంతలను పూడ్చడంలో అధికార యంత్రాంగం విఫలమైనా, యువత ముందుకొచ్చి ఇలాంటి సేవా కార్యక్రమాలు ద్వారా సమస్యను పరిష్కరించినదుకు ఏ విధంగా వారికి కృతజ్ఞతలు చెప్పాలో అర్థం కావడం లేదని గంటా నూకరాజు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. సమస్యలను పరిష్కరించడంలో అధికార యంత్రాంగం విఫలమయిందని అన్నారు. ప్రభుత్వానికి సిగ్గు వచ్చేలా ప్రతీ గ్రామంలో యువత ముందుకు వచ్చి ఇలాంటి సేవా కార్యక్రమాలకు నాంది పలకాలని గంటా నూకరాజు పిలుపునిచ్చారు. సేవా కార్యక్రమంలో గ్రామ పెద్ద వాసుపల్లి గరగయ్య, పిరిపిల్లి ముసలయ్య దోని రాజు చింతకాయల మూర్తి చింతపల్లి అశోక్, వాసుపల్లి వంశీ, మూర్తితో పాటు గ్రామం నుండి యువకులు పాల్గొన్నారు.

## ఆక్రమణ స్థలంలో హెచ్చరిక బోర్డు

**ఆనందపురం నవంబర్ 8 ప్రభాతవార్త**



మండలంలోని ఆనందపురం ఎస్సీ బీసీ కాలనీలో సుమారు 40 సెంట్లు ఆక్రమణ స్థలంలో స్థానిక రెవెన్యూ సిబ్బంది హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ఆనందపురం హైస్కూల్ పక్కన ఎస్‌సి బిసి కాలనీ సర్వేనెంబర్ 276లో సుమారు 40 సెంట్లు ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది ఆక్రమణకు పాల్పడునట్లు రెవెన్యూ అధికారుల దృష్టికి వచ్చింది. ఈ మేరకు తహసీల్దార్ లోకవరపు రామారావు ఆదేశాల మేరకు వీఆర్వో అప్పల రెడ్డి ఆధ్వర్యంలో వీఆర్‌ఏ అప్పలరాజు స్వర్ణలత హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఆక్రమణ చేస్తే చర్యలు తప్పవన్నారు.

## ప్లాస్టిక్ రహిత బీచ్‌ను తయారు చేయడమే ధ్యేయం : దివీస్

**భీమునిపట్నం, నవంబర్ 8, ప్రభాతవార్త**



జిల్లాకలెక్టర్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సాగరతీర స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా ఎపిపి ద్వారా భీమిలి బీచ్‌ను దివీస్ లేబరేటరీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో దత్తతతీసుకుని ప్లాస్టిక్ రహిత బీచ్‌ను తయారు చేస్తున్నట్లు దివీస్ డైరెక్టర్ మధుసూధనరావు దివి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం బీచ్‌లో సాగరమిత్రని ఏర్పాటు చేసి ప్లాస్టిక్, గాజు వస్తువులను విడివిడిగా సేకరించి జివిఎంసి పారిశుధ్య వాహనానికి అందజేసినట్లు చెప్పారు. అక్టోబర్ 31నుంచి నవంబర్ 5వరకు సేకరించిన ప్లాస్టిక్ 19 కేజీలు, గాజు 7కేజీలు, వేస్ట్46 కేజీలు అందజేసినట్లు తెలిపారు. భీమిలి బీచ్‌ను పరిశుభ్రంగా ఉంచేందుకు దివీస్ తరపున సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయనీ ఆయన చెప్పారు. జివిఎంసి సిబ్బంది, దివీస్ సామాజిక బాధ్యత అధికారి డి.సురేష్ కుమార్, శేఖర్ బాబు, పైడినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అనంతుని ఆలయంలో సంప్రోక్షణ కార్యక్రమం

**పద్మనాభం, నవంబర్ 8, ప్రభాతవార్త**



విశాఖపట్నం జిల్లా పద్మనాభ మండలంలో వెలసియున్న అనంత పద్మనాభ స్వామి కుంతీ మాధవ్ స్వామి ఆలయాల్లో గ్రహణం సందర్భంగా సంప్రోక్షణ కార్యక్రమాన్ని అర్చకులు స్వామి సన్నిధిలో చంద్రగ్రహణం అనంతరం ఆలయాన్ని శుభ్రం చేసి పూజ కార్యక్రమంలో నిర్వహించి భక్తులకు దర్శనాలను కల్పించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారి దర్శనం చేసుకున్నారు.

## రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

**భీమునిపట్నం, నవంబర్ 8 ప్రభాతవార్త**



జీవీఎంసీ 2వ వార్డు విడదాసరి పేట గ్రామస్తులు చాలా కాలం నుండి రోడ్డు డ్రైనేజీ లేక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అటువంటి సమయంలో మాజీ మంత్రి విశాఖ జిల్లా అధ్యక్షులు, భీమిలి శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఇళ్ల పట్టాల పంపిణీలో భాగంగా విడదాసరి పేట రావటం జరిగింది. వార్డు ఇన్‌ఛార్జ్ శిల్లా కరుణాకర్ రెడ్డి ఈ సమస్యను అవంతికి చెప్పగానే జీవీఎంసీ అధికారులతో మాట్లాడి రోడ్డు కాలువల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగింది. వెంటనే కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో భూమి పూజ చేయడంతో అక్కడి ప్రజలంతా ఆనంద ఉత్సాహాలతో వెంటనే రుణపడి ఉంటామని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రెసిడెంట్ చిల్ల భాస్కరరెడ్డి ప్రధాన కార్యదర్శి చిప్పాడ వెంకటేష్ జిల్లా యూత్ ప్రెసిడెంట్ నమ్మి లక్ష్మణ్ సరగడ నాగిరెడ్డి చెట్ల శ్రీను చెట్ల నర్సి శివ ఆంజనేయ రెడ్డి సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి నిర్మాణ పనులు ప్రారంభం

**ముంచంగిపుట్టు, నవంబర్ 8 ప్రభాతవార్త**



ముంచంగిపుట్టు మండలంలోని పనస పుట్టు పంచాయితీ రాజమామిడి గ్రామంలో మంగళవారం జలజీవన్ మిషన్ నిధుల ద్వారా మంజూరైన బోరుబావి సర్పంచ్ నోయిన వైసీపీ నేత తిరుపతి రావు పూజ కార్యక్రమాలు నిర్వహించి పనులు ప్రారంభించారు. సర్పంచ్ నోయిన మాట్లాడుతూ జలజీవన్ నిధులతో రూ.4 లక్షల తొమ్మిది వేలతో బోరుబావి ప్రారంభించామన్నారు. రాజమామిడి గ్రామస్తులు త్రాగునీరు సౌకర్యం కల్పించాలని విన్నవించుకోవడంతో అధికారుల దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో జలజీవన్ మిషన్ ద్వారా నిధులు 4 లక్షల తొమ్మిది వేల రూపాయలతో మంజూరు చేశారని దీనితో బోరు బావులనిర్మాణం పనులు ప్రారంభించామని ఈ పనులు పూర్తయితే వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసి పైపులైన్ల ద్వారా ఇంటింటికి మంచినీరు సరఫరా అవుతుందని వారన్నారు. పైపులైన్ల ద్వారా వచ్చే నీరు గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సర్పంచ్ నోయిన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత గిరిజన ప్రాంతంలో రహదారులు త్రాగునీటి సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపిస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో వైసీపీ నేత తిరుపతిరావు ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది గణపతి గ్రామస్తులు పాల్గొన్నారు.



మంగళవారం గ్రహణానంతరం తెరుచుకున్న ఉపమాక వెంకన్న స్వామి ఆలయం

## తాజంగిలో అడవితల్లికి హారతి

**చింతపల్లి నవంబరు 8 ప్రభాతవార్త**



చింతపల్లి మండలం తాజంగి గ్రామంలో అడవితల్లికి హారతి అనే కార్యక్రమాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం గాయకురాలు అమ్మ కొండవీటి జ్యోతిర్మయి శోభాయాత్ర తో ప్రారంభించారు. గ్రామంలో ఉన్న గుడులు తిరిగి హారతులు ఇచ్చి దొంతులమ్మ కొండ గుడికి వచ్చి మొక్కలు నాటారు. అనంతరం 5 గురు రైతులకు పట్టు వస్త్రాలు సమర్పించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఆమె భజనలో పాల్గొన్నారు. సాయంత్రం చంద్ర గ్రహణం సమయంలో అడవితల్లికి 5 రకముల హారతి ఇచ్చారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అడవి తల్లికి హారతి నేపథ్యాన్ని ఇక్కడ అడవి తల్లి బిడ్డల మధ్యలో చేసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. తాజంగి గ్రామంలో భక్తులందరినీ కూడా ఆధ్యాత్మికతను వాళ్లకు ఉన్నటువంటి చిన్న చిన్న అవకాశాలను సంకీర్తన చేస్తూ నిరంతరం రామనామం చెబుతూ ఉంటారు. దాంట్లో భాగంగా అడవి తల్లికి హారతి అనేటువంటి ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని వాళ్లు ఈ అడవి మీద బతుకుతున్నారని అంటే అడవుల్లో ఉన్నటువంటి వనరులు ద్వారవీళ్ళు బ్రతకడమే కాకుండా వ్యవసాయం కూడా చాలా ఆహ్లాదంగా ఆనందంగా చేస్తున్నారు. కాబట్టి ఈ అడవితల్లి కి హారతులు పడదామని పిలుపునివ్వడంతోనే వీళ్ళందరూ చాలా చక్కగా గిరిజన బిడ్డలు ఉత్సాహంగా ప్రొద్దుటనుండి సాయంత్రం వరకు భజనలు చేశారు. పౌర్ణమి రోజున అడవి తల్లికి హారతిని ఇవ్వటం ఏర్పాటు చేశామని ఈ హారతి కార్యక్రమం నిరాటంకంగా ప్రతి పౌర్ణమికి జరుగుతుందని వచ్చే సంవత్సరం 12వ పౌర్ణమికి ఇలాగే హారతినిస్తామని మనం ప్రకృతి మీద ఆధారపడి బ్రతుకుతున్న వాళ్ళమని ఆ ప్రకృతిని ఆరాధన చేయకుండా ఎన్ని పూజలు చేసిన వ్యర్థమని దాన్ని చక్కగా సంరక్షించుకోవాలని మొక్కల్ని నాటే కార్యక్రమం కూడా ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని అనేక గ్రామాల పర్యటనలో భాగంగా అన్నిచోట్ల మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. పాకలపాడు గురుదేవులు ఈ ప్రాంతంలో ఎన్నో సహాయ సహకారాలు అందించారని తెలిపారు. తాజంగి జి మాడుగుల చుట్టు ప్రక్కల గ్రామాల భక్తులు హాజరయ్యారు.

## శ్రమదానంతో రహదారి నిర్మాణం

**గూడెంకొత్తవీధి నవంబర్ 8 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండలంలో ప్రభుత్వంపై ఆధారపడకుండా ఆరు గ్రామాల గిరిజనులు ఏకమై రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. వివరాల్లోకి వెళితే గూడెం కొత్తవీధి మండలం మారుమూల మొండిగడ్డ, జర్రెల పంచాయతీల్లోని కొండకించంగి, లబ్బంగి గుట్ట, అడపరాయిగొంది, చెక్కరాయివీధి, గైగొంపల్లి, సంపంగి గొంది, గ్రామాలకు రహదారి సౌకర్యం లేదు. దీంతో ప్రయాణీకులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అనారోగ్య పరిస్థితులలో ఆస్పత్రులకు చేరాలంటే గంటల సమయం పడుతుందని కనీసం అంబులెన్స్ కూడా దగ్గరకు వచ్చే పరిస్థితి లేదని ఎన్నిసార్లు అధికారులకు విన్నవించుకున్న కనికరించే నాధుడేలేడని, కాళ్లు అరిగేలా అధికారుల చుట్టూ తిరగామని నిరాశతో అనేకసార్లు వెన్నుదిరిగామని ఆవేదనకు గురి అయ్యి అందరూ ఏకమై రహదారి నిర్మాణం చేపడదామని అనుకున్నారు. ముందుకు కదులుతూ సమస్యల పరిష్కారానికి నడుం బిగించి రహదారి నిర్మాణానికి సిద్ధమై 15 కిలోమీటర్ల రహదారి నిర్మాణం పనులు చేపట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి మారుమూల గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించి రహదారి సమస్యలను దృష్టిలో పెట్టుకొని పరిష్కరించాలని కోరుతున్నారు.

## సిమెంటు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

### రూ.8 లక్షల నిధులతో నిర్మాణం: ఎంపీపీ బోయిన కుమారి

**గూడెంకొత్తవీధి నవంబర్ 8 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండలంలో దేవరపల్లి పంచాయితీ ఈతరబ్బలు, మల్లికార్జున గ్రామాలకు రూ.8 లక్షలతో స్థానిక ఎంపీపీ బోయిన కుమారి ఆధ్వర్యంలో సిమెంటు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో ప్రజలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క సచివాలయానికి రూ.20 లక్షలు మంజూరు చేయడం జరిగిందని గ్రామ సమస్యలను దృష్టిలో పెట్టుకొని రూ.8 లక్షలతో సిమెంటు రోడ్డు నిర్మాణాలు చేపట్టే సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతున్నామని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జిబాబు, పిఆర్‌జెఈ జ్యోతి బాబు, ఎంపిటిసి పోతురాజు కృష్ణమూర్తి, పిఓపిఆర్డి పాపారావు, వార్డు మెంబర్స్, వాలంటీర్లు పాల్గొన్నారు.

## దాతల సహాయంతో తాత్కాలిక పాఠశాల నిర్మాణం

### కో ఆప్షన్ సభ్యులు షేక్ దావూద్ చొరవతో సహాయానికి ముందుకొచ్చిన స్నేహితులు.. అభినందిస్తున్న మండలవాసులు

**గూడెంకొత్తవీధి నవంబర్ 8 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండలంలో మారుమూల గ్రామం ఒకప్పటి మావోయిస్టుల కంచుకోటగా పేరుగాంచిన చిన్న అగ్రహారం గ్రామంలో తాత్కాలిక పాఠశాల చేపట్టడం జరిగింది. వివరాల్లోకి వెళితే గూడెంకొత్తవీధి మండల కేంద్రానికి చెందిన కో ఆప్షన్ సభ్యులు షేక్ దావూద్ చిన్న అగ్రహారం గ్రామంలో చదువుతున్నటు వంటి సుమారు 30 మంది పిల్లలను ఉద్దేశించి పాఠశాల భవనం లేదని దాతలు ఎవరైనా సహాయం చేసి తాత్కాలిక భవనానికి తోడునందించాలని కోరారు. అది గమనించిన షేక్ దావూద్ మిత్రులు సహాయానికి మేమున్నామంటూ ముందుకు వచ్చారు. సుమారు రూ.50 వేలతో తాత్కాలిక నిర్మాణం చేపట్టి 30 మంది పిల్లలకు ఆసరాగా నిలిచారు. తాత్కాలిక పాఠశాల నిర్మాణానికి గ్రామస్తులు సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఎన్నిమార్లు ప్రభుత్వానికి వేడుకున్న కనీస పాఠశాల భవనం కూడా మంజూరు చేయడం లేదని కాళ్లు అరిగేలా అధికారుల చుట్టూ తిరిగిన కనికరించడం లేదని పిల్లల తల్లిదండ్రులు ఆవేదనకు గురి అవుతున్నారు. ప్రభుత్వాలు స్పందించలేని సమయంలో మేమున్నామంటూ పిల్లల భవిష్యత్తును ఉద్దేశించి సహాయానికి ముందుకు వచ్చిన దాతలు షేక్ దావుద్, వారి మిత్రులకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## రైతు భరోసాకు నోచుకోని చిన్న అగ్రహారం

**గూడెంకొత్తవీధి నవంబర్ 8 ప్రభాతవార్త**

గూడెంకొత్తవీధి మండలంలో మారుమూల గ్రామమైన చిన్నఅగ్రహారం పట్టాదారుల ఆవేదన. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి సుమారు 15 కిలోమీటర్ల దూరంలో చిన్న అగ్రహారం గ్రామంలో సుమారు 20 మంది పట్టాదారు రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న రైతు భరోసా నగదు అందడం లేదు. రైతు భరోసా నగదు అర్హులైన లబ్ధిదారులకు ఎందుకు అందడం లేదో అధికారులు సమాధానం చెప్పాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్ని అర్హతలు ఉన్నప్పటికీ పట్టా పాసు పుస్తకాలు ఉన్నప్పటికీ కూడా రైతు భరోసా నగదు అందకపోవడంతో మేము అర్హులము కామా? మాకు అర్హతలు లేవా అంటూ అధికారులకు ప్రశ్నిస్తున్నారు. చిన్న అగ్రహారం గ్రామస్తులపై అధికార యంత్రాంగానికి ఎందుకు అంత చులకన అంటూ భావోద్వేగానికి లోనయ్యారు. అన్ని సకాలంలో అందరికీ అందిస్తున్నామని ప్రభుత్వం అనడమే తప్ప మారుమూల గ్రామాలలో ఏం జరుగుతుందో తెలుసుకో లేకపోవడం దుర దృష్టకరమని, ఓట్ల కోసం గ్రామ గ్రామాలకు తిరిగే ప్రజా ప్రతినిధులకు మా సమస్యలు పట్టవా అంటూ భావోద్వేగానికి గురవుతున్నారు. లబ్ధిదారులైన రైతులకు ఇంత అన్యాయం జరుగుతుంటే అధికారి యంత్రాంగం నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరించడం బాధాకారమని అభిప్రాయపడ్డారు. వెంటనే సంబంధిత అధికారులు మా గ్రామాన్ని సందర్శించి రైతు భరోసా నగదు అందేలాగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



## మాలలు ధరించిన భవాని భక్తులు

**మాడుగుల, నవంబరు 8 ప్రభాతవార్త**



భవాని మాత దీక్షా కార్యక్రమంలో భాగంగా మంగళవారం మాడుగుల దుర్గా దేవి, దుర్గాలమ్మ వారి ఆలయాల్లో సుమారు 50 మంది భక్తులు మాలలు ధరించి దీక్ష ప్రారంభించారు. ఇప్పటి వరకు మాడుగులలో సుమారు వందమంది భవాని భక్తులు మాలలు ధరించి దీక్ష ప్రారంభించారు. మండలంలో కూడా పలు గ్రామాల్లో భక్తులు భవాని మాలలు ధరించి దీక్ష చేపట్టారు. 41 రోజుల మండల దీక్ష అనంతరం భక్తులు విజయవాడ భవానిమాతను దర్శించుకొని దీక్ష విరమిస్తారు.

## 208 కేజీల గంజాయితో ఒకరు అరెస్ట్.. మరో ఇద్దరు పరార్

### ఆటో, పల్సర్ బైక్ సీజ్

**పాడేరు, నవంబర్8,ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా ఏజెన్సీ నుండి మైదాన ప్రాంతానికి తరలిస్తున్న రూ.8 లక్షల విలువైన 208 కేజీల గంజాయి స్వాధీనం చేసుకొని, ఆటో, ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి జి.మాడుగుల మండలం జన్నేరు గ్రామానికి చెందిన ముదిలి భాస్కరరావు అనే వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ డి.వి.జి.రాజు తెలిపారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాలు మేరకు అందిన ముందస్తు సమాచారంతో మంగళవారం తెల్లవారు జామున పాడేరు మండలం, బొక్కెళ్ళు వద్ద వాహనాల తనిఖీలు చేపట్టగా, పైలెట్‌గా వస్తున్న ద్విచక్ర వాహ నం, గంజాయితో వస్తున్న ఆటోలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. జి.మాడుగుల మం డలం, కోడాపల్లి పంచాయితీ జన్నేరు గ్రామానికి చెందిన ముదిలి భాస్కరరావును అదుపులోకి తీసుకోగా, జన్నేరు గ్రామానికి చెందిన కూడా చంటిబాబు, పలాసి సూరిబాబు ఘటనా స్థలం నుండి పారిపోయినట్లు తెలిపారు. ఈ దాడుల్లో జిల్లా టాస్క్ఫోర్స్ సిఐ జె.కూర్మరావు, ఎస్సై చినవీర్రాజు, హెచ్‌సీత్రినాథరావు, సిబ్బంది శ్రీనివాసరావు, భీమలింగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఆటోలో తరలిస్తున్న 250 లీటర్ల నాటుసారా స్వాధీనం

### ఇద్దరు అరెస్ట్.. మరో నలుగురుపై కేసు నమోదు

**పాడేరు, నవంబర్8, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా టాస్‌ఫోర్స్ అధికారులు జరిపిన దాడుల్లో హుకుంపేట మండలం, తడిగిరి వద్ద 250 లీటర్లు నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ డి.వి.జి.రాజు తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు తడిగిరి వద్ద మాటువేయగా ఆటోలో వస్తున్న 250 లీటర్లు స్వాధీనం చేసుకున్నామని, కామయ్యపేట గ్రామానికి చెందిన కొర్రా చిట్టిబాబు, తడిగిరి గ్రామస్తుడు కొర్రా రామ్మూర్తిలను అదుపులోకి తీసుకున్నామని, అదేవిధంగా సారా క్రయవిక్రయాలు జరిపిన మరో నలుగురిపై కేసు నమోదు చేశామన్నారు. ఈ దాడుల్లో జిల్లా టాస్‌ఫోర్స్ సిఐ జె.కూర్మరావు, ఎస్సై చినవీర్రాజు, హెచ్‌సి త్రినాథరావు, సిబ్బంది శ్రీనివాసరావు, భీమలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## యువతిని నమ్మించి మోసం చేసిన వ్యక్తి అరెస్టు

**యలమంచిలి, నవంబర్ 8 ప్రభాతవార్త**

పెళ్లి చేసుకుంటానని యువతిని మోసం చేసిన వ్యక్తిని మంగళవారం నాడు యలమంచిలి పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అనకాపల్లి సత్యనారాయణ పురంకి చెందిన 22 సం.ల యువతిని యలమంచిలి మండలం, కట్టుపాలెం గ్రామానికి చెందిన పండూరి గణేశ్ (22) ఆమెను పెళ్లిచేసుకుంటానని నమ్మించి మోసం చేసి తరువాత మాట మార్చినట్టు యువతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు యలమంచిలి పట్టణ పోలీస్ స్టేషన్లో నిన్న రాత్రి యలమంచిలి పట్టణ ఎస్సై కేసు నమోదు చేయగా, యలమంచిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గఫూర్ దర్యాప్తులో భాగంగా సదరు వ్యక్తిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా కోర్టు వారు అతనికి 14 రోజులు రిమాండ్ విధించినట్టు తెలిపారు.

## చంద్రకిరణాల ద్వారా అమృతం సేకరణ

**యలమంచిలి, నవంబర్ 8 ప్రభాతవార్త**



కార్తీకపౌర్ణమి రోజు చంద్ర కిరణాలు ద్వారా అమృతం జాలువారుతుందని సమరసతా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొన్ని గ్రామాలలో పాలలో చంద్రకిరణాల పడేలా వెన్నెలలో పాలు మరిగించి ప్రశాదంగా తీసుకున్నారు. ఆలయాలను దీపాలతో అలంకరించి, సామూహికంగా హారతి ఇచ్చారు. ఈ పాలను అమృతంతో సమానమని ప్రశాదంగా తీసుకుంటే కొన్ని రోగాలు తగ్గుతాయని సబ్ డివిజన్ ధర్మప్రచారకులు కొల్లి అప్పారావు అన్నారు. కన్వీనర్లు బివి రమణ, జి రమణ, రాము, బి.దేవి లక్ష్మణరావు, వెంటరావు, బోదపులక్ష్మి, నూకరాజు, వీరమహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పూరిగుడిసెను పరిశీలించిన ఎమ్మెల్యే బాబూరావు

**నక్కపల్లి,నవంబర్ 8,ప్రభాతవార్త**



గడప గడపకు కార్యక్రమంలో భాగంగా పాయకరావుపేట శాసన సభ్యులు, ఎస్సీ,ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ గొల్లబాబూరావు మండలంలోని పెదతీనార్ల గ్రామంలో పర్యటించారు. ఆ సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆశయం ప్రతీ ఒక్కరికీ పక్కా ఇళ్లు ఉండాలనే లక్ష్యమని అటువంటిది మీకు ఇళ్లు మంజూరు కాలేదా అంటూ ఆశ్చర్యానికి గురైన ఎమ్మెల్యే బాబూరావు ఆ పూరిగుడెసెలోకి వెళ్లి పరిశీలించారు. అది చూసిన మహిళ సంతోషం వ్యక్తం చేసింది. పక్కా ఇళ్లు మంజూరు చేస్తాను కట్టుకోమని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు.

## వినాయకుని ఆలయానికి విరాళం

**నక్కపల్లి,నవంబర్ 8,ప్రభాతవార్త**



నక్కపల్లి వీవర్స్ కాలనీ ఆనుకొని ఉన్న జాతీయ రహదారి ప్రక్కన ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సిద్ధి వినాయకుని ఆలయానికి విశ్రాంత ఉపాధ్యాయుడు పెదబోదిగల్లంకు చెందిన బొందలపు లక్ష్మణరావు రూ.10వేలు విరాళంగా ఆలయకమిటీ సభ్యులకు అందజేశారు. లక్ష్మణరావును కమిటీ సభ్యులు మామిడి వరహాల బాబు, బద్రీ, బాబూ, మహేష్, వెంకటరమణ, రాజబాబు, కృష్ణ, త్రిమూర్తులు, ఉన్నారు.



గడప గడప కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెదతీనార్ల గ్రామానికి వచ్చిన పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబూరావు, మాజీ సర్పంచ్ మేరుగ కొర్లయ్య ఆధ్వర్యంలో దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలువేసి ముందుకు సాగిన దృశ్యం.
(నక్కపల్లి - ప్రభాతవార్త)

## మహిళా భద్రతకు వారధి దిషాయాప్



**పాలకొండ, నవంబర్ 8 ప్రభాతవార్త :** మహిళలకు, కళాశాల స్థాయి విద్యార్థినులకు భద్రత కల్పించేదిశగా ప్రభుత్వం సంకల్పించిన దిషా యాప్‌ను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని పార్వతీపురం మన్యం జిల్లా దిషా స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ బి.రేవతి అన్నారు. మహిలా భద్రతకు వారధిగా దిషా యాప్ పనిచేస్తుందన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల(బాలికలు) ఇంటర్ విద్యార్థినులకు దిషా యాప్ ప్రయోజనం, వినియోగంపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. అమ్మాయిల భద్రత కోసం దిషా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. తమతమ ఫోన్లలో దిషాయాప్‌ను డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు. ఆపద సమయంలో ఈ యాప్ ద్వారా తమకు తెలిపే ఆయుధమన్నారు. బాధిత కాలర్ నుండి నేరుగా కంట్రోల్ రూంకు వీడియోను, రికార్డ్‌ను చేరవేస్తుందన్నారు. అదేసమయంలో కుటుంబసభ్యులను కూడా అప్రమత్తం చేసి రక్షణ కల్పించడమే దిషా ప్రధాన ఉద్దేశ్యమని ఎస్ఐ రేవతి పేర్కొన్నారు. ప్రభుత్వ మహిళా భద్రతకు ఏర్పాటు చేసిన ఈ దిషా బృందాలు చురుకైనా పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఈ యాప్‌పై విద్యార్థినులు అడిగిన పలు ప్రశ్నలకు నివృతి చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సత్యన్నారాయణ, హెచ్‌సి ఎన్.ప్రతాప్, పిసి ఎం.క్రాంతికుమార్, అధ్యాపకులు రమేష్, విజయ గౌరి, ముద్దుబాబు, సింహాచలం, లావణ్య, ధనలక్ష్మి, తదితరులున్నారు.

## ప్రగతి జూనియర్ కళాశాల అనుమతులు రద్దు




**ఇచ్ఛాపురం, నవంబర్ 8 ప్రభాతవార్త :** స్థానిక ప్రగతి జూనియర్ కళాశాల అనుమతులను రద్దు చేస్తున్నట్లు ఇంటర్మీడి యెట్ బోర్డు ఆర్ఐఓ ఎస్.తవిటినాయుడు చెప్పారు. ఆయన కళాశాలను తనిఖీ చేశారు. రెండు నెలల క్రితం పర్యటించినప్పుడు నిబంధనలకు విరుద్ధంగాఉండడంతో ఇంటర్మీడియెట్ బోర్డు ఆదేశాల మేరకు ప్రస్తుత విద్యాసంవత్సరం అనుమతులు రద్దు చేసినట్లు చెప్పారు. కమర్షియల్ కాంప్లెక్స్‌లో కళాశాల నిర్వహించడంతో బోర్డు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని చెప్పారు. అనంతరం స్వర్ణ భారతి, ఆదిత్య జూనియర్ కళాశాలలను తనిఖీ చేశారు. తరగతి గదులు, మౌళిక వసతులు, బోధనా సిబ్బంది తదితర అంశాలను పరిశీలించారు. ప్రగతి కళాశాలకు పార్కింగ్ స్థలం లేకపోగా కళాశాల మూసి ఉండడంతో గోడలకు నోటీసులు అంటించారు. జిల్లాలో 170 జూనియర్ కళాశాలలకుగాను 38 ప్రభుత్వ, 132 ప్రైవేటు కళాశాలలు ఉన్నాయని చెప్పారు. త్వరలో త్రిసభ్య కమిటీ పర్యటించిన నివేదిక ఇంటర్మీడియెట్ బోర్డుకు అందిం చడం జరుగుతుందని చెప్పారు. ప్రతి కళాశాలకు 352 సీట్లు కేటాయించామని అదనపు సీట్లు కావల్సిన వారు అదనపువసతులు ఏర్పాటు చేస్తే అనుమతులుఇస్తామని చెప్పారు. 29658 మంది విద్యార్థులకు 30వేల పుస్తకాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో త్రిసభ్య కమిటీ సభ్యులు అన్నపూర్ణారావు, ఎఓ పి.రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ చేసినా వెంటాడుతున్న క్యాన్సర్

**– దాతలు ఆదుకోవాలని వేడుకోలు**



**రాజాం, నవంబర్ 8 ప్రభాతవార్త :** స్థానిక పొనుగూటివలస గ్రామంలో పేదరికంలో ఉన్నప్పటికీ గుట్టుగా కుటుంబాన్ని నెట్టుకొచ్చిన కుటుంబ పెద్ద క్యాన్సర్ వ్యాధి బారిన పడ్డారు. ఒకసారి ఎలాగోలా దొరికిన కాడికి అప్పులు చేసి ఆపరేషన్ చేయించారు. అప్పుడు అంతా సవ్యంగా జరిగి యధావిధిగా విధులకు వెళ్లిపోయేవారు. రెండు నెలల క్రితం మళ్లీ శరీరంలో మార్పులు జరగడంతో పరీక్షలు చేయించగా మళ్లీ క్యాన్సర్ వ్యాపించిందని వైద్యులు తెల్పడంతో ఆ కుటుంబం దిక్కు తోచని స్థితిలో కొట్టు మిట్టాడుతోంది. రాజాం మున్సిపాలిటీ పరిధి పొనుగూటివలస గ్రామానికి చెందిన పెదపూడి అప్పారావు క్షౌరవృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. తనకు జన్మించిన నలుగురు పిల్లలు మరణించి భార్య ఇందుమతి అనారోగ్యం పాలైంది. దీంతో భార్యను ఎలాగైనా బతికించుకోవాలని భావించి లక్షలు లక్షలు ఖర్చు చేసి బాగు చేసుకున్నారు. అప్పటి నుంచి ఎంతో అన్యోన్యంగా సాగిపోతున్న వారికి మళ్లీ ఏడాది క్రితం కుమారుడు పుట్టాడు. వారి ఆనందం రెట్టింపై ఆర్థిక, మానసిక పరిస్థితులు మెరుగు పడ్డాయని భావించారు. ఇంతలోనే అప్పారావు అనారోగ్యం రోజు రోజుకు క్షీణిస్తుండడంతో వైద్యులకు చూపించారు. క్యాన్సర్ వ్యాధి సోకిందని వైద్యులు మరల వార్త చెప్పారు. అయినప్పటికీ ధైర్యం కోల్పోకుండా తనకు సెలూన్ షాప్‌నూ ఖర్చుల నిమిత్తం విక్రయించి ఆపరేషన్ చేయించాడు. అంతా సవ్యంగా సాగిపోయి యధావిధిగా తన వృత్తి చేసుకుంటూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. అయితే రెండు నెలల క్రితం ఆరోగ్యం క్షీణించడంతో వైద్యులను సంప్రదించారు. క్యాన్సర్ మళ్లీ వ్యాపించిందని పిడుగు లాంటి వార్త వైద్యులు చెప్పడంతో ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. టెస్టులు చేయించుకునేందుకు కూడా డబ్బులు లేకపోవడంతో భర్తతో పాటు భార్య మౌనంగా రోధిస్తుంది. కుటుంబ పోషణ కష్టంగా ఉండడంతో గ్రామానికి చెందిన శివరామాంజనేయ యువజన సంఘం సభ్యులు 5వేలు తోపాటు నెలకు సరిపడా సరుకులు అందించారని, ఇంకా ఎవరైనా దాతలు స్పందించి తమకు ఆదుకోవాలని ఆమె కోరుతుంది.

## సున్నాపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం



**సంతబొమ్మాళి, నవంబర్ 8 ప్రభాతవార్త :** సంతబొమ్మాళి మండలం తీర ప్రాంతానికి చెందిన ఎం.సున్నాపల్లి గ్రామంలో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరం జరిగింది. వైస్ ఎంపిపి నక్క చింతామణి భీమారావు, సర్పంచ్ తైనారాయణ, గ్రామ పిల్ల గండుపల్లి కనకరాజు ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. రాగోలు జెమ్స్ ఆసుపత్రి వారి సౌజన్యంతో జరిగిన ఈ వైద్య శిబిరంలో వివిధ సమస్యలతో బాధ పడుతున్న 265 మందికి పరీక్షలు జరిపి ఉచితంగా మందులు అందించారు.ఈ శిబిరంలో గుండె, కిడ్నీ, క్యాన్సర్ తదితర సమస్యలకు సంబంధించి డాక్టర్ సహజనందరెడ్డి, డాక్టర్ గౌతమ్, మరికొందరు వైద్యులు రోగులకు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలతో బాధ పడుతున్న 45 మందికి చికిత్స కోసం తమ సొంత వాహనంలో జెమ్స్ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. జెమ్స్ ఆసుపత్రి ఏరియా కోఆర్డినేటర్ బి.చిన్నారావు, పి.ఆర్ఓ రమేష్‌బాబు పలువురు వైద్య సిబ్బంది సహకారం అందించారు.

## తెలుగుదేశం పార్టీ ఆత్మీయ సమావేశం



**మందస, నవంబర్ 8 ప్రభాతవార్త :** మందస మండలం బాలిగాం పంచాయతీలో తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్యకర్తలు, నాయకులు పడుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో సమస్యలు, కేసులు ఎదుర్కొంటున్న కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జగన్ ఎన్నికల ముందు పాదయాత్రలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని, ఉద్యోగుల అండతో గెలిచిన జగన్ నేడు ఉద్యోగులకు కుచ్చుటోపి పెట్టారు. పేదలకు నిత్యావసర సరుకుల ధరలు పెంచి నడ్డి విరిచారు. ఈ ప్రాంతంలో కిడ్నీ వ్యాధితో బాధ పడుతున్న వారికి తెలుగుదేశం హయాంలో శుద్ధ జలం ప్రాజెక్టు పెట్టి ఆయా ప్రాంత వాసులకు అందజేశారు. ఇప్పుడు దాని రూపురేఖలు లేకుండా నీరుగార్చేసారని, కార్యకర్తలకు అండగా నేను ఉంటాను ఎవరూ ఎవరికి భయపడేది లేదని తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుంది. అందుకు ఇప్పటి నుంచే మనం మన కార్యక్రమాలు చేపట్టాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం ఆర్టీ అధ్యక్షులు దుర్యోధన, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్యాస్ పిగ్గింగ్ స్టేషన్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్



**మెళియాపుట్టి, నవంబర్ 8 ప్రభాతవార్త :** గ్యాస్ పిగ్గింగ్ స్టేషన్ నిర్మాణ పనులను చేయడానికి ముందు ఆ ప్రాంతంలో పైపు లైన్లు వేసిన రైతుల పొలాలకు సంబంధించి గెయిల్ పరిశ్రమ వాళ్లు నష్టపరిహారం అందజేయాలని శ్రీకాకుళం కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. మంగళవారం ఆయన మెళియాపుట్టి మండలంలోని గోకర్ణపురం గ్రామపరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్న గ్యాస్ పిగ్గింగ్ (పైప్‌లైన్ క్లీనింగ్) స్టేషన్ నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం గెయిల్ సంస్థ చీఫ్ జనరల్ నవీంద్రసింగ్ కలెక్టర్‌కు ప్రాజెక్ట్ వివరాలు తెలియజేశారు. ఇంటింటికి పైప్‌లైన్ ద్వారా గ్యాస్‌ను సరఫరా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం గెయిల్ సంస్థ ద్వారా భూగర్భ గ్యాస్‌పైపులైన్ పనులను చేయడానికి ముందుకు వచ్చిందని, ఒరిస్సా అంగూరులో పనులు ప్రారంభమైనట్లు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్‌కు వచ్చేసరికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టు యొక్క బాధ్యతలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్ట్ విలువ సుమారు 2600 కోట్లు. అంగూర్ నుంచి శ్రీకాకుళం వరకు 745 కిలోమీటర్ల దూరం ఈ పైపులైన్ వేయనున్నట్లు ఆయన తెలిపారు. పైప్‌లైన్ పనితీరు పరిశీలనకై ఎస్ఈ సబ్ స్టేషన్‌ల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమ నిర్మాణంలో నిబంధనలు పాటిస్తున్నారా లేదా అని సర్వే సిబ్బందితో కలిసి సమీక్షించారు.

## విత్తన గుళికలు తయారీ విధానంపై అవగాహన



**కొత్తూరు, నవంబర్ 8 ప్రభాతవార్త :** మండలానికి చెందిన శోభనాపురం గ్రామంలో విత్తన గుళికలు తయారీ విధానంపై పలువురు మహిళలకు మాస్టర్ ట్రైనర్ ఎస్.సూర్యనారాయణ మంగళవారం అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో ముఖ్యంగా విత్తన గుళికలు తయారీ గురించి అలాగే వాటి వలన రైతులకు కలిగే ప్రయోజనాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతిరైతు వరి పంట తర్వాత ఆరుతడి పంటలు వేయాలని అలాగే ఆరుతడి పంటలు వేసుకునేటప్పుడు 5 నుంచి 9 రకాల పంటలు వేసుకోవాలని రైతులకు సూచించారు. అదే మాదిరిగా విత్తనాలను బీజామృతంతో విత్తనశుద్ధి చేసి విత్తన గుళికలు తయారు చేసి వేసుకోవాలని రైతులకు స్పష్టం చేశారు. విత్తన గుళికలు వలన విత్తనాలు వర్షాలు లేకపోయినా ఆరు నెలల వరకు విత్తనం పాడవ్వకుండా ఉంటుందన్నారు. దీంతో పాటు పక్షులు, చీమల బెడద నుంచి కాపాడుకోవచ్చని తెలియజేశారు. వీటితో పాటు అన్ని విత్తనాల్లో మొలక శాతం అవకాశాలు ఎక్కువ ఉండేఅవకాశముందన్నారు. కార్యక్రమంలో మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, ఐసిఆర్‌పి వి.చిన్నపద్మతో పాటు గ్రామానికి చెందిన మహిళా రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు కత్తులకవిటి, బిటివాడ విద్యార్థులు



**వీరఘట్టం, నవంబర్ 8 ప్రభాతవార్త :** జిల్లాస్థాయిలో జరిగిన క్రీడా పోటీలలో కత్తుల కవిటి, బీటీవాడ హైస్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పప్రి కృష్ణమూర్తి, చిలకలపల్లి రత్నాకరరావులు మంగళవారం విలేకర్లకు తెలిపారు. కత్తులకవిటి పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న జి.రాంబాబు స్విమ్మింగ్ విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. అలాగే బిటివాడ హైస్కూల్‌లో విద్యనభ్యసిస్తున్న ఎ.షన్ముఖరావు వాలీబాల్ విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనేందుకు ఎంపికైనట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల పిఇటిలకు, ఎంపికైన విద్యార్థులకు వారు అభినందనలు తెలిపారు.

## శానిటేషన్ కార్మికులపై రాజకీయ వేధింపులు తగవు!



**రేగిడి, నవంబర్ 8 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న శానిటేషన్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి, గౌరవ వేతనం 10వేలుకు పెంచాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ రామ్మూర్తినాయుడు రేగిడి మండల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శానిటేషన్ కార్మికులకు అతి తక్కువ గౌరవ వేతనం ఇచ్చి ఎక్కువ పని చేయించుకుంటున్నారని 2017 నుంచి పని చేస్తున్నా వీళ్లని కనీసం కార్మికులుగా గుర్తించిన పరిస్థితి కూడా లేదని, వీళ్లకి ఇస్తున్న గౌరవ వేతనాన్ని 10వేలు రూపాయలు పెంపుదల చేసి ఉద్యోగభద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం శానిటేషన్ కార్మికులకు ప్రతినెల క్రమం తప్పకుండా వేతనాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న పరిస్థితి ఉందని, గౌరవ వేతనం పేరుతో అతి తక్కువ వేతనాలు ఇచ్చి తీవ్రంగా శ్రమదోపిడీ చేస్తుందని, గౌరవ వేతనాన్ని పది వేల రూపాయలకు పెంపుదల చేయాలని, పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. వీళ్లకు ఆరోగ్యం బాగోలేకపోయినా కనీసం సెలవులు ఇచ్చిన పరిస్థితి కూడా లేదని, ఉదయం 8నుంచి సాయంత్రం 4 వరకుస్కూల్‌లోనే బందీలుగా పని చేయాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు చిన్నమ్ముడు, స్వప్న, లత, రాములమ్మ, చంద్రకళ, లక్ష్మి, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## 10న వండువ జక్షన్‌లో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**వీరఘట్టం, నవంబర్ 8 ప్రభాతవార్త :** మండలంలోని వండువ గ్రామ జంక్షన్ వద్ద గల శ్రీషిర్డిసాయిబాబా ధ్యాన మందిరం ఆవరణలో ఈ నెల 10వ తేదీన ఉచిత నేత్ర వైద్యశిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త మజ్జి సింహాచలం మంగళవారం విలేకర్లకు తెలిపారు. విశాఖపట్నంకు చెందిన శంకర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్న నేత్ర వైద్య శిబిరానికి అధిక సంఖ్యలో రోగులు హాజరు కావల్సిందిగా ఆయన కోరారు. ఇంత వరకు ఈ సాయిబాబా మందిరం ఆవరణలో జరిగిన ఉచిత నేత్ర శిబిరంలో 2400 మందికి కంటి ఆపరేషన్లను చేయించినట్లు ఆయన వివరించారు.

## ఇలా అయితే సాగేదెలా?

**గార, నవంబర్ 8 ప్రభాతవార్త :** మండలంలోని కోర్ని పంచాయతీలోని పెద్ద చెరువు సుమారు 60 ఎకరాలు విస్తీర్ణంలో కలదు. అయితే ఈ చెరువు కింద సుమారు 250 ఎకరాల పంట పొలాలకు సాగు నీరందించాల్సి ఉంది. అయినా ఈ చెరువు దిగువ ఆయకట్టుకు నీటిసరఫరా చేయడానికి మూడు మదుములు (తూములు)ఉన్నాయి. అయితే ఇవి బ్రిటిష్ కాలం నాడు కట్టినవి. అవి పూర్తిగా దెబ్బతిన్నాయి. దానితో ఒక వేళ చెరువులో ఉంటే ఆ మదుముల ద్వారా నీరు అందించాల్సి ఉంది. కాని ఈ మందుములు దెబ్బతినడం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి మదుములు కొత్తగా నిర్మించాలని రైతులు కోరుతున్నారు.ఈ చెరువును మినీ రిజర్వాయర్ చేస్తే రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని రైతులు అంటున్నారు.

## జోల చెరువు కాలువ పనులు ప్రారంభించిన సర్పంచ్



**సోంపేట, నవంబర్ 8 ప్రభాతవార్త :** సోంపేట మండలం సిరిమామిడి గ్రామ పంచాయతీ పరిధిలో గల జోల చెరువుకు కాలువ తవ్వడానికి పనులను సర్పంచ్ బి.ఈశ్వరమ్మ ప్రారంభించారు. ఈ కాలువ వలన దిగువ ప్రాంతంలో వందల ఎకరాల పంట భూమికి సాగునీరు అందుతుందని ఎన్నో ఏళ్ల కల ఫలించిందని ఆ ప్రాంత రైతులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పిఆర్‌పిఐ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.ధనుంజయ్, బి.కామేశ్వరరావు, సిహెచ్.దామోదర్, కె.సన్యాసిరావు, రైతులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
బుధవారం, 09 నవంబర్ 2022

## హామీలను అమలు పర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్



**ఆమదాలవలస, నవంబర్ 8 ప్రభాతవార్త :** నేను విన్నాను నేను ఉన్నాను అంటూ ప్రజాసంకల్ప పాదయాత్రలో ప్రజల సమస్యలు తెలుసుకుని ఆ సమస్యలను ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రభుత్వం వచ్చిన మూడు సంవత్సరాలలో సుమారు 98 శాతం హామీలను నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. ఆమదాలవలస మండలం కట్యాచార్యులపేట సచివాలయం పరిధిలోని హనుమంతుపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని స్పీకర్ తమ్మినేని మంగళవారం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.ప్రజలు చెప్పే సమస్యలను సావధానంగా వింటూ వెను వెంటనే అధికారులతో మాట్లాడుతూ సమస్యను పరిష్కరించుకుంటూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలులో అర్హులైన లబ్ధిదారులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాలోనే నగదు జమ చేసి వారికి ఆర్థిక భరోసాను కల్పిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి బెండి గోవిందరావు, వైస్ ఎంపిపి మానుకొండ వెంకటరమణ, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుపల్లి శ్రీనివాసరావు, దశరథ, కూటికుప్పల సన్యాసిరావు, చిలకలపల్లి సురేష్, మామిడి ఢిల్లేశ్వరరావు, స్థానిక సర్పంచ్ ఎన్ని చంద్రయ్య, టి.రామారావు, పొన్నాడ రాము, సైలాడ దాసు నాయుడు, బండి రాజులు, కనుగుల కిషోర్,స్థానిక నాయకులు గొద్దు సత్యన్నారాయణ, గురుగుబెల్లి చంద్రయ్య, వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

### కిడ్నీ బాధితునికి అభయం సేవా సంఘం

## రూ.10వేలు ఆర్థిక సాయం



**టెక్కలి, నవంబర్ 8 ప్రభాతవార్త :** మందస మండలం సొండిపూడి గ్రామానికి చెందిన దడ్డ ప్రశాంత్‌కి ఆరోగ్యం బాగోలేక ఆసుపత్రికి వెళితే తన రెండు కిడ్నీలు పాడయ్యాయని, కిడ్నీ మార్పిడి చేస్తే గాని జీవనం కష్టం అని డాక్టర్లు చెప్పారు. మేనత్త కిడ్నీ దానం చేయడానికి ముందుకు వచ్చింది. కాని ఆపరేషన్‌కి ఆర్థిక స్థోమత లేక దాతల సాయం కోసం ఎదురు చూస్తున్నారని తెలుసుకున్న టెక్కలి అభయం యువజన సేవాసంఘం సభ్యులు వెంటనే స్పందించి మంగళవారం 10వేలు రూపాయలు ఆర్థిక సహాయంను ప్రశాంత్‌కి హరిపురం డయాలసిస్ కేంద్రం వద్ద అందజేసినట్లు అభయం యువజన సేవా సంఘం అధ్యక్షుడు దేవాది శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు నెయ్యిల వెంకటరావు, పాసల సత్యం, శంకర్, రామచంద్రారెడ్డి, డయాలసిస్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్న ఏస్ఇబి పోలీసులు



**హిరమండలం, నవంబర్ 8 ప్రభాతవార్త :** వంశధార గొట్టబ్యారేజ్ నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను ఎస్ఇబి పోలీస్ అధికారులు మంగళవారం ఎట్టకేలకు పట్టుకున్నారు. ట్రాక్టర్‌ను హిరమండలం పోలీస్‌స్టేషన్‌లో పెట్టి స్థానిక ఎస్సై జి.నారాయణస్వామి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అయితే ఎందరో ట్రాక్టర్‌ల ద్వారా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నప్పటికీ నా ట్రాక్టర్‌నే అధికారులు టార్గెట్ చేసి పట్టుకుంటున్నారని ట్రాక్టర్ యజమాని తెలియజేస్తున్నాడు. ఇసుక టైర్ బండ్లు ద్వారా తరిగిపోతున్నదని, అలాగే పలుకుబడి ఉన్న వారు రేవులో ట్రాక్టర్ల ద్వారా రవాణ సాగిస్తున్నారని ఆరోపించారు. ఇసుకను ఎక్కువగా టైర్ బండ్లు ద్వారా రవాణా చేసి చాలా డబ్బులు సంపాదించుకుంటున్నారని వీళ్లకి పన్ను కూడా వేయడం లేదని బాధితుడు తెలిపాడు.

## కరాటేలో గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్న సుశీల



**సంతబొమ్మాళి, నవంబర్ 8 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం గచ్చిబౌలి స్టేడియంలో ఈ నెల 6 నుంచి జరిగిన ఆలిండియా ఓపెన్ కరాటే పోటీలలో 56 కిలోల విభాగంలో సంతబొమ్మాళి మండలం వడ్డితాండ్ర గ్రామానికి చెందిన కారుణ్య సుశీల గోల్డ్ మెడల్ సాధించింది. కుటుంబ కట్టుబాట్లు, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ తన లక్ష్యం కోసం అలుపెరగని సాధనతో గోల్డ్ మెడల్ సాధించింది. శభాష్ అనిపించుకుంది ఓ పేదింటి అమ్మాయి. ఈ బాలిక ప్రస్థానంకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. సంతబొమ్మాళి మండలం వడ్డితాండ్ర గ్రామానికి చెందిన కారుణ హరికృష్ణ కుమార్తె అయిన సుశీల పాఠశాల స్థాయి నుంచే కరాటే అంటే మక్కువ ఉండేది. మత్స్యకార (కంద్ర) కులానికి చెందిన సుశీలకు కుటుంబ నేపథ్యంలో కొన్నికట్టుబాట్లు ఉండేవి. అయినప్పటికీ కరాటే సాధన కోసం నిరంతరం పాటు పడుతూ చివరకు తన లక్ష్యం నెరవేర్చుకుని పది మందికి ఆదర్శంగా నిలిచింది. మొదట్లో తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పోటీలకు ఆర్థిక ఇబ్బందులు వల్ల వెళ్లలేనని అనుకుంది అయితే కొంత మంది సహకారంతో వెళ్లి గోల్డ్ మెడల్ సాధించి శభాష్ అనిపించుకుంది.

## ఫ్యామిలీ ఫిజిషియన్ ప్రోగ్రాం వలన ప్రజలకు మేలు



**కోటబొమ్మాళి, నవంబర్ 8 ప్రభాతవార్త :** ఫ్యామిలీ ఫిజిషియన్ ప్రోగ్రాం ద్వారా ప్రజలకు ఆరోగ్యపరంగా మేలు జరుగుతుందని స్థానిక సర్పంచ్ కాళ్ల సంజీవరావు అన్నారు. మండలంలోని నిమ్మాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ప్రజల ముంగిట్లో ప్రభుత్వ వైద్యం అందజేసే కార్యక్రమం కోటబొమ్మాళిలోని ప్రకాష్‌నగర్ కాలనీలో చేపట్టారు. పలువురికి వైద్యపరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ మద్ది నితీష్, హ్యారీ, పిఓ ఆర్.యోగేశ్వరరావు, ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు, ప్రజలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# నాటుసారా అక్రమ రవాణాపై పోలీసులు ఉక్కుపాదం



పాచిపెంట, నవంబర్ 8 ప్రభాతవార్త : మత్తుపదార్థాలైన నాటుసారా అక్రమ రవాణా చేస్తున్న అక్రమార్కులపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండలంలో పనుకు వలస పంచాయతీలో గల పెద్దచీపురువలస గిరిజన గ్రామంలో గ్రామస్తులు సమాచారం మేరకు సోమవారం నాటుసారా అమ్మకాలపై ఎస్ఐ వెంకటరమణ పోలీసులు దాడి చేసి 415 లీటర్ల నాటుసారాను పట్టుకున్నట్లు పార్వతీపురం డిఎస్పీ సుభాష్ విలేకర్లకు తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఉదయం విలేకర్లతో మాట్లాడుతూ నాటు సారా అక్రమ వ్యాపారస్తుల ఏడుగురిని గుర్తించినప్పటికీ ఐదుగురిని అదుపులో తీసుకున్నా మని పరారీలో ఉన్న మరో ఇద్దరిపై వేతుకుతున్నట్లు ఆయన తెలిపారు. విది నిర్వహణలో చురుకుఆ పాల్గొన్న ఎస్.ఐ వెంకటరమణతో పాటు సిసి శ్రీరాములు, కానిస్టేబుల్‌కు నగుదు ప్రోత్సాహం డిఎస్పీ చేతుల మీదుగా అందించారు. సాలూరు రూరల్ సర్కిల్ పరిధిలో పాచిపెంట, సాలూరు మండలాల పోలీస్‌స్టేషన్ పరిధిలో 101 సారా కేసులు నమోదు చేసి 170 మందిని అరెస్టులు చేసి 6697 లీటర్లుగా నాటుసారా పట్టుకున్నట్లు తెలిపారు. అలాగే 38 వాహనాలు సీజ్ చేసినట్లు తెలిపారు. పాచిపెంట పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ మామిడి వెంకటరమణ నేతృత్వంలో ఆరు గంజాయి కేసులు నమోదు అయ్యాయని 277 కేజీల గంజాయి 13 మందిని గంజాయి కేసులో అరెస్టు చేసి బొల్లార వాహనం పట్టుకున్నామన్నారు. ఏ ఒక్కరూ అక్రమ వ్యాపారస్తులకు నాటుసారా ముడి సరుకులు సరఫరా చేసిన వారికి సహకరించిన చట్టరీత్యా నేరమని డిఎస్పీ హెచ్చరించారు. ఈయన వెంట సాలూరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ధనుంయరావు, పాచిపెంట ఎస్.ఐ వెంకటరమణ సిబ్బంది పాల్గొన్నారు.

# పొలంబడి నిర్వహణలో రైతుల్లో సామర్థ్యాన్ని పెంచాలి



బొండపల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త : పొలంబడి నిర్వహణలో రైతుల్లో సామర్థ్యాన్ని పెంచేందుకు వ్యవసాయశాఖ అదికారులు, సిబ్బంది కృషి చేయాలని ఎంపిపి చల్లచల్లంనాయుడు కోరారు. స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో మంగళవారం గజపతినగరం వ్యవసాయ సహయ సంచాలకులు కె.మహరాజన్ అద్యక్షతన పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిపి చల్లచలంనాయుడు మాట్లాడుతూ గజపతినగరం నియోజకవర్గ పరిధిలో గల రైతులు వ్యవసాయంపై ఆదారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. ప్రస్తుతం అధిక పెట్టుబడులు వ్యవసాయంపై పెట్టుకోలేక భూములను సాగు చేసే సరిస్థితిని గుర్తు చేశారు. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి రైతులను ఆర్థికంగా ఆదుకోవడానికి రైతు భరోసా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి వి.టి రామారావు, ఏరువాక కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ కెల్ల లక్ష్మణ్, డాక్టర్ సంధ్యా, జిలాల వ్యవసాయ శిక్షణ కేంరదం ఎపిఒ భారతి, ఉద్యాన అధికారి రాజశేఖర్, నాలుగు మండలాల వ్యవసాయాధికారులు గోపాల్‌కృష్ణ, అనురాధ, ధనలక్ష్మి, మల్లికార్జునరావు, గజపతినగరం, మెంటాడ, దత్తిరాజేరు, బొండపల్లి మండలాల వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం రాజన్నదొరకు నీరాజనాలు




సాలూరు, నవంబర్ 8 ప్రభాతవార్త : వైఎస్సార్ ప్రభుత్వంలో ప్రజలకు ముఖ్యంగా మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అందుతుండటంతో గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో ఉప ముఖ్య మంత్రి పీడిక రాజన్నదొర మహిళలు సంతోషంతో హారతులు పట్టి నీరాజనాలు అందిస్తు న్నారు. మంగళవారం ఉదయం 20 వార్డు వైఎస్సార్ నాయకుడు పిరిడి రామకృష్ణ ఆధ్వ ర్యంలో గడపగడపకు కార్యక్రమం నిర్వహించగా రాజన్నదొర పాల్గొన్నారు. ముందుగా అక్కడకు చేరుకున్న డిప్యూటీ సిఎం కన్యకాపరమేశ్వరి ఆలయం నుంచి వైఎస్సార్ శ్రేణులతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభించారు. ఆయనకు మహిళలు పూలదండలు వేసి హారతులు పట్టి నీరాజనాలు అందిస్తుంటే వైకాపా కార్యకర్తలు రాజన్నకు జై అంటూ వారి ఆనందాన్ని వ్యక్తం చేశారు. వార్డులో డిప్యూటీ సిఎం పర్యటిస్తూ ప్రతి ఇంటి వద్దకు వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదో అలని అరా తీశారు. అక్కడ ఉన్న ప్రజల సమస్యలు అడిగితెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని, పేదల సంక్షేమమే పరమావదిగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి జగన్మోన్‌రెడ్డిని మళ్ళీ ఆశీర్వదించాలని కోరారు. వైకాపా రాష్ట్ర నాయకులు జరజాపు ఈశ్వరరావు, సూరిబాబు, వైస్ చైర్మన్ వంగపండు అప్పలనాయుడు, రాపాక మాధవరావు, గిరి రఘు, వెంకటరమణ, పిట్టా వాసు, పెదబాబు, అంగన్వాడీ, ఆర్పీలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలపై అవగాహన అవసరం : ఎమ్మెల్యే



బొబ్బిలి, నవంబర్ 8 ప్రభాతవార్త : ప్రభుత్వ పథకాలు అందజేసారు మీకు తెలియదా అని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు అన్నారు. దిబ్బగుడ్డివలస పంచాయితీ పరిధిలో ఉన్న రాచ్చెరువు వలస గిరిజన గ్రామంలో 4వ రోజు గడప గడపకు కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి మీకు వచ్చే పథకాలపై అవగాహన నిర్వాహించారు. అందలో కొంతమంది సర్పంచి రామారావు పై విరుచుకు పడ్డారు . మీకు పథకాలు వచ్చాయి మీరు అందరు లబ్ధి పొందారు అయన సర్పంచ్ చేయలేదనడం మంచిదికాదనడం మంచిది కాదన్నారు. ప్రతీ ఇంటికి మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన రెడ్డి అందించిన సంక్షేమపథకాలు అందుతున్నాయి. అని వక్కానించి తెలియ జేసారు. మీరు అన్నిపథకాలలో బాగస్వామిల యున్నారు. ఇల్లు, విద్యా దీవెన, వసతి దీవన, వైద్యసదుపాయాలు అంది లక్షల రూపాయులు లబ్ధి పొందుతున్నారు. మీకు అందవలసినవి సాంకేతిక పరమైనలోపాలేతప్ప మరే ఇతర అవాంతరాలు లేవని ఇంకా మీకు రావలసిన ఏమైనా ఉంటే మీ వాలంటరీని సంప్రదించాలనా అన్నారు.ఇది ప్రజల ప్రభుత్వం మీఇంటివద్దకు అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయి. మీకు ఇంకా గ్రామ పరంగా సమస్యలు ఉంటే నాకుతెలియజేయండి నాను పరిస్కరిస్తానని బరోసా తెలియజేసారు. అధికార్లుకు మీరు గిరిజన ప్రజలకు కావలసిన వసతులు వెంటనే కల్పించాలని ఆదికార్లును అదేశించారు. గ్రామంలో శంబంగి వేణుగోపాల నాయుడు, ఇంటిగోపాలరావు, ఎంపిడిఓ అల్లు బాస్కరరావు, కార్యదర్శి ఉడములు వెంకటనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గజపతినగరంలో ఘనంగా జ్వాలాతోరణం



గజపతినగరం, నవంబరు 8 ప్రభాతవార్త : గజపతినగరం దిగువ వీధిలో సోమ వారం రాత్రి జ్వాలాతోరణం కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏటా ఈ వీధిలో జ్వాలా తోరణం కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. కార్తీక పౌర్ణమి రోజున హరిహరులకు ఎంతో ప్రీతికరమైన కార్తీక మాసంలో ప్రతి రోజు విశిష్టమైనదేనని అయినప్పటికి కార్తీక పౌర్ణమికి ఎంతో ప్రాముఖ్యత ఉన్నది. జ్వాలాతోరణానికి మరింత విశిష్టత ఉంది. మరే నెలలోనూ ఇలాంటి ఆచారం కనబడదు. శివాలయాల ముందు రెండు కర్రలను నిల్చుండబెట్టి ఆ రెండింటికి కలిపి ఎండుగడ్డితో తోరణంలా తయారు చేసి దానిపైన నెయ్యిపోసి మంట వెలిగిస్తారు. దీనినే యమద్వారం అంటారు. ఆ మండుతున్న జ్వాల కింద నుంచి పరమేశ్వరుడ్ని పల్లకిలో మూడుసార్లు ఊరేగింపు చేయడమే ఈ కార్యక్రమం విశిష్టత.

# ప్రధాన మంత్రి పర్యటనను విజయవంతం చేయాలి



శృంగవరపుకోట, నవంబర్ 8 ప్రభాతవార్త : విశాఖలో ఈ నెల 12వతేదీన జరగ నున్న ప్రదానమంత్రి మోడీ పర్యటనను విజయవంతం చేయాలని జడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఎస్.కోటలోని ఎంపిడిఒ కార్యాలయంలో నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో జడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఎస్.కోటలోని ఎంపిడిఒ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విశాఖలో ప్రదానమంత్రి మోడీ పర్యటన సందర్భంగా సుమారు 12 వేల కోట్ల రూపాయలతో వివిధ శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలను అలాగే భారీ ఎత్తున బహిరంగ సభను ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలకు వైసిపి నేతలు కార్యకర్తలు పెద్దఎత్తున బహిరంగ సభను ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలను వైసిపి నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. అలాగే విశాఖను కార్యనిర్వహక రాజధాని చేయాలని, ఉత్తరాంధ్ర ప్రాంతం అభివృద్ధి చేయాలని కోరుతూ ప్రదానమంత్రి ఎదుట పెద్దఎత్తున మన వాణిని వినిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజు, కొప్పల వెలమ కార్పొరేషన చైర్మన్ నెక్కలనాయుడుబాబు, జడ్పీటీసీలు, ఎంపిపిలు, సర్పంచ్‌లు, వైసిపసి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీలా.. జగడాల కాలనీలా..



పార్వతీపురం, నవంబర్ 8 ప్రభాతవార్త : పట్టణ పరిసర ప్రాంతాల్లో పేదలకు ఇళ్ల కోసం ఏర్పాటు చేసినవి జగనన్న కాలనీలా లే జగడాల కాలనీలా అని జనసేన పార్టీ నాయకులు ప్రశ్నించారు. మంగళవారం జనసేన పార్టీ జిలా నాయకులు విలేకర్లతో మాట్లాడుతూ పార్వతీపురం పట్టణ సమీపం లోని కొత్తవలస గోపాలపురం, మరికి, నర్సిపురం, పరిసర ప్రాంతాల్లో జగనన్న లే అవుట్లు ఏర్పాటు చేసి అందులో పేదవారికి ఇల్లు మంజూరు ప్రభుత్వం జగనన్న కాలనీలుగా పిలు స్తోందన్నారు. అయితే గత కొద్ది రోజులూ జగనన్న కాలనీలు జగడాల కాలనీలుగా మారా యని ఎద్దేవా చేశారు. కొంతమంది లబ్ధిదారులు తమ దృష్టికి వారి సమస్యలను తీసుకొచ్చా రన్నారు. గతంలో తమకి ప్రభుత్వం కొత్తవలస గోపాలపురం గ్రామాల మద్యలో ఏర్పాటు చేసిన జగనన్న లేఅవుట్‌లో పట్టాలు ఇచ్చి, స్థలాలు చూపించారన్నారు. ఇదిలా ఉండగా ఇటీవల కొంత మంది వచ్చి తమ స్థలంలో పునాదుల వేయటం చూసి అది మాకు కేటాయించిన స్థలం అని చెబితే మాకు అక్కడ పునాదులు వేసుకోమన్నారు. అంటూ మీకు నచ్చిన దగ్గర చెప్పు కోండని సమాధానాలు చెబుతున్నారన్నారు. కొంతమంది ప్రజాప్రతినిధుల అండదండలతో వీరు జగననన కాలనీలో తమ జులుం చలాయిస్తున్నారని వాపోయార న్నారు. ప్రజాప్రతి నిధులు అండదండలతో ఆ కాలనీలో వారి ఆగడాలు పెచ్చుమీరుతు న్నాయన్నారు. అలాగే కొంతమంది నాయకులు ఆయా కాలనీలో కమ్యూనిటీ హాళ్లు, ప్రభుత్వ కార్యాలయాల కోసం కేటాయించిన స్థలాలను అమ్మకాలు చేసుకుంటునానరని ఆరోపణలు తమ దష్టివచ్చాయన్నారు. ఈ జగడాల వెనుక ఉన్నదెవరో ఉన్నతాధికారులు బయటపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. లేని పక్షంలో తామే రోడ్డు ఎక్కుతామని హెచ్చరించారు. పార్వతీపురం పట్టణంలో ఏం చేసినా అడిగేవారు లేరని దీమాతో ఉన్న ప్రజాప్రతినిధులకు, వారికి కొమ్ముకాసి అధికారులు, సిబ్బందికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

# ప్రజా సేవకే నా జీవితం అంకితం

– టిడిపి మండల అధ్యక్షుడు ఆనంద్‌కుమార్ – ఘనంగా ఆనంద్‌కుమార్ జన్మదినోత్సవం



నెల్లిమర్ల, నవంబరు 8 ప్రభాతవార్త : ప్రజా సేవకే తన జీవితం అంకితమని సామాజిక సేవకుడు, ఎయిమ్ విద్యా సంస్థల అధినేత, టిడిపి మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ అన్నారు. ఆనంద్‌కుమార్ 46వ జన్మదినోత్సవ వేడుకలు మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రం నెల్లిమర్లలోని తామస్‌పేటలో స్థానికులు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆనంద్‌కుమార్ భారీ కేక్‌ను కట్ చేసి సంబరాలు చేసు కున్నారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆనంద్‌కుమార్ మాట్లాడారు. ప్రజా సంక్షేమానికి తన స్వంత నిధులు ఖర్చు చేసేందుకు తాను కట్టుబడి ఉన్నానని ప్రకటించారు. ఇప్పటికే తామస్‌పేటలో అగ్ని బాధితులకు శాశ్వత ఇళ్లను నిర్మించి సహాయపడ్డానని అన్నారు. అలాగే పలు గ్రామాల్లో గ్రంధాలయాలు, వ్యాయామ శాలలు నిర్మించానని అన్నారు. అంతకు ముందు బొడ్డపేట, కొత్తపేటల్లో ఆనంద్‌కుమార్‌కు అభిమానులు పెద్ద సంఖ్యలో పూలమాలలువేసి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. నెల్లిమర్ల రామతీర్థం జంక్షన్‌లో ఆనంద్‌కుమార్‌కు క్రేన్‌తో గజ మాలను వేసి అభిమానులు తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాల్లో సుమారు 123 మంది యువకులు రక్తదానం చేశారు. రోటరీ, ఎన్‌విఎన్ బ్లడ్‌బ్యాంకుల సిబ్బంది రక్తసేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి, టిడిపి రాష్ర్ట కార్యదర్శులు కర్రోతు బంగార్రాజు, మహంతి చిన్నంనాయుడు, మాజీ ఎంపిపి కంది చంద్రశేఖర్, కర్రోతు సత్యనారాయణ, మహంతి శంకరరావు, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, పతివాడ అప్పలనాయుడు, జిల్లా కార్యదర్శిలు లెంక అప్పలనాయుడు, లెంక హైమావతి, తెలుగు యువత నాయకుడు అట్టాడ శ్రీధర్ (బుజ్జి), నగరపంచాయితీ అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి, బయిరెడ్డి నాగేశ్వరరావు, అవనాపు సత్యనారాయణ, పసుపులేటి గోపి, రెడ్డి వేణు, కలిశెట్టి శ్రీనివాసరావు, కళ్యాణపు సత్యనారాయణ, గురాన చక్రధర్, కింతాడ కళావతి, పతివాడ విద్యాసాగర్‌నాయుడు, దన్నాన రామ్మూర్తి, చింతపల్లి రమణ, కాళ్ల రాజశేఖర్, మహిళా నాయకురాళ్లు చిల్లా పద్మావతి, సుహాసిని, సునీత, కృష్ణవేణి, సత్యవతి, మీనాక్షి, రామలక్ష్మి తదితరులు పాల్గొని ఆనంద్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# దేవాలయాల అభివృద్ధికి సహకరించాలి



గరుగుబిల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త : తోటపల్లి గ్రామ నందు 1969లో సాక్షాత్కరించిన శ్రీనివాసుడు నాలుగు దశాబ్దాల పాటు వైభోపేతంగా లక్షలాది ప్రజల పూజలందుకున్నారు. గత దశాబ్ద వివిధ రకాల కారణాలతో భక్తుల తాకిడి తగ్గింది. స్వామివారి సన్నిదిలో వివాహాలు జరిపిస్తే శుభం కలుగుతుందని నమ్మకంతో వేలాది వివాహాలకు వేదికగా నిలిచిన కల్యాణ మండపాలు, దేవుని ప్రాంగణాలు శిథిలమై పోయాయి. ఈ పరిస్థితికి బాద్యులు ఎవరైనా... మాదే బాద్యతగా బావించి గరుగుబిల్లి, పార్వతీపురం, కురుపాం, జియ్యమ్మవలస, గుమ్మలక్ష్మీపురం, వీరఘట్టం తదితర మండలాల గ్రామాల్లో ప్రజలు, భక్తులు తోటపల్లి దేవాలయాల అభివృద్ధి సేవాట్రస్టు పేరుతో ఒక సంస్థగా ఏర్పడ్డాయి. స్థానిక ఎమ్మెల్యే, ఎండోమెంటు అధికారులు, దాతల సహకారంతో అభివృద్ధి పనులకు అండగా నిలిచారు. సంవత్సరాల నుంచి వెలసిపోయిన బొమ్మలకు, ప్రాంగణాలుకి కిమిడి శ్రీరామ్మూర్తి సహకారంతో రంగులు వేయడం జరుగుతుంది. గ్రామాల్లో అద్యాత్మిక చైతన్యానికి కళా బృందాలను ఏర్పాటు చేయడానికి ప్రయత్నించడం జరుగుతుంది. పేరకు పోయిన శిథిలాలను తొలగించే ప్రయత్నం మొదలు పెట్టారు. టూరిజం శాఖ సహాయం కోసం ఈ రోజు జిల్లా కలెక్టర్ కలవడం జరిగింది. ఈ నెల 12వ తేదీన విశాఖ వస్తున్న ప్రదాన మంత్రి దృష్టికి తీసుకెళ్లడానికి స్థానిక ఎం.పి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కలిసి వినతులు ఇవ్వడానికి సన్నద్ధమవుతున్నారు. దాతలు, భక్తులు పెద్ద మనసుతో విరాళాలు ఇచ్చి పూర్వవైభవం తీసుకురావడానికి ముందుకు రావాలని దేవాలయాల అభివృద్ధి సేవా ట్రస్టు సభ్యులు కోరుతున్నారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం

25 Glorious years

వార్త

బుధవారం, 09 నవంబర్ 2022

# కాంట్రాక్టర్ల ఇళ్లలో ఎం.బుక్కులు!

## నగరపాలక సంస్థలో వింతపోకడ!



విజయనగరం కార్పొరేషన్ (ప్రభాత వార్త) : రాష్ట్రంలో ఏ మున్సిపల్ కార్పొరేషన్‌లో లేనివిధంగా విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్‌లో కాంట్రాక్టర్ల వింతపోకడ కొనసాగుతోంది. రాజకీయ నాయకుల పెత్తనం వల్ల నగరపాకల సంస్థలో కాంట్రా క్టర్లు ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇందుకు ఉదాహరణగా మున్సిపల్ ఇంజనీర్ల వద్ద ఉండవలసిన ఎం.బుక్కులు కాంట్రాక్టర్ల ఇళ్లల్లో ఉంటున్నాయని ఆరోపణలు వినవస్తున్నాయి. ముఖ్యంగా అభివృద్ధి పనుల నిమిత్తం బిల్లులు చెల్లింపునకు సంబంధించిన రికార్డులు, ఎం.బుక్కులు నేరుగా కమిషనర్ పేషీకి కొంతమంది కాంట్రాక్టర్లు తీసుకువెళుతున్నారంటే మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం పనితీరు, కాంట్రాక్టర్ల హవా ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చునని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా కొంతమంది కాంట్రాక్టర్లు ఎం.బుక్కులను తమ ఇళ్లకు తీసుకువెళుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటిని తిరిగి కార్యాలయానికి అప్పగించడం లేదని విమర్శలు కూడా వస్తున్నాయి. కొన్ని అభివృద్ధి పనులకు సంబంధించిన ఎం.బుక్కులు కనిపించడంలేదనే ప్రచారం నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగంలో జరుగుతోంది. సాధారణంగా బిల్లులు చెల్లింపునకు సంబంధించిన రికార్డులు, ఎం.బుక్కులు ఇ1 గుమస్తా ద్వారా కమిషనర్ పేషీకి కానీ, కమిషనర్ చాంబర్‌కు కానీ వెళ్లాలి. అయితే విజయనగరం నగరపాలక సంస్థలో అటువంటి పరిస్థితులు లేవు. కాంట్రాక్టర్లే నేరుగా ఎం.బుక్కులను తీసుకువెళ్లడం పరిపాటిగా మారింది. సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్లు నిర్లక్ష్యం వల్ల ఈవిధంగా జరుగుతుందని విమర్శలు వస్తున్నాయి. దీనిపై నగరపాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.శ్రీనివాసరావును మంగళవారం సాయంత్రం వివరణ కోరగా ఎవరిదగ్గరైనా ఎం.బుక్కులు ఉంటే తిరిగి ఇవ్వాలని కాంట్రాక్టర్లను కోరామన్నారు. ఎం.బుక్కులు ఇవ్వని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇక నుంచి నేరుగా ఇ1 గుమస్తా ద్వారా ఎం.బుక్కులను కమిషనర్ పేషీకి పంపిస్తామన్నారు.

# రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మర్యాదపూర్వకంగా కలిసిన సిటియు విసి తేజస్వి కట్టిమని



విజయనగరం (ప్రభాత వార్త) : అత్యున్నత రాజ్యాంగ పదవిని అలంకరిం చిన మొట్టమొదటి వ్యక్తిగా ద్రౌపది ముర్ము చరిత్ర సృష్టించారని, గిరిజన సామాజిక వర్గం నుంచి దేశంలోనే అత్యంత ఉన్నతమైన రాజ్యాంగ పదవిని పొందిన మహిళ ద్రౌపది ముర్ము అని కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ టి.వి.కట్టిమని అన్నారు. నూతనంగా ఎన్నిక కాబడిన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఆయన ఢిల్లీ రాష్ట్రపతి భవనంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలను తెలియజేశారు. ఈ సందర్భంగా టి.వి.కట్టిమని రాష్ట్రపతి ముర్మును అభినందించడమే కాకుండా గిరిజన విశ్వవిద్యాలయ ్యరపథమ స్నాతకోత్సవానికి ముఖ్య అతిధిగా సందర్శకుని హోదాలో) విచ్చేయాలని ఆహ్వానించగా దానికి ఆమె సానుకూలతను తెలియజేశారు. ఈ సందర్భంగా విసి కట్టిమని రాష్ట్రపతికి కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం యొక్క స్థితిగతులను వివరించారు. అనంతరం గిరిజనుల విద్యకి సంబంధించి5న వివిద సహస్యలు, వాటి కొరకు పరిగణలోకి తీసుకోవలసిన వివిధ పరిష్కార మార్గాలకు సంబంధించి అంశాలు చర్చకు వచ్చాయని, నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ ద్వారా గిరిజన విద్యార్థులకు చేకూరవలసిన వివిధ ప్రయోజనాలు చర్చకు వచ్చాయని ప్రొఫెసర్ కట్టిమని తెలిపారు.

# ఘనంగా అయ్యప్ప పడిపూజ



విజయనగరం (ప్రభాత వార్త) : పూల్‌భాగ్‌లో కొలువైన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద కార్తీక పౌర్ణమి సందర్భంగా అయ్యప్పస్వామికి పడిపూజ, జ్వాలాతోరణం నిర్వహించారు. గురు స్వాములు తాతయ్యలు ఆధ్వర్యంలో వేలాది మంది మాలధారుల శరణుఘోష నడుమ కన్నుల పండువగా పడిపూజ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి హాజరయ్యారు. అయ్యప్పస్వామి మాలధారులకు పడిపూజ చాలా ముఖ్యమైనదని, దీక్ష తీసుకున్న ప్రతి ఒక్కరూ గ్రంధాలు పఠించడం వల్ల సనాతన ధర్మాలు తెలుసుకుని పవిత్ర నియమాలవైపు దృష్టి కలిగి, క్రమశిక్షణకు అలవాటుపడతారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కట్టమూరి శంకరరావు మాట్లాడుతూ సుమారు 6 వేల మంది భక్తులు హాజరయ్యారని, వారికి పడిపూజ, ఆకుపూజ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కమిటీ కార్యదర్శి సతీష్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పనులలో అందరూ భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు. కోశాధికారి రవ్వా వెంకటేశ్వరరావు, సభ్యులు ఆల్తి నాగరాజు, ఏడు కొండలు, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కుమ్మరిగుంట శ్రీనివాసరావు, 2వ డివిజన్ కార్పొరేటర్ బండారు ఆనంద్, పులపర్తి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శంబలనగరి చిత్రం విడుదల!



శృంగవరపుకోట, నవంబర్ 8 ప్రభాతవార్త : మండలంలోని రాజీపేట గ్రామంలో శ్రీ గాయత్రి తపశ్వి శంబలనగరి ఆద్యాత్మిక చైతన్య క్షేత్రంకు సంబందించి శంబలనగరి అనే అద్యాత్మిక చిత్రంను ధ్యానం అమ్మ చేతులు మీదుగా విడుదల చేశారు. ప్రముఖ చిత్ర నిర్మాణ సంస్థ డిటిజల్ వీడియోస్, టివీ టూరిజం, గృహ ఇండియా సంయుక్త నిర్వహణలో ప్రముఖ దర్శకుడు జాతీయ అవార్డు గ్రహీత మణిభూషణ్ దర్శకత్వంలో గాయత్రీ మాత శంబలనగరి చిత్రం నిర్మాణం జరిగింది. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు మణిభూషణ్ మాట్లాడుతూ మహర్షుల చైతన్య శక్తిని ఒకే చోట పొందే అవకాశం ఉనన ఒక ఒక ఆద్యాత్మిక చైతన్య క్షేత్రం శంబలనగరి అని తెలిపారు. ఈ ఆద్యాత్మిక క్షేత్రంను ప్రతీ ఒక్కరూ దర్శించుకోవాలన్నారు. ఈ శంబలనగరి చిత్రంను ప్రతీ ఒక్కరూ చూసి తరించాలని అలాగే ఈ అవకాశం ఇచ్చిన ధ్యానం నాన్న ధన్యవాదాలు అర్పించుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హీరో అదితయభూషన్, ఎడిటర్ నీరజభూషణ్, సిఇఒ సీతారామస్వామి, విశాఖలోని శ్రవణ్, ఫిస్సింగ్ సంస్థ చైర్మన్ జి.సాంబశివరావు, శంబలనగరి ఆశ్రమ శిష్యులు సదాశివరావు, రమేష్, కిశోర, మధు తదితరులు పాల్గొన్నారు.

## సత్యదేవుని సన్నిధిలో పౌర్ణమి వ్రతాలు



అల్లిపురం, నవంబర్ 8, ప్రభాతవార్త

ఇసుకకొండ దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీరమాసత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో ఆలయ అర్చకులు పి నరసింహాచార్యులు పౌర్ణమి వ్రతాలు ఘనంగా నిర్వహించారు. శ్రీ స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదములు స్వీకరించారు. ఆలయ ఈవో నగేష్, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎంవి రాజశేఖర్, శ్రీహరిసేవ అధ్యక్షులు ఎన్ అప్పారావు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంగీత శ్రేష్ట ద్వారం వెంకటస్వామి నాయుడుకు నీరాజనం



అల్లిపురం, నవంబర్ 8, ప్రభాతవార్త

వాయులీన వాద్యంలో శాస్త్రీయ సంగీతానికి వన్నె తెచ్చిన కళాస్రష్ట ద్వారం వెంకటస్వామి నాయుడని మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ అన్నారు. ప్రముఖ వాయులీన విద్యాంసులు ద్వారం 129వ జయంతి సందర్భంగా మంళవారం ఉదయం ఆర్కే బీచ్ రోడ్డులో ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆద్వర్యంలో ద్వారాం వెంకటస్వామి విగ్రహానికి పూలమాలలు వేసి నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా దాడి సత్యనారాయణ మాట్లాడుతూ కర్ణాటక సంగీతం సారంగిపై వినపించ వచ్చని నిరూపించిన ప్రధమ వ్యక్తి ద్వారం అని కోనియాడారు. శంఖారావం అధ్యక్షులు బొమ్మిడి సత్యనారాయణ మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ గాయకుడు ఘంటసాలకు సంగీతాన్ని ఉచితంగా నేర్పించిన మహానీయుడు ద్వారం అని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సమైఖ్య భారతి జాతీయ సమన్వయకర్త పి కన్నయ్య, ప్రజాగ్రంధాలయాల అభివృద్ధి సంస్థ అద్యక్షులు పిఎస్ఎన్ మూర్తిలు మాట్లాడుతూ వాయులీన, తంబూరా, వీణా, వ్యాసాలు రాయడంలో గొప్ప గుర్తింపు పొందారన్నారు. ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు కార్యదర్శి చెన్నా తిరుమలరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంగీత సంస్థల ప్రతినిధులు, కళాకారులు పాల్గొన్నారు.

## మర్రిపాలెం కల్వారివర్షిప్ సెంటర్ మందిరంలో ఉత్తరాంధ్ర జిల్లాల సమావేశం

అల్లిపురం, నవంబర్ 8, ప్రభాతవార్త



క్రిస్టియన్ మైనారిటీ డెవలప్మెంట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో విశాఖపట్నం మర్రిపాలెం కల్వారివర్షిప్ సెంటర్ మందిరంలో ఉత్తరాంధ్రా జిల్లాల సమావేశం నిర్వహించారు. శ్రీకాకుళం జిల్లా సిఎం డీసీ అధ్యక్షులు రవితేజ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్ల వరపు జాన్‌వెస్లీ హాజరయ్యారు. ఉత్తరాంధ్ర జిల్లాలకు సీఎండిసీ ఆద్వర్యంలో కుట్టుమిషన్ల పంపిణీ జాన్ వెస్లీ ప్రారంభించారు. జాన్‌వెస్లీ మాట్లాడుతూ సీఎండిసి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయటకు మెడికల్ క్యాంపులు నిర్వహించుటకు ఆపదలో ఉన్నవారికి ఆదుకొనుటకు మొదలగు ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తుందని సీఎండీసీని కొనియాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి క్రైస్తవ సమాజమునకు ఏ ముఖ్యమంత్రి చేయనివిధంగా అనేక సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని తెలియజేశారు. ఆయా జిల్లాల నుంచి వచ్చిన పాస్టర్లు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి పాస్టర్లకు అందించిన గౌరవ వేతనం గూర్చి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ సమావేశంలో సిఎండిసి ఫౌండర్ బిషప్‌పందు ప్రేమ్‌కుమార్, అధ్యక్షులు డేవిడ్ పాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుణసామ్యూల్, జనరల్ సెక్రటరీ జీవన మూర్తి, ఉత్తరాంధ్ర జిల్లాల చైర్మన్ జయ్‌కుమార్ మరియు ఆయా జిల్లాల చైర్మన్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ సెక్రటరీలు, సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి వారి తొమ్మిదవ వార్షికోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

### ప్రముఖ పారిశ్రామికవేత్త ఎంవిఆర్ చేతుల మీదుగా ఆవిష్కరణ

అనకాపల్లి, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా పరవాడ మండలం లంకెలాలెం జంక్షన్ లోని శ్రీ అభయాంజనేయస్వామి వారి తొమ్మిదవ వార్షికోత్సవం పురస్కరించు కొని సోమవారం ప్రముఖ పారిశ్రామికవేత్త ఎం వి ఆర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎంవిఆర్‌కు వార్షికోత్సవం సంబరాలు ఆహ్వాన పత్రికను అందజేసి ఆయన చేతుల మీదుగా పోస్టర్ ను తన కార్యాలయంలో ఆవిష్కరింపజేశారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ మాట్లాడుతూ 9ఏళ్లుగా ఈసంబరాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్న జాతర కమిటీని అభినందించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కాపు జేఏసీ ప్రధాన కార్యదర్శి కోరుకొండ పద్మ, అనకాపల్లి కాపు జేఏసీ అధ్యక్షురాలు గొనన రమాదేవి, గొంతున భారతి పాల్గొనగా ఆలయ కమిటీ చైర్మన్ మధాసు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి మాడక రమేష్ నాయుడు, సొరనేని శ్రీనివాసరావు, తుల సాల నరసింగరావు బొండ నారాయణరావు, తనుకు సత్యనారాయణ, ఏలముర్తి బుజ్జి, ఎర్ర అప్పలరాజు పాల్గొన్నారు.

## విద్యతో పాటు నైపుణ్యం పెంపొందించుకోవాలి

ప్రభాతవార్త, విశాఖపట్నం



విద్యార్థులు విద్యార్థి దశలోనే విద్యతో పాటు నైపుణ్యంలోను మెలుకువలు నేర్చుకోవాలని విశాఖపట్టణం శ్రీచైతన్య పాఠశాలల ప్రాంతీయ పర్యవేక్షకులు వై.ఆశిబాబు అన్నారు. ఎన్ఎడి కూడలి మర్రిపాలెం రోడ్డు నందు గల శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా) దేశ వ్యాప్తంగా పతిష్టాత్మకంగా నిర్వహించే ప్రాజెక్టు రూపకల్పనలో తమ ఎన్ఎడి బ్రాంచ్‌కు చెందిన విదా ్యర్థులు పాల్గొంటున్నరని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్‌బిఐ సీనియర్ మేనేజర్ సి.ఎస్.రామన్ విద్యార్థులకు నాసా కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులు (నాసా) ఎంపిక కావాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులలో ఉన్న ప్రతిభపాటవాలను, నైపుణ్యాన్ని అభినందించారు. పాఠశాల ప్రిన్సిపల్ జె.మహేష్ మాట్లడుతూ తమ సంస్థ విద్యార్థులకు చదువుతో పాటుగా వారిలోని దాగి ఉన్న నైపుణ్యలను కూడా వెలికి తీసేవిధంగా కరిక్యులం రూపొందించబడిందన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ టి.సురేష్, సి.బ్యాచ్ ఇంచార్జ్ బి.సాంబయ్య, నాసా ఇంచార్జ్ పి.జటిలయ్య, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విభజన హామీలకు పాతర వేసిన వైసీపీ మంత్రులు



### -మాజీ ఎమ్మెల్సీ నాగజగదీష్

అనకాపల్లి, ప్రభాతవార్త

ప్రధాని నరేంద్రమోడీ పర్యటనను రాజకీయాలు చేయ్యొద్దుని పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్ చిలక పలుకులు పలకడం చూస్తే దెయ్యాలు వేదాలు వల్లించిన రీతిలో ఉందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ఘాటుగా విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి రాజధానికి శంకుస్థాపన చేసి సుమారు 10వేల కోట్లుతో అభివృద్ధిచేసిన అమరావతిపై నిత్యం రాష్ట్ర మంత్రులు శాసనభ్యులు వైసీపీ నాయకులు గ్రాఫిక్స్ అని స్మశానమని భ్రమరావతిని అనేక వక్ర భాస్యాలు మాట్లాడి హేళన చేసిన అమరావతిని నిర్వీర్యం చేశారని ఈ రోజుప్రధాని మోడీ పర్యటన రాజకీయం చేయొద్దని చూస్తుంటే వైసీపీ ద్వంద్వ వైఖరి తేటతెల్లమవుతుందని నాగ జగదీష్ అన్నారు. రాష్టానికి రావసిన విభజన హామీలను ప్రత్యేక హోదాను పొలవరం ప్రాజెక్టు నిధులనుబుందేల్‌ఖండ్ తరహా ప్రతే ్యక నిధులు కేటాయింపు వాల్తేర్ డివిజన్ తో కలిపిన విశాఖ రైల్వే జోన్ విశాఖ చెన్నై పారిశ్రామిక క్యారిడార్ కు నిధులు విడుదల విషయం విశాఖ విజయవాడ మెట్రో లైన్ ప్రాజెక్టులను విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రేవేటీకరణ చేయకుండా ప్రభుత్వ రంగంలోనే అభివృద్ధి చేస్తామనే ప్రకటన తదితర అంశాలు మీద నోరు మెదపని దద్దమ్మలు ప్రధాని స్వాగతం సత్కారాలు చూపిస్తున్న చొరవ ఈ ప్రధాన సమస్యలపై ఎందుకు నోరు మెదపడం లేదని కేంద్రాన్ని ప్రశ్నించడం లేదని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కేసులకు భయపడి రాష్టాన్ని గాలికి వదిలేసి రాష్ట్ర అభివృద్ధికి తూట్లు పొడుతున్నారని అన్నారు. ప్రదాని స్వాగత కార్యక్రమాల్ని తెలుగుదేశం పార్టీ వ్యతిరేకించడం లేదని రాష్ట్ర ప్రయోజనాలను విభజన హామీలను సాదించడానికి కృసి చేయాలని టీడీపీ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. రాష్ట్ర టిఎన్‌టియూసి ఉపాధ్యక్షులు దనాల విష్ణుచౌదరి, పార్లమెంట్ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి మళ్ల గణేష్, తెలుగు రైతు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అక్కిరెడ్డి రమణబాబు, పార్లమెంట్ కమిటీ కార్యదర్శి కుప్పిల జగన్ పాల్గొన్నారు.

## గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ -2023 లోగోను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి

### - కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి




అల్లిపురం, నవంబర్ 8, ప్రభాతవార్త

విశాఖపట్నంలో జరగనున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్-2023 లోగోను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి పరిశ్రమల, వాణిజ్యం ఐటీ, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, పరిశ్రమల శాఖ స్పెషల్ సీఎస్ కరికాల వలవెన్, మారిటైం బోర్డు సీఈఓ ఎస్ షన్‌మోహన్, ఏపీఎంఎస్ఎంఈ చైర్మన్ వంకా రవీంద్రనాథ్, పరిశ్రమల శాఖ సలహాదారు ఎల్ శ్రీధర్, ఏపీఐడీసీ చైర్‌పర్సన్ బండి పుణ్యశీల, సీఐఏపీ చైర్మన్ ఎస్ నీరజ్, ఏపీఐడీసీ డైరెక్టర్లు ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి

### ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పిలుపు

అల్లిపురం, నవంబర్ 8, ప్రభాతవార్త





ఈనెల 11వ తేదీల్లో విశాఖపట్నం విచ్చేయుచున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగనో ్మహన్‌రెడ్డి పర్యటన విజయవంతం చేయాలని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పిలుపు నిచ్చారు. ఈమేరకు విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం పరిధిలోగల కార్పొరేటర్‌తో కలిసి మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యురాలు వరుదు కళ్యాణి రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం, వికెపిసిపిఐఆర్ చైర్మన్ చొక్కాకుల లక్ష్మీ వెంకటరావు జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్ బర్కత్ ఆలీ కార్పొరేటర్లు కె అనిల్‌కుమార్‌రాజు, సాడిపద్మారెడ్డి, ఆళ్ల లీలావతి, శ్రీనివాస్, పి ఉషశ్రీ, కె కామేశ్వరి, వి ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, చల్లా రజిని ఈశ్వరరావు, కె వి యన్ శశికళ కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, వార్డు అధ్యక్షులు నీలి రవి, పీలా వెంకటలక్ష్మి, గుజ్జు వెంకటరెడ్డి, పైడి రమణ, జి వి రమణి కె పి రత్నాకర్, దుప్పులపూడి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్స్ బాక్కర్ రాజు, కె వెంగలరావు, బులుసు జగదీష్, పోతు సత్యన్నారయణ, డైరెక్టర్లు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ నిర్మూలన లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న వ్యక్తి సీఎం జగన్మోహన్‌రెడ్డి

### -స్కిల్ హబ్‌ల ద్వారా ఉపాధి అవకాశాలు సగమనం : ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ వెల్లడి





అల్లిపురం, నవంబర్ 8, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాది అవకాశాలు పెంపొందించుటకు స్కిల్ హబ్ నైపుణ్య కేంద్రాన్ని మంగళవారం విశాఖ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ ఏపీఐఐసీ డైరెక్టర్ మొల్లి అప్పారావు మంగళవారం మద్దిలపాలెంలో గల డాక్టర్ వీఎస్ కృష్ణ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో ప్రారంభించారు. నైపుణ్య కేంద్రాల ద్వారా శిక్షణ అందించి తద్వారా ఉపాదికి మార్గం సుగమనం అవుతుందని ఈ సందర్భంగా వంశీకృష్ణ యాదవ్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి యువతీ యువకులకు ఉపాది అవకాశాలు కల్పించుటకు అన్ని నియోజకవర్గ కేంద్రాలలో స్కిల్ హబ్‌లు ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఐ.విజయబాబు, స్కిల్ డెవలప్మెంట్ డైరెక్టర్ సాయి చైతన్య, ఉమామహేశ్వరావు, సుధీర్, వైసీపీ యువజన విభాగ నాయకులు చొక్కర శేఖర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 58వ వార్డు పార్టీ సీనియర్ నాయకులను పరామర్శించిన ఆడారి ఆనంద్‌కుమార్





అల్లిపురం, నవంబర్ 8, ప్రభాతవార్త

58వ వార్డు సీనియర్ నాయకుల ములగాడ గ్రామంలో వారు స్వగృహంనందు ధర్మాల వేణుగోపాల్ రెడ్డిని పిలకవానిపాలెం గ్రామంలో వారి స్వగృహం నందు గొందేసి చిన సత్యనారాయణరెడ్డిని, అన్నపూర్ణ నగర్ నగర్లో వారి స్వగృహం నందు శ్రీనివాసరాజు శాస్త్ర చికిత్స చేయించుకున్న తదుపరి విశ్రాంతి తీసుకుంటున్న సీనియర్ నాయకులను పరామర్శించి ఆరోగ్యపరంగా ఏ ఆపద వచ్చిన మా నుంచి పూర్తి సహకారం అందిస్తామని పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ భరోసా ఇచ్చారు. పరామర్శించి మునుపటి వలే ఆరోగ్యవంతంగా కోలుకొని పార్టీ కార్యకలాపాలలో పాలుపంచుకొని పార్టీ కార్యక్రమాలను మరింత వేగంగా ముందుకు తీసుకుని వెళ్లాలని ఆడారి ఆనంద్‌కుమార్ కోరారు. త్వరగా ఆరోగ్యపరంగాకొలుకోవాలని ఆశిస్తూ వారికి పార్టీ పరంగా మనమంతా ఒకటే కుటుంబం అని కష్టంలో మీ కుటుంబ సభ్యులో ఒకరిగా వుంటు అండగా ఉంటామని ఆడారి ఆనంద్‌కుమార్ భరోసా కల్పించడం జరిగింది. ఈకార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గులిగిందల కృష్ణ, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు పీవీ సురేష్, 59వ వార్డు అధ్యక్షులు పుర్రె సురేష్, 61వ వార్డు ఇంచార్జి దాడి సత్యనారాయణ, సోషల్ మీడియా నియోజకవర్గం కో కన్వీనర్ స్పందన బాబురావు, సంపత్ , పార్టీ నాయకులు టి వెంకటరమణి, వరహాలు, గొందేసి పెద సత్యనారాయణరెడ్డి ఏదూరి అప్పలస్వామి , రాజు,కృష్ణ అప్పారావు, పిలకరమణ, కారాడ రాంబాబు, జగన్నాథం, సత్య, సుబ్బలక్ష్మి పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీఆంజనేయస్వామి వారి దేవస్థానంలో మన్యుసుక్త హోమం

అల్లిపురం, నవంబర్ 8, ప్రభాతవార్త

కార్తీక పౌర్ణమి సంద ర్భంగా నగరంలోని మెయి న్‌రోడ్డు పూర్ణామార్కెట్ దరి వేంచేసిన శ్రీ ఆంజ నేయస్వామివారి దేవస్థానంలో మన్యుసూక్త హోమం నిర్వహించారు. ఈ పూజకు 516/రూపాయలు హోమం ప్రతినెల పౌర్ణమి నాడు జరుగునని హోమం ఫలితం నరగోషా, శత్రుగొషా, రుణ బాధ నివారణ, గ్రహశాంతి కార్యసిద్ధి జరుగునని దేవాలయం కార్యనిర్వహాణాధికారి అల్లు జగన్నాధరావు తెలియజేశారు.



## సందేశాత్మక చిత్రాలకు నిరంతరం ఆదరణ

### జీరో బడ్జెట్‌తో లఘు చిత్రాలు అందించడం హర్షనీయం



అల్లిపురం, నవంబర్ 8, ప్రభాతవార్త

సమాజానికి ఉపయోగపడే సందేశాత్మక చిత్రాలకు ప్రజల నుంచి నిరంతరం ఆదరణ లభిస్తుందని అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు అన్నారు. మంగళవారం రాత్రి పౌరగ్రంధాలయంలో ఎవే ఐడెంటిటి లఘుచిత్రాన్ని ఆయనచేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం లఘుచిత్రాన్ని ప్రేక్షకుల కోసం ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ జీరో బడ్జెట్‌తో లఘు చిత్రాలు తీసేందుకు యువత ప్రయత్నించడం, అందులో విజయం సాదించడం అభినందనీయమన్నారు. ప్రతీ ఒక్కరూ తమగుర్తింపు కోసం సమాజానికి ఏదో ఒక రీతిలోసేవలందించాలన్నారు. అప్పుడే సమాజం నుంచి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. మానవ మేధోసంపత్తిని మించిందిలేదన్నారు. పెద్ద చిత్రాలకు దీటుగా లఘు చిత్రాలు కూడా అనేక ప్లాట్ ఫామ్‌లపై విజయాలు సాదిస్తున్నాయన్నారు. విశాఖ అందాలకు నెవలని కాబట్టి తక్కువ బడ్జెట్ తోనే ఇక్కడ మంచి సినిమాలు తీసేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఈ చిత్రంలో హీరో చందు, హీరోయిన్ సౌమ్యాశెట్టి అద్భుతంగా నటించారని కొనియాడారు. చిరత దర్శకుడు రామ్‌గోపాల్ రత్నం అద్భుతంగా చిత్రాన్ని తెరకెకి ్కంచారన్నారు. విశాఖ ఫిల్మ్ సొసైటీ గౌరవ అధ్యక్షులు నరవ ప్రకాశరావు, రచియిత సతిఆడ శ్రీకాంత్, నిర్మాత రత్నకుమార్, హీరో చందు, దర్శకులు, చిత్ర యూనిట్ అభినందనులు తెలిపారు. ఈ సందర్భంగా లఘు చిత్రాల దర్శకుడు సనారా వంశీతో పాటు అతిధులందరిని రామ్‌గోపాల్‌రత్నం ఘనంగా సత్కరించారు.

## డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకుల విద్యార్థుల అమెరికా బాట


**పి.ఎం.పాలెం, నవంబర్ 8 ప్రభాతవార్త**



విశాఖపట్నం,అనకాపల్లి ఉమ్మడి జిల్లాల్లో గల డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకులాల్లో చదువుతున్న 18 మంది విద్యార్థులు కెనెడి లూగర్ యూత్ ఎక్స్చేంజ్, స్టడీ ప్రోగ్రాం 2023-24 ఎంపికలో భాగంగా ఒక సంవత్సరం పాటు అమెరికాలో విద్యనభ్యసించేందుకుగాను మూడవ దశకు అర్హత సాధించి అమెరికన్ కార్నర్, లొకేటెడ్ సెయింట్ ఫ్రాసిస్ కాలేజీ ఫర్ వుమెన్ ఇన్ బేగంపేట నందు బుధవారం జరగబోయే డిస్కవరీ డే రౌండ్ లో పాల్గొనడానికి విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఎస్కార్ట్ టీచర్స్‌తో విశాఖ పట్నం నుండి మంగళవారం హైదరాబాద్ బయలుదేరుతున్నట్టు ఉమ్మడి జిల్లాల సమన్వయకర్త ఎస్. రూపవతి తెలియజేశారు. ఈ డిస్కవరీ డే రౌండ్‌లో విద్యార్థులు వారి ప్రతిభకనబరిచి తదు పరి దశలలో ఉత్తీర్ణత సాధించి అమెరికాలో విద్యనభ్యసించే అవకాశాన్ని సొంతం చేసుకోవాలని ఉమ్మడి జిల్లాల సమన్వయకర్త ఎస్.రూపవతి, కె.విజయ్ కుమార్ సబ్బవరం గురుకులం ప్రధానా చార్యులు, వి.రామకృష్ణ, ఎం.వి.సురేష్ ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది ఆశాభావం వ్యక్తం చేశారు.

## మత్స్యకారుల సమస్యను పరిష్కరించండి

**నక్కపల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త**



నిర్వాసిత మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలని జాతీయ మత్స్యకార సంఘ రాష్ట్ర అధ్యక్షులు మోసా అప్పలరాజు డిమాండ్ చేశారు. మంగళవారం రాంబిల్లి మండలం ఎన్ఏబి మెయిన్ గేట్ వద్ద ఆందోళన చేస్తున్న నిర్వాసిత మత్స్యకారులను కలిసి, వారికి తరపు సంఘీభావం ప్రకటించారు. మత్స్యకారుల సమస్యల పట్ల ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం దారుణమని, వెంటనే వారి సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు. గతంలో నిర్వాసితలకు ఇచ్చిన హామీలను తక్షణమే పరిష్కరించాలని ఆయన అన్నారు. మత్స్యకారుల సమస్యను జాతీయ స్థాయిలో జాతీయ మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో పలువురు కేంద్ర మంత్రులను కలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షుడు కొవిరి వెంకటేష్, జిల్లా యువత అధ్యక్షుడు మైలపల్లి జగ్గారావు, ఎస్.రాయవరం మండల అధ్యక్షులు ఎం.సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తహీనతపై అవగాహన సదస్సు

**మాడుగుల నవంబర్ 8 ప్రభాతవార్త**



వివిధ వర్గాల్లో రక్తహీనత తగ్గించేందుకు తీసుకోవాల్సిన చర్యలు పై మంగళవారం కేజే పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందికి చోడవరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. డా.అచ్యుతకుమారి ప్రోగ్రాం అధికారిగా వివరించి రక్తహీనత గురించి సిబ్బందికి వివరించారు. ముఖ్యంగా చిన్నారులు గర్భిణులు మృత్యువాతకు గురవుతున్నారని వాటిని నివారించేందుకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా గలవారికి ఎలాంటి వైద్యసేవలు అందించాలి ఏఏ వయసుల వారికి ఎలాంటి మందులు అందజేయాలి ఏవిధంగా అందజేయాలి ఎవరు అందజేయాలి ముందస్తుగా తీసుకోవాల్సిన చర్యలు వంటి వాటి గురించి వైద్య సిబ్బందికి అంగన్వాడి ఆశా కార్యకర్తలకు డాక్టర్ కుమారి వివరించారు. ఈ కార్యక్రమంలో కేజే పురం వైద్యాధికారి డాక్టర్ ప్రసాద్ పాత్రుడు, సిడిపిఓ, ఎంపీహెచ్ఓ రవికుమార్, ఆరోగ్య ఆశ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రెసిడెంట్ అవార్డు తెలుసుకున్న చోడవరం యూత్ క్లబ్

**చోడవరం నవంబర్ 8 ప్రభాతవార్త**



అంతర్జాతీయ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు భాగంగా ఏడాది కాలంలో చోడవరం వాసవి యూత్ క్లబ్ వారు నిర్వహించిన సేవా కార్యక్రమాలను గుర్తించిన అంతర్జాతీయ క్లబ్ ఆ క్లబ్‌కు ఉత్తమ ప్రెసిడెంట్ అవార్డును అందజేసింది. ఈ మేరకు మంగళవారం క్లబ్ అధ్యక్షుడు వి రామకృష్ణ తెలియజేశారు. ఈ ఏడాది కాలంలో నవంబర్ ఆరో తేదీ వరకు మొత్తం 65 సేవా కార్యక్రమాలు నిర్వహించి జిల్లాలోని మోగిస్తూ ఉత్తమ అవార్డు అందుకున్నామన్నారు. ఈనెల 6వ తేదీన అనకాపల్లిలో జరిగిన వాసవి క్లబ్ జిల్లా సర్వసభ్య సమావేశంలో జిల్లా గవర్నర్ ఎస్.శ్రీనివాస్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్టు తెలిపారు. ఉత్సాహంతో రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించగలమని చెప్పారు. ఉత్తమ అవార్డు పొందిన వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు రామకృష్ణకు క్లబ్ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. జిల్లా గవర్నర్‌తో పాటు చోడవరం వాసవి క్లబ్బు వనిత క్లబ్ కపుల్స్ క్లబ్ వారు వారిని అభినందించారు.

## శ్రీ రాధా కృష్ణ మహోత్సవాల్లో పాల్గొన్న అవంతి, కావూరి

**భీమునిపట్నం, నవంబర్ 8 ప్రభాతవార్త**



భీమిలి సాగరతీరంలో శ్రీ రాధాకృష్ణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా విశాఖ జిల్లా వైసిపి పార్టీ అధ్యక్షులు భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కావూరి నాగేశ్వరరావు, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయ నిర్మల, వైస్సీపీ మహిళా లలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా అవంతి యాదవ సోదర సోదరీమణులకు రాధాకృష్ణ మహోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ యాదవుల కుల దైవం అయిన శ్రీరాధాకృష్ణ భగవానుని మహోత్సవాలలో పాల్గొని ఆశిస్సులు పొందుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను అని, ఈ సందర్భంగా ఎక్కడెక్కడో ఉన్న వారందరూ ఒకే చోట చేరి మహోత్సవ సంబరాలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, భీమిలి బీచ్‌లో ఎటుచూసినా సాంప్రదాయ నృత్యాలతో అంబరాన్ని తాకిన సంబరాలుగా తలపిస్తుందని, శ్రీ రాధాకృష్ణ మహోత్సవాలను ఇంత ఘనంగా నిర్వహించడం హర్షించదగిన విషయం అని మరువలేని రోజని అన్నారు. పిలిచిన వెంటనే తమ ఆహ్వానం మన్నించి విచ్చేసిన ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు, కావూరి నాగేశ్వరరావుకి మహోత్సవ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ ముత్తంశెట్టి మహేష్, విశాఖ జిల్లా అగ్రి ఎడ్వైజరీ కమిటీ చైర్మన్ దాట్ల పెదబాబు, భీమిలి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ యలమంచిలి సూర్య నారాయణ, కార్పోరేటర్, వార్డు ఇన్‌చార్జ్‌లు, వార్డు ప్రెసిడెంట్‌లు ఆయా పదవుల్లో ఉన్న వారు నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు కృష్ణ భగవానుని భక్తులు పాల్గొన్నారు.

## గంజాయి పంటపై అవగాహన

**జి.మాడుగుల, నవంబర్ 8 ప్రభాతవార్త**



జి మాడుగుల ఎస్సై, సిబ్బంది జి.మాడుగుల పంచాయితీ కరకపుట్టు, కొత్తవీధి గ్రామాలలో గంజాయి పండించిన వారిపై కేసులు పెట్టడం జరుగుతుందని తెలిపారు. అనంతరం గ్రామస్తులకు గంజాయి వల్ల కలిగే అనర్థాలు వివరించారు. గ్రామస్తుల స్వచ్ఛందంగా గంజాయి మొక్కలను నరకటం జరిగిందని గంజాయి పంట వేయమని, ప్రత్యామ్నాయంగా ఇతర పంటలను పండిస్తామని చెప్పడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం గ్రామంలో గంజాయి పంటలు పండించమని ఎస్సై దగ్గర ప్రతిజ్ఞ చేయడం జరిగిందని తెలిపారు.

## ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎంపిపి

**యలమంచిలి, నవంబర్ 8 ప్రభాతవార్త**



మండలంలో లైన్ కొత్తూరు గ్రామంలో కొలువై యున్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామున నుంచే గ్రామస్తులు స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఈ వార్షికోత్సవ సందర్భంగా యలమంచిలి ఎంపిపి బోదెపు గోవింద్ స్వామి వారి దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గ్రామ సర్పంచ్ కొల్లి శ్రీనాథ్, కొత్తలి సర్పంచ్ మల్ల రాజా, పైలా శ్రీను, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీఎం కప్ జిల్లా పోటీలకు ఎంపిక పూర్తి

**యలమంచిలి, నవంబర్ 8 ప్రభాతవార్త**



నియోజకవర్గస్థాయి సీఎం కప్ పోటీలు ఎంపికలు మంగళవారం పట్టణ ప్రభుత్వ కళాశాల మైదానంలో పోటాపోటీగా జరిగాయి. ఈ ఎంపిక పోటీల్లో కబడ్డీ, వాలీబాల్, క్రికెట్లలో ప్రతిభ చూపిన క్రీడాకారులను జిల్లా స్థాయికి పోటీలకు ఎంపికైనట్లు ఎంపిపి బోదెపు గోవింద్ తెలిపారు. ఈ సందర్భంగా నాలుగు మండలాల నుంచి వచ్చిన క్రీడాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సాప్ ఆధ్వర్యంలో రాష్ట్ర క్రీడా మంత్రిత్వ శాఖ గ్రామీణ ప్రాంతాల్లో యువతి యువకులలో క్రీడా ప్రతిభను ప్రోత్సహించడానికి సీఎం కప్ పోటీలను నియోజకవర్గ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఏర్పాటు చేశారన్నారు. నియోజకవర్గానికి సంబంధించిన ఎంపిక పోటీలకు కబడ్డీ, వాలీబాల్ నుంచి 12మందిని, క్రికెట్‌కి 15మందిని ఎంపిక చేసినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పోలిరెడ్డి, కౌన్సిలర్ పిట్టా సత్తిబాబు, కొటారు కొండబాబు, వైసీపీ పట్టణ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్య దొర, నియోజకవర్గ ఇన్‌చార్జ్ పి.డి.ఎ.ఏ.ఎన్. మూర్తి, షబ్బీర్, చంద్రరావు, అప్పలరాజు, గోవింద్, సాప్ కోచ్‌లు రాంబాబు, రమేష్, వైసీపీ నాయకులు శేఖర్, గోపి, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## యోగా పోటీల్లో యలమంచిలి విద్యార్థికి ప్రథమ స్థానం

**యలమంచిలి, నవంబర్ 8 ప్రభాతవార్త**



జిల్లా స్థాయిలో జరిగిన యోగా పోటీల్లో స్థానిక కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న జి.లయవర్ధన్ జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు స్కూల్ గేమ్స్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ మంగళవారం తెలిపారు. పరవాడ మండలం వాడచీపురుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగా పోటీలలో ప్రథమస్థానం పొందడమే గాక అందరిని ఆకర్షించే విధంగా తన ప్రతిభను చూపాడన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గత నెల యలమంచిలిలో నిర్వహించిన మండల, నియోజకవర్గ స్థాయి యోగా పోటీలలో కూడా ప్రథమస్థానం పొంది జిల్లా స్థాయికి ఎంపికయ్యాడు. బాలుని తండ్రి ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. పాఠశాల హెచ్.ఎం.ఎం.ఆర్.వి.అప్పారావు, సిబ్బంది, వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థి జి.లయవర్ధన్‌ను అభినందించారు.

## మాడుగులలో ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య సేవలు

**మాడుగుల నవంబర్ 8 ప్రభాతవార్త**



ప్రజల ముంగిటికే వైద్యం అందించాలని ప్రభుత్వం సంకల్పం మేరకు ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య సేవలు గడపగడపకు అందుతున్నాయని ఎంపీపీ వి.రామధర్మజ అన్నారు. మంగళవారం మాడుగుల నూకలమ్మ కాలనీ వద్ద ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య సేవలు నిర్వహించారు. ఈ సందర్భంగా శిబిరాన్ని ప్రారంభించిన ఎంపీపీ ప్రతి ఒక్కరు ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య సేవలు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. సందర్భంగా ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్యాధికారి డాక్టర్ ప్రశాంతి, 104 వైద్యాధికారి సురేష్ కుమార్ వారి సిబ్బంది రోగులకు సేవలందించారు, రక్తపోటు చక్కెరవ్యాధి వంటి వాటితో పాటు వివిధ సమస్యలతో బాధపడుతున్న వారిని పరీక్షించి అవసరమైన వారికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల కళావతి, ఎంపీటీసీ పోలిమేర విజయ లక్ష్మి, వార్డు సభ్యులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో ఫ్యామిలీ ఫిజిషియన్ సేవలు : కలెక్టర్

**పాడేరు, నవంబర్ 8, ప్రభాతవార్త**



ప్రతి గిరిజన గ్రామంలో ఫ్యామిలీ ఫిజిషియన్ సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. హుకుంపేట మండలం తీగలవలస గ్రామంలో నిర్వహిస్తున్న ఫ్యామిలీ ఫిజిషియన్ వైద్యశిబిరం, 104 వాహన సేవలను మంగళవారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైపర్ టెన్షన్‌పై అందరికి అవగాహన కలిపించాలని సూచించారు. హైపర్ టెన్షన్ నివారణకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. 104 వాహనంలో గర్భిణుల పరీక్షలు అనంతరం అంగన్వాడీ కేంద్రాలు వసతి గృహాలను సందర్శించి వైద్య సేవలు అందించాలని అన్నారు. అనంతరం తీగలవలస అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అంగన్వాడీలో ఉన్న సరుకులు పరిశీలించారు. ప్రారంభపు సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు. అంగన్వాడీలకు రాలేని వారి ఇంటికే అంగన్వాడీ టేక్ హోం రేషన్ అందచేయలన్నారు. ఓలు బెడ్డ గ్రామగ్రామానికి ఆశవర్కరుని నియమించాలని గ్రామస్తులు కోరగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.

### ల్యాబరేటర్ నిర్వహణపై అసంతృప్తి

హుకుంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ల్యాబ్ రేటరీ, వార్డులను, బర్త్ వెయిటింగ్ హాళ్లను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. బర్త్ వెయిటింగ్ హాల్ లీకేజి లేకుండా మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ఆసుపత్రి అభివృద్ధికి నిధులు రూ.1.5 లక్షలు ఉన్నాయని వాటితో పి.హెచ్.సికి అవసరమైన మందులు, బెడ్ షీట్లు, వైద్య పరికరాలు కొనుగోలు చేయాలన్నారు. వైద్య పరికరాలు కొనుగోలుకు అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలనారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజ్యలక్ష్మి, సి.డి.పి,వో, దేవి పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి రక్తదానం దోహదం : కలెక్టర్

**పాడేరు నవంబర్ 8 ప్రభాతవార్త**



ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి రక్తదానం దోహద పడుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం సమావేశమందిరంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దిష్టమైన షెడ్యూల్ రూపొందించి జిల్లా వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి దాతలనుంచి రక్తం సేకరించాలని సూచించారు. అదేవిధంగా డిగ్రీ కళాశాలలలో ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. అందుకు సంబంధించి కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు డిఒ లేఖ రాయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. సేకరించిన రక్తం జిల్లా ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అవసరాలకు సరఫరా చేయాలని కోరారు. ముందుగా డిఆర్ఓ బి.దయానిధి ఈ శిబిరాన్ని ప్రారంభిస్తూ రక్తదానం చేయుటకు ఆసక్తి ఉన్న వారిని ప్రోత్సహించాలన్నారు. డిఆర్ఓ సూచన మేరకు సబ్ ట్రెజరీ అధికారి ఎం.వి.ఆర్ ప్రసాద్ తో సహా పలువురు ఉద్యోగులు శిబిరంలో పాల్గొని 20 యూనిట్లు రక్తాన్ని దానం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ ఎస్.గంగరాజు, కార్యదర్శి ఈశ్వరరావు, కోశాధికారి అప్పారావు, కోఆర్డినేటర్ కోటేశ్వరరావు, సభ్యులు సూర్యారావు, సుబ్రహ్మణ్యం, లోహితాస్, గౌరీ శంకర్, మర్ల మణి, వైద్యాధికారిని డాక్టర్ జి.రూపకళ, ధనరాజ్, టెక్నికల్ సిబ్బంది, రాజు బాబు, రాజు, అప్పారావు, సతీష్, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ ఫిజీషియన్ విధానంతో మెరుగైన వైద్యం

**ఆనందపురం నవంబర్ 8, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ విధానంతో గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యం అందించడానికి దోహదపడుతుందని గొట్టిపల్లి సర్పంచ్ గంటా జగదీశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం గొట్టిపల్లి గ్రామంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ విధానం ద్వారా హాస్పిటల్‌కి వెళ్ళలేని వృద్ధులకు చిన్న పిల్లలకు దీర్ఘకాలికంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 69 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేసినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ షేక్ షహనాజ్ సాధ్య తెలిపారు. బాలింతలు, మధుమేహం, రక్తపోటు ఉన్నవారికి పరీక్షలు గర్భిణులకు ఈసీజీ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారి ఇంటింటికి వెళ్లి యోగక్షేమం గురించి అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ, స్కూల్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో 104 వైద్యాధి కారి డాక్టర్ జి.ఆదిత్య, సామాజిక ఆరోగ్య అధికారి పి.సాంబమూర్తి పంచాయతీ కార్యదర్శి పి.సురేష్ బాబు, ప్రసాద్‌రావు, ఆరోగ్య పర్యవేక్షకులు పి.సన్యాసిరావు, సిహెచ్ఓలు ప్రీతి పండ స్వర్ణలత ఆరోగ్య కార్యకర్తలు సింహాచలం, జ్ఞానేశ్వర్ రావు, ఆశా కార్యకర్తలు గంగాభవాని, సరస్వతి కృష్ణవేణి, బంగారమ్మ, సావిత్రి, పైలెట్ తాతబాబు తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌తోనే సుపరిపాలన సాధ్యం: ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

**పాడేరు, నవంబర్8, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితోనే సుపరిపాలన సాధ్యమని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. పాడేరు మండలం తుంపాడు గ్రామ సచివాలయం పరిధిలోని గొర్రెల గొంది, జి.కొత్తూరు, రాముల పుట్టు, కుజ్జలి గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని గడపగడపకు తిరుగుతూ ఈ మూడేళ్ల కాలంలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి తలుపు తడుతూ లబ్దిదారులు సంక్షేమ పథకాల ద్వారా పొందినటువంటి లబ్ధి డబ్బులను ఏ విధంగా ఉపయోగించుకొని ఉపాధి పొందారన్న విషయాలపై ఆరా తీశారు. ఇప్పటివరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని వ్యక్తులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పథకాలు ఏ విధంగా పొందాలన్న దానిమీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 270 గడపలను ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఎప్పుడూ చూడనటువంటి సుపరిపాలన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వల్లే చూడగలుగుతున్నామని ఆమె చెప్పారు. ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఏదైతే హామీ ఇచ్చారో ఆ హామీలన్నింటినీ నేడు అమలు చేశారని ఆమె పేర్కొన్నారు. గిరిజన ప్రాంతంలో రూ.500 కోట్ల మెడికల్ కళాశాల, ఐటిడిఏ పరిధిలో ఉన్నటువంటి ప్రతి హాస్పిటల్‌ని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌గా మార్చే ప్రక్రియ జరుగుతుందని అది త్వరలోనే పూర్తికానుందని భాగ్యలక్ష్మి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ప్రాంతాలు, మతాలు, కులాలు, రాజకీయాలు చూడకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల అమలు చేస్తున్నటువంటి ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గబ్బడ చిట్టిబాబు, స్థానిక ఎంపిటీసీ కుంతూరు నరసింహమూర్తి, మాజీ సర్పంచ్ కూతంగి సూరిబాబు, ఎంపీపీ సొనారి రత్నాలమ్మ, వైస్ ఎంపీపీ కుంతూరు కనకాలమ్మ, సర్పంచ్‌లు సీదరి రాంబాబు, వనుగు బసవన్నదొర, కుర్రబోయిన సన్నిబాబు, బోయిన చిట్టిబాబు, గొల్లూరి నీలకంఠం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సీదరి మంగ్లన్న దొర, మినుములూరు కన్నాపాత్రుడు, సిరగం దశమూర్తి, గబ్బాడ రాజారావు, కొట్టగొల్లి నాగేంద్ర, తామర నారాయణ, గెమ్మెలి రామ కొండలరావు, మడవ లక్ష్మి నాయుడు, కూంతూరు కొండ బాబు, అల్లాడ నాగేష్, కొల్లూరు లోవరాజు, వంతల బొంజు బాబు, ఎస్వి రమణ, మువ్వల మీనా, మహిళ నాయకులు గల్లంకి లక్ష్మి కొండమ్మ, బాడంగి సూర్యకళ, లకే సత్యవతి, గంగతల్లి కురుపా, ఊర్వశి రాణి తదితరులు పాల్గొన్నారు.

## పౌర సేవల్లో జాప్యం తగదు : జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్

**పాడేరు నవంబర్ 8, ప్రభాతవార్త**



పౌర సేవలు అందించడంలో జాప్యం చేయకూడదని జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లాలోని ప్రాజెక్ట్ అధికారులు, సబ్ కలెక్టర్లు రెవెన్యూ అధికారులు, ఎంపీడీఓలు, ఉపాధిహామీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యూటేషన్ ప్రక్రియ వేగంగా జరగాలని అన్నారు. ఫ్యామిలీ సర్టిఫికేట్లు నిర్దిష్టమైన గడువులోగా అందించాలని ఆదేశించారు. సచివాలయం నుంచి వచ్చే ప్రతీ సమస్యను పరిష్కరించడానికి అధికారులు చొరవ చూపాలని అదేశించారు. 50 గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేయడం జరిగిందని చెప్పారు. రీ సర్వేపై రెవెన్యూ అధికారులకు అవగాహన కల్పించారు. లబ్ధిదారులకు జగనన్న తోడు రుణాలు అందించాలని చెప్పారు. ఎఫ్‌టివోలు జనరేట్ చేసి గృహనిర్మాణ లబ్ధిదారులకు ముందుగా ఐదువేల ఆర్థిక సహాయం అందించాలని ఆదేశించారు. మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించాలని స్పష్టం చేశారు. ప్రతి రోజా రంపచోడవరం డివిజనల్‌లో 35వేలు, చింతూరులో 20వేలు, పాడేరు డివిజన్‌లో 55వేల మందికి ఉపాధి పనులు కల్పించాలని లక్ష్యాలు నిర్దేశించారు. ప్రతి హేబిటేషన్లో ఉపాధి పనులు కల్పించాలని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలకు నిత్యావసర సరకులు పంపిణీలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన డీలర్లను సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, ఐటిడిఎ పిఓ ఆర్. గోపాలకృష్ణ, పిఐయు-ఈఈ కే.లావణ్య కుమార్, ఎడి సర్వే వై.మోహనరావు, డి.పి.వో. కొండలరావు, హౌసింగ్ పి.డి శ్రీనివాస్, డి.ఆర్.డి. ఎ.పి.డి.మురళి, డి.ఎం.అండ్ హెచ్ఓ జమీల్ బాషా, ఉపాధి హామీ ఏపిడి గిరిబాబు పాల్గొన్నారు.

## కొత్తవలస కాటేజీలు నిర్మాణం వేగవంతం చేయండి

### ఐటిడిఎ పి.ఓఆర్.గోపాల కృష్ణ

**అరకులోయ నవంబర్ 8 ప్రభాతవార్త**



మండలంలోని కొత్తవలస ఫారంలో నిర్మిస్తున్న కాటేజీలు నిర్మాణం ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఆర్. గోపాలకృష్ణ అదేశించారు. మంగళవారం కొత్తవలస ఫారంలో కాటేజీలు నిర్మాణం పనులు పరిశీలించారు. ఔషధ మొక్కలు పార్కు పనులు వచ్చే నెలాఖరునాటికి పూర్తి చేసి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకుని రావాలని అదేశించారు. మడగడ వ్యూపాయింట్‌ను పరిశీలించారు. భౌగోళిక స్వరూపం మారకుండా పర్యాటకు లకు ఆహ్లాదం కలిగించే విధంగా వ్యూపాయింట్ అభివృద్ధి చేయాలని ఎం.పి.డి.ఓ పంచాయితీ సెక్రటరీని అదేశించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఇఇ కె.వేణు గోపాల్, మ్యూజియం మేనేజర్, మురళి, ఎంపిడివో పాల్గొన్నారు.

## ఘనంగా అనిల్ నీరుకొండలో అంతర్జాతీయ రేడియాలజి డే

**భీమునిపట్నం, నవంబర్ 8 ప్రభాతవార్త**



అంతర్జాతీయ రేడియాలజీ డే సందర్భంగా సంగివలస అనీల్ నీరుకొండ హాస్పిటల్ డాక్టర్ ఎల్లాప్రగడ కళావేదికలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కన్సల్టెంట్ వెన్స్ నల్ రేడియాలజిస్ట్ డాక్టర్ రాజేష్ పూసర్ల విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన ఇంటర్ వెన్స్‌నల్ రేడియాలజీ యొక్క ప్రయోజనాలు, వాటి ప్రాముఖ్యత గురించి తెలిపారు. జనరల్ మేనేజర్ గణేష్ మాట్లాడుతూ హాస్పిటల్‌లో ఉన్న రేడియాలజీ సర్వీస్‌లు అయిన సిటీ ఎంఆర్ఐ, మెమోగ్రఫీ, ఆల్ట్రాసౌండ్ ప్రజలందరూ వినియోగించుకోవాలని తెలిపారు. హాస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ కృష్ణమూరి ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ రాధా మాధవ త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు.



## గ్రహణం సమయంలో నిలబడ్డ రోకలి

**పద్మనాభం నవంబర్ 8ప్రభాతవార్త**

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం విలాస్‌ఖాన్ పాలెం పంచాయితీలో గ్రహణం సమయంలో బాయి వీధిలో నివసిస్తున్న ఇంటి ముందు ఎటువంటి సపోర్టు లేకుండా రోకలి నిలబడటం చూసి గ్రామస్తులు ఆశ్చర్యానికి గురై ఇది దైవ సంఘటనగా భావించి పూజలు చేశారు. ఇదే గ్రామంలో సూర్యగ్రహణం సమయంలో ఎవరి సహాయం లేకుండా రోకలి నిలబడటం చూసి ఆశ్చర్యానికి గురై ఈ దృశ్యాన్ని సెల్‌ఫోన్లో చిత్రీకరించి బంధువులకు పంపించారు.





గడపగడపకు కార్యక్రమంలో భాగంగా పెద్ద తీనార్లలో పర్యటించిన ఎమ్మెల్యే గొల్ల బాబురావు ప్రజలకు ప్రభుత్వ పథకాలు తెలియజేస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకుంటున్న దృశ్యం సీరం నరసింహమూర్తి గొర్ల బాబురావు మెరుగు కొర్లయ్యలు ఉన్నారు. (నక్కపల్లి, ప్రభాతవార్త)

09-11Pg5:Layout 1 11/9/22 12:26 AM Page 1



# 'బెనిఫిట్ ఆఫ్ డౌట్'తోనే వారిని నిర్దోషులుగా తేల్చారు

## సామూహిక అత్యాచార కేసు వ్యక్తుల విషయంలో సుప్రీం తీర్పు



**న్యూఢిల్లీ, నవంబరు 8:** సామూహిక అత్యాచార కేసులో ఉరిశిక్ష పడిన ముగ్గురు వ్యక్తులను నిర్దోషులుగా నిర్ధారిస్తూ సుప్రీంకోర్టు తీర్పునివ్వడం విమర్శలకు దారితీసింది. 2012లో ఢిల్లీలోని ఛావ్లా ప్రాంతంలో ఓ 19యేళ్ల యువతి సామూహిక అత్యాచారం, హత్యకు గురైంది. ఈ కేసులో ముగ్గురు వ్యక్తులను దోషులుగా తేల్చుతూ ఢిల్లీ హైకోర్టు మరణశిక్ష విధించగా, సుప్రీంకోర్టు సోమవారం వారిని నిర్దోషులుగా ప్రకటించిన విషయం విదితమే. అయితే ఈ కేసు విచారణ సమయంలో అనేక లోపాలు చోటు చేసుకున్నాయని సర్వోన్నత న్యాయస్థానం తెలిపింది. అందుకే బెనిఫిట్ ఆఫ్ డౌట్ కింద నిందితులను కేసు నుంచి తప్పించినట్లు స్పష్టం చేసింది.' ఈ కేసులో నిందితులపై ఉన్న అభియోగాలను నిరూపించడంలో ప్రాసిక్యూషన్ విఫలమైంది. కేవలం సహేతుకమైన సందేహాలు మినహా ఎలాంటి ఆధారాలు సమర్పించకలేకపోయింది. అందుకే అత్యంత క్రూరమైన నేరంలో నిందితులుగా ఉన్నప్పటికీ, వారిని నిర్దోషులుగా ప్రకటించడం తప్ప కోర్టుకు మరో అవకాశం లేకుండా పోయింది. నైతిక నేరారోపణ ఆధారంగా లేదా అనుమానంతో మాత్రమే నిందితులను శిక్షించడానికి చట్టం అంగీకరించదు. ఏ కేసులోనైనా సరే న్యాయస్థానాలు చట్టానికి లోబడే తీర్పులు ఇవ్వాలి. అంతేకాకుండా, నైతికపరమైన బయటి ఒత్తిళ్లు, ఇతరత్రా అంశాలు తీర్పును ప్రభావితం చేయకూడదు అని కోర్టు వివరించింది. ఈ కేసు విచారణ సమయంలో లోపాలు జరిగినట్లు సుప్రీంకోర్టు ఈ సందర్భంగా గుర్తించింది. ఈ కేసులో 49 మంది సాక్ష్యులను ప్రాసిక్యూషన్ విచారించగా, ఇందులో 10 మందిని డిఫెన్స్ కౌన్సిల్ క్రాస్ ఎగ్జామినేషన్ చేయలేదని కోర్టు పేర్కొంది. అంతేకాకుండా దర్యాప్తు సమయంలో ఒక్కసాక్షి కూడా నిందితులను గుర్తించలేదని తెలిపింది. ఇక మృతదేహం వద్ద లభించిన సాక్ష్యాలు కూడా అనుమానాస్పదంగా ఉన్నాయని న్యాయస్థానం తెలిపింది. అత్యాచారం, హత్య జరిగిన మూడు రోజుల తర్వాత ఓ పొలంలో మృతదేహాన్ని గుర్తించామని పోలీసులు చెబుతున్నారని, అప్పటి వరకు ఎవరూ మృతదేహాన్ని చూడకపోవడం ఎలా సాధ్యమని ప్రశ్నించింది. ఈ కేసులో ట్రయల్ కోర్టు కొన్ని కీలక అంశాలను విస్మరించి తీర్పు వెలువరించిందని, దాన్ని హైకోర్టు కూడా సమర్ధించిందని సుప్రీంకోర్టు తెలిపింది. అందుకే బెనిఫిట్ ఆఫ్ డౌట్ కింద నిందితులకు కేసు నుమచి విముక్తి కల్పించినట్లు స్పష్టం చేసింది.

# భారత్, రష్యాల మధ్య ప్రత్యేక దౌత్యబంధం

## ఇరుదేశాల విదేశాంగమంత్రుల భేటీ



**న్యూఢిల్లీ, నవంబరు 8:** భారత్ రష్యా సంబంధాలు ప్రత్యేకమైనవని, సుస్థిర బంధంతో కొనసాగుతున్నాయని, సమన్వయంతో పరస్పర ప్రయోజనకారిగా రెండుదేశాల సంబంధాలు కొనసాగుతున్నట్లు భారత విదేశాంగమంత్రి ఎస్‌జైశంకర్ పేర్కొన్నారు. ఈ రెండుదేశాలసంబంధాలతో మరింతగా ఆర్థిక పరస్పర సహకారంపెరుగుతోందని ఆయన అన్నారు. మంగళవారం మాస్కోలో ఆయన విదేశాంగమంత్రి సెర్గీ లావ్రోవ్‌తో చర్చలుజరిపారు. ఇపుడు మనం ఉక్రెయిన్ పరిణామాలుచూస్తున్నాయని, ఇది యుద్ధాల యుగం కానేకాదని ప్రధాని నరేంద్రమోడీ ఇప్పటికే చెప్పారని సామర్‌ఖండ్ ఎస్‌సిఒ సదస్సులోనే అద్యక్షుడు పుతిన్‌తో సమావేశం అయిన అంశాన్ని జైశంకర్ గుర్తుచేసారు. అందుకే భారత్ మళ్లీ ఉక్రెయిన్‌తో చర్చలకు ముందుకురావాలనిరష్యాకు విజప్తిచేస్తోందన్నారు. ప్రపంచ ఆర్థికవ్యవస్థకూడా ఈ వివాదంతో కొంతమేర అస్థిరత్వానికి గురయిందని, అయితే ఎక్కడా తీవ్రస్థాయి పరిస్థితులు ఉత్పన్నం కాలేదని అన్నారు. ఈవివాదంప్రారంభంనుంచి కూడా భారత్ రష్యావైఖరిని ఖండించలేదన్న సంగతి తెలిసిందే. తన స్వతంత్ర వైఖరిని ప్రకటించింది. ఐక్యరాజ్యసమితిలో అనేక వేదికల్లో భారత్ అప్పుడూ ఇప్పుడూ కూడా హింసకు ముగింపుచెప్పాలని, శాంతిచర్చలద్వారానే పరిష్కారం లభిస్తుందని చెపుతూ వచ్చిందని విదేశాంగమంత్రి తెలిపారు. అంతకంటే ముందు మరిన్ని కీలక అంశాలున్నాయి. ఉగ్రవాదం, వాతావరణ మార్పుల సమస్యలు నిరంతరం వెంటాడుతున్నాయని, ఈ రెండూ కూడా ప్రగతి, సమున్నతికి అడ్డంకులుగా మారాయని జైశంకర్ అన్నారు. కొవిడ్19 మహమ్మారి, ఆర్థిక ఒత్తిళ్లు, వాణిజ్య కష్టాలు కూడా అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసాయన్నారు. ప్రస్తుతం రెండుదేశాల మంత్రులమధ్యజరిగిన చర్చలు ప్రాంతీయంగా వివిధదేశాలమధ్యనెలకొన్న పరిస్థితులతోపాటు అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితులపైనే చర్చలుజరిగాయని జైశంకర్ చెప్పారు. రెండురోజులపర్యటననిమిత్తం జైశంకర్ ముందురోజే మాస్కోరకు చేరుకున్నారు. రష్యా ఉక్రెయిన్‌లమధ్య నెలకొన్న యుద్ధపరిణామాలుప్రపంచదేశాలకు ఆందోళనకలిగించేవిధంగా తయారయిన స్థితిలో జైశంకర్ మాస్కోపర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది. ఉక్రెయిన్ వివాదం మొదలైన తర్వాత మొట్టమొదటిసారి భారత విదేశాంగమంత్రి మాస్కోపర్యటనకు వెళ్లారు. ద్వైపాక్షిక సహకారం, పరస్పరసహకారం, దౌత్యబంధాల సమీక్ష, అంతర్జాతీయ పరిస్థితులపైనే చర్చలుజరిగాయని భేటీ తర్వాత జైశంకర్ వెల్లడించారు.

# కాలుష్యం కోరల్లో ప్రధాన నగరాలు!



**న్యూఢిల్లీ, నవంబరు 8:** దేశం కాలుష్యకోరల్లో విలవిల్లాడుతోంది. పీల్చేగాలి ఎంతమాత్రం స్వచ్ఛంగా లేదని మరోసారి స్పష్టం అయింది. కేంద్ర కాలుష్య నియంత్రణబోర్డు ఈ వివరాలను విడుదలచేసింది. అత్యంత కాలుష్య నగరాల జాబితాను విడుదలచేసింది. పీల్చేగాలి నాణ్యత క్షీణిస్తోందని బోర్డు తన నివేదికలో ఆందోళన వ్యక్తంచేసింద.ఇ వాహనాలునుంచి వచ్చే పొగతోపాటు పంటపొలాల్లోని వ్యర్థాలను దగ్ధం చేయడంవల్ల కూడా వాయుకాలుష్యం పెరుగు తోందని వెల్లడించింది. బీహార్‌లోని కతిహార్ మొదటిస్థానంలో ఉంది. తర్వాతస్థానాల్లో ఢిల్లీ, నోయిడా, ఘజియాబాద్‌న గరాలున్నాయి. గాలి నాణ్యత360 పాయిబట్లకు చేరిందని కాలుష్యబోర్డు నివేదికలో తెలిపింది. ఇక ఢిల్లీ 354, నోయిడా 328, ఘజియాబాద్ 304 పాయింట్ల నాణ్యతతో ఉన్నాయి. వీటితోపాటు బెగూసరాయి, బల్లాట్‌ఘడ్, ఫరీదాబాద్, కైత్, గురగ్రామ్, గ్వాలియర్‌నగరాలు కూడా అత్యంత కాలుష్యనగరాలుగా పేర్కొంటున్నది. ఉత్తర భారత్‌లో ముఖ్యంగా ఢిల్లీలో పంటపొలాల్లో మంటలు, వాహన ఉద్గారాల కారణంగా కాలుష్యస్థాయి విపరీతంగా ఉందని భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ వెల్లడించింది. పంజాబ్‌లో పంటపొలాల వ్యర్థాల కాల్చివేతలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తంచేసింది. 24 గంటలవ్యవధిలోనే పంట వ్యార్థాల కాల్చివేత ఘటనలు 3634వరకూ ఉన్నట్లు గుర్తించింది. పంటపొలాల్లోని వ్యర్థాల మంటలవద్ద పిఎం 2.5 కాలుష్యకారకాల్లో ప్రధానమైనవని తేలింది. ఈ కారకాలు రక్తప్రవాహంలోకి ప్రవేశించి అనారోగ్యానికి గురిచేస్తాయి. ముఖ్యంగా దీర్ఘకాలిక శ్వాసకోశవ్యాధులకు గురిచేస్తాయి.

# డిఎంకె వర్సెస్ తమిళి సై మధ్య మాటల యుద్ధం

**చెన్నై, నవంబరు 8:** గవర్నర్‌ను తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని డిఎంకె ఆరోపణలు చేసింది. అందుకే ఆమె చెన్నైలో ఉంటున్నారని హాట్ కామెంట్స్ చేసింది. ఈ వ్యాఖ్యలను తమిళి సై కూడా అదే రేంజ్‌లో విమర్శలు చేశారు. మీకు కూడా తెలుగు మూలాలు ఉన్నాయని మండిపడ్డారు. ఇంట్లో తెలుగు మాట్లాడుతూ, తమిళ వేషం వేస్తున్నారని ఫైర్ అయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో ఏం జరుగుతుందో తెలుసుకోవాలని కోరారు. తిరుక్తల్ సూక్తిని తాను పాటిస్తున్నానని కామెంట్ చేశారు. తమిళి సై కామెంట్లకు డిఎంకె అదే స్థాయిలో పంచ్ ఇచ్చింది. అగ్నిపర్వతంతో చెలగాటం ఆడొద్దని వ్యాఖ్యలు చేసింది. దీనికి తమిళి సై కూడా అదే స్థాయిలో విరుచుకుపడింది. హిమాలయాల ముందు అగ్నిపర్వతాలు ఏమీ చేయలేవని కామెంట్ చేశారు. సాలె పురుగులు సింహాలను ఏమీ చేయలేవని అదేస్థాయిలో విరుచుకుపడ్డారు. తమిళి సై సౌందరరాజన్ తమిళనాడుకు చెందిన వారు, అంతకుముందు బిజెపిలో క్రియాశీలక పాత్ర కూడా పోషించారు. ఆ తర్వాత గవర్నర్ పదవీని చేపట్టారు. ఆమెకు తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వడం లేదని డిఎంకె అంటోంది. నిజానికి సిఎం కెసిఆర్ గవర్నర్ తమిళి సై మధ్య పాడి కౌశిక్ రెడ్డికి ఎమ్మెల్సీ సీటు ఇవ్వకపోవడంతో వివాదం నెలకొంది. ఇక అప్పటి నుంచి ఇద్దరి మధ్య దూరం పెరుగుతూ వచ్చింది. గవర్నర్ అధికార కార్యక్రమాలకు కూడా ప్రొటోకాల్ పాటించలేదు.

# పర్యావరణ సదస్సును మధ్యలోనే వీడిన బ్రిటన్ ప్రధాని రిషి సునాక్




**లండన్, నవంబరు8:** ఈజిప్టు వేదికగా జరుగుతున్న వాతావరణ సదస్సు కాప్ 27 నుంచి బ్రిటన్ ప్రధానమంత్రి రిషి సునాక్ అర్ధాంతరంగా వెళ్లిపోయారు. దీంతో ఏం జరిగిందా? అని అక్కడున్న సభ్యులంతా గందరగోళానికి గురయ్యారు. సమావేశ గది నుంచి రిషి హడావుడిగా బయటికెళుతున్న దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. యుకెకు చెందిన కార్బన్ బ్రీఫ్ అనే మీడియా వెబ్‌సైట్ డైరెక్టర్ లియో హికమన్ తన ట్విటర్ ఖాతాలో ఓ వీడియో షేర్ చేశారు. కాప్ 27 సదస్సులో భాగంగా అడవుల పరిరక్షణ భాగస్వామ్య కార్యక్రమాన్ని ప్రారంభిస్తుండగా రిషి సునాక్ మధ్యలోనే వెళ్లిపోయారు అని హికమన్ ట్వీట్ చేశారు. బ్రిటన్ ప్రధాని వేదికపై కూర్చుని ఉండగా ఆయన సిబ్బంది ఒకరు వచ్చి సునాక్ చెవిలో ఏదో చెప్పారు. దాని గురించి వారిద్దరూ ఏదో మాట్లాడుకున్నారు. అప్పటికి రిషి అలాగే కూర్చుని ఉన్నారు. కొద్దిసేపటికి మరో సిబ్బంది వచ్చి రిషిని అక్కడి నుంచి వెళ్లిపోదామని కోరారు అని హికమన్ మరో ట్వీట్‌లో రాసుకొచ్చారు. ఇది జరిగిన రెండు నిమిషాలకే రిషి వేదికపై నుంచి దిగి తన సిబ్బందితో కలిసి హడావుడిగా సమావేశం నుంచి బయటకు వెళ్లిపోయారు. అయితే రిషి చెవిలో సిబ్బంది ఏం చెప్పారు? ఆయన అంత హడావుడిగా ఎందుకు వెళ్లిపోయారు అన్నది తెలియరాలేదు. బ్రిటన్ ప్రధాని అర్ధాంతరంగా బయటకు వెళ్లడంతో అక్కడున్న వారంతా గందరగోళానికి గురయ్యారు. గత అదివారం కాప్ 27 సదస్సు ప్రారంభమైంది. ఈ సదస్సుకు తొలుత రిషి హాజరుకాకూడదని నిర్ణయించుకున్నారు. దీంతో ఆయనపై విమర్శలు వ్యక్తమవడంతో తన నిర్ణయాన్ని మార్చుకుని సమావేశాల్లో పాల్గొని పర్యావరణ మార్పులపై ప్రసంగించారు.

# ప్రభుత్వాలు, గవర్నర్ల మధ్య అంతర్యుద్ధం



## దక్షిణాదిలో ముదురుతున్న వివాదాలు

**చెన్నై, నవంబరు 8:** దక్షిణాదిరాష్ట్రాల్లో గవర్నర్లకు రాష్ట్ర సర్కార్లకు పచ్చగడ్డివేస్తే భగ్గు మంటోంది. ఆరాష్ట్రాల్లో ప్రభుత్వాలు పంపించిన బిల్లులను గవర్నర్లు ఆమోదించడంలేదని రాష్ట్రాలుచెపుతుంటే గవర్నర్ల వ్యవస్థనే శాసించేస్థాయికి ప్రభుత్వాలు చేరుకుంటున్నాయని గవర్నర్లు భావిస్తున్నారు. ఇరువురిమధ్య రోజురోజుకూ అంతరం పెరుగుతోంది. పాలకపక్షాలు తమ సొంతరాష్ట్రాల్లో గవర్నర్‌ను ఎదుర్కొనడమే కాకుండా పార్టీశ్రేణులు, రాష్ట్రాలకు అతీతంగా మద్దతును కూడగట్టే ప్రయత్నాలు చేస్తున్నాయ. మూడు దక్షిణాది రాష్ట్రాలు గవర్నర్లు కీలకమైన చట్టాలపరంగా కేంద్రం చెప్పినట్లు వ్యవహరిస్తున్నారని ఎన్నికైన ప్రభుత్వాలు ఆరోపిస్తున్నాయి. గవర్నర్‌కు సంబంధించిన రాజ్యాంగ నిబంధనలను ఆయా పాలకపక్షాలుప్రశ్నిస్తున్న నేపథ్యంలో కేంద్రం నియమించిన గవర్నర్లపై ఈమూడు రాష్ట్రాల్లో ఆగ్రహం వెల్లువెత్తింది. కేరళ, తెలంగాణ, తమిళనాడు ప్రభుత్వాలు గవర్నర్ల మధ్య పలు అంశాలపై విమర్శలు, ప్రతి విమర్శలు కొనసాగుతున్నాయి. గవర్నర్లకు వ్యతిరేకంగా నిరసనలు ఆందోలనలకు సిద్ధం అవుతున్నారు. విశ్వవిద్యాలయాల్లో నియామకాలకు సంబంధించిన ఉమ్మడిబోర్డు బిల్లు పరంగా తెలంగాణ గవర్నర్ తమిళసై సౌందర్‌రాజన్ కెసిఆర్ సర్కారు మధ్య యుద్ధమే నడుస్తోంది. తాజాగా తెలంగాణ గవర్నర్‌పై తమిళనాడులోని అధికార డిఎంకె స్పందించింది. తమ అధికార పత్రిక మురసోలిలో ఘాటు వ్యాఖ్యలుచేసింది. తెలంగాణ గవర్నర్ తమిళనాడులో రాజకీయాలుచేస్తున్నారు. అది ఆమెపనికూడా కాదు. ఆమె రాజీనామాచేసి తమిళనాడులో రాజకీయాలుచేసుకోవచ్చు. తమిళిసై సౌందరరాజన్ రాజకీయ ,చట్టపరమైన పరిమితులతో రాష్ట్రాల గౌరవానికి లోబడి పనిచేయాలని చురకలు వేసింది. రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరించినందుకు గవర్నర్ ఎర్‌ఎన్‌రవిని తొలగించాలనే డిమాండ్‌తో డిఎంకె ఈనెలారంభంలో చేసిన ప్రతిపాదనకు మద్దతివ్వాలనికోరుతూ భావ సారూప్యత ఉన్న ఎంపిలందరికీ లేఖ రాసింది. ఆతని చర్యలు వ్యాఖ్యలు గవర్నర్ పదవికి అనర్హుడిగా చేస్తున్నాయని, ఎంపిలందరూ తమ ప్రతిపాదనకు మద్దతుగా సంతకాలుచేయాలనికోరింది. తమిళనాడులో ప్రభుత్వం ఆమోదించిన 20కిపైగా బిల్లులు గవర్నర్ పెండింగ్‌లో ఉంచారన్నది ప్రభుత్వ వాదన. పీట్‌నుంచి మినహాయింపుకోరుతూ అసెంబ్లీలో రెండుసార్లు ఆమోదించిన బిల్లును రాష్ట్రపతికి పంపించకుండా గవర్నర్ తనవద్దే ఉంచుకున్నారని డిఎంకె ఆరోపిస్తోంది. మరోవైపు తెలంగాణ గవర్నర్ తమిళిసై కూడా రాష్ట్ర ప్రభుత్వంతో విభేదిస్తున్నారు. యుజిసి నిబంధనలప్రకారం 15 రాష్ట్ర విశ్వవిద్యాలయాలకు ఉమ్మడి రిక్రూట్‌మెంట్ బోర్డుపై చర్చించేందుకు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని ఆమె పిలిపించారు. మూడేళ్లుగా అనేకసార్లు గుర్తుచేసినా ఖాళీలు ఎందుకు భర్తీచేయలేదని మంత్రిని ప్రశ్నించారు. వర్సిటీల్లో టీచింగ్ నాన్‌టీచింగ్ పోస్టులు నేరుగాభర్తీకి అనుమతించే బిల్లును తెలంగాణ ప్రభుత్వం గవర్నర్‌కు పంపించింది. సంతకంచేసేందుకు ఆమె నిరాకరించడంతో తెలంగాణ వర్సిటీ విద్యార్థులు కూడా ఆగ్రహంతో ఉన్నారు. ఆమెను కేంద్రంచేతిలో కీలుబొమ్మగా చెప్పిన వర్సిటీ జెఎసి ఛలోరాజ్‌భవన్‌కు పిలుపునిచ్చారు. అయితే రాష్ట్రప్రభుత్వం కనీస ప్రోటోకాల్ పాటించడంలేదని గవర్నర్ సౌందరరాజన్ కూడా ఆర్పోఇంచారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రజలనుద్దేశించి ప్రసంగించేందుకు తనకు అనుమతి లేదన్నారు. గవర్నర్‌ప్రసంగంలేకుండానే బడ్జెట్ సమావేశాలు నిర్వహించారు. టిఆర్‌ఎస్‌నేత కౌశిక్‌రెడ్డిని గవర్నర్‌కోటాకింద ఎమ్మెల్సీ ఎ ంపికచేస్తూ కేబినెట్ పంపిన తీర్మానాన్ని తమిళిసై తిప్పి పంపించారని రాష్ట్రం ఎదురుదాడికి దిగింది. ఇక కేరళలో అయితే గవర్నర్ ఆరిఫ్ మహ్మద్‌ఖాన్, పినరయి విజయన్ ప్రభుత్వం మధ్య పచ్చగడ్డివేస్తే భగ్గుమంటోంది. రాష్ట్రప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసంచేస్తోందని విమర్శించారు. సిపిఎంనాయకులను తనపై దాడిచేసే దమ్ముంగా అంటూ సవాల్ విసిరారు. ఈనెల15న రాజ్‌భవన్ ముట్టడిస్తామని అధికారపక్షం పిలుపునిచ్చిన క్రమంలో గవర్నర్ వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఇదేసమయంలో రెండు ఛానళ్ల జర్నలిస్టులను వెళ్లిపోవాలని ఆదేశించారు. తనపై వ్యక్తిగతంగా ఆరెండు ఛానళ్లు ప్రరాసాలుచేస్తున్నాయని ఆరోపించిన ఖాన్ వారితో మాట్లాడేందుకు నిరాకరించారు. దీనితో గవర్నర్‌కు వ్యతిరేకంగా వర్కింగ్ జర్నలిస్టులు ఆందోళనకు పిలుపునిచ్చారు. తొమ్మిది యూనివర్సిటీల ఉపకులపతులు 24 గంటల్లోగా రాజీనామాచేయాలని అక్టోబరు 26న నోటీసులు జారీచేసి పెద్ద రచ్చలాంటి చర్చకు తెరతీసారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న లాటరీపైనా ఆరిఫ్ మహ్మద్‌ఖాన్ విమర్శలుచేసారు. ఈపరిణామాలతో కేరళ సర్కారు గవర్నర్‌మధ్య రోజురోజుకూ అంతరం పెరుగుతోంది. గవర్నర్‌పదవిని రద్దుచేయాలని అధికార సిపిఎం డిమాండ్‌చేసింది. గవర్నర్‌పదవికి సంబంధించిన రాజ్యాంగ నిబంధనలపై చర్చించేందుకు తమతో కలిసిరావాలని ఢిల్లీలో సమావేశం నిర్వహించేందుక పినరయి సర్కారుయోచిస్తోంది. కేబినెట్ పంపించిన బిల్లులను ఆమోదించేందుకు ఆయన నిరాకరించడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించే అంశం పరిశీలనచేస్తోంది. కేబినెట్ లేదా శాసనసభ నిర్ణయంపై గవర్నర్ అప్పిలేట్ అథారిటీగా ఉండబోరని కూడా పినరయి సర్కారు వాదిస్తోంది. అయితే గవర్నర్ నియామకం తొలగింపు రాష్ట్రపతి చేతులమీదుగానే జరుగుతుంది. రాష్ట్ర మంత్రివర్గం ఆమోదంకోసం పంపిన బిల్లులపై గవర్నర్ ఒక్కసారి మాత్రమే వెనక్కి పంపించే వీలుందని, మళ్లీ పంపితే వాటిని ఆమోదించాల్సిందేనని ప్రభుత్వాలు వాదిస్తున్నాయి. మొత్తంగాచూస్తే ఈమూడు రాష్ట్రాల్లో గవర్నర్ వర్సెస్ సర్కార్ మధ్య అంతర్యుద్ధమే జరుగుతున్నట్లు స్పష్టం అవుతోంది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 930, మృతులు2

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,61,516

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్8:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 930 కేసులు నమోదయ్యాయి. ఇద్దరు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,61,516కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,16,492మంది కోలుకోగా 14,515మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారు.

# హిమాచల్‌లో కాంగ్రెస్‌కు భారీషాక్



## 26 మంది కీలకనేతలు బిజెపిలో చేరిక

**సిమ్లా, నవంబరు 8:** హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. మరో నాలుగురోజుల్లోపోలింగ్ జరుగుతుందనగా సొంతపార్టీనాయకులే హస్తం పార్టీకి షాక్ ఇచ్చారు. కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గానికిచెందిన 26 మంది కీలక నేతలు కాంగ్రెస్‌ను వీడి బిజెపిలోకి చేరారు. హిమాచల్‌ప్రదేశ్ కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి ధరంపాల్‌ఠాకూర్‌ఖండ్‌తోపాటుపలువురునేతలు బిజెపిలోచేరారు. వీరందరికీ సీఎం జైరామ్‌ఠాకూర్ బిజెపి రాష్ట్ర ఎన్నికల ఇన్‌ఛార్జి సుధాన్‌సింగ్‌లు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సిమ్లాబిజెపి అభ్యర్థి సంజయ్‌సూద్‌తోపాటు మరికొంతమంది నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జైరాంఠాకూర్ మాట్లాడుతూ హిమాచల్‌లో బిజెపి చారిత్రక విజయానికి అందరం కలిసి కట్టుగాపనిచేయాలన్నారు. 26 మంది నాయకులు కాంగ్రెస్‌కు కోలుకోలేని షాకిస్తే వారి చేరికతో బిజెపి బలపడింది. ఈనేతల సాయంతోనే బిజెపి మళ్లీ అధికారంలోకి రావాలని పావులు కదుపుతోంది. కాంగ్రెస్‌నేతల చేరికతో హిమాచల్‌లో కాషాయ జెండా ఎగురుతుందో లేదో చూడాలి. 68 అసెంబ్లీస్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. గతనెల 17వ తేదీ నోటిఫికేషన్ వెలువడింది. నామినేషన్ల దాఖలుకు అక్టోబరు 25చివరితేదీ. 27న నామినేషన్లపరిశీలిస్తారు. ఉపసంహారణకు 19 చివరితేదీకాగా ఇపుడు 12వ తేదీపోలింగ్‌కు వస్తోంది. వచ్చేనెల 8న రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల కౌంటింగ్ జరుగుతుంది. ఈ ఎన్నికలను ఒకే విడతలో జరుపుతున్నట్లు కేంద్ర ఎన్నికలసంఘంకూడా ప్రకటించింది. మొత్తంస్థానాల్లో మెజార్టీసంఖ్య 35కాగా 2017లో రాష్ట్రంలోని 17 అసెంబ్లీ స్థానాలు ఎస్సీలకు, 3 అసెంబ్లీస్థానాలు ఎస్టీలకు రిజర్వుచేసారు. బిజెపికి 45, కాంగ్రెస్ 20, ఇతరులు మూడుస్థానాల్లో గెలిచారు. 1985నుంచి హిమాచల్‌లో వరుసగా ఏ పార్టీ గెలవలేదు.

# కొత్త డెడ్లీ వైరస్‌పై పాక్,చైనాల సంయుక్త పరిశోధనలు

## కొవిడ్‌ముప్పు మరువకముందే రెండుదేశాల మరో నిర్వాకం

**రావల్పిండి, నవంబరు 8:** చైనా పాకిస్థాన్‌లో సంయుక్తంగా మరో మారణహోం సృష్టించేందుకు సిద్ధం అవుతున్నాయా, మానవాళికి పెనుముప్పు తెచ్చే మరో వైరస్‌పై పరిశోధనలుచేస్తున్నారా అంటే అవుననే వినిపిస్తోంది. పాకిస్థాన్‌లోని రావల్పిండిలో అత్యంత భద్రత మధ్య ఒక ల్యాబ్‌లో ఇందుకు సంబంధించిన పరిశోధనలు జరుగుతున్నాయట. వూహాన్ ఇన్‌స్టిట్యూట్ అండ్ డెఫెన్స్ ఫైన్సెస్ అండ్ టెక్నాలజీ ఆర్గనైజేషన్ నేతృత్వంలో 2020నుంచే ఈపరిశోధనలు జరుగుతున్నట్లు ప్రముఖ వార్తసంస్థ ఒకటి ప్రకటించింది. జియోపాలిటిక్ కథనాన్ని కోట్‌చేసి ఆ వార్తాసంస్థ ఈ కథనం ప్రచురించింది. జియోపాలిటిక్‌కథనాన్ని పాకిస్థాన్ ఖండించింది. రావల్పిండిలో ప్రత్యేక ప్రాజెక్టు నిర్వహిస్తున్నట్లు వచ్చిననివేదికలను కొట్టివేసింద.ఇ నివేదికలోప్రస్తావించిన పాకిస్థాన్ బయోసేఫ్టీలెవెల్3 ల్యాబ్‌గురించి ఎలాంటి రహస్యం లేదని పాకిస్థాన్ విదేశాంగశాఖ ప్రకటించింది. నివేదికలో పేర్కొన్న ల్యాబొరేటరీ రావల్పిండిలోని చక్లాల కంటోన్మెంట్‌లో ఉంది. ఇది అత్యంత కట్టుదిట్టమైన రక్షణ వలయం మధ్య ఉంది. ల్యాబ్‌చుట్టూ టూస్టార్ జనరల్ భద్రతాధికారులు ఉంటారని సదరు నివేదికలో పేర్కొన్నారు. కొవిడ్‌కంటే చాలా ఎక్కు వప్రాణహాని కలిగించేసామర్థ్యాలను కలిగి ఉన్న పాతోజెన్స్ అంటే వ్యాధికారక క్రిములను అభివృద్ధిచేయడంలోచైనా అత్యంత గోప్యంగా కృషిచేస్తోందని గతంలోకూడా పలు అంతర్జాతీయమీడియా కథనాలు వవచ్చాయి. కొవిడ్ వైరస్ ఇప్పటికే ప్రపంచంలోని పలుదేశాల్లో కల్లోలం సృష్టించినేపథ్యంలో ఈ వార్తలు మరింత భయాందోళనలను రేకెత్తించాయి. ఇక చైనాలో కరోనా వైరస్ మరోసారి విజృంభిస్తోంది. వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు చైనా అధికారులు కఠినమైన ఆంక్షలు విధించారు. ఈక్రమంలోప్రపంచంలోని అతిపెద్ద ఐఫోన్ ఫ్యాక్టరీని లాక్‌చేసినట్లు తెలుస్తోంది. చైనాలో కరోనా ఆంక్షలకారణంగా జియాంఘ్జౌలోని ఐఫోన్14 ప్రొ అసెంబ్లీ ప్లాంట్ తీవ్రంగా దెబ్బతిన్నది. ఎగుమతులు ఆలస్యం అవుతాయని ఆపిల్‌సంస్థప్రకటించింది.

# ప్రపంచదేశాల్లో 63.82 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 66.07 లక్షలకు చేరుకున్న కరోనా మృతులు

**జెనీవా, నవంబరు 8:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. మంగళవారం నాటికి మొత్తం 63.82 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.07 లక్షలమంది చనిపోయారు. మరో 35,664 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 61.79 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.36 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.52 కోట్లమందికికరోనాసోకి 190.47 లక్షలమంది చనిపోయారు. మరో 7691 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 22.89 కోట్లవరకూ ఉంటే మరో 43.08 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.81 కోట్లమందికికరోనాసోకి 15.55 లక్షలమందిచనిపోయారు. మరో 7754 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 11.36కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.38 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.49 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.91 లక్షలమందిచనిపోయారు. మరో 9176 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.80 కోట్లవరకూ ఉంటే మరో 54.57 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.45కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 13.33 లక్షలమంది చనిపోయారు. మరో 10,102 మందిపరిస్థితి మరింత ఆందోళనగా ఉంది. రికవరీలు 6.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,17,470 మంది పరిస్థితి సీరియస్‌గా ఉన్నట్లు తేలింది.

ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,57,946 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరరో 4.16లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే సతమతం అవుతున్నారు.


19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 21,754 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.25 కోట్లకుపైగా ఉంటేమరో 1.51 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నట్లుప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలు అందాయి.

# గుజరాత్ బిజెపి ప్రభుత్వంపై చిదంబరం ఫైర్

## తీగల వంతెన ప్రమాదంపై సీరియస్



**గాంధీనగర్, నవంబరు 8:** గుజరాత్‌లో అసెంబ్లీ ఎన్నికల నగారామోగింది. ఈ నేపథ్యంలో అధికార బిజెపి, ప్రతిపక్ష పార్టీల నేతలు ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు గుర్పించుకుంటున్నారు. కాగా ఈ ఎన్నికల్లో గెలిచేందుకు కాంగ్రెస్ పార్టీ ప్లాన్స్ రచిస్తోంది. ఈ క్రమంలో బిజెపి ప్రభుత్వంపై కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇక చిదంబరం మంగళవారం మీడియాతో మాట్లాడుతూ, గుజరాత్ ప్రభుత్వాన్ని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నడపడం లేదని, ఢిల్లీ నుంచి నడుస్తోందని విమర్శించారు. ఇటీవల గుజరాత్‌లో కుప్పకూలిన మోర్బీ తీగల వంతెన ఘటన దారుణమైందన్నారు. ఈ ఘటన గుజరాత్‌కే తలవంపులు తెచ్చిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాగా ఈ ప్రమాదంపై బిజెపి ప్రభుత్వం తరపున ఇప్పటి వరకు ఎవరూ క్షమాపణ చెప్పలేదన్నారు. ఈ ప్రమాద ఘటనకు ఎవరూ బాధ్యత వహించకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు కేంద్ర దర్యాప్తు సంస్థలపై కూడా చిదంబరం ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ఏజెన్సీలైన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి), సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) బిజెపి ఆదేశాల మేరకు పనిచేస్తున్నాయన్నారు.



# కాశీలో ఘనంగా దేవ దీపావళి వేడుక

## చిత్రాలను ట్వీట్ చేసిన ప్రధాని మోడీ

**వారణాసి:** కాశీ మహాక్షేత్రంలో దేవ్ దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. త్రిపురాసురుడిపై మహాశివుడు విజయం సాధించడానికి గుర్తుగా పవిత్రమైన కార్తీక పౌర్ణమి రోజున ఈ వేడుకలు నిర్వహిస్తారు. దేవ్ దీపావళిని పురస్కరించుకొని కాశీ క్షేత్రాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులు గంగానది వద్ద 10 లక్షల ప్రమిదలు వెలిగించారు. ఇది ప్రపంచ రికార్డు.

‘యశోద’లో సమంత భావోద్వేగభరిత పాత్ర చేశారు. తనకు ఎదురైనపరిస్థితుల నుంచి బయట పడటం కోసం పోరాటం చేసే మహిళగా కన్పించనున్నారు. రియల్‌లైఫ్‌లో కూడ సమంత ఫైటర్... మయోసైటిస్‌తో పోరాటంచేస్తూ చికిత్స (సిలైన్) తీసుకుంటూ యశోద డబ్బింగ్ పూర్తిచేశారు.. హరి, హరీష్ దర్శకత్వంలో శ్రీదేవి మూవీస్ పతాకంపై ప్రముఖ నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించారు.. ఈచిత్రం ఈనెల 11న ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల అవుతుంది.. ఈ సందర్భంగా సినిమాతో పాటు తన ఆరోగ్య పరిస్థితి గురించి సమంత మాట్లాడారు.





# నేను మొండి.. ప్రాణం పెట్టి చేశా..

**ఇపుడు మీ ఆరోగ్యం ఎలా ఉంది?**

థాంక్యూ.. ఈ మాట అడిగినందుకు. ఇపుడు నేను రికవరీ అవుతున్నాను.. త్వరలో పరిస్థితులు మెరుగు అవుతాయని ఆశిస్తున్నాను. ఈ క్షణం, నేను ఈ రోజు గురించి మాత్రమే ఆలోచిస్తున్నాను.. ఈ రోజు యశోద విడుదల గురించి ఎగ్జయిట్ అవుతున్నాను.

**మీ ఆరోగ్యం గురించి చాలా వార్తలు వస్తున్నాయి.. ఇపుడు మీరు ఎలా ఉన్నారు?**

అవును. నేను చాలా ఆర్టికల్స్ చూశాను.. ప్రస్తుతానికి నేను చావలేదు (నవ్వుతూ). ఆ హెడ్డింగ్ అప్రస్తుతం.. నేను ఇంకా ఇక్కడే ఉన్నాను. ఫైట్ చేస్తున్నాను.. నేను ఉన్న పరిస్థితిలో అది అంత ప్రాణాంతకం ఏమీ కాదు.

**ప్రస్తుత పరిస్థితుల్లో ఎదుర్కొనే ధైర్యం మీకు ఎక్కడ నుంచి వస్తోంది?**

సోషల్ మీడియాలో పోస్ట్‌చేసినట్టు. కొన్ని మంచి రోజులు ఉంటాయి.. కొన్ని చెడ్డ రోజులు ఉంటాయి.. ఒక్కోరోజు ఇంకొక్క అడుగు కూడ ముందు వేయలేనేమో అన్పిస్తుంది.. కొన్ని రోజులు వెనక్కి తిరిగి వస్తుంటే ఇంత దూరం వచ్చానా? అన్పిస్తుంది.. చాలా మంది ఎన్నో సవాళ్లతో యుద్ధం చేస్తున్నారు.. అంతిమంగా మనమే విజయం సాధిస్తాం

**కమింగ్ టు యశోద.. టీజర్, ట్రైలర్‌కు సూపర్ రెస్పాన్స్ లభిస్తోంది. ఆడియెన్స్ రియాక్షన్ చూస్తుంటే మీకు ఏమనిపిస్తోంది?**

చాలా సంతోషంగా ఉంది. ఎగ్జయిట్ అయ్యాను. అదే సమయంలో కొంచెం నెర్వస్ కూడ ఉంది.. టీజర్, ట్రైలర్‌లో మేంచూపించింది నిజమే.. సినిమాలో ఏం ఉందో అదే చూపించాం.. ప్రేక్షకులు బాగా రిసీవ్ చేసుకున్నారు. వాళ్లకు టీజర్, ట్రైలర్ నచ్చాయి..సినిమా కూడ నచ్చుతుందని ఆశిస్తున్నాను.

**యశోద అంటే ముందుగా గుర్తుకొచ్చేది ఏంటి? కథ చెప్పినపుడు వెంటనే ఓకే చేశారా? లేదంటే ఆలోచించారా?**

సాధారణంగా నేను ఏదైనా స్క్రిపుట ఓకేచేయటానికి ఒక రోజు సమయం తీసుకుంటాం.. కానీ యశోదను వెంటనే ఓకే చేశా.. నేను విన్న వెంటనే ఓకే చేసేసిన కథలో యశోద ఒకటి. యశోద క్యారెక్టర్ నాకు బాగా నచ్చింది.. పవర్‌ఫుల్ స్టోరీ ఇది.. అందుకని, ఎక్కువగా ఆలోచించటానికి ఏమీ లేదు.. కథ విన్నపుడు గూస్‌బంప్స్ వచ్చాయి.. థ్రిల్ అయ్యాను. ప్రేక్షకులు కూడ అదేవిధంగా థ్రిల్ అవుతారని , వాళ్లకూ గూస్ బంప్స్ వస్తాయని ఆశిస్తున్నాను. సినిమాలో అంత పవర్ ఉంది.. దర్శకులు హరి, హరీష్ కొత్త కాన్సెప్ట్ ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు.

**పురాణాల్లో యశోద గురించి విన్నాం. మోడ్రన్ యశోద ఎలా ఉంటుంది?**

ఇద్దరూ మహిళలే. ఇద్దరూ అమ్మలే.. చాలా మందిని రక్షించారు. ప్రేక్షకులకు శ్రీకృష్ణుడిని పెంచిన యశోద గురించి తెలుసు.. పురాణాలపై అందరికీ అవగాహన ఉంది.. మా సినిమాచూసిన తర్వాత యశోద క్యారెక్టర్ గురించి అర్థం అవుతుంది.. నేను చెప్పే విషయాన్ని అందరూ అంగీకరిస్తారనే నమ్మకం ఉంది..

**ఇపుడు సరోగసీ అనేది కామన్ అయ్యింది.. సరోగసీ మీద మీ అభిప్రాయం?**

సరోగసీ మీద నాకు బలమైన అభిప్రాయం లేదు. తల్లిదండ్రులు కావాలని అనుకునే వాళ్లకు అదొక పరిష్కారం మాత్రమే. వాళ్ల ఆశలకు ఆయువు పోస్తుంది.

**సినిమాలో సరోగసీ మాత్రమే కాదని, ఇంకా పాలిటిక్స్, వరల్డ్ రిచ్‌విమెన్ ఇష్యూస్ ఉన్నాయని తెలుస్తోంది. కథ గురించి ఇంకొంచెం చెబుతారా?,**

కథ గురించి నేను ఇంకేమైనా చెప్పానంటే.. సినిమా చూసేటపుడు థ్రిల్ మిస్ అవుతారు.. యశోద ఒక మంచి థ్రిల్లర్. థియేటర్‌లోచూసేటపుడు తర్వాత ఏం జరుగుతుందోనని కుర్చీ అంచుకు వచ్చేస్తారు. దర్శకులు కథ,స్క్రీన్‌ప్లే రాసిన విధానం ..స్క్రీన్ మీకు తీసుకువచ్చిన తీరు, ఫైట్స్, సెట్స్, ఆర్ట్ వర్క్ మ్యూజిక్ ప్రతితదీ సూపర్..తప్పకుండా థియేటర్లలో చూడాల్సిన చిత్రమిది. వెండితెరపై ఎంజాయ్ చేయాలి

**యాక్షన్‌సీన్స్ కోసం ఎలాంటి ట్రైనింగ్ తీసుకున్నారు? యాక్షన్ చేయటం ఎలా అన్పించింది?**

యూనిక్ బేస్‌తో ఫ్యామిలీ మ్యాన్ 2 కి పనిచేశా.. ఆ క్యారెక్టర్ కోసం కిక్ బాక్సింగ్, బాక్సింగ్‌లోట్రైనింగ్ తీసుకున్నాను. యశోదలో నేను సింపుల్ ప్రెగ్నెంట్ లేడీగా చేశా.. ఆ పాత్రకు తగ్గట్టు యాక్షన్ డిజైన్ చేశారు. యూనిక్ బేస్, వెంకట్ మాస్టర్, ఇద్దరూ ఫైట్స్ అన్నీ రా అండ్ రియల్‌గా ఉండేలా చూసుకున్నారు. అదే సమయంలో పాత్రకు తగ్గట్టు ఉండేలా చూశారు. చాలా ప్రిపేర్ అయ్యాను.

**పాన్‌ఇండియా రిలీజ్ ఆలోచనతో కథ మీ దగ్గరకు వచ్చిందా? లేదంటే..**

కథ చూస్తే. కథలోసినిమాలో గొప్ప ఎమోషన్ ఉంది. ప్రేక్షకులను ఎంగేజ్ చేసే విధంగా సినిమా ఉంటుందని అర్థమైంది.. బిగినింగ్ నుంచి కథలో పొటెన్షియల్ ఉందని మాకు అర్థమైంది.. షూటింగ్ చేసేటపుడు మా కాన్ఫిడెన్స మరింత పెరిగింది.. ఎమోషనల్ పాయింట్ కావటంతో అన్ని భాషల ప్రేక్షకులు కనెక్ట్ అవుతారని, అందరినీ నచ్చుతుందని అనుకున్నాం. ఇపుడు ఐదు భాషల్లోవిడుదల చేస్తున్నాం.. ప్రేక్షకులు, మీడియా పాన్‌ఇండియా అంటున్నారు.. పాన్ ఇండియా హిట్ అవుతుందని ఆశిస్తున్నా.

**సెలైన్ బాటిల్ పెట్టుకునే డబ్బిగ్ చెప్పారు. వేరొకరితో డబింగ్ చెప్పించే అవకాశం ఉన్నప్పటికీ మీరే డబింగ్ చెప్పటానికి కారణం?**

యశోదకు డబి ంగ్ చెప్పాలని ముందు నుంచి డిసైడ్ అయ్యాను.. ఒక్కసారి నేను కమిట్ అయ్యానంటే చేయాల్సిందే.. ఓక్యారెక్టర్ చేసేటపుడు ఆర్టిస్టు ప్రాణం పెట్టారంటే వాళ్లే డబి ంగ్ చెప్పాలని కోరుకుంటాం. తమవాయిస్ విన్పించాలనిఅనుకుంటారు. నేను ఇంతే. నాలో ఆ పట్టుదల ఉంది. నాకు మొండితనం ఎక్కువ సవాళ్లు ఎదరైనప్పటికీ డబి ంగ్ చెప్పగలిగినందుకు సంతోషంగా ఉంది..

**యశోదలో మీ క్యారెక్టర్ కాకుండా మీకు బాగా నచ్చిన రోల్?**

వరలక్ష్మీశరత్‌కుమార్ క్యారెక్టర్ .సినిమా చూస్తే నేను ఈ మాట ఎందుకు చెబుతున్నానో అర్థం అవుతుంది. ఇంతకుమించి ఏమైనా చెబితే స్పాయిలర్ అవుతుంది.

**ప్రజంట్ మీ హెల్త్ గురించి ఎక్కువ డిస్కషన్ జరుగుతోంది.. అభిమానులకు ఏం చెబుతారు?**

వాళ్లు చూపిస్తున్న ప్రేమ, అభిమానం మద్దతుకు థాంక్స్ . నేను త్వరగా కోలుకోవాలని ప్రార్థనలుచేస్తున్నారు.. ప్రస్తుతం నేను కోలుకుంటున్నాను.. ఇదొక యుద్ధం.. ఆ యుద్ధంలో పోరాటం చేయటానికి మీరందరూ చూపిస్తున్న ప్రేమ, మద్దతే కారణం.



# ‘వీరసింహారెడ్డి’ అనంతపురం షెడ్యూల్

నటసింహ నందమూరి బాలకృష్ణ, గోపీచంద్ మలినేని మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ వీరసింహారెడ్డి. గోపీచంద్ మలినేని ఈచిత్రాన్ని పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తున్నారు. సినిమాకు సంబంధించిన పనులు శరవేగంగా జరుగుతున్నాయి.. బుధవారం నుంచి అనంతపురం షెడ్యూల్ ప్రారంభం కానుంది.. అనంతపురంలోని పెన్నా, అహోబిలం, లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, ఉరవకొండ, పెనుగొండ పోర్ట తదితర రపదేశాల్లో చిత్రానికి సంబంధించిన కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై భారీఎత్తున రూపొందుతున్న ఈచిత్రంలో శ్రుతిహాసన్ కథానాయికగానటిస్తోంది.. దునియా విజయ్, వరలక్ష్మీశరత్‌కుమార్ ఇతర కీలకపాత్రలు పోషిస్తున్నారు.. బాలకృష్ణ, గోపీచంద్ మలినేని చిత్రాలకు బ్లాక్ బస్టర్ అల్బమ్‌లను అందించిన సంగీతం సంచలనం ఎస్ థమన్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు.. రిషి పంజాబి సినిమాటో గ్రాఫర్ పనిచేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు.. స్టార్ రైటర్ సాయిమాధవ్ బుర్రా డైలాగులు అందించగా, నవీన్ నూలి ఎడిటర్‌గా, ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు. చందు రావిపాటి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి ఫైట్ మాస్టర్స్‌గా రామ్‌లక్ష్మణ్ పనిచేస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన టీజర్, టైటిల్ టీజర్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది.. ఎపుడెపుడా అని ప్రేక్షకులు భారీఅంచనాలతో ఎదురుచూస్తున్న వీరసింహారెడ్డి 2023 సంక్రాంతి ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది..

# కార్తి 25వ చిత్రం జపాన్ ప్రారంభం

విలక్షణమైన నటనతోవైవిధ్యమైన కథలు ఎంపిక చేసుకుంటూ వినోదాత్మక చిత్రాలు అందించటంలో హీరో కార్తి తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకుని ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారు.. 2022 వరుస విజయాలతో కార్తీకి బ్లాక్ బస్టర్ ఇయర్‌గా నిలిచింది.. వరుసగా మూడు సూపర్ హిట్‌లను అందుకున్నారు.. 5 సూపర్ హిట్‌ల తర్వాత హీరో కార్తి 6వ పర్యాయం ప్రతిష్టాత్మక చిత్రం జపాన్ కోసం డ్రీమ్‌వారియర్ పిక్చర్స్ మరోసారి జతకలిశారు.. వినోదంతో పాటు సామాజిక



విలువతో చిత్రాలు అందించే రాజు మురుగన్ జపాన్ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్‌ఆర్ ప్రకాష్‌బాబు, ఎస్‌ఆర్ ప్రభు డ్రీమ్ వారియర్స్ పిక్చర్స్, రాజు మురుగన్ కాంబినేషన్‌లో వచ్చిన జోకర్ జాతీయ అవార్డును గెలుచుకుంది.. ఇపుడు మళ్లీ అదేకాంబినేషన్ కార్తి జపాన్ కోసం రాబోతోంది... కార్తికి ఇది 25వసినిమా కావటం మరింత విశేషం. ఈచిత్రంలో తొలిసారిగా కార్తి సరసన అను ఇమ్మాన్యుయేల్ జోడీ కడుతోంది.. అల్లు అర్జున్ పుష్పలో మంగళం శీను పాత్రలో ఆకట్టుకున్న సునీల్ జపాన్‌లో కీలక పాత్ర పోషిస్తున్నారు.. ఈచిత్రంతో సునీల్ తమిళ్‌లో అరంగేట్రం చేస్తుండటం మరో విశేషం.తమిళచిత్ర పరిశ్రమలో సినిమా టోగ్రాఫర్‌గా 25 ఏళ్ల అనుబంధంతో పాటు కోలి సోడా, కడుగువంటి చిత్రాలతో దర్శకుడిగా తన సత్తాను నిరూపించుకున్న విజయ్ మిల్టన్ జపాన్ చిత్రంతో తొలిసారిగా నటిస్తున్నారు.. బెస్ట్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌గా 2020 నేషనల అవార్డు గెలుచుకున్న జీవి ప్రకాష్ కుమార్‌ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం పూజా కార్యక్రమాలు మంగళవారం ఉదయం గ్రాండ్‌గా జరిగాయి.. త్వరలోనే తొలి షెడ్యూల్ షూటింగ్ ప్రారంభంకానుంది. రాజు మరుగన్, కార్తీ, డ్రీమ్ వారియర్ పిక్చర్స్ క్రేజీ కాంబినేషన్‌లోవస్తున్న జపాన్ ప్రేక్షకుల్లో భారీ బజ్ క్రియేట్ చేస్తోంది.. జపాన్ అభిమానులు అంచనాలను మించేలా ఉంటుందని చిత్రయూనిట్ నమ్మకంగా చెబుతోంది..జపాన్ ఫస్ట్ లుక్ త్వరలో విడుదల కానుంది

# ‘ ఏది నిజం నా ప్రేయసి’



యువ దర్శకుడు వివేక్ కైపా పట్టాభిరామ్ దర్శకత్వం వహించిన చ్రిరం ఏది నిజం నా ప్రేయసి... ద్విభాషా చిత్రం తమిళ, తెలుగు భాషల్లో ప్రయోగాత్మక కాన్సెప్ట్‌తోఒక అల్బమ్ పాట ఇపుడు ప్రజాదరణ పొందుతోంది. అంతేకాకుండా తెలుగు, తమిళ ఇండస్ట్రీల్లో చర్చనీయాంశమైంది.. యువ ప్రతిభను ప్రోత్సహించే వసంత్ రామసామి ఈపాటను నిర్మించారు.. సుభాష్ అన్నాద్ సంగీతం అందించారు. ఈ ప్రైవేట్‌ఆల్బమ్ పాటను గోవా, చెన్నైలోని అద్భుతమైన లొకేషన్స్ లోచిత్రీకరించారు. తెలుగు ఆల్బమ్స్ లో ఎన్నడూ చూడని విజువల్స్‌తోపాటు ఆకట్టుకునే గ్రాఫిక్స్‌తో కూడ విభిన్నమైన కాన్సెప్ట్ కలిగిన సాంగ్‌ఇది.. దర్శకుడు వివేక్ కెపి గతంలో తెలుగు, తమిళ సినిమాలు, టివి కమర్షియల్స్ లో అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేశారు. హీరో విశ్వంత్ దుద్దుంపూడి ఈపాటలో ప్రధాన పాత్ర పోషించారు.

# రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా ‘లవ్ టుడే’

ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన చిత్రం లవ్‌టుడే.. ఇవనా హీరోయిన్‌గా నటించింది. తమిళంలో విడుదలైన ఈచిత్రం ఫన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను నవ్వుల్లో ముంచెత్తి ఘన విజయం అందుకుంది. ఇపుడీ చిత్రం తెలుగు ప్రేక్షకులకు అందించటానికి సక్సెస్‌ఫుల్



నిర్మాత దిల్‌రాజు సిద్ధమయ్యారు.. రోమ్ కామ్ మూవీగా రూపొందిన లవ్ టుడే సినిమాను దిల్‌రాజు తెలుగులో విడుదల చేయనుండటం తో సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి.. నవంబర్ మూడో వారం తెలుగు రాష్ట్రాల్లో ఈచిత్రం భారీ విడుదల చేయటానికి సన్నా హాలు చేస్తున్నారు.. 2019లో రిలీజై బ్లాక్ బస్టర్ అయిన కోమాలి సినిమాను ప్రదీప్ రంగనాథ్ తెరకెక్కించారు. లవ్ టుడే ఆయనకు రెండో సినిమా.. ఈ సినిమాకు దర్శకత్వం వహించ టంతో పాటు హీరోగా ఆయన నటించారు..తమిళంలో గత శుక్రవారం విడుదలైన లవ్ టుడే చిత్రం హిట్ టాక్‌తో దూసుకెళ్తోంది.. సత్య రాజ్, రాధికా శరత్‌కుమార్ పోషించిన ప్రధాన పాత్రలు సినిమా కు ప్రధాన బలంగా మారాయి.. సినిమా బడ్జెట కంటే పదిరెట్లు లాభాన్ని సాధిస్తుందని కోలీవుడ్ సినీవర్గాలు అంటున్నాయి.. ఎజిఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై లవ్ టుడే చిత్రాన్ని కలప్పతి అఘోరం, కల్పతి ఎస్.గణేష్ నిర్మించారు.. యువన్ శంకర్ రాజా సంగీతం అందించారు.

# సరైన శరీరాకృతిలో కన్పించటానికి షారుఖ్‌ఖాన్ కృషి: సిద్ధార్థ్ ఆనంద్



షారూఖ్‌ఖాన్, దీపిక పడుకొనె,జాన్ అబ్రహం నటించిన సినిమా పఠాన్.. ఈ చిత్రం టీజర్‌కు విశేష స్పందన వచ్చింది. దాదాపు నాలుగేళ్ల తర్వాత షారూఖ్‌ఖాన్ నటిస్తున్నచిత్రమిది.. ఈచిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. యష్‌రాజ్ ఫిలిమ్స్ నిర్మిస్తున్న ఈచిత్రం పఠాన్‌లో షారూఖ్ అవయవసౌష్టవం చూసి ప్రేక్షకులు, అభిమానులు అబ్బురపడి పోతున్నారు. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈసినిమా కోసం కంపోజ్ చేసిన అత్యంత భారీ యాక్షన్ సీక్వెన్స్‌లో నటించటానికి బాలీవుడ్ మెగాస్టార్‌షారూఖ్ అంకితభావంతోపనిచేశారని,ఇలాంటి శరీర సౌష్టవం పొందాలంటే , హద్దులు దాటిన ప్యాషన్ ఉండాలని, అది షారూఖ్‌లో కన్పించిందని దర్శకుడు అన్నారు. పఠాన్‌లో షారూఖ్ చూపించిన ఫిజిక్ కోసం ఆయన అత్యంత కృషిచేశారన్నారు.ఆయన కష్టానికి ఫలితం దక్కిందన్నారు. టీజర్ చూసిన ప్రతి ఒక్కరూ ఆయన్ని ప్రశంసిస్తు న్నారని అన్నారు. ఈచిత్రంలో ఆయన అత్యంత ప్రమాదకర స్టంట్స్ చేశారన్నారు. ఆ యాక్షన్ సీక్వెన్స్‌కు థియేటర్లలో మరో రేంజ్ అప్లాజ్ దక్కితీరుతుందన్నారు..సినిమాల పట్ల ఆయనకు ఉండే అంకితభావవం , ప్రేమను అర్థంచేసుకోవాలంటే పఠాన్‌విడుదలయ్యేదాకా వెయిట్ చేయాల్సిందే అని అన్నారు.



# సంధ్య క్యారెక్టర్‌లో ఆకట్టుకుంటా:

**ఉదయ్ శంకర్, జెన్నీహీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా నచ్చింది గాళ్ ఫ్రెండూ.. ఈచిత్రాన్నిశ్రీరామ్ ఆర్ట్స్ పతాకంపై అట్లూరి ఆర్.సౌజన్య సమర్పణలో అట్లూరి నారాయణరావు నిర్మిస్తున్నారు. దర్శకుడు గురు పవన్ తెరకెక్కిస్తున్నారు. లవ్, థ్రిల్లర్‌గా రూపొందు తున్న ఈసినిమా ఈనెల 11న విడుదలకు సిద్ధమైంది.. ఈసందర్భంగా సినిమా గురించి హీరోయిన్ జెన్నీఫర్ ఇమ్మాన్యుయేల్ మాట్లాడారు.. ఆ విశేషాలు..**

నేన ముంబైనుంచి వచ్చాను.. ఇంగ్లీష్ లిటరేచర్‌లో మాస్టర్స్ చేశాను.. తర్వాత జర్నలిజం డిప్లొమో పూర్తయ్యాక యాక్టింగ్ కోర్సు లో జాయిన్ అయ్యాను. వెస్ట్రన్ డ్యాన్సులతో పాటు భరతనాట్యం వంటి సంప్రదాయ నృత్యాలు నేర్చుకు న్నాను. అవకాశం కోసంఎదురుచూస్తున్న సమయం లో తెలుగు నుంచి ఆఫర్స్ వచ్చాయి.. నేను టాలీవుడ్లఓ చేసిన మొదటిచిత్రం బాయ్స్ విల్ బీ బాయ్స్.. ఈసినిమా ఇంకా విడుదల కాలేదు. ఆచిత్రానికి సినిమాటోగ్రఫీ చేసిన సిద్ధం మనోహర్ ఈ నచ్చింది గాళ్ ఫ్రెండూ సినిమా కోసం రిఫర్ చేశారు. అలా ఈచిత్రంలో అవకాశం వచ్చింది.. అపుడు కోవిడ్ టైమ్ కాబట్టి ఫోన్‌లోనే ఆడిషన్ ఇచ్చాను.. దర్శకుడు నా ఆడిషన్ చూసి హీరోయిన్ గా తీసుకున్నారు. ఈ సినిమాలో నేను సంధ్య అనే క్యారెక్టర్‌లో నటిస్తున్నాను.. శాండీ అని పిలుస్తుంటారు. ఈ పాత్రకు రెండు భిన్నమైన షేడ్స్ ఉంటాయి.. కొద్దిసేపు గ్రే షేడ్ క్యారెక్టర్‌గా అన్పిస్తుం టుంది.. నా క్యారెక్టర్ వరకు ఒక మంచి ట్విస్ట్ కూడ ఉంటుంది.. ఈ కథ విన్నపుడు తర్వాత సన్నివేశం ఎలా ఉండబోతుంది అనే ఆసక్తి కలిగిఆంది.. కథతోపాటు నా క్యారెక్టర్ చాలా బాగుండటంతో సినిమాను సంతోషంగా ఒప్పుకున్నాను. ఈ సినిమాలో కొన్ని సన్నివేశాల్లో బికినీ ధరించాను.. బికినీ వేసుకున్నా.. దర్శకుడు నన్ను అందంగా చూపించారు గానీ అసభ్యత అన్పించదు.. ఈ సీన్ కోసం రెండు రోజులు చాలా తక్కువగా ఫుడ్ తీసుకున్నాను.. ఈసినిమాలోని ప్రధాన ఇతివృత్తాంతానికి అన్ని ప్రధాన పాత్రలకు సంబంధం ఉంటుంది. ఒకవైపు ప్రేమకథ సాగుతూనే థ్రిల్లర్‌ఎలిమెంట్స్ అండర్‌కరెంట్‌గా ఉంటాయి.. ఇందులో ఇన్వెస్ట్‌మెంట్ యాప్ అంశం ఆసక్తికరంగా ఉంటుంది. దీని గురించి ఏమాత్రం ఎక్కువ చెప్పినా. కథ రివీల్‌అవుతుంది. హీరో ఉదయ్‌శంకర్ తో కలిసి నటించటం ప్లెజర్‌గా ఫీలవుతున్నాను.. తెలుగు పరిశ్రమకు నేను కొత్త కాబట్టి ఆయన సపోర్ట్‌చేశారు.. గురుపవన్ కథ విషయంలో పూర్తి స్పష్టత ఉన్న దర్శకులు.. సినిమాను ఎలా తెరకెక్కించాలో అవగాహనతో చేశారు. మంచి పాటలు కుదిరాయి.. వాటిని అందంగా పిక్చరైజ్ చేశారు. . పరీక్షల సమయంలోఒక విద్యార్థిని ప్రిపేర్ అయినట్టు తెలుగు నేర్చుకున్నాను.. ఈచిత్రంతో ఒక కొత్త తరహా ప్రయత్నంచేశాం. మీరు ఆదరిస్తారని ఆశిస్తున్నాను. తమన్నా,కృతిశెట్టి ఫీచర్స్ నాలో ఉంటాయని చెప్పటం ఆనందంగా ఉంది.. టాలీ వుడ్‌లో నాకు నచ్చిన హీరో ఎన్టీఆర్.. నాయిక సమంత.అన్ని రకాల పాత్రలు చేసి పేరు తెచ్చు కోవాలని ఉంది.

# స్వీడిష్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్‌లో.. ‘దహిణి’

తన్నిష్ట చటర్జీ, జెడీచక్రవర్తి ప్రధాన పాత్రలోజాతీయ పురస్కార గ్రహీత ప్రముఖ దర్శకుడు రాజేష్‌టచ్‌రివర్ తెరకెక్కించిన సినిమా దహిణి.. ఆషిక్ హుస్సేన్, బద్రుల్ ఇస్లాం, అంగన రాయ్ , రిజు బజాజ్, జగన్నాథ్ సేథ్, శ్రుతి జయన్ దిలీస్ దాస్, దత్తాత్రేయ ఇందులో ప్రధాన తారాగణంగా నటించారు. ఓరియన్ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రై.లి , సన్‌టచ్‌ప్రొడక్షన్స్ బ్యానర్లపై ఈసినిమాను పద్మశ్రీ గ్రహీత సునీత కృష్ణన్, ప్రదీప్ నారాయణన్ సంయుక్తంగా నిర్మించారు. స్వీడిష్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్‌కు దహిణి ఎంపికైంది.. ఈసినిమాకు ఇంటర్నే షనల్‌ఫిలిం ఫెస్టివల్‌లో గౌరవం దక్కటం ఇది రెండోసారి.. ఈచిత్రానికి పసిఫిక్ బీచ్ ఇంటర్నేషనల్ ఫెస్టివల్‌లో బెస్ట్‌ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్ అవార్డు లభించింది.. వాస్తవ సంఘట నల ఆధారంగా రాజేష్ టచ్‌రివర్ సినిమాలు తీస్తారనే సంగతి తెలిసిందే. దర్శ కుడు ప్రయాణం ప్రారంభం నుంచి ఆయనది ఒకే పంథా..గతంలో ఎన్నో సమస్యలను సినిమాల ద్వారా వెలుగులోకి తెచ్చారా యన..ఇపుడు విచ్ హంటింగ్ పేరుతో పలు రాష్ట్రాల్లో జరుగుతున్న దారుణాలను వెలుగు లోకి




తీసుకురావాలనే ప్రయత్నంతో వివాదాస్పద అంశాలన స్పృశిస్తూ దహిణిని తెరకెక్కించారు..

09-11Pg6exHMNWJQE:Layout 1 11/9/22 12:28 AM Page 1



# సోషల్ మీడియాలో చిరుతను చంపిన ఫొటో వైరల్

## రెండేళ్ల క్రితం జరిగిన ఘటనపై అటవీశాఖ విచారణ - ఐదు మంది వేటగాళ్లు అరెస్టు - పులి దంతాలు, ఎముకలు స్వాధీనం

**చిత్తూరు, నవంబర్ 8 ప్రభాతవార్త:** సోషల్ మీడియాలో ఓ చిరుతను చంపిన వేటగాడు దానితో తీసిన ఫోటోలు వైరల్ కావడంతో రెండేళ్ళ క్రితం వేటగాళ్ళు వేటాడి చంపిన పులి ఘటన వెలుగు చూసింది. సోషల్ మీడియాలో వైరల్ అయిన మృతి చెందిన పులితో వేటగాడు తీసుకొన్న ఫోటో ఆధారంగా చిత్తూరు పశ్చిమ అటవీశాఖ అధికారులు విచారణ చేపట్టారు. ఈ విచారణతో చిరుతపులిని వేటాడి చంపిన వ్యక్తి ఒకరు కాదని, ఐదు మంది వేటగాళ్ళు చిరుతపులిని వేటాడి



పులిని చంపిన వేటగాళ్ళను అరెస్టు చేసి వివరాలను వెల్లడిస్తున్న డిఎఫ్ఓ చైతన్యకుమార్‌రెడ్డి.

చంపారని పశ్చిమ డిఎఫ్ఓ చైతన్యకుమార్‌రెడ్డి వెల్లడించారు. చిత్తూరు వెస్ట్ ఫారెస్ట్ రేంజ్ కార్యలయంలో మంగళవారం డిఎఫ్ఓ చైతన్యకుమార్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ చిరుతపులిని చంపిన ఐదు మంది వేటగాళ్ళను అరెస్టు చేసి వారి నుండి నుండి స్వాధీనం చేసుకొన్న పులి దంతాలు, ఎముకలు, పులిగోర్లను స్వాధీనం చేసుకొన్నారు. యాదమరి మండలం దిగువ కణతల చెరువు గ్రామంకు చెందిన గంగాధరం(31), చిత్తూరు రూరల్ మండలం మర్రిగుంత గ్రామంకు చెందిన ధనశేఖర్(27), తొప్పాతిపల్లికి చెందిన మధుసూధన్(30)లు గుడిపాల మండలం చుక్కావారిపల్లికి చెందిన బాసు(21), యాదమరి మండలం గొందివాండ్లవూరు గ్రామంకు చెందిన రుద్రన్ అనే వ్యక్తుల నుండి 5 వేల రూపాయల నుండి 15 వేల రూపాయలు వెచ్చింది రెండు సంవత్సరాల క్రితం రెండు నాటు తుపాకులు కొనుగోలు చేశారు. ఈ తుపాకులతో యాదమరి మండలం కీనాటంపల్లి రిజర్వ్ ఫారెస్టులో రెండేళ్ళ క్రితం వేటకు వెళ్ళి చిరుతపులిని చంపి చిరుత కాలి గోళ్ళను పంచుకొన్నారని డిఎఫ్ఓ చైతన్యకుమార్‌రెడ్డి వివరించారు. వీరు చంపిన పులి కళేబరంను మాత్రం క్వారీ లోయలో పడవేసి వెళ్ళిపోయారన్నారు. ఈ క్రమంలో చిరుతను వేటాడి చంపిన మధుసూధన్ అప్పట్లో తాను నాటు తుపాకితో చంపిన పులితో ఫోటో దిగాడన్నారు. చిరుతను చంపిన ఫోటో ఇటీవల కాలంలో సామాజిక మాద్యమాల్లో వైరల్ కావడంతో ఈ ఫోటో ఆధారంగా అటవీ శాఖ అధికారులు రెండేళ్ళ క్రితం చంపబడిన పులి వివరాలను చేధించగలిగారని ఆయన పేర్కొన్నారు. ఈ కేసులో బాధ్యులైన ఐదు మంది నిందితులను అరెస్టు చేసి వారి నుండి పులిగోరు, ఎముకలు, ఇతర అవశేషాలు, దుప్పి కొమ్ములు, ఒక మచ్చుకత్తి, రెండు నాటు తుపాకీలు, రెండు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు ఈ కేసులో అరెస్టు చేసిన ఐదు మంది నిందితులను కోర్టుకు హాజరుపరచనున్నట్లు డిఎఫ్ఓ చైతన్యకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్యప్రాణులను వేటాడటం నిషేధమని అందుకు విరుద్ధంగా ఎవరైనా వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు తీసుకొంటామని స్పష్టం చేశారు. నాటు తుపాకీలు వున్న వేటగాళ్ళు వాటి వివరాలను అటవీశాఖ ఉద్యోగులు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఇలా వివరాలను తెలిపిన వారి వివరాలు గోప్యంగా వుంచడం జరుగుతుందన్నారు.

## తిరుపతిలో హైదరాబాద్ జంట ఆత్మహత్య

**తిరుపతి,నవంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** యాత్రాస్థలం తిరుపతిలోని ఓ లాడ్జిలో హైదరాబాద్‌కు చెందిన జంట ఆత్మహత్య చేసుకుంది. మంగళవారం మధ్యాహ్నం ఈ సంఘటన వెలుగుచూసింది. పోలీసుల కథనం మేరకు...మృతులు హైదరాబాద్‌కు చెందిన కృష్ణారావు, తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరుకు చెందిన అనూషా(27)గా గుర్తించారు. మృతురాలికి ఏడాది క్రిందట పోసినబాబుతో కుటుంబసభ్యులు వివాహం జరిపించారు. అప్పట్లోనే ఇష్టంలేని పెళ్ళి చేశారని యువతి కుటుంబసభ్యులతో గొడవపడిందని, ఆ తరువాత అనూష కృష్ణారావుతో సన్నిహితంగా వ్యవహరించేది. ఇష్టంలేని పెళ్ళి చేయడంతోనే తిరుపతికి చేరుకుని గోవిందరాజస్వామి ఉత్తరమాఢవీధిలో ఉన్న ఓ లాడ్జి గదిలో జంట ఫ్యాన్‌కు ఉరిపోసుకుని ఆత్మహత్య చేసుకున్నారు.

# మొహం చాటేసిన వరుణుడు గంగ ద్వారా కాపాడుతున్న ప్రభుత్వం



నిండుగా ప్రవహిస్తున్న తెలుగుగంగ కాలువ దృశ్యం

**తిరుపతి, నెల్లూరు జిల్లాల్లో రైతులకు సాగునీరు**

**తొట్టంబేడు, నవంబర్ 8 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా తూర్పు మండలాల్లో ఈశాన్యరుతుపవనాలతో సమృద్ధిగా వర్షాలు కురుస్తాయి. గత కొన్నేళ్ళుగా రుతుపవనాలు అక్టోబర్ నుంచి డిసెంబర్ మధ్యలో సుమారు 1200మి.మీ వర్షపాతం నమోదవుతోంది. అయితే గత కొన్నేళ్ళుగా రుతుపవనాల్లో వర్షాలు అంతంతమాత్రంగా మారాయి. దాంతో ఈప్రాంత రైతాంగం బంగాళాఖాతంలో ఏర్పడే అల్పపీడనంపై ఆధారపడుతున్నారు. అయితే ఈఏడాది ఇప్పటి వరకు నాలుగు తుఫాన్లు ఏర్పడగా ఈ ప్రాంతాలపై కరుణ చూపలేదు. చినుకు కురవలేదు. దాంతో 32వేల హెక్టార్లలో వ్యవసాయం ప్రశ్నార్ధకంగా మారింది. ఈ దుస్థితిని గుర్తించిన ప్రభుత్వం ముందుచూపుతో తిరుపతి జిల్లాలోని రైతాంగాన్ని ఆదుకునేందుకు తెలుగుగంగను అందించుటకు నిర్ణయించారు. కండలేరు నుంచి కేవలం తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి, సత్యవేడు, సూళ్ళూరుపేట నియోజకవర్గాలకు సాగునీరు అందించేందుకు నిర్ణయించడంతో అన్నదాతల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిసాయి. తెలుగుగంగ పథకంలో అంతర్భాగమైన కండలేరు-పూండి కాలువ ద్వారా నెల్లూరు, చిత్తూరు జిల్లాలో 3.25లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారు. ఈకాలువకు అనుసంధానంగా సుమారు 10 బ్రాంచి కాలువలను ఏర్పాటు చేశారు. ఇందులో ప్రధానంగా 7వ బ్రాంచి కాలువ నెల్లూరు జిల్లాలోని పెళ్ళకూరు, సూళ్ళూరుపేట, తడ ప్రాంతాల్లో సుమారు 30వేలు ఎకరాలకు సాగునీటిని అందిస్తున్నారు. ఇప్పటికే తెలుగుగంగ కాలువ ద్వారా తొట్టంబేడు, బుచ్చినాయుడుకండ్రిగ, వరదయ్యపాళెం, కెవిబిపురం మండలాల్లో చెరువులకు నీరుచేరుతున్నాయి. కండలేరు-పూండి కాలువలో 67వ కిలోమీటరు నుంచి చిత్తూరు జిల్లాలోకి ప్రవేశించి సుమారు 154కిలోమీటర్లు వరకు సాగుతోంది. ఇందులో 72వ కిలోమీటరు వద్ద చెంబేడుకాలువకు, ఆతర్వాత వరుసగా పలు గ్రామాల వద్ద తూములు ఏర్పాటు చేశారు. వీటి ద్వారా 7వ బ్రాంచికాలువకు, 8ఎ, 8బి కాలువకు కూడా నీటిని అందిస్తున్నారు. ప్రస్తుతం గంగ కాలువలో 660 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తూకలకళలాడుతోంది.

**చెరువులకు మాత్రమే నీరు..చెన్నైకు లేదు..**

గంగకాలువ ద్వారా విడుదల చేసిన నీరు చెరువులకు మాత్రమే అందిస్తున్నామని తెలుగుగంగ ఈఈ సుబ్రమణ్యం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అన్నదాతలకు కావాల్సిన నీటిని గంగకాలువ ద్వారా చెరువులకు నింపుకోవాలంటే తమ అనుమతి తప్పనిసరిగా ఉండాలని ఈఈ వివరించారు. కాలువలో నీరు చెన్నై వాసులకు తాగునీటికి ఇవ్వడం లేదని ఇప్పటికే గంగపరిధిలో ఉన్న మండలాల్లో అన్ని చెరువులకు నీటిని అందిస్తున్నామని ఏచెరువుకైనా నీటిని కావాలంటే తమను సంప్రదించవచ్చున్నారు. ఇక బ్రాంచి కాలువలకు సుమారు 80క్యూసెక్కుల నీటిని విడుదల చేశామని తెలిపారు.

**పరిశ్రమలకు గంగనీరు..**

తొట్టంబేడు మండలంలో ఉన్న పరిశ్రమలకు కూడా గంగనీరే ఆదుకుంటోంది. ఈనేపథ్యంలో మండలంలోని రౌతుసూరమాల సమీపంలో ఉన్న గ్రీన్‌ప్యానల్ పరిశ్రమకు, తాటిపర్తి గ్రామసమీపంలో ఉన్న కజారియా పరిశ్రమకు గంగనీరు అందుతోంది. గ్రీన్‌ప్యానల్ పరిశ్రమకు గంగ కాలువ ద్వారా ప్రత్యేక తూమును ఏర్పాటుచేసి నీటిని నిల్వచేసుకుని నింపుకుంటున్నారు. ఇక కజారియా పరిశ్రమకు కూడా సమీపంలోఉన్న రెండు చెరువుల్లో నీటిని నింపి అక్కడ నుంచి పైపులైన్ల ద్వారా వాడుకుంటున్నారు. స్వర్గీయ తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు నందమూరితారకరామారావు హయాంలో ఏర్పాటుచ చేసిన గంగకాలువ నీరు పలు చెరువులుకు, పరిశ్రమలకు వాడుకుంటున్నారంటే నేడు ఆయన పుణ్యమే అని చెప్పాలి.

# శరవేగంగా కియా కార్ల ఉత్పత్తులు

**అనంతపురం, నవంబర్ 8 ప్రభాతవార్త బ్యూరో:** శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ సమీపంలోని యర్రమంచిలి వద్ద ఏర్పాటు చేసిన కియా కార్ల పరిశ్రమ ఉత్పత్తులు శరవేగంతో కొనసాగుతున్నాయి. అధునాతన టెక్నాలజీతో ఉత్పత్తి అవుతున్న కియాకార్లకు మార్కెట్‌లో డిమాండ్ ఎక్కువగాఉంది. కియా కార్ల పరిశ్రమ పెనుకొండ యూనిట్ భారతదేశంలోనే ఉత్పత్తుల్లో 5వ స్థానాన్ని ఆక్రమించింది. దీన్ని బట్టి ఉత్పత్తులు ఎలా కొనసాగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. గంటకు 45 కార్లు ఉత్పత్తి చేయాలన్న లక్ష్యంతో అధునాతన టెక్నాలజీతో మూడు షిఫ్టుల్లో సిబ్బంది పనిచేస్తూ కార్లఉత్పత్తిని కొనసాగిస్తున్నారు. అధునాతన రోబోట్స్‌ని కూడా కార్ల ఉత్పత్తిలో వినియోగిస్తూ ఉత్పత్తులు శరవేగంగా జరిగేందుకు కియా మోటార్స్ సంస్థచర్యలు తీసుకుంటోంది. కియా మోటారు సంస్థ 2015లో భారత్‌లో ఎక్కడ పరిశ్రమ పెట్టాలని గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్‌లలో సర్వే చేసింది. కియా పరిశ్రమ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం జిల్లా బాగుంటుందని 2017లో ఏపిప్రభుత్వంతో కియా మోటార్స్ సంస్థ ఒప్పందం చేసుకుంది. పెనుకొండ సమీపంలోని యర్రమంచిలి వద్ద కియా పరిశ్రమను ఏర్పాటు చేసింది. 2021 సంవత్సరం ఏప్రిల్ నుంచి కార్ల ఉత్పత్తిని ప్రారంభించింది. ఏడాదికి 3 లక్షల కార్లను ఉత్పత్తి చేయాలన్న లక్ష్యంగా పెట్టుకుని ఇప్పటి వరకు 5,82,797 కార్లను ఉత్పత్తి చేసింది. ఇందులో 1,62,303 కార్లను 92 దేశాలకు ఎగుమతి చేసింది. భారతదేశంలోనే కార్ల ఉత్పత్తిలో 5వ స్థానాన్ని ఆక్రమించిందంటే ఉత్పత్తి ఎలా కొనసాగుతుందో అర్థం చేసుకోవచ్చు. కియా కార్ల సంస్థ పెనుకొండ యూనిట్‌లో మొదటి సెల్టోస్ రకం కారును తయారుచేసి మార్కెట్‌లోకి విడుదలచేసింది. ఆ తర్వాత సోనైట్, కార్నివాల్ రకాలను తయారు చేసి మార్కెట్‌లోకి పంపింది. కొత్తగా కర్నెట్‌రకం కారును అధునాతన టెక్నాలజీతో మార్కెట్‌లోకి పంపింది. ఇప్పటివరకు నాలుగు రకాల (మోడల్స్)తో కియా పరిశ్రమ ఉత్పత్తి చేసి దేశ విదేశాలకు పంపింది. కర్నివాల్‌మోడల్ కార్లు మినహా అన్ని రకాల కార్లు అనంతపురం యూనిట్‌లో తయారు చేస్తున్నారు. కార్నివాల్ రకం కార్లు మాత్రం విడి భాగాలన్నీ దక్షిణ కొరియా దేశం నుంచి ఈ యూనిట్‌కు దిగుమతి అవుతున్నాయి. పెనుకొండ యూనిట్‌లోనే కార్నివాల్ కారుకు అసెంబుల్ చేస్తున్నారు. ఈవి-6 అనే ఎలక్ట్రానిక్ కారును ఇతర యూనిట్లలో తయారు చేసి ఇక్కడ మార్కెట్‌లోకి తీసుకురావాలని యోచిస్తోంది. కియా కార్ల పరిశ్రమకు ప్రపంచ వ్యాప్తంగా 15 యూనిట్లు ఉన్నాయి. ఇందులో కొరియాలోనే 8 యూనిట్లు ఉన్నాయి. 15వ యూనిట్‌గా అధునాతన టెక్నాలజీతో అనంతపురంలో ఏర్పాటు చేశారు. పెనుకొండ యూనిట్‌లో అధునాతన టెక్నాలజీని వినియోగిస్తున్నారు. 246 రోబోట్స్‌తో కార్ల ఉత్పత్తి తయారు చేసే విధానాన్ని యూనిట్‌లో చూస్తే కళ్లు జిగేల్ మంటాయి. అధునాతన టెక్నా లజీ ఇంత ఉందా అని ఆశ్చర్యం కలుగు తుంది. కాగా పెనుకొండ సమీపంలోని యర్రమంచిలి వద్ద 535.5 ఎకరాలు కియా పరిశ్రమకు భూమి కేటాయించారు. ఇందులో 425.4ఎకరాలు కియా పరిశ్రమకు కాగా 110 ఎకరాలు కియా అనుబంధ పరిశ్రమలకు కేటాయించారు. కియాకు కేటాయించిన 425.4 ఎకరాల భూమిలో

**గంటకు 45 కార్ల ఉత్పత్తి - 92 దేశాలకు ఇక్కడి నుంచే ఎగుమతి - భారత్‌లో కార్ల ఉత్పత్తిలో 5వ స్థానాన్ని ఆక్రమించిన కియా**



60 నుంచి 70 ఎకరాల్లో మాత్రమే భవనాలు ఉన్నాయని, రాబోయే రోజుల్లో కియా పరిశ్రమ విస్తరించాలంటే మరిన్ని భవనాలు నిర్మించ వచ్చని కియా మోటార్స్ సంస్థ అధికారులు బల్లగుద్ది చెబుతున్నారు. కియాకు అనుబంధ పరిశ్రమలు కీలకం : శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ వద్ద ఏర్పాటు చేసిన కియా కార్ల ఉత్పత్తి కేంద్రానికి అనుబంధ పరిశ్రమలు కీలకమని చెప్పవచ్చు. అనుబంధ పరిశ్రమ ద్వారా విడిభాగాలు తయారు అవుతున్నాయి. విడి భాగాలు కొన్ని విదేశాల నుంచి మరికొన్ని మన దేశం నుంచి వస్తున్నాయి. కియా కార్ల పరిశ్రమకు 182 అనుబంధ పరిశ్రమలు ఉంటే.. ఇందులో 28 అనుబంధ పరిశ్రమలు విదేశాల్లోనే ఉన్నాయి. అందులో 151భారతదేశంలో ఉన్నాయని, అందులో 19 అనుబంధ పరిశ్రమలు అనంతపురం జిల్లాలో ఉండటం విశేషం. పెనుకొండలోని కియా కార్ల పరిశ్రమకు చుట్టూ అనుబంధ పరిశ్రమలు ఉండటం వల్ల ఉపాధి అవకాశాలు కూడా మెరుగవుతున్నాయి. పెనుకొండ కియా యూనిట్‌లోనూ, అనుబంధ పరిశ్రమల్లోనూ 20,131 మంది ఉద్యోగులు ఉన్నారని, ఇందులో 16,712 మంది ఉద్యోగులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారని కియా అధికారుల గణాంకాలు చెబుతున్నాయి. కియా పరిశ్రమ ద్వారా వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని సంబంధిత అధికారులు చెబుతున్నారు. కరోనా వైరస్ వ్యాప్తి చెందినప్పుడు 2020లో సీఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.2కోట్లు ఇచ్చామని, 2022లో ఏపి డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కింద 5 కోట్ల రూపాయలు నిధులు కియా పరిశ్రమల ద్వారా ఇచ్చినట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారు.

# భద్రత లేని టిటిడి వాహనాల సొసైటీ డ్రైవర్లు!

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తెలిసిన వారెవరైనా చేస్తున్న సేవలు ఎక్కడని అడిగితే దేవునిచెంత అని విశ్వాసంతో, ప్రతిష్టాత్మకంగా చెప్పుకునే ధార్మికసంస్థ టిటిడిలోని సొసైటీ క్రింద వాహనాల డ్రైవర్లు అభద్రతలో, ఒత్తిడితో కొట్టుమిట్టాడుతూన్నారనే ఆవేదన వ్యక్తమవుతోంది. పేదరికం, కుటుంబపోషణకు అల్లంత దూరం నుంచి వచ్చి టిటిడిలో సొసైటీ క్రింద పలు రకాలుగా వాహనాల డ్రైవర్లుగా పనిచేస్తున్న వాళ్ళు 150మందికి పైగా ఉండటం విశేషం. ఇలా డ్రైవర్లుగా ఉన్న వారంతా 35-55ఏళ్ళ మధ్య వయస్సున్న వారే. అధిక ఒత్తిడి, విశ్రాంతి, కనీస సదుపాయాలు లేని విధులు నిర్వహించాల్సి వస్తుండటం మరింత భారంగా మారిందనేది వినిపిస్తోంది. ఇందుకు నిదర్శనంగా వారం రోజుల క్రిందట టిటిడి లగేజీవాహనం డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న అమరేంద్రకుమార్ (45)గుండెపోటుకు గురై ప్రాణాలు కోల్పోవడం విచారకరం. సొసైటీ డ్రైవర్లకు తిరుమలలో సరైన విశ్రాంతి గదులు గానీ, బాత్‌రూమ్‌లుగానీ లేకపోవడం, విశ్రాంతి తీసుకునే అవకాశం కల్పించకపోవడం వంటి మానసిక ఒత్తిడికి గురవుతున్నారనేది బహిరంగ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధార్మికసంస్థ టిటిడిలో పలురకాల విభాగాలు ఉన్నాయి. ఈ విభాగాల్లో కొన్ని వాహనాలు నడుస్తున్నాయి. ఇందుకు సొసైటీక్రింద సేవలు అప్పగించి వారి ఆధ్వర్యంలో సేవలందుకుంటోంది. టిటిడిలో అధికారుల హోదాలో ఉన్న వారికి వాహనాల డ్రైవర్లుగా శాశ్వత ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరుగాక భక్తులకు పలు రకాలుగా సేవలందించే అన్ని విభాగాల్లో వాహనాల అవసరం ఉంది. ఇలా ప్రధానంగా తిరుమలకు వచ్చే భక్తులు తమతమ లగేజీలను కాలినడక మార్గాల్లో అలిపిరి, శ్రీవారిమెట్టు వద్ద లగేజీ కేంద్రాల్లో డిపాజిట్ చేస్తుంటారు. తిరుమలకు వాహనాల్లో వచ్చిన భక్తులు గదులు తీసుకోకుండా నేరుగా ఆలయంలోనికి ప్రవేశించే వాళ్ళు తమ లగేజీలను వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ 1,2 క్యూలైన్ల వద్ద డిపాజిట్ కేంద్రాల్లో ఇస్తుంటారు. ఇలా డిపాజిట్ అయిన లగేజీ వస్తువులను తిరుమలలోని సెంట్రల్ లగేజీ కేంద్రానికి వాహనాల ద్వారా చేరవేస్తారు. ఈవాహనాలకు తిరుమలలో నలుగురు డ్రైవర్లు సొసైటీ క్రింద విధులు నిర్వహిస్తున్నారు. ఆ తరువాత తిరుమలలో భక్తులు ఒకచోట నుంచి మరోచోటకు వెళ్ళేందుకు వీలుగా టిటిడి ఉచిత బస్సులు(ధర్మరథాలు)నడుపుతుంది. కొండపై 12వరకు ఉచిత బస్సులు నడుస్తున్నాయి. ఈ బస్సులకు రోజంతా మూడు షిఫ్టుల్లో 30మందికిపైగా డ్రైవర్లు అవసరం. వీరుకూడా సొసైటీ క్రింద పనిచేస్తున్నారు. ఇక మరికొన్ని విభాగాలైన టిటిడి అంబులెన్స్‌లు, ఆటోమొబైల్‌క్లినిక్‌లు, అటవీశాఖ, ఉద్యానవన విభాగం పలురకాలుగా 150మంది వరకు సొసైటీ క్రింద డ్రైవర్లు పనిచేస్తున్నారు. వీరందరికీ కనీసం సౌకర్యాలు గానీ, ఉద్యోగభద్రత కల్పించలేదనేది విస్తుగొల్పుతోంది. ఇంకా తిరుమలలో సొసైటీ డ్రైవర్లకు సరైన విశ్రాంతి గదులు ఊసేలేదని, బాత్‌రూమ్‌లు కూడా 30మందికి ఒకటి కేటాయించారని, సౌకర్యాలు గురించి అడిగితే కడుపుకొడతారేమోనని ఆందోళనతో నెట్టుకెళుతున్నారనే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లగేజీ వాహనాల డ్రైవర్లు 24గంటలు విధులు నిర్వహించాల్సి వస్తుండంతో కొద్దిసమయం విశ్రాంతి కూడా వాహనాల్లోనే ఉండాల్సి వస్తోందనే వాపోతున్నారు. ఇందుకు నిదర్శనంగా ఓ లగేజీవాహనం డ్రైవర్ ప్రాణాలు కోల్పోవడంతో తోటి డ్రైవర్లు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఉన్నఫళంగా సోమవారం తిరుమలలో ఉచిత బస్సులు నడిపే డ్రైవర్లు విధులకు దూరమయ్యారు. సొసైటీ క్రింద పనిచేస్తున్న డ్రైవర్లకు తగిన సదుపాయాలు, విశ్రాంతి తీసుకునే అవకాశం కల్పిస్తారనేది, అధికారులు చొరవచూపాలనేది ఆశిస్తున్నారు.



## కలెక్టర్‌పై దురుసుగా ప్రవర్తించిన జె.సి ప్రభాకర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి : ఎమ్మెల్యే కేతిరెడ్డి

**తాడిప త్రిఅర్బన్, నవంబర్ 8 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మిపై దురుసుగా ప్రవర్తించిన తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారులపై రాజకీయ బలప్రయోగాలు చేయడం సరైందికాదన్నారు. ప్రజా స్వామ్యంలో ప్రజలందరూ సమానమేనన్నారు. కేవలం డబ్బు వుందన్న అహంకారంతో మహిళ అని కూడా చూడకుండా కలెక్టర్‌పై దురుసుగా ప్రవర్తించిన జె.సి ప్రభాకర్‌రెడ్డి మున్సిపల్‌చైర్మన్ పదవికి అనర్హుడన్నారు. జె.సి ప్రభాకర్‌రెడ్డిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని లేకుంటే ఏ ఉద్యోగి కూడా తమ విధులను సరైన పద్దతిలో నిర్వర్తించలేరని బలమున్న వాడిదే రాజ్యం అవుతుందని, బలహీనులకు అండ ఎవరు వుంటారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మీరు నిష్పక్షపాతంగా చట్టబద్దంగా వ్యవహరించాలని, ఏ అధికారిని కూడా ఇలా బెదిరిస్తూ పోతే సమాజం ఏమికావాలన్నారు. మీకు ఎమ్మెల్యే పదవి పోయినప్పటి నుండి సహనం కోల్పోయి అధికారులను బెదిరిస్తున్నారన్నారు. కేవలం నీకు డబ్బు వుందన్న అహంకారం తప్ప ప్రజల మద్దతు నీకు లేదని అందుకే నిన్ను ఎమ్మెల్యేగా ప్రజలు ఓడించారన్నారు. ఇలాగే ప్రవర్తిస్తే ప్రజలు నీకు మళ్లీ బుద్ది చెబుతారన్నారు. నీవు మారితే అంతో ఇంతో నిన్ను క్షమిస్తారని లేకుంటే భవిష్యత్తులో నీకు మరోమారు ప్రజలు గుణపాఠం చెబుతారని ఆ నమ్మకం నాకు వుందన్నారు. ఎమ్మెల్యే మమ్ములను చూసి భయపడుతున్నారని ఒక కౌన్సిలర్ అంటున్నారని నేను ఏంటో నా చరిత్ర ఏమిటో మీకు తెలుసా నేను ఎమ్మెల్యేగా వున్నాను కాబట్టి మీరు ఆ మాట అనగలుగుతున్నారు ఎందుకంటే నేను ఒక ఎమ్మెల్యేగా ప్రజల చేత ఎన్నుకోబడ్డ ఒక ప్రజాప్రతినిధిని కాబట్టి మీరు అనగలుగుతున్నారు లేకుంటే మీరు ఎక్కడ వుంటారో గుర్తు చేసుకోవాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి హితవు పలికారు.



## గడప గడపకు మన ప్రభుత్వంలో దీర్ఘకాలిక సమస్యలకు మోక్షం: ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, నవంబర్ 8, ప్రభాతవార్త :** రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నప్పటికి సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అద్భుతంగా అమలుచేస్తున్నారని, గడప గడపకు మన ప్రభుత్వంలో దీర్ఘకాలిక సమస్యలకు మోక్షం లభిస్తోందని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని 4, 5 సచివాలయాల పరిధిలోని 11, 12 వార్డుల్లో మంగళవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలకు సంబంధించిన వివరాల కరపత్రాలను అందజేశారు. ప్రతి ఇంటికి ఎంఎల్ఏ వెళ్ళి యోగక్షేమాలు తెలుసుకుని వారికి ప్రభుత్వపథకాలు అందుతున్నాయోలేదో ప్రత్యక్షంగా తెలుకునే అవకాశం గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా లభించిందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకుని అప్పటికప్పుడే పరిష్కరిస్తున్నామన్నారు. కాగా ఆర్టీసి కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేక ప్రజలు ఇబ్బందులు పడుతుండటంతో రూ.12 లక్షల నిధులతో చేపడుతున్న డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపనచేసి పనులకు శ్రీకారం చుట్టారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలని కాంట్రాక్టర్‌ను, ఇంజనీరింగ్ అధికారులను హెచ్చరించారు. మండలంలోని షేర్‌మహ్మద్‌పేటలో ఇటీవల ఆర్థిక సమస్యలతో మృతి చెందిన కౌలురైతు యలమందదల సత్యం కుటుంబానికి మంజూరైన రూ.7 లక్షల చెక్కును ఉదయభాను అందజేశారు. కాగా కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, యార్డు చైర్మన్ ముత్తినేని విజయశేఖర్, కౌన్సిలర్ పుసాల సీతరావమ్మ, పుల్లారావు, కాటగాని నరసింహారావు, తోట శంకర్, ఆకుల శ్రీకాంత్, ఆవాల భవానిప్రసాదు, లాహోరి బద్దునాయక్, చేని కుమారి, మునిని రాజ్యలక్ష్మి, కాసర్ల బాలస్వామి, రేగండ్ల కోటయ్య, మాబుసుభాని, కళ్యాణం బాలకృష్ణ, సూర్యనారాయణ, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## గోగులపాడులో ఒకే కుటుంబాన్ని వెలేసిన గ్రామ పెద్దలు

**ముసునూరు, నవంబరు 8, ప్రభాతవార్త :** ఏలూరు జిల్లా ముసునూరు మండలం చింతపల్లి గ్రామ పంచాయతీ శివారు గోగులపాడు గ్రామంలో ఇద్దరు అన్నదమ్ముల మధ్య ఏర్పడిన భూ వివాదానికి సంబంధించి గ్రామ పెద్దలు తిరుపతిరావు అనే వ్యక్తి పెద్దల మాట వినలేదనే అక్కసుతో కుటుంబాన్ని సాంఘీక బహిష్కరణ చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సేకరించి వివరాల ప్రకారం గోగులపాడు కొత్తూరు గ్రామానికి చెందిన చిన్న తిరుపతిరావు, అతని సహోదరుడు చిన్ని నాగేశ్వరరావుల మధ్య గత కొంతకాలంగా భూ వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో గ్రామపెద్దలు చిన్న నాగేశ్వరరావుకు అనుకూలంగా తీర్పు చెప్పారు. తిరుపతిరావు గ్రామ పెద్దల మాట వినలేదని గ్రామంలో జరిగే శుభకార్యాలకు పిలవరాదని, సంఘంలో కలవనీయవద్దని, ఆ కుటుంబ సభ్యులతో ఎవరైనా మాట్లాడితే రూ.10వేలు జరిమానా విధిస్తామని తీర్పు చెప్పారని బాధిత కుటుంబం వాపోతోంది. ఈ విషయమై నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని, అధికార పార్టీ నాయకుల అండదండలతో రెవిన్యూ, పోలీస్ అధికారులు తన కుటుంబానికి న్యాయం చేయడం లేదని, ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి తమ కుటుంబానికి న్యాయం చేసి ఆదుకోవాలని, లేకపోతే సామూహికంగా ఆత్మహత్య చేసుకుంటామని బాధితుడు తిరుపతిరావు మంగళవారం ప్రభాతువార్త"కు తెలిపి వాపోయాడు. నేటి ఆధునిక ప్రపంచంలో ఇటువంటి అనాగరీక చర్యలకు పాల్పడే గ్రామ పెద్దలను చట్టప్రకారం శిక్షించి, పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు.



న్యాయం జరగకపోతే ఆత్మహత్య చేసుకుంటానంటున్న బాధితుడు

9-11Pg10:Layout 1 11/9/22 11:54 PM Page 1





## సానియా, షోయబ్ వైవాహిక బంధానికి బీటలు?

**ఇస్లామాబాద్:** భారత్ టెన్నిస్‌స్టార్ సానియామీర్జా, పాకిస్థాన్‌క్రికెటర్ షోయబ్‌మాలిక్‌ల 12 ఏళ్ల వైవాహిక బంధం బీటలు వారిందా? వీరిద్దరిమధ్య అంతరాలు పెరిగాయన్న కథనాలు ఎక్కువయ్యాయి. దీనికితోడు సానియా చేసిన ఇన్‌స్టాపోస్టు ఈ ఊహలకు మరింత బలం చేకూర్చింది. దేవుణ్ణి వెతకడంకోసం ముక్కలైన గుండెలు ఎక్కడికి వెళ్లాలి అంటూ సానియా తన ఇన్‌స్టాలోపోస్టుచేసారు. సానియా షోయబ్‌లమధ్య దూరం పెరిగిందా, వారి మధ్య గొడవలేంటి అనేది మాత్రం కచ్చితంగా తెలియరాలేదు. గతకొంతకాలంగా ఇద్దరూ కలిసిమెలిసి కాకుండా వేరువేరుగా జీవిస్తున్నారని కూడా పాక్‌మీడియా చెపుతోంది. ఇద్దరూ ఇపుడు ఇజహాన్‌కు తల్లితండ్రులు మాత్రమేననేరూమర్లుప్రచారంలో ఉన్నాయి. ఇదే విషయమై అటుసానియా ఇటు షోయబ్ ఇద్దరూ స్పందించలేదు. 2010 హైదరాబాద్‌లో సానియా, షోయబ్ నిఖా ఘనంగాసాగింది. ఈ దంపతులకు నాలుగేళ్లకుమారుడు ఇజహాన్ ఉన్నాడు. ఈ మధ్యే సానియా షోబయ్‌లు కలిసి దుబాయ్‌లో తమ కుమారుడి పుట్టినరోజు వేడుకలు జరిపారు. షోయబ్ సోషల్‌మీడియాలో షేర్‌చేసినా సానియా మాత్రం చేయలేదు. అయితే సానియా ఇలా నిగూఢార్థం ఉన్న పోస్టులు చేయడం ఇదేమీ తొలిసారికాదు. గతంలో ఇజహాన్ తనముఖం మీద ముద్దుపెడుతున్న ఫోటోను షేర్‌చేసిన సానియా కఠిన రోజులనుంచి నన్ను బయటపడేసే క్షణాలివి అని కొడుకుపట్ల తన ప్రేమను వెల్లడించింది. అలాగే ఆస్కిది పెవిలియన్‌పేరిట ఇటీవల నిర్వహించిన పాకిస్థానీ క్రికెట్‌షోలో సానియా మీర్జా టెన్నిస్ అకాడమీలు ఎక్కడెక్కడ ఉనానయని షోయబ్‌మాలిక్‌ను వకార్‌యూనిస్‌ప్రశ్నించాడు. సానియాటెన్నిస్ అకాడమీలు ఎక్కడున్నాయో తనదగ్గర సరైన సమాచారం లేదన్న షోయబ్ ఆమె అకాడమీలకు తానెప్పుడూ వెళ్లలేదన్నాడు. షోయబ్‌సమాధానంతో షాకైన వకార్‌యూనిస్ నువ్వేంభర్తవయ్యా అని కూడా ఛలోక్తులు విసిరాడు.

## నెట్‌ప్రాక్టీస్‌లో రోహిత్‌కు గాయం!

**అడిలైడ్:** ప్రపంచకప్‌సెమీస్‌కు ముందు టీమిండియాకు గాయాల టెన్షన్ వెంటాడుతోంది. అడిలైడ్‌లో గురువారంజరిగే సెమీస్‌కోసం ప్రాక్టీస్‌చేస్తుండగా భారత్ కెప్టెన్ రోహిత్‌శర్మ చేతికి గాయం అయింది. నెట్స్ లోప్రాక్టీస్‌చేస్తుండగా హిట్‌మ్యాన్ రోహిత్‌కుడిచేతికి గాయం అయింది. వెంటనే రోహిత్ ప్రాక్టీస్ ఆపేశాడు. నెట్స్‌నుంచి బైటకు వచ్చేసాడు. బాల్ తగిలిన వెంటనే నొప్పితో రోహిత్ విలవిల్లాడుతూ ఇబ్బందిపడ్డాడు. నెట్స్‌నుంచి వచ్చిన వెంటనే ఫిజియో చేతిని పరీక్షించాడు. అయితే ఈ గాయంపై బిసిసిఐ క్లారిటీ ఇవ్వలేదు. గాయం అయిన కొద్దిసేపటి తర్వాత రోహిత్ తిరిగి ప్రాక్టీస్ ప్రారంభించాడు. దీనితో టీమిండియా ఫాన్స్ మేనేజ్‌మెంట్ ఊపిరి పీల్చుకుంది. రోహిత్‌కు అంత ఇబ్బందిలేదని తెలిసింది. టీమిండియా కెప్టెన్‌గాయంపై ఆందోళన అవసరం లేదని తోటి క్రికెటర్లు చెపుతున్నారు. టీమిండియా తన సెమీస్ మ్యాచ్‌ను గురువారం అడిలైడ్‌తో సెమీస్‌తో తలపడుతోంది.



# పేసర్లకు బిజినెస్‌క్లాస్ సీట్లు త్యాగం

### ద్రవిడ్, కోహ్లీ, రోహిత్‌ల ఉదారం

**అడిలైడ్:** టి20 ప్రపంచకప్‌ను 2011లో గెలిచినతర్వాత 11 ఏళ్ల నిరీక్షణకు తెరదించాలని టీమిండియా పట్టుదలతో ఉంది. ఎలాగైనా కప్‌కొట్టేకసితో ఉన్న రోహిత్‌సేన ఏచిన్న అవకాశం కూడా వదులుకోవడంలేదు. పేస్‌బౌలర్లకు మరింత విశ్రాంతిని అందించడంకోసం రాహుల్‌ద్రావిడ్ రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీ తమ బిజినెస్‌క్లాసన సీట్లను త్యాగంచేసారు. సెమీస్ ఆడటంకోసం ఇప్పటికే భారత క్రికెటర్లు అడిలైడ్‌చేరుకున్నారు. కాగా మెల్‌బోర్న్‌నుంచి అడిలైడ్‌ప్రయాణించే సమయంలో హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్, కెప్టెన్‌రోహిత్‌శర్మ, మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ తమ బిజినెస్‌క్లాస్ సీట్లను బౌలర్లకోసం త్యాగంచేసారు. పేస్‌బౌలర్లు సరిపడినంత విశ్రాంతి తీసుకునేందుకువీలుగా కాళ్లుచాపుకోడానికి ఆస్కారం కలిగించే బిజినెస్‌క్లాస్‌సీట్లను వారికివదిలేసారు. ఐసిసిరూల్స్‌లో ఒక్కోజట్టునుంచి నలుగురికే బిజినెస్ క్లాస్ సీట్లు ఇస్తారు. హెడ్ కోచ్, కెప్టెన్, వైస్‌కెప్టెన్, టీమ్‌మేనేజర్లు బిజినెస్‌క్లాససీట్లలో ఉంటారు. మెల్‌బోర్న్‌లో జింబాబ్వేతో మ్యాచ్ అనంతరం భారత్‌జట్టు అడిలైడ్‌కు పయనంకాగా పేస్‌బౌలర్లకు విశ్రాంతికోసం ద్రవిడ్, రోహిత్, కోహ్లీ తమ సీట్లను వదిలేసారు. ఆసీట్లలో భువనేశ్వర్‌కుమార్, మహ్మద్‌షమీ, అర్షదీప్‌సింగ్, హార్థిక్‌పాండ్యలు కూర్చుని సౌకర్యవంతంగా మెల్‌బోర్న్ నుంచి అడిలైడ్‌ప్రయాణించారు. పేస్‌బౌలర్లు మైదానంలో ఎక్కువ శ్రమిస్తుంటారు. కాబట్టి రోజంతా వారు తమ కాళ్లను చాపుకుని ఉండటం అవసరమని భారత్ జట్టు సహాయకసిబ్బంది ఒకరు తెలిపారు. అడిలైడ్‌నుంచి మెల్‌బోర్క్స్‌కు సరాసరి గంటన్నరసమయం పడుతుంది. రోడ్డుమార్గంలో అయితే 726 కిలోమీటర్లదూరం ప్రయాణించాలి.

# సేమ్ సీన్ రిపీట్‌చేస్తాం

### 1992 ఛాంపియన్‌షిప్‌ను గుర్తుచేస్తున్న పాక్‌ఫ్యాన్స్

### నేడు న్యూజిలాండ్‌తో పాకిస్థాన్ సెమీస్ మ్యాచ్



**అడిలైడ్:** టి20 ప్రపంచకప్ కీలకఘట్టానికి చేరింది. సెమీస్‌రేసులోకి పాకిస్థాన్ అనూహ్యంగా వచ్చింది. దీనితో ఫాన్స్ తెగ సంబరపడ 'పోతున్నారు. ఈసారి కప్‌ను కూడా తామే సొంతంచేసుకుంటామని ధీమాగా ఉన్నారు. సూపర్‌లీగ్‌లో చివరిమూడు మ్యాచ్‌లు జరగడానికి ముందే పాక్‌సెమీస్‌లోకి అడుగుపెడుతుందని ఫాన్స్ నమ్మారు. అసలు ఛాన్సే లేదని విశ్లేషకులు చెప్పినా ఖాతరుచేయలేదు. జింబాబ్వేపై భారత్ ఓడిపోయేపరిస్థితి ఉండదని, ఒకవేళ ఓడినా బంగ్లాదేశ్‌పై పాక్‌భారీతేడాతో విజంసాధించాలని పాక్ విశ్లేషకులు లెక్కలువేసారు. కానీ అనూహ్యంగా దక్షిణాఫ్రికాను నెదర్లాండ్స్ ఓడించడంతో సమీకరణాలన్నీ మారి పోయాయి. పాక్‌సెమీస్‌రేసులో నిలిచింది. 1992లోకూడా ఇలాగే జరిగిందని లెక్కలు చెపుతున్నారు. ఆనాడుకూడా ఆస్ట్రేలియా ప్రపంచకప్‌కు ఆతిథ్యంఇచ్చింది. 1987లో ప్రపంచకప్ సొంతంచేసుకున్న జట్టుగా డిఫెండింగ్ ఛాంపియన్‌గాను ఆమెగాటోర్నీలోకి దిగింది. అయితే అనూహ్యరీతిలో తొలిదశనుంచే టోర్నీనుంచి వైదొలిగింది. ఆటోర్నీలో ఆరంభంలో ఒడిదొడుకులు ఎదుర్కొన్న పాక్ సెమీస్‌లోకి వెళ్లింది. పాక్‌తోపాటు అప్పుడు న్యూజిలాండ్, ఇంగ్లండ్‌లు కూడా సెమీస్‌లోకి వచ్చాయి. తొలిసెమీస్ న్యూజిలాండ్ పాకిస్థాన్లమధ్యనే జరిగింది. కివీస్‌ను ఓడించి ఫైనల్‌కు వచ్చిన పాక్ ఫైనల్‌లో ఇంగ్లండ్‌ను ఓడించి ప్రపంచకప్‌ను ముద్దాడింది. 30 ఏళ్ల తర్వాత ఇపుడుకూడా అదేపరిస్థితి వచ్చిందని కచ్చితంగా కప్ తమజట్టు గెలిచితీరుతుందని పాక్ ఫాన్స్ వల్లెవేస్తున్నారు. అప్పటికీ ఇప్పటికీ చిన్న తేడా ఉంది. 1992లో సెమీస్‌లో పేర్కొన్న మూడు జట్లతోపాటు దక్షిణాఫ్రికా ఉంది. ప్రస్తుతం సెమీఫైనల్స్‌కు చేరిన జట్లలో భారత్ ఉంది. ఫైనల్‌లోమాత్రం పాక్‌ఫాన్స్ ఊహించినట్లు ఉండదని 2007 సీన్ రిపీట్ అవుతుందని భారత్‌ఫాన్స్ చెపుతున్నారు. ఫైనల్‌లో భారత్; పాక్ తలపడటం చూడాలని ఇరుజట్ల అభిమానులతోపాటు ఇతర దేశాల క్రికెట్‌ఫాన్స్‌కూడా ఎంతో ఉత్కంఠతోఉన్నారు. బుధవారం న్యూజిలాండ్‌తోపాకిస్థాన్ సెమీస్ తొలిమ్యాచ్‌ను ప్రారంభిస్తున్న సంగతి తెలిసిందే.



## అడిలైడ్‌ఓవల్ స్పిన్నర్లకు కలిసొచ్చే 'పిచ్'

**అడిలైడ్:** ప్రపంచకప్‌టోర్నీలో సెమీస్‌కు అసలుపోరు సిద్ధం అయింది. అడిలైడ్ ఓవల్‌మైదానంలో గురువారంజరిగే సెమీఫైనల్‌లో భారత్ ఇంగ్లండ్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. అడిలైడ్ వేదికగా భారత్ ఇప్పటివరకూ ఒకే మ్యాచ్ ఆడింది. ఇంగ్లండ్ అసలు ఈ మైదానంలో ఆడనేలేదు. అడిలైడ్ ఓవల్ గ్రౌండ్‌లో బంగ్లాదేశ్‌తోజరిగిన మ్యాచ్‌లో డక్‌వర్త్‌లూయిస్‌పద్ధతిలో టీమిండియా ఐదుపరుగుల తేడాతో గెలిచింది. సెమీఫైనల్‌కోసం ప్రత్యేకంగా పిచ్‌రెడీచేయడంలేదు. ఇప్పటికే ఉపయోగించిన పిచ్‌పైనే ఆడిస్తున్నారు. సూపర్12 మ్యాచ్‌కు వాడిన పిచ్‌పైనే సెమీఫైనల్ జరుగుతుంది. దీనితో టాస్ కీలకం అవుతోంది. వాడేసిన పిచ్‌పై ముందుగా బ్యాటింగ్‌చేయడం కలిసొచ్చే అంశం. ఈమైదానంలో స్క్వేర్‌లెగ్ బౌండరీలు తక్కువ దూరంతో ఉండటంతోపాటు స్ట్రైట్‌బౌండరీలు దూరంగా ఉంటాయి. ఈ బౌండరీలను బట్టే బ్యాటింగ్, బౌలింగ్‌చేయాల్సి ఉంటుంది. షార్ట్‌బౌండరీలవైపు ఆడితే పరుగులు రాబట్టవచ్చు. అడిలైడ్‌పిచ్ స్పిన్నర్లకు ఛాన్స్ ఉంటుంది. సెమీస్‌లో పిచ్‌స్లోగా ఉంటే పరిస్థితులకు అనుగుణంగాజట్టు ఎంపికచేస్తామని కోచ్‌ద్రావిడ్‌చెప్పాడు. ముగ్గురు స్పిన్నర్లు భారత్‌జట్టులో రావచ్చు. అదేజరిగితే యుజ్వేంద్రచాహల్‌జట్టులోకి వస్తాడు. ఇక భారత్‌జట్టు పరంగా విరాట్‌కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్ మంచి ఫామ్‌లో ఉన్నారు. రోహిత్‌రాహుల్‌జోడీ మంచి బోణీ ఇవ్వాలని టీమిండియా ఫాన్స్‌కోరుతోంది. టి20 టోర్నీలో అత్యధికపరుగులు అంటే ఐదు మ్యాచ్‌ల్లో 246 పరుగులుచేసిన బ్యాటర్‌గా కోహ్లీ నిలిస్తే సూర్యకుమార్‌యాదవ్ ఐదు మ్యాచ్‌లో 225 పరుగులుచేసి మూడోస్థానంలో ఉన్నాడు. భారత బౌలర్ అర్షదీప్‌సింగ్ పదివికెట్లు తీసాడు.

# పెద్దనోట్ల రద్దుకు ఆరేళ్లు...

**న్యూఢిల్లీ, నవంబరు 8:** ఆరేళ్ల క్రితం సరిగ్గా ఇదే రోజు నవంబరు 8 రాత్రి 8 గంటలకు ప్రధాని నరేంద్ర మోడీ టివి లైవ్‌లో ప్రత్యక్షమయ్యారు. దేశంలో రూ.1000, రూ.500 నోట్లను రద్దుచేస్తున్నట్లు సంచలన ప్రకటన చేశారు. ఆ రోజు రాత్రి 12 గంటల నుంచే ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని కూడా ఆయన చెప్పారు. అయితే అప్పటికే జనం వద్ద ఉన్న రూ.1000, రూ.500 నోట్లను మార్పిడి చేసుకునేందుకు కొంత గడువు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఆ గడువును ఆ తర్వాత మరికొన్నాళ్ల వరకు పొడిగించారు. రూ.1000 నోటు స్థానంలో దాని కంటే రెట్టింపు విలువ కలిగిన రూ.2వేల నోటు చెలామణిలోకి వచ్చింది. ఇక రూ.500 నోటు స్థానంలో అదే విలువతో కొత్త నోటు ఎంట్రీ ఇచ్చేసింది. దేశంలోనే అతిపెద్ద సంచలన నిర్ణయంగా జనం డీమానిటైజేషన్‌ను ఇప్పటికీ గుర్తిస్తున్నారు. ఈ క్రమంలో పెద్ద నోట్ల రద్దు అంటూ నాడు జరిగిన నిర్ణయానికి ఆరేళ్లు నిండిన నేపథ్యంలో సోషల్ మీడియాలో పలు రంగాలకు చెందిన ప్రముఖులు తమ తమ అభిప్రాయాలను పంచు కుంటున్నారు. మల్లికార్జున ఖర్గే డీమానిటైజేషన్‌పై మంగళవారం తన అభిప్రాయాన్ని వెల్లడించారు. పెద్ద నోట్ల రద్దును ఆయన నేరంగా అభివర్ణించారు. దోపిడీకి వ్యవస్థీకృతం చేసిన పెద్ద నోట్ల రద్దు, దేశంలో అవినీతిని న్యాయబద్ధం చేసేసిందంటూ ఆయన సెటైర్లు వేశారు. డీమానిటైజేషన్ సందర్భంగా బ్యాంకుల వద్ద బారులలో నిలుచుని ప్రాణాలు కోల్పోయిన 150 మందికి ఆయన నివాళి అర్పించారు. పెద్ద నోట్ల రద్దు, ఆ తర్వాత దేశంలో పెరిగిపోయిన డిజిటల్ చెల్లింపులను ప్రస్తావిస్తూ దేశంలో ఇప్పుడు చెలామణిలో ఉన్న నోట్ల విలువను జోడిస్తూ జివి రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. డీమానిటైజేషన్ జరిగే నాటికిదేశంలో 17.74 లక్షల కోట్ల విలువ కలిగిన కరెన్సీ చెలామణిలో ఉందన్న ఆయన, ప్రస్తుతం 31.81 లక్షల కోట్ల విలువ కలిగిన కరెన్సీ నోట్లు చెలామణిలో ఉన్నాయన్నారు. ఈ లెక్కన దేశంలో ఈ ఆరేళ్లలోనే 14.07 లక్షల కోట్ల విలువ కలిగిన కరెన్సీ పెరిగిందని తెలిపారు.



## చమురు సంస్థలకు రూ.21వేల కోట్ల నష్టాలు

**న్యూఢిల్లీ, నవంబరు 8:** ప్రభుత్వ రంగ చమురు సంస్థలు ఐఒసి, హెచ్‌పిసిఎల్, బిపిసిఎల్ వరుసగా రెండో త్రైమాసికంలోనూ నష్టాలను చవిచూశాయి. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో సంయుక్తంగా రూ.2,748 కోట్ల నష్టాల్ని ప్రకటించాయి. దేశీయంగా రాయితీపై విక్రయిస్తున్న ఎల్‌పిజి వల్ల తలెత్తిన నష్టాల్ని భర్తీ చేసుకునేందుకు ప్రభుత్వం గత నెల 12న ఏకకాల గ్రాంట్ కింద రూ.22 వేల కోట్లను కేటాయించినప్పటికీ, నష్టాలు మాత్రం తప్పలేదు. పెట్రోల్, డీజిల్ వంట గ్యాస్‌పై అందే మార్కెటింగ్ మార్జిన్లలో తగ్గుదల వల్లే నష్టాలు వచ్చినట్లు ఎక్చేంజ్ ఫైలింగ్‌లో కంపెనీలు పేర్కొన్నాయి. ఒకవేళ గ్రాంట్ ఇవ్వకపోయుంటే నష్టాలు మరింత పెరిగేవని పేర్కొన్నాయి. అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా చమురు సంస్థలకు పెట్రోల్, డీజిల్ ధరల్లో ప్రతి రోజూ మార్పులు ఉండేవి. కానీ గత ఏడు నెలలుగా ధరల్లో ఎలాంటి మార్పు లేకపోవడం విశేషం. అక్టోబరు 29న రెండో త్రైమాసిక ఫలితాలను ప్రకటించిన ఐఒసి రూ.272.35 కోట్ల నష్టాల్ని చవి చూసింది. గత త్రైమాసికంలో అవి రూ.1,995.3 కోట్లుగా ఉన్నాయి. మరోవైపు హెచ్‌పిసిఎల్ కూడా రూ.2,172.14 కోట్ల నష్టాల్ని నివేదించింది. బిపిసిఎల్ రూ.304.17 కోట్ల నష్టాల్ని నమోదు చేసింది. ఈ ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధంలో మూడు సంస్థల నికర నష్టాలు రూ.21,201.18 కోట్లకు చేరాయి. పెట్రోల్, డీజిల్ ధరల నియంత్రణ ప్రభుత్వ చేతుల్లో ఉన్నప్పుడు కూడా ఈ స్థాయిలో నష్టాలు నమోదు కాకపోవడం విశేషం. గత నెల విడుదల చేసిన ఏకకాల గ్రాంట్ నుంచి ఐఒసికి 10,800 కోట్ల రూపాయలు, హెచ్‌పిసిఎల్‌కి రూ.5,617 కోట్లు, బిపిసిఎల్ రూ.5,582 కోట్లు అందాయి. ఉక్రెయిన్‌పై రష్యా దాడి నేపథ్యంలో దేశంలో నిత్యావసరాల ధరలు గణనీయంగా పెరిగాయి. దీంతో ప్రజలకు ఉపశమనం కలిగించడం కోసం ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా చమురు సంస్థలు ఇంధన ధరల్ని సవరించడం లేదని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

## సులావైన్యార్డ్స్ ఐపిఒ




**ముంబై, నవంబరు 8:** దేశంలోని ప్రముఖ వైన్ తయారీ, విక్రయదారు సులా వైన్యార్డ్స్ ఐపిఒకు సెబి నుంచి అనుమతి లభించింది. ఈ యేడాది జులైలో పబ్లిక్ ఇష్యూ కోసం కంపెనీ డిఆర్‌హెచ్‌పి దాఖలు చేసింది. అయితే బ్రూయింగ్ కంపెనీకి తాజాగా మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా అనుమతి లభించింది. ఈ ఐపిఒ పూర్తిగా ఆఫర్ ఆఫ్ సేల్ మార్గంలో మార్కెట్లోకి వస్తోంది. ఇందులో ప్రమోటర్లు, ఇన్వెస్టర్లు, ఇతర వాటాదారులకు చెందిన 25,546,186 ఈక్విటీ షేర్లను ఆఫర్ ద్వారా ఇన్వెస్టర్లకు విక్రయించనున్నారు. సులావైన్యార్డ్స్ ఎరుపు, తెలుపు, మెరిసే వైన్‌లను విక్రయిస్తుంది. కంపెనీ మొత్తం 13 బ్రాండ్ల కింది 56రకాల మద్యాన్ని తయారు చేస్తోంది. గతయేడాది సులావైన్యార్డ్స్ కంపెనీ 14.5 మిలియన్ లీటర్ల తయారీ సామర్థ్యాన్ని కలిగి ఉందని వెల్లడించింది. 2021లో కేవలం రూ.3.01 కోట్లుగా ఉన్న కంపెనీ లాభం 2022లో రూ.52.14 కోట్లకు చేరుకుంది. ఈ కాలంలో కంపెనీ ఆదాయం 8.60శాతం పెరిగి రూ.453.92 కోట్లకు చేరుకుంది.

## సియట్ లాభాలు ఢమాల్

**న్యూఢిల్లీ, నవంబరు 8:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో టైర్ల తయారీ దిగ్గజం సియట్ లిమిటెడ్ ఆసక్తికర ఫలితాలు ప్రకటించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జులై-సెప్టెంబర్‌లో నికర లాభం 81శాతం క్షీణించి కేవలం రూ.7.83 కోట్లకు పరిమితమైంది. గతేడాది ఇదే కాలంలో రూ.42 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం మాత్రం 2,452 కోట్ల రూపాయల నుంచి రూ.2,894 కోట్లకు చేరింది. ఇన్‌పుట్ ఖర్చులు తమ లాభాలను ప్రభావితం చేశాయని కంపెనీ ప్రకటించింది. అయితే మొత్తం వ్యయాలు కూడా రూ.2,402 కోట్ల నుంచి రూ.2,864 కోట్లకు పెరిగాయి. రానున్న రెండేళ్లలో అంబర్‌నాథ్ యూనిట్‌లో రేడియల్ టైర్ల తయారీ సామర్థ్యాన్ని రోజుకి 55 టన్నులకు పెంచేందుకు బోర్డు ఆమోదం తెలిపింది. ఇందుకు అదనంగా రూ.396 కోట్లు వెచ్చించనున్నట్లు కంపెనీ వెల్లడించింది. పెట్టుబడులను అంతర్గత వనరులు, రుణాల ద్వారా సమకూర్చుకోనున్నట్లు తెలియచేసింది.



## కళ తగ్గిన బులియన్ మార్కెట్

**ముంబై, నవంబరు 8:** దేశీయ బులియన్ మార్కెట్‌లో బంగారం ధర చెప్పుకోదగ్గ స్థాయిలో తగ్గింది. మల్టీ కమోడిటీ ఎక్ఛేంజ్, గోల్డ్ ఫ్యూచర్ ట్రేడింగ్స్‌లో 22 క్యారెట్లు రూ.100, 24 క్యారెట్లు రూ.130 మేర తగ్గుదలను నమోదు చేసింది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.47,580, 24 క్యారెట్లు రూ.51,900లుగా ఉంది. ముంబైలో 22 క్యారెట్లు రూ.46,800, 24 క్యారెట్లు రూ.51,050, ఢిల్లీలో 22 క్యారెట్లు రూ.46,950, 24 క్యారెట్లు రూ.51,200లుగా నమోదయ్యాయి. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.46,800, 24 క్యారెట్ల ధర రూ.51,050, బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.46,850, 24 క్యారెట్ల ధర రూ.51,100, హైదరాబాద్‌లో 22క్యారెట్ల ధర రూ.46,800, 24 క్యారెట్ల ధర రూ.51,050లుగా నమోదైంది. అదేవిధంగా తిరువనంతపురంలో 22 క్యారెట్ల ధర రూ.46,800, 24 క్యారెట్ల ధర రూ.51,050 మేర పలుకుతోంది. పుణెలో 22 క్యారెట్ల ధర రూ.46,830, 24క్యారెట్లధర రూ.51,080, వడోదరలో 22 క్యారెట్ల ధర రూ.46,830, 24 క్యారెట్ల ధర రూ.51,080, అహ్మదాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.46,850, 24 క్యారెట్లు రూ.51,100లుగా ఉండగా విజయవాడలో 22 క్యారెట్ల ధర రూ.47,800, 24 క్యారెట్లు రూ.51,050, విశాఖపట్నంలో 22 క్యారెట్ల ధర 47,800 రూపాయలు, 24 క్యారెట్లు 51,050 రూపాయలుగా నమోదయ్యాయి.



# వాణిజ్యం

## ఉజ్జీవన్ బ్యాంకు నికర లాభం రూ.294 కోట్లు

**న్యూఢిల్లీ, నవంబరు 8:** ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ప్రైవేట్ రంగ సంస్థ ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు ఆకర్షణీయ ఫలితాలను సాధించింది. జులై-సెప్టెంబర్‌తో రూ.294 కోట్ల నికర లాభాన్ని సాధించింది. ఇది ఒక త్రైమాసికానికి బ్యాంకు చరిత్రలోనే అత్యధిక లాభం కాగా, గతేడాది ఇదే కాలంలో రూ.274 కోట్ల నికర నష్టం ప్రకటించింది. మొత్తం ఆదాయం 63శాతం పెరిగి రూ.1,140 కోట్లకు చేరింది. వడ్డీ ఆదాయం కూడా 54 శాతం పెరిగి రూ.993 కోట్లకు చేరింది. నికర వడ్డీమార్జిన్లు 8.1 శాతం నుంచి 9.8శాతానికి పెరిగాయి. స్థూల మొండిబకాయిలు (ఎన్‌పిఎలు) 11.8శాతం నుంచి 5.06 శాతానికి, నికరఎన్‌పిఎలు 3.29 శాతం నుంచి 0.04 శాతానికి దిగివచ్చాయి. ఈయేడాది తొలి అర్ధభాగంలో క్విప్ ద్వారా రూ.475 కోట్లు సమీకరించినట్లు బ్యాంకు వెల్లడించింది.

## క్షీణించిన ఇండియా సిమెంట్ నికర లాభం



**న్యూఢిల్లీ, నవంబరు 8:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ప్రైవేట్ రంగ కంపెనీ ఇండియా సిమెంట్స్ ఆసక్తికర ఫలితాలు ప్రకటించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జులై-సెప్టెంబర్ రెండవ త్రైమాసికంలో లాభాలను వీడి నష్టాల్లోకి మళ్లింది. రూ.113 కోట్లకుపైగా నికర నష్టం ప్రకటించింది. గతేడాది ఇదే కాలంలో దాదాపు రూ.30 కోట్ల నికర లాభం సాధించింది. తాజా రెండవత్రైమాసికంలో మొత్తం ఆదాయం మాత్రం 7.5 శాతం పెరిగి 1,327 కోట్ల రూపాయలకు చేరింది. అయితే మొత్తం వ్యయాలు కూడా 27శాతం పెరిగి 1,528 కోట్ల రూపాయలకు చేరాయి.

## క్రూడాయిల్ ధరల ర్యాలీ

**ముంబై, నవంబరు 8:** అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధర ప్రస్తుతానికి స్థిరంగా ఉంది. బ్రెంట్ ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో బ్యారెల్ ఒక్కింటికి 97.84 డాలర్లు పలికింది. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియల్‌లో ఈ ధర 91.72 డాలర్ల వద్ద ట్రేడింగ్ నమోదైంది. క్రితం ముగింపుతో పోలిస్తే రెండు చోట్లా కూడా ఆయిల్ ధర స్థిరంగా ఉంది. ఢిల్లీలో పెట్రోల్ ధర 96.72 రూపాయలు, డీజిల్ ధర రూ.89.62, ముంబైలో పెట్రోల్ ధర రూ.111.35 నుంచి 106.35కు దిగిరాగా, డీజిల్ ధర రూ.97.28 నుంచి 94.28 పైసలకు దిగివచ్చింది. కోల్‌కతాలో పెట్రోల్ ధర రూ.106.03, డీజిల్ ధర రూ.92.76, చెన్నైలో పెట్రోల్ ధర రూ.102.63, డీజిల్ ధర రూ.94.24, బెంగళూరులో పెట్రోల్ ధర 101.94 రూపాయలు, డీజిల్ ధర రూ.87.89, లక్నోలో పెట్రోల్ ధర రూ.96.57, డీజిల్ ధర రూ.89.76, విశాఖపట్నంలో పెట్రోల్ ధర 110.48 రూపాయలు, డీజిల్ ధర రూ.98.38 పైసలుగా రికార్డయింది. అహ్మదాబాద్‌లో పెట్రోల్ ధర రూ.96.63, డీజిల్ ధర రూ.92.38, హైదరాబాద్‌లో పెట్రోల్ ధర రూ.109.66, డీజిల్ ధర రూ.97.82, పాట్నాలో పెట్రోల్ ధర 107.24 రూపాయలు, డీజిల్ ధర రూ.94.04, తిరువనంతపురంలో పెట్రోల్ ధర రూ.107.87, డీజిల్ ధర 96.67 రూపాయలుగా నమోదైంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.